సంపుటము – VI
నెం. 4

14 జూలై, 1994,
గురువారము,
(శక సం. 1916,
ఆషాఢం–23).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | ప్రకటన : తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల సస్పెన్షన్ రద్దు గురించి. | .. 293 |
| 2. | ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు. | .. 306 |
| 3. | సభా కార్యక్రమము. | .. 329 |
| 4. | ప్రకటన : శాసన సభ్యుల (గ్రూపు ఫోటో) సామూహిక ఛాయా చిత్రము గురించి. | .. 346 |
| 5. | రూలు–304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయము : ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలోగల ఎస్.సి., ఎస్.టి.ల బోధన, బోధనేతర సిబ్బంది బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీచేయుట గూర్చి. | .. 347 |
| 6. | సభా సమక్షములో ఉంచిన పత్రములు. | .. 394 |
| 7. | సభా సమక్షములో పెట్టిన పత్రము. | .. 395 |
| 8. | రూలు–304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయము : ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలోగల ఎస్.సి., ఎస్.టి.ల బోధన, బోధనేతర సిబ్బంది బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీచేయుట గూర్చి. | .. 395 |

(తరువాత 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ బి. వేదవ్యాస్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | డాక్టర్ టి. వెంకయ్య |
| | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ ఎన్. రాఘవరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ ఎ.డి. భాస్కర రెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎస్. స్కైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| సహాయ కార్యదర్శులు | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ బి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్‌హెచ్. కేశవరావు |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనీబాయి |
| | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి.డి. జ్ఞానకన్ |
| | : | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఇ. నరసయ్య |

పేజీ నెం.

9. ప్రభుత్వ బిల్లు : 1994, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సుంకం (సవరణ) బిల్లు. (ప్రతిపాదించబడినది). .. 396

10. సభా కార్యక్రమము. .. 397

11. ప్రభుత్వ బిల్లులు : 1994, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (రెండవ సవరణ) బిల్లు. .. 399
1994, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (మూడవ సవరణ) బిల్లు.
1994, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యాసంస్థల నిర్వహణ గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు.
1994, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల (పరివర్తనకాలిక ఏర్పాటు) బిల్లు.
1994, ఆంధ్రప్రదేశ్ సహకార నూలు మిల్లుల (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు.
(ప్రతిపాదించబడినది).

12. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయము : ప్రకాశం జిల్లా పొదిలి మండలంలో మూసి ఆనకట్ట నిర్మాణమును గూర్చి. .. 401

13. ప్రభుత్వ బిల్లులు : 1994, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు 1994 సంవత్సరపు 10 నెం. ఎల్.ఏ. బిల్లు. .. 403
(ఆమోదించబడినది)
1994, తెలుగు విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు(1994 సం.పు. 11 నెం. ఎల్.ఏ. బిల్లు.
(ఆమోదించబడినది).
1994, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు (1994 సం.పు. 12 నెం. ఎల్.ఏ. బిల్లు).
(ఆమోదించబడినది).
1994, హైదరాబాద్ నగరపాలక సంస్థల (రెండవ సవరణ) బిల్లు (1994 సం.పు. 13వ నెం. ఎల్.ఏ. బిల్లు).
(ఆమోదించబడినది).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : నాలుగవ రోజు)

గురువారము, 14 జూలై, 1994.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### ప్రకటన

### తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల సస్పెన్షన్ రద్దు గురించి

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా.

Mr. Speaker:- Just a minute - let me take up Questions first please.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ***

శ్రీ కె. రోశయ్య:- ఇది క్వశ్చన్ అవర్.

Mr. Speaker:- It does not go on Record.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్లగొండ):- ఇది కాకపోతే యింకేమీ చెప్పాలండీ? ఎందుకు చెప్పడం? ప్రజాస్వామ్య పద్ధతిలో మేజర్ అపోజిషనును సస్పెండు చేసే దుస్థితికి వచ్చారు. ముందు చెప్పమనండి ఎందుకు సస్పెండు చేశారో.

Mr. Speaker:- I have not asked you to represent.

ఆర్థిక మంత్రి (శ్రీ కె. రోశయ్య):- మీరు మాట్లాడేవన్నీ మాట్లాడేక జవాబు మీరు చెప్పండని లోపల చెప్పి యిక్కడ నేను జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తూ వుంటే

---

***Expunged as ordered by the Chair.

*An asterisk before the name indicates confirmation by the Member.

జీనే సహనం, ధైర్యము లేక అడ్డగోలుగా ప్రవర్తించిన కారణంగా, సభ నడవకుండా చేసినందువల్ల సస్పెండు చేయడం జరిగింది తప్ప మరొకందుకు కాదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఏం ప్రజాస్వామ్యం? ఈ నాలుగున్నర సంవత్సరాలలో 9 సార్లు మేజరు అపోజిషనును సస్పెండు చేశారు.

శ్రీ కె. రోశయ్య:- ఇంత అరాచకంగా ఈ నాలుగన్నర ఏళ్ళలో తెలుగుదేశం నడిచి నట్లు భారతదేశం రాజకీయాలలో ఎవరూ నడవలేదు. అందువల్ల పంపాల్సి వచ్చింది.

శ్రీ బి. జనార్దన్:- అధ్యక్షా.... అధ్యక్షా....

శ్రీ కె. రోశయ్య:- మీ రాజకీయ విజ్ఞత ఏమిటి?

(Interruptions)

Mr. Speaker:- I will have to name you Mr. Janardhan. Is it the way? You are not caring your Dy. Leader in the House. Please understand Mr. Janardhan. మీరు లేచి మాట్లాడతారేమిటి? కూర్చోండి. మీ లీడర్ అశోక్ ఉండగా మీరెందుకు లేస్తారు?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- నా అభిప్రాయం క్లుప్తంగా చెబుతాను. స్పీకరు పర్మిషనుతో చెబుతాను. రోశయ్యగారికి, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. తలొగ్గే పని లేదు.

శ్రీ కె. రోశయ్య:- రఘుమారెడ్డి తలొగ్గే పని రాకూడదు. అదే విధంగా, మీ యిష్టం వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభను మీ ప్రైవేటు ప్రాపర్టీగా అనుకోడానికి లేదు. There is the Government. Mr. Speaker has already said it.

Sri M. Raghuma Reddy:- I am mentioning with the permission of the Hon'ble Speaker. Let him control. Let the Speaker confirm it.

Mr. Speaker:- I have already said that whatever you say it does not go into the record. You have noright. మీ అపీల్ నిముషంలో రానివ్వమన్నాను. మరి జనార్ధన్ లేచి అడిగితే యిది పద్ధతా? I have not permitted him. Whatever Mr. Raghumareddy says that will not go into the records.

శ్రీ బి. జనార్దన్:- ***

Mr. Speaker:- It does not go into the records. I am not allowing. Nothing will be allowed now.

(Interruptions)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మీ పర్మిషనుతో మాట్లాడుతున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- నేను దానికి పర్మిషను యివ్వలేదు. One thing - please resume your seat. After Question Hour I will allow. Now nothing will be allowed. మిమ్మల్ని అనుమతించింది యిందుకు కాదు.

(Sri Janardhan was on his legs - interruptions)

If you stand like that, I have to ask you to withdraw from the House. I will have to ask you to withdraw from the House.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ***

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. మీరు అడగవలసిన పద్ధతిలో అడగకుంటే ఎట్లా?

Sri P. Nageswara Rao:- Sir, it is a delicate issue both for the Main Opposition and the Government. Only after realising the situation - because, most of the members....

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారూ, మీరూ, అశోక్, అడిగినట్లు అడిగితే ఎంత బాగుంటుంది? మనం అనుకున్నది ఏమిటి?

Sri P. Nageswara Rao (Khammam):- For one reason or the other, they are outside the House Sir. బయట ఉన్న వారి సభ్యుల ఆవేదనతో అడుగుతున్నారు. నేను కూడా విజ్ఞప్తి చేశాను. ఈవేళ కూడ. Sir, we may differ on certain issues but in a democracy there should be a limit for any side - either for the Opposition or for the Ruling Party - I am only requesting you Sir, నిన్న మీద్వారా తీస్కెన్సు

***Expunged as ordered by the Chair.

చేశాను. మళ్ళీ చేస్తున్నాను. రివోక్ చేయడం, దానికి పరిష్కారమార్గం. లేకపోతే అదనపు చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుంది. మళ్ళీ ఈవాళ కూడా ఆ పరిస్థితి వద్దు. బిజినెసు నడవాల్సిందే. దురదృష్టకర పరిణామాల వైపు పోకండి. ప్రభుత్వపక్షం కూడా ఆలోచించాలి. to correct the situation. It is alright Sir. I am only requesting the Government through you Sir, so that it can be smoothly functioned.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారూ, నిన్న చెప్పాను కదా, పట్టువిడుపు లుంటాయి. మొండి పట్టుదలకు గానీ, అప్రజాస్వామికంగా గానీ పోయి సభ్యుల అభిప్రాయాలు వినకూడదని ఏమీ లేదు. సభ్యులకు సంపూర్ణమైన స్వేచ్ఛ వుంది. మాట్లాడారు. మేము ఓపిగ్గా విన్నాం. తిరిగి మేము జవాబు చెప్పడానికి అవకాశం వుండాలి. అపీల్ కనుక తెలుగుదేశం వైపునుంచి వస్తే గవర్నమెంట్ విల్ కన్సిడర్. వారి తరఫున మీరు వకాల్తా తీసుకోలేరు కదా? నిన్న చెప్పి మాటకు కట్టుబడి వుంటాను. కాదనడం లేదు.

Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram):- Mr. Speaker Sir, I am not well - so, I may permitted to have my submission -

The thing is Sir, for a healthy democratic functioning in a parliamentary democracy there is a role that has to be played by the Party in power Sir. There is equally important role to be played by the Opposition Sir. More often, there not these rules tend to clash. This is natural in the vision of things. Sir, the Ruling party will always have its way - the position has to have its say. That either the opposition wants the way and say - and the Ruling party wants to way or the say - these are the things coming in. It is imperative for effective functioning of a democratic parliamentary system that this incongruity that is crept in, be corrected Sir.

I leave it to you to do the needful.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు చెప్పింది సొంతం అర్థం అయింది. ఇప్పుడు ఎవరి 'వే' వాళ్ళకు వుంటుంది. Ultimately, what is that he wants?

8.40 ఉ. Sri P. Ashok Gajapathi Raju:- Sir, what I want is an effective functioning of Parliamentary Democracy in our country and in our State.

Sri K. Rosaiah:- I assure you - let us democratically funtion. No objection.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రోశయ్యగారు అనుభవజ్ఞులు అపోజిషన్ లీడర్గా పని చేసినవారు 'మేజర్ అపోజిషన్ లేకుండా డెమొక్రసీ ఎట్లా వుంటుందనేది వారికి తెలియంది

కాదు. కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో హౌస్ నడవాలంటే మేజర్ అపోజిషన్ వుండాలి కాబట్టి వారు నిర్ణయం తీసుకోవాలనేది శాసనసభా వ్యవహారాల మంత్రిగా వారికి తెలియంది కాదు. దానికి మేము వేరే చెప్పనవసరం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది చాలా డెలికేట్ ఇష్యూ. రోశయ్యగారు చెప్పింది అర్థం అయింది. రఘుమారెడ్డిగారు చెప్పింది అర్థం అయింది. నిన్న ఏమన్నా కానివ్వండి. దాని జోలికి పోవడం లేదు. నేను చెప్పేది ఏమిటంటే, అపోజిషన్ వారు ఉన్నారు కానీ వారు 14 మంది కాదు. మిగిలిన వాళ్ళు లోపలకు రావాలనేది It is implied Sir. మా న్సెసిటీలో మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఈవేళ వాళ్ళకు మీకు, వస్తే, చెబుతున్నాము. రేపు మీకు వాళ్ళకు వచ్చినా చెబుతాము. 2, 3 రోజులలో ఈ సమావేశాలు అయిపోతాయి చివరి సమావేశాలు. వాళ్ళు బయట ఉండడం ద్వారా వీళ్ళకు ఏమీ రాదు. వాళ్ళకు కూడా తెలుసు. నిన్ననే అన్నారు.

(శ్రీ డి.కె. సమరసింహారెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

మా ఫ్రెండ్ ఆర్గ్యూ చేస్తాడు నాకు తెలుసు. నేను అపీల్ చేస్తున్నాను. పెద్ద ఇష్యూ చేయకుండా, ముడిపెట్టడానికి కావలసిన ఆలోచనలు కూడా అప్పుడప్పుడూ చేస్తుంటాడు. స్మూత్ ఫంక్షనింగ్‌కు ప్రయత్నించండి. మెయిన్ అపోజిషన్ పార్టీ మేజర్ మెంబర్స్ బయట వున్నారు. నా రిక్వెస్ట్ ఏమిటంటే అపోజిషన్ హౌస్‌లో ఉండాలని కోరుతున్నాను. That has to be corrected Sir. Please correct it. It is implied Sir. Please correct it.

Minister for Panchayat Raj (Sri D.K. Samarasimha Reddy):- Sir, may I have your permission to say Sir?

After hearing my friends Sri P. Ashok Gajapathi Raju and Sri Puvvada Nageswara Rao, it makes me feel to say something Sir, that too, with your prior permission.

As everybody claims to be functioning for the benefit of the toiling masses and living only on the name of the toiling masses and surviving only on the name of the toiling masses - I am rather happy to note that both of my friends were trading the word of "Democracy and having WAY and SAY. The phraseology that has been utilised by Mr. Ashok Gajapathi Raju is really very apt to hear - as well as the delicate words also in the present given circumstances.

Sir, as the Treasury Benches have got their WAY and the Opposition has got their SAY; and WAY & SAY cannot be taken by anybody. Like anybody trying, either they have to blow HOT or COLD. If they try to BLOW HOT AND COLD simultaneously,

where will it lead us to - I think my friend can very well appreciate and understand also.

Here, on the name of democracy and on the name of WAY & SAY - have crept in. What has crept in there - it is nothing but sheer indiscipline - recklessness - carelessness - no respect - no respect for this House - no respect for the Chair. Because of this situation, that, people who lack vision, depth of understanding, foresight, have been talking on the name of democracy and WAY and SAY. Very well Sir.

(Interruptions by Sri P. Nageswara Rao to draw attention of the Chair)

Sir, I am not saying anything unparliamentary here. I want to raise this discussion on the higher pedestal. When such a phareseology has been used by my friends, I wanted to reply him with the same coin. My submission is one thing and very clear and very simple also. The appeal must come from proper sources. It should not come from those who have nothig to do. then no art or part that is what I feel. If they do say - some art or part in their conduct, then let him come forward Sir -

(Interruptions)

Sir, I have not completed. I am on my legs with your permission Sir.

Mr. Puvvada Nageswara Rao's appeal to this House amounts to say - "BEGANA SHADEE MAY ABDULLAH DEEVANA".

(Interruptions)

Sir, let them come forward but the tenor and tone in which Mr. Raghuma Reddy opened up today, makes me feel, that they are not expecting any regrets for what has transpired yesterday for their behaviour. Let them express their regrets for what has transpired yesterday here and let them appeal - we will definitely consider.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు కూడా అవకాశం ఇవ్వక పోతే మేము ఇట్లాగే వెళ్ళిపోతాము.

మిస్టర్ స్పీకర్:- కోపాలకు కాకుండా మంచిగా వుండవలసిన అవసరం ఉంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను కూడా ఈ హౌస్‌లో సభ్యుడినే. కాదని చెప్పండి. ఇంతకంటే జరిగేది ఏముంది?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మీరు పార్ట్ ఆఫ్ ది హౌస్ అనే గౌరవిస్తున్నాను. ఇంతకంటే ఈ రెండు రోజులలో జరిగేది ఏముంది గానీ, మీ కమిటీ సమావేశాలలో వీరు పాపం ప్రతిసారీ అపీల్ చేస్తూనే వుంటారు. మీరు ఎందుకు? Let them appeal - we will definitely consider.

మిస్టర్ స్పీకర్:- సిట్యుయేషన్‌ను వారు అర్థం చేసుకున్నట్లు మీరు అర్థం చేసుకోవడం లేదు. మీకు సిట్యుయేషన్ అర్థం కాదు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- ***

మిస్టర్ స్పీకర్:- ఇది రికార్డుకు పోదు. సిట్యుయేషన్ అర్థం చేసుకోకుండా, ఇష్టంవచ్చినట్లు లేచి మాట్లాడితే అది డెమొక్రసీ కాదు. అది తెలుసుకోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, unfortunately, there has been - in our four and a half years experience here, as the Opposition, there has been an extraneous condition exerting tremendous pressure on whoever was the Chief Minister here Sir - namely, dishonesty. As the Opposition, we feel that it is our duty to expose dishonest activities. If there is fundamentally something wrong and it is the duty of the Government to clarify clearly without ambiguity as to how it has gone into right way Sir. Now, unfortunately, this is not happening. This is the crux of the whole issue Sir. If the demand of the Opposition should glorify the dishonesty Sir, I am sorry we beg to disagree - but as an Opposition, we want to perform in a Parliamentary democratic fashion to bring problems to the Ruling Party through this august forum as we see it and not to put as precondition as either - but it does not allow to play a democratic rule as envisaged in the Constitution. We are democrats - we believe in Parliamentary democracy - we believe in the Constitution of India and therefore we request the Hon'ble Speaker to set the things right, Sir. Please do it Sir. It is in the interest of Parliamentary Democracy that the Major opposition functions in this House. That is what we are requesting you to correct the injustice that has taken place and that is all we want, Sir.

మిస్టర్ స్పీకర్:- మీ అపీల్‌కు వాళ్ళు అగ్రీ కానప్పుడు నేను ఏమీ చేయలేను. డిస్ ఆనెస్టీ అన్నా, ఇన్ జస్టిస్ అన్నా నేను ఏమీ చేయలేను. You should not use the word "Injustice" - I am not allowing.

***Expunged as ordered by the Chair.

Sri D.K. Samarasimha Reddy:- Sir, now you have seen. What is the tenor and tone of the appeal Sir? Is there, first of all any appeal - that is number one. Sir, in the name of dishonesty or by using the word "Dishonest" they cannot take alibi for their indiscipline. Sir, they have digested dishonesty. When the dishonesty has totally been digested into their nervous system, they look at everything in a dishonest manner. With us there is no dishonesty. The dishonesty is only with them. Let them first correct it, have proper treatment for it, then come forward before this House by way of an appeal.

Mr. Speaker:- Now, I am not allowing any discussion. I am not allowing anybody.

8.50 ఉ. శ్రీ కె. రోశయ్య:- అశోక్ గజపతి రాజుగారు కండిషన్స్ ఉండకూడదు అని అంటూ చివరిమాట సవ్యంగానే చెప్పారు. మీరు కరక్టు చేయండి అనేమాట. కాని కండిషన్స్ ఉండకూడదంటూనే చాలా కండిషన్స్ పెడుతున్నారు. ఒక ముఖ్యమంత్రిని కాదు, ఇంతవరకు పని చేసిన ముఖ్యమంత్రులు అందరూ కూడా డిజ్-హానెస్ట్‌గా పని చేశార ని. ప్రజాస్వామ్యంలో బహుశ, అశోక్ గజపతిరాజు, ఇంకా చాలామంది యువకులు.... అంటే నేను అప్పటికి పుట్టినా, 1947 లో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ప్రజాస్వామ్యం పార్లమెంటులోనూ, రాష్ట్ర శాసనసభలలోనూ ఎలా నడుస్తోందో మనకు అర్థమవుతోంది. శాసనసభలో ఏ పార్టీ అయినా కాని "ఎక్రాస్ ది టేబుల్" మేము చెప్పాము ఇది చెయ్యమని అని డిక్టేట్ చేసి చేయించిన సందర్భాలు నాకు తెలిసినంతవరకు ఏ దేశ చరిత్రలోనూ లేదు. కాని దురదృష్టం, ఈ రాష్ట్రంలో క్రొత్తగా ఒక వాతావరణం చూస్తున్నాము. మేము ఏది చెబితే అది జరగాలి. లేవమంటే లేవాలి, ఉండమంటే ఉండాలి, పొమ్మంటే పోవాలి, మావాడు వచ్చి కూర్చుంటాడు అంటే ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం? ఇది ఏ ప్రజాస్వామ్య సూత్రాలలో ఉన్నాయో అశోక గజపతి రాజు తెలుసుకోకుండా చెప్పడం న్యాయం కాదు.

ఒక్కటే, అన్-కండిషనల్‌గా మాట్లాడండి అని చెప్పారు. ఎస్. మీరు కూడా అన్-కండిషనల్‌గా మాట్లాడండి. ఎందుకు ఈ చర్చ అంతా? నాగేశ్వరరావుగారు చెప్పారు, మరొకరు చెప్పారు. అయిపోయింది ఏదో అయిపోయింది. దానిమీద చర్చ వద్దు. మావారు కూడా సభలో హాజరు అయ్యేటట్లుగా అవకాశం కల్పించి, చర్చించుకుందాం అంటే హుందాగా ఉంటుంది. తప్పకుండా గవర్నమెంటుకు కూడా ఆలోచించడానికి అవకాశం ఉంటుంది. మీరు ఏమీ మాట్లాడకూడదు అంటూనే 100 తిట్లు తిడుతుంటే, ఈ ముఖ్య మంత్రి కాకుండా పాత ముఖ్యమంత్రులు అందరినీ జాబితాలో కడుతుంటే, ఇవి అన్నీ విని మళ్లీ పంచాంగం తెప్పించుకోవడానికి పిలవాలా మిమ్మల్ని? అందువల్ల కండిషన్స్ ఉండకూడదు అనే మాట నూటికి నూరు పాళ్లు అంగీకరిస్తున్నాను. జరిగిందేదో జరిగిపోయింది, అందరమూ కలిసి చర్చించుకుందాము. బహుశ ఈవాళ, రేపు కూర్చుంటే, ఈ 9వ శాసన

సభకు సంబంధించి..... మళ్లీ సమావేశం అవసరమైతే పెట్టుకుంటాము కాని, ఉన్నాయో లేదో తెలియదు.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మీరు లేదు అంటున్నారు. మేము అవసరం అనుకుంటే?

Sri P. Nageswara Rao:- Let him promise in this House Sir - let us stick to the promise. Everybody know it - that democracy is not mockery.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దానిమీద ఏదైనా చర్చ జరిగితే దానికి ప్రామిస్ వేస్తాను. ప్రామిస్ చేయకూడని చోట ఎందుకు చేయాలి? ఏమైనా ఈ కండిషన్స్ ఇరువైపులా అక్కరలేదు. రఘుమారెడ్డిగారు మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రారంభించింది ఆయన. ఇప్పుడు సమ్-అప్ చేసినపుడు అయినా గౌరవప్రదంగా సమ్-అప్ చేస్తే..... సభ అంతా చూస్తోంది, రాష్ట్ర ప్రజలు అందరూ చూస్తున్నారు. మేము ఎప్పుడూ కూడా ఏకపక్షంగా మీరు లేకుండా ఆటలు ఆడాలనే సద్బుద్ధి చేసే లేదు. కాని మీరు కూడా పద్ధతిగా నడవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తే బాగుంటుందని మావార్మ వారు పట్టుపట్టిన మాట వాస్తవమే ముఖ్యమంత్రిగారు ఉంటే, సమాధానం ఇస్తే, మాకు న్యాయం జరుగుతుంది, పూర్తి వివరాలు న్యాయని ప్రధాన ప్రతిపక్షం వారు కోరడంలో తప్పులేదు. ఎందుకంటే ముఖ్యమంత్రి... మీద కొన్ని ఎలిగేషన్లు వచ్చాయి కాబట్టి వారు సమాధానం ఇస్తే బాగుంటుంది. రోశయ్యగారు సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం మీద ఎలిగేషన్లు వస్తే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది కాబట్టి రోశయ్యగారు చెప్పవచ్చు. ముఖ్యమంత్రిగారి మీద పర్సనల్ ఎలిగేషన్స్ వచ్చాయి కాబట్టి వారు సమాధానం ఇస్తే బాగుంటుందని మా వారు అనుకోవడంలో తప్పులేదు. మా అభిప్రాయానికి, వారు లేరనో, ఉన్నారనో, వారు వస్తారనో, లేకపోతే వారిని పిలిపిస్తారనో చెప్పడం పోయి, రోశయ్యగారు సభలో ఉన్నవారి పేర్లనూ, సభలో లేనివారి పేర్లనూ ఇచ్చి, 59 మందిని సస్పెండ్ చేస్తే, అది సమంజసం కాదు.

Mr. Speaker:- 22 minutes already over - I did not allow this discussion.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మేము అందరము చెప్పేది ఒక్కటే మాట. ప్రజాస్వామ్య బద్ధంగా హౌజ్ నడవాలి. ప్రధాన ప్రతిపక్షం యొక్క అందరు సభ్యులు హౌజ్‌లో ఉండే

అవకాశం ఉండాలి. మీరు చెప్పే ఈ రెండు రోజుల డిస్కషన్ అందరూ వినే అవకాశం కల్పించాలి. అందరు సభ్యులూ ఈ హౌజ్‌లో ఉండి హౌజ్‌ను హుందాగా నడిపించడానికి కావలసిన చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

(చంద్రశేఖర్‌గారు మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:- మీ అందరు మెంబర్లకు డిస్కషన్‌కు అవకాశం లేదు చంద్రశేఖర్. మీ లీడర్స్ ఎవరైనా ఉంటే, అప్పీల్ చేయమన్నారు కానీ, డిస్కషన్ పెట్టమని కాదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ హౌజ్ నడవడానికి కావలసిన చర్యలు తీసుకోమని అడుగుతున్నాము. ఇంక ఏమి అడగమంటారు?

మిస్టర్ స్పీకర్:- ప్రజాస్వామ్య పద్ధతిలో చర్య తీసుకోమంటే అది ఇంకొకరకంగా పోతుంది. అది అప్పీల్ కాదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- హౌజ్‌లో అందరు సభ్యులూ ఉండి, హౌజ్ సక్రమంగా నడవడానికి కావలసిన చర్యలు తీసుకోమంటున్నాను.

Mr. Speaker:- Is it not the discussion about the subject?

ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):- అధ్యక్షా, నిన్న తీసుకున్న నిర్ణయం మీద, నిన్న జరిపిన చర్యమీద, అది ఇన్ కరెక్టు అని, ఇన్ జస్టిస్ అని, దానిని రెక్టిఫై చేయాలి అనడం సబబు కాదు. It is not open for any further discussion here. The only method open for the Opposition is to appeal for rescinding the order taken yesterday. వారు అప్పీల్ చేశాము అంటున్నారు. అది అప్పీల్‌గా లేదు. నిన్న తప్పు చేశారు కాబట్టి, ఆ తప్పు సవరించుకోమంటున్నారు. That is not the appeal. That is further defending.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మేము తప్పు చేయలేదు. వాంటెడ్‌గా బయటకు పంపించారు సభలో వున్నా, లేకపోయినా, కాబట్టి సభను హుందాగా నడపడానికి, అందరు ప్రతిపక్ష సభ్యులు, నాయకులు సభలో ఉండేందుకు కావలసిన చర్యలు తీసుకోమని నేను కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, సభ హుందాగా నడుపుకోవాలనే మాకూ ఉంది. ప్రధాన ప్రతిపక్షం ఉండాలనే మేమూ కోరుతున్నాము. కాని మెయిన్ అపోజిషన్‌ను తీసుకొచ్చి సభ నడవకుండా స్తంభింపచేయాలని మేము కోరుకోవడం లేదు. నాగేశ్వరరావుగారి అప్పీల్ వారు వినలేదు. నాగేశ్వరరావుగారు డెమొక్రటిక్ పద్ధతిలో అప్పీల్ ఎట్లా చేయాలో అట్లా చేశారు. ఆయన చేసిన పద్ధతిలో వారు అప్పీల్ చేస్తే అది అప్పీల్ అవుతుంది.

That is democratic way and that can be considered by the Government.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, తమకు మేము చెప్పాము. సభను హుందాగా నడవనీయడానికి, ప్రధాన ప్రతిపక్షం సభలో ఉండడానికి కావలసిన చర్యలు తీసుకుని, ప్రజాస్వామ్య పద్ధతిలో సభను నడపడానికి కావలసిన చర్యలు తీసుకొమని కోరాము.

శ్రీ కె. రోశయ్య:- ఒక్క మాటతో ఈ సమస్యను పరిష్కరించుకోడానికి అవకాశం ఉంది. మాటలు ఒకవైపునుంచి ఒకమాట వస్తే, మరోవైపు నుంచి రెండు మాటలు వస్తాయి, ఆ వైపునుంచి మూడు మాటలు వస్తాయి. వారు పెద్దమనిషిగా రెండు మాటలు అన్నారు. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో నడుపుకోవాలనే అనుకుంటున్నాము అన్నారు. అది మంచిమాట. దానికి తోడుగా నిన్నముఖ్యమంత్రిగారు చెప్పి ఉండాలి, ముఖ్యమంత్రిగారిని చెప్పమని కోరామని అన్నారు. మీరు లోపల ఏమి మాట్లాడారో మీరు గుండెల మీద చెయ్యి వేసుకుని అంతస్సాక్షిగా చెప్పండి. నేను సమాధానం చెబుతానంటే చెప్పమన్నారా? లేదా? నన్ను చెప్పమని, సమాచారం తీసుకురమ్మని, నేను సమాచారం చెప్పడానికి ప్రయత్నిస్తే, మీరు అడ్డు తగులుతారా? ఇదెక్కడి పద్ధతి? ఇది ప్రజాస్వామ్యమా? ప్రధాన ప్రతిపక్షం ఇట్లా వ్యవహరించవచ్చా? అందువల్ల అయిపోయింది ఏదో అయిపోయింది. వారు ఒకవేళ క్వాలిఫై చేసుకున్నా, ఇంకేమి చేసుకున్నా, తమరు కూడా ఆలోచిస్తున్నారు. కొంచెం అటు, ఇటు నడిచినా, మిగిలిన.... వెంకటేశ్వరరావుగారు కూడా ఏదో ఒక మాట చెబుతున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, నిన్న జరిగిన పూర్వాపరాలను నేను తడవబోవడం లేదు. నేను మీద్వారా సభ దృష్టికి తేదలచుకున్నది ఏమిటంటే, వారు ఆ బెంచెస్‌లో ఉన్నవారు ఈ బెంచెస్‌లో ఉన్నపుడు....

(అంతరాయం)

నా నోటి వెంట ఏ మాట వచ్చిందో కూడా వినకుండానే మీరు ఉలికిపడితే ఎలా. మీ నీడ చూసుకుని మీరే భయపడితే ఎలా? అందుకని ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ఉండాలని వారూ కోరుకుంటున్నారు, మేమూ కోరుకుంటున్నాము. ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చలు వద్దు, ఈ ఒక్కరోజుకే పరిమితం చేయమని మేము అప్పీల్ చేశాము. వారు ఇక్కడ లేరు కాబట్టి మేము అప్పీల్ చేశాము. దానిని ప్రజాస్వామ్యయుతంగానే ఆలోచించి, పరిష్కరించడం కోసం దానిని రద్దుచేసి, ప్రధాన ప్రతిపక్షం పాల్గొనే అవకాశం కల్పించాలి. అది హుందాతనంగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- వారు అడగడం లేదా?

శ్రీ పి. వెంకటేశ్వరరావు:- వారు అన్నారు ప్రధాన ప్రతిపక్షం ఉండాలని కోరు [illegible] గారికి నిన్న అప్పీల్ చేశాము. అందుకని దయచేసి ఆలోచించమని నేను రిక్వెస్టు చేస్తున్నాను. తమరు ఉన్నారు. మేము ప్రతిపక్షాలం అప్పుడు సభలో ఉన్నాము.

شری ابراہیم بن عبداللہ مسقطی (یاقوت پورہ):۔ کل میں روشیا صاحب سے گذارش کیا تھا کہ بڑی اپوزیشن پارٹی 00
کو جو معطل کیا گیا ہے انھیں پھر ایوان میں آنے کیلئے کہنا چاہیئے ۔ جب کانگریس پارٹی اپوزیشن میں تھی ان سے زیادہ گڑبڑ کئے
تھے ۔ خود ڈی کے سمر سمہا ریڈی صاحب بھی شامل تھے ۔ یہ کوئی نئی بات نہیں ہے ۔

شری ڈی کے سمر سمہا ریڈی :۔ مسقطی صاحب میں آپ سے عرض کرنا چاہتا ہوں کہ اس طریقہ کا برتاؤ
کبھی نہیں ہوا ہے ۔ ان لوگوں سے غلطی ہوئی ہے ۔ اس غلطی کا اعتراف بھی نہیں کر رہے ہیں ۔ ان لوگوں کو " ***
بولے تو چائے گرم کی بات " ہے ۔

మిస్టర్ స్పీకర్:- దేర్ యీజ్ నో అప్పీల్. దేర్ యీజ్ నో పాయింట్ ఆఫ్ ఆర్డర్. *** అన్న పదాన్ని నేను ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సిగ్గులేదు అనే పదాన్ని మీరు తీసేయరు. కానీ *** అంటే మీకు తప్పు అయిందా?

మిస్టర్ స్పీకర్:- ఒకరి మనస్సు నొప్పించకుండా ఉండాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇది చాలా కొత్త టైప్ ఆఫ్ నిర్వచనం.

مسٹر اسپیکر :۔ سمر سمہا ریڈی صاحب لیگل بات کرتے تھے وہ ایسی گڑبڑی نہیں کرتے تھے ۔ آپ جو بات کئے ہیں وہ
اس سے ناراض ہیں ۔ میں بھی اسوقت اپوزیشن میں آپ لوگوں کے ساتھ تھا جب کبھی بھی بات کرتے تھے لیگل بات کرتے تھے ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ میرے حافظہ میں آج بھی یہ بات ہے ۔

مسٹر اسپیکر :۔ وہ لیگل بات کرتے تھے ۔ تلگو دیشم پارٹی کی جانب سے اپیل ہونی چاہیئے ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ رگھوما ریڈی صاحب ابھی تو کہے ہیں ۔

شری ڈی کے سمر سمہا ریڈی :۔ میری آپ سے گذارش ہے کہ ان لوگوں کی طرف سے کوئی اپیل نہیں کی جا رہی ہے ۔
ایسا محسوس ہوتا ہے کہ انھوں نے کوئی غلطی نہیں کی ہے ۔ وہ جو کچھ بھی کریں بالکل ٹھیک ہے ۔

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- ప్రధాన ప్రతిపక్షంలో మెజారిటీ సభ్యులు ఇక్కడలేరని చెప్పాము. వారు ఉండే విధంగా ప్రజాస్వామిక పద్ధతిలో ఈ హౌజ్ నడపడానికి కావలసిన చర్యలు తీసుకోమని చెప్పాను. ప్రజాస్వామికంగా వీరికుండే ఏ చర్య అయినా తీసుకోమన్నాము.

---

***Expunged as ordered by the Chair.

شری ابراہیم بن عبداللہ مسقطی :- ہم سب یہی آپ سے استدعا کر رہے ہیں کہ ان ممبرس کو جو معطل ہوئے انھیں ایوان میں آنے کیلئے کہا جائے ۔

శ్రీ ఎమ్ రఘుమారెడ్డి:- అప్రజాస్వామిక పద్ధతిలో హౌజ్ నడపించదలచుకుంటే మాకరే ఆఫ్ ది హౌజ్ చేయదలచుకుంటే చేసుకోండి. మాకు అభ్యంతరం లేదు. మేము ప్రజాస్వామికబద్ధంగా హౌజ్ నడిపిస్తామని చెప్పాము.

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారి మాట విన్న తరువాత ఏమి యాక్షన్ అనేది ఉంటుంది. తరువాత నో డిస్కషన్.

శ్రీ కె. రోశయ్య:- ఎవరు ఏమి మాట్లాడినాకూడా సభను ప్రజాస్వామికంగా, పద్ధతిలో నడుపుకుందామనే అభిప్రాయం నిండుగా ఉన్న పార్టీగా, నిన్న జరిగిన దానిని మరచిపోయి ఈ క్షణం నుండయినా శాసనసభ సమావేశాలు హుందాగా నిబంధనలకు అనుగుణంగా ఎంత తీవ్రమయిన విషయంలో అయినా నిబంధనలకు అనుగుణంగా వారు ప్రస్తావన చేయవచ్చు, జవాబు చెప్పవలసిన బాధ్యత మాకూ ఉంది. ఎవరి బాధ్యతను వారు గుర్తించి సభను నడుపుకుందామని మనవిచేస్తూ తమ అనుమతితో మూవ్ చేస్తాను.

Mr. Speaker:- Yes.

Sri K. Rosaiah:- With your permission, I beg to move: "that the suspension of the Members made by the House yesterday may be revoked.

Mr. Speaker:- Motion moved.

The Question is:

That the suspension of the Members made by the House yesterday, may be revoked."

(Pause)

Motion was carried and the suspension of the Members was revoked.

ప్రశ్నలు — వాగ్రూప సమాధానాలు

## పురపాలక ప్రాంతాలలో దెబ్బతిన్న రోడ్లు, మురుగు కాలువల మరమ్మతు

. 21—

*9477-(డి)— శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-II):— పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పురపాలక ప్రాంతాలలో రోడ్లు, మురుగు కాలువలు పూర్తిగా దెబ్బతిన్న విషయం వాస్తవమేనా;

(ఆ) నిధులకొరత కారణంగా పురపాలక సంస్థలు దెబ్బతిన్న రోడ్లకు, మురుగు కాలువలకు మరమ్మతులు చేపట్టలేని స్థితిలో ఉన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, పురపాలక సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, ప్రజల అవసరాలను తీర్చుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ ఎమ్. నరసింహా రెడ్డి).— (అ) కాదండి.

(ఆ) (ఇ) మునిసిపాలిటీలలో రోడ్లు, మురుగు కాలువల మరమ్మత్తుంకోసం ఖర్చు చేసిన మొత్తాలను మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలను చూపే వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

**వివరణ**

1992–93 సంవత్సరంలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నిర్వహణ కోసం మునిసిపాలిటీలు తమ స్వంత నిధులనుండి రూ. 1569 లక్షలు ఖర్చు చేశాయి. 1993–94 సంవత్సరంలో, పై పనుల కోసం అన్ని మునిసిపాల్టీలు రూ. 14.71 లక్షల మొత్తాన్ని ఖర్చు చేశాయి.

మునిసిపలు నిధులతోపాటు అదనంగా, రోడ్ల మరమ్మతులు/నిర్మాణం మొదలైన వాటిని చేపట్టడానికి ప్రభుత్వం ఈ క్రింది గ్రాంటులను విడుదల చేసింది.

| | | (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1992–93 | | 1632.75 |
| 1993–94 | | 493.73 |
| 1994–95 | | 300.00 |
| | మొత్తం | 2430.48 |

తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టు క్రింద మునిసిపలు రోడ్లు మురుగు కాలువలపై క్రింది మొత్తాలను ఖర్చు చేయడమయింది.

(రూ. లక్షలలో)

| | | |
|---|---|---|
| 1990–91 | – | 325.02 |
| 1991–92 | – | 1015.00 |
| 1992–93 | – | 522.00 |
| 1993–94 | – | 163.00 |
| | మొత్తం | 2025.02 |

మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరచడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

1. వృత్తి పన్ను ద్వారా వచ్చే రాబడులలో 85 శాతాన్ని ఇప్పుడు మునిసిపాలిటీలకు ఇచ్చివేయడమవుతున్నది. ఇందుమూలంగా, రూ. 9.00 కోట్ల అదనపు మొత్తాలను వారికి సమకూర్చడమయింది.

2. తలసరి గ్రాంటును 0.90 పైసల నుండి రూ. 4.00 లకు పెంచడం జరిగింది. ఇందుమూలంగా, రూ. 4.95 కోట్ల అదనపు మొత్తాన్ని వారికి బదిలీ చేయడమవుతున్నది.

3. ఆస్తి పన్నులు, నీటి రేట్లు, ఇతర ఛార్జీల సవరణ ఫలితంగా మునిసిపాలిటీలకు ఒక పూర్తి సంవత్సరంలో రూ. 30.00 కోట్ల మేరకు అదనపు వసూళ్లు సమకూరగల అవకాశం ఉంది.

శ్రీ మహమ్మద్ జానీ:– నా ప్రధానమయిన ప్రశ్న ఏమనగా, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మునిసిపాలిటీలలో, పట్టణ ప్రాంతంలో రోడ్లుగానీ, డ్రైన్సుగానీ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. వాటిని బాగుచేయవలసిన ఆవశ్యకతను సూచిస్తూ, ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. దురదృష్టవశాత్తు మంత్రిగారు ఒక సుదీర్ఘమయిన స్టేట్‌మెంట్ ఇచ్చారు. అన్నీ అవాస్తవాలతో కూడుకొన్నది. అడిగిన ప్రశ్నకు సరయిన జవాబు కాకుండా ఉండే విధంగా ఈ టేబుల్‌మీద పెట్టడం జరిగిందని తమ దృష్టికి తెస్తున్నాను. ప్రధాన ప్రశ్నకు సమాధానం ఈ స్టేట్‌మెంట్ చెప్తున్నది. 1992–93, 1993–94, 1994–95 ఈ 3 సంవత్సరాలకుగాను 112 మునిసిపాలిటీలకు రూ. 24 కోట్లు కేటాయిస్తే, ఈ పట్టణ ప్రాంత అభివృద్ధికి మంత్రిగారి సమాధానం ఎంత చిత్తశుద్ధితో ఉందో తెలుస్తుంది. ఈ రాష్ట్రానికి వస్తున్న రెవిన్యూలో 90 శాతం పట్టణ ప్రాంతం నుండి వస్తోందని తమద్వారా మనవిచేస్తున్నాను. సేల్స్ టాక్స్, వెల్త్ టాక్స్, ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్ వల్ల వేలాది కోట్ల రూపాయలు పట్టణ ప్రాంతాల నుండి తీసుకొస్తే, పట్టణాలు అధ్వాన్న స్థితిలో ఉంటే, ఇటువంటి సమాధానాన్ని నేను ఆశించలేదు. కేవలం మేగర్

అమౌంట్ రూ. 24 కోట్లు / 112 / 3 లెక్కవేస్తే కొన్ని లక్షల రూపాయలు ఒక్కో మునిసిపాలిటీకి వచ్చే దౌర్భాగ్య పరిస్థితిలో ఈ అలాట్‌మెంట్ రిటర్న్స్ ఉన్నాయని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. అందుకు ప్రభుత్వం న్యాయమయిన వాటాగా మునిసిపాలిటీలు ఆదాయాన్ని తిరిగి ఇవ్వవలసిన ఆవశ్యకతను ఆలోచిస్తుందా? లేదా ముఖ్యంగా ఇప్పుడున్న మునిసిపాలిటీలకు వచ్చే ఆదాయంతో జీతభత్యాలకు సరిపోతుందా. జీతభత్యాల భారం ప్రభుత్వం భరిస్తోందా లేదా? అంతేకాకుండా ఈ రోజు ఉన్న పరస్థితి ప్రభుత్వం దృష్టికి నా ప్రశ్న ద్వారా తీసుకువచ్చాను.

మిస్టర్ స్పీకర్:- మీరు ప్రశ్న కన్నా ఎక్కువ డిమాండ్ మీద మాట్లాడేటట్లు ఉంది. ఇప్పుడు గం. 9.30 ని॥లు అయింది. ప్రశ్న వేసే విధంగా వేయండి. ఇవన్నీ నేను చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ మహమ్మద్ జానీ:- జనరల్‌గా మొదటి ప్రశ్న. అందులోనూ చాలా ముఖ్యమయిన ప్రశ్న.

మిస్టర్ స్పీకర్:- ఏమయినా క్వశ్చన్ అవర్, క్వశ్చన్ అవరే. మీకు తెలియనిది కాదు. I sould not say and I sould not remind you all these things. You were the Minister and you were the Member right from the beginning, when I was also a Member in the Opposition. Please put up the question.

శ్రీ మహమ్మద్ జానీ:- సభ తీవ్రతనుబట్టి తమ దృష్టికి తెస్తున్నాను. పట్టణ ప్రాంత పరిస్థితులు బాగా లేవు. అందుకు నా మొదటి ప్రశ్న పట్టణ ప్రాంతంలో వస్తున్న ఆదాయంనుండి ప్రభుత్వం తిరిగి తగిన న్యాయమయినవాటా మునిసిపాలిటీలకు ఇస్తుందా? రెండవది, మునిసిపాలిటీలకు వస్తున్న ఆదాయంలో ఎక్కువ భాగం జీతభత్యాలకు పోతోంది. జీతభత్యాలను ప్రభుత్వం భరిస్తుందా. మూడవది, ఈనాడు ఆంధ్ర రాష్ట్రాలతోబాటు గుంటూరు మునిసిపాలిటీక్ ఇలాంటి అధ్వాన్న పరిస్థితి ఉంది. దీనిని బాగు చేయడం కోసం వెంటనే నిధులు మంజూరు చేస్తారా?

శ్రీ ఎమ్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులు జానీగారు ప్రశ్న అడిగారు. దానికి సమాధానం చెప్తున్నాను. మూడు సంవత్సరాలపాటు వారుకూడా మంత్రిగా ఉన్నారు. ఈరోజు పట్టణ ప్రాంతంనుండి 90 శాతం ఆదాయం వస్తోందని చెప్తున్నారు. పట్టణ ప్రాంతాలకు ఆ మూడు సంవత్సరాలు మాత్రం ఎన్నడూ ఈ ప్రశ్న ఉత్పన్నం కాలేదు.
9.10 బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్‌లో కానీ, సోషల్ వెల్ఫేర్‌లో కానీ, ఈ రోజు ప్రభుత్వంకి ఎన్నో
ఉ. బాధ్యతలు ఉన్నాయి దాంట్లో భాగంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కూడా ఉంది. మా ప్రభుత్వము అధికారములోకి వచ్చిన తరువాత మునిసిపాలిటీలను మెరుగుపరచడానికి ఎన్నో ప్రయత్నాలు చేశాము. గ్రాంట్లు కూడా పెంచాము. వారు గుంటూరు పట్టణానికి చెందిన

వారు కాబట్టి గుంటూరు మునిసిపాలిటీ గురించి ప్రస్తావన తెచ్చారు ఒక్క గుంటూరులో 1992-93 వ సంవత్సరానికి 35·16 లక్షలు ఇచ్చారు. అలాగే 1993-94 లో 25 లక్షలు ఇచ్చాము. స్కైక్లోన్ ఎమర్జెన్సీ రికన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు క్రింద 105 లక్షలు ఇచ్చాము. మొత్తము గవర్నమెంటు గ్రాంటు ఈ ప్రకారంగా 21 ·16 లక్షలు ఇచ్చాము. Amount spent on Guntur municipality from internal resources on roads and drains 1992-93 లో 73·75 లక్షలు 1992-93 డ్రైన్స్ కొరకు 12·35 లక్షలు మొత్తము 86·10 లక్షలు 1992-93 వ సంవత్సరంలో ఖర్చు చేశారు. 1993-94 వ సంవత్సరంలో ఒక్క గుంటూరు పట్టణానికి వారి యొక్క రిసోర్సెస్ నుంచి 61·72 లక్షలు 1993-94 లో డ్రైన్స్ కొరకు 234 లక్షలు, 63·06 లక్షలు మొత్తం ఈ ప్రకారంగా గుంటూరు మునిసిపాలిటీ నిధుల నుంచి 150 లక్షల 16 వేలు రోడ్లు, డ్రైన్స్ నిర్మాణం గురించి ఖర్చు పెట్టాము. ఈ ప్రకారంగా మొత్తం 365 లక్షలు 32 వేలు ఖర్చు పెట్టాము. అక్కడ గుంటూరు రోడ్డు పొడవు 818 కి మీ. ఉంది ఈ ప్రకారంగా ఉన్న జిల్లాలు తీసుకొంటే అన్ని మునిసిపాలటీలు తీసుకొంటే మరి అంత డబ్బు.... నేను ఎప్పుడూ చెప్పలేదు అన్నీ సక్రమంగా నడుస్తున్నాయి అని, అన్ని బాగు చేశామని మెరుగు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ జానీ:- పట్టణ ప్రాంతం నుంచి వస్తున్నది రాష్ట్ర రెవిన్యూలో న్యాయమైన వాటా మునిసిపాలిటీకి తిరిగి ఇస్తారా? ఒకటి. 2 మునిసిపాలిటీ సిబ్బంది యొక్క జీతభత్యాలు ప్రభుత్వం భరిస్తుందా? 3. ఈ సంవత్సరం ఈ రోజు ఉన్న పరిస్థితి మీట్ అవడానికి ఎంత డబ్బు ఇస్తారు అని ఉప ప్రశ్నలు వేశాము. వాటికి సమాధానం రాలేదు, దయచేసి నన్ను కరుణించి మంత్రిగారి దగ్గర నుంచి సమాధానం ఇప్పించండి.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- ఇప్పుడు ప్రభుత్వం దగ్గర నుంచి జీతభత్యాలు ఇస్తారా? ఇవ్వరా అన్న దానికి సమాధానం వారికి తెలుసు. మొన్న మునిసిపల్ సిబ్బంది సమ్మె చేసినపుడు ఖచ్చితంగా చెప్పాము ప్రభుత్వం నుంచి ఇవ్వడానికి వీలు లేదు. ఇప్పుడు "క్రొత్త ప్రాపర్టీ టాక్స్ సిస్టమ్" ఈ ప్రభుత్వం తెచ్చిన తరువాత పర్ ఏరియా స్క్వేర్ ఫీట్ అసెస్‌మెంట్ ఏర్పాటుచేసి క్రొత్త టాక్స్ సిస్టమ్ ఏర్పాటుచేశాము. దాంతో అదివరకు 45 కోట్లు వస్తూ ఉంటె ఇప్పుడు 25 కోట్లు ఎక్కువగా రావడానికి అంచనా ఉంది. రివిజన్ ఆఫ్ వాటర్ చార్జెస్ దీంట్లో కూడా 8 కోట్లు అదివరకు వస్తూ ఉంటే ఇప్పుడు 18 కోట్లు రావడానికి అవకాశం ఉంది. ఇది ఎన్‌హాన్స్‌డ్ ప్రొఫెషన్ టాక్స్ కాంపెన్‌సేషన్ అదివరకు శ్రీ రామారావు ప్రభుత్వంలో మూడేండ్ల ఆవరేజ్ తీసుకుని ఏ ఒక్క ఏడాదిలో ఎక్కువగా ఉండేదో అటు వంటిది ఇప్పుడు 85 శాతం ఇస్తున్నారు. దీంతో 9 కోట్లు ఆదాయం పెరిగింది. ఎన్‌హాన్స్‌డ్ పర్‌క్యాపిటా గ్రాంటు 90 పైసలు పర్ హెడ్ ఇస్తే ఇప్పుడు నాలుగు రూపాయలు చేశారు. దీంతో నాలుగు కోట్లు రూపాయలు ఎక్కువగా పెరిగింది. కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ ఫండ్ గురించి కూడా ప్రయత్నం చేస్తున్నాం అధ్యక్షా. ప్రభుత్వం వారి

దాంని ఇంకా ఎక్కువ గ్రాంట్లు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ పరిస్థితిలో ఇంతకంటే ఎక్కువగా చెప్పడానికి ఏమిలేదు అధ్యక్షా.

శ్రీ మహమ్మద్ జానీ – పట్టణాలనుంచి వచ్చిన ఆదాయంలో ప్రభుత్వం మునిసి పాలిటీలకు ఇస్తుందా? ఈ సంవత్సరం ఎంత ఇస్తారు. సింపుల్ క్వశ్చన్ అధ్యక్షా, సంక్షిప్తంగా జవాబు ఇవ్వవచ్చు. ఇస్తే ఇస్తాను అనవచ్చు లేకపోతే లేదు అనవచ్చు.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– నేను మొదటిలోనే సమాధానం చెప్పాను. జానీగారు కూడా క్యాబినెట్ మెంబర్‌గా మూడు సంవత్సరాలు ఉన్నారు, అది నేను ఎట్లా చెపుతాను, క్యాబినెట్ డెసిషన్ తీసుకోవాలి.

శ్రీ మహమ్మద్ జానీ:– శాసనసభ్యుడిగా ప్రశ్న నేను వేస్తే నా మంత్రి పదవి గుర్తు చేస్తారేమండి.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు–2):– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం రాలేదు – ఈ మధ్యకాలంలో మునిసిపల్ సిబ్బంది సమ్మె చేయడం జరిగింది, ఆ సమ్మె కాలంలో జీతం ఇచ్చే విషయాలు పరిష్కరించలేదు. ఆ యూనియన్ నాయకులు హైదరాబాద్ చుట్టూ తిరుగుతున్నారు, ఆ సమ్మె కాలంలో జీతము ఇచ్చే విషయం ఎప్పుడు పరిష్కారం చేస్తారు? అలాగే 'గుంటూరు' కాస్తా 'గుంటలూరు' అయిపోయింది. 150 లక్షలు ఏ రూపములోనూ చాలవు, మరి గుంటూరు లాగానే ఇతర పట్టణాలు ఉన్నాయి అక్కడ రోడ్లు బాగుచేయడానికి ప్రత్యేకమైన నిధి ఏర్పాటుచేస్తారా?

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– ప్రయత్నం చేస్తామని నేను చెప్పాను ఎందుకంటే గుంటూరు పట్టణం గురించి ఈ రెండు సంవత్సరాలలో 365.32 లక్షలు ఇచ్చాము ఇలా మొత్తం మునిసిపాలిటీలలో నేను ఏ మునిసిపాలిటీకి ఎంత డబ్బు ఇచ్చింది నేను ఒక పట్టిక ద్వారా ఇచ్చాను. ఇప్పుడు ఫైనాన్స్ శాఖ కానీ, ప్రభుత్వం కానీ మాకు గ్రాంట్లు రిలీజ్ చేయకపోతే నేను ఫండ్స్ ఎట్లా ఇస్తాను. కాబట్టి ఈ మేరకు గవర్నమెంటును అభ్యర్థిస్తాను, ఆర్థికశాఖ మంత్రిగారిని కూడా అభ్యర్థిస్తాను. ఎక్కువ డబ్బు ఇస్తే తప్పనిసరిగా మీకు ఇస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, ఎ.కి సమాధానం ఇస్తూ లేదండి అని మంత్రిగారు తెలిపారు: మంత్రిగారికి తెలుసు మునిసిపాలిటీల పనితీరు ఏవో ముఖ్యమైన రోడ్లు, మాత్రమే టేకప్ చేస్తున్నారు మిగిలిన రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది, డ్రైనేజీ సిస్టమ్ కొన్నిచోట్ల సరిగా లేనే లేదు, అయితే వారు చెప్పిన దాంట్లో డబ్బుల కొరత అని చెప్పారు, ఇప్పటికైనా మీరు ఏదైనా మాస్టర్ ప్లాన్ క్రింద ఎన్ని సంవత్సరా లలో ఈ పరిస్థితిని బాగుచేయదలచుకొన్నారు. ఇప్పుడు మీరు సూచించిన మూడు అదనపు

ఆదాయవనరులే కాకుండా ఇంకా ప్రత్యేక వనరులు సమకూర్చే చర్యలు తీసుకొంటారా? సమకూర్చుకోవడానికి చర్యలు తీసుకొంటారా

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- అధ్యక్షా, సభ్యుని ప్రశ్నకు సమాధానం చెపుతూ, మేము ఏ నిధులు ప్రభుత్వ గ్రాంటుగా ఇస్తున్నామో దానికి ఒక నిబంధన ఏర్పాటుచేశాము. 60 per cent to be spent on main roads and 40 per cent to be spent on sub-lanes. ఖర్చు పెట్టాలని తీసుకొన్నాము. మెయిన్ రోడ్సుతోబాటు డ్రైన్స్ కూడా రిపేర్లు చేయడం జరుగుతోంది. ఇంకో ప్రశ్న అడిగారు, మాస్టర్ ప్లాన్ ఉందా అని ఇంకా ఏమైనా ప్రభుత్వం నుంచి నిధులు అడుగుతున్నారా అని దానికి వన్ రోడ్ టాక్స్ క్రింద 20 కోట్ల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఒక ప్రతిపాదన ఉంది, వారు ఆలోచించుతున్నారు ఇంకా క్రొత్త యాక్టు ప్రకారంగా ఫైనాన్సు కమీషన్ వేశారు ఏ నిధులు నుంచి మునిసిపాలిటీలకు, గ్రామ పంచాయితీలకు ఇవ్వాలి అన్నది ఫైనాన్సు కమిషన్ ఏర్పాటుచేస్తుంది. ఇప్పుడు ప్రస్తుత ఆరుణంలో ప్రభుత్వం నుంచి ఎక్కువ మోతాదులో నిధులు రావడానికి ప్రయత్నం చేస్తున్నాము.

شری سید سجاد ۔ جناب اسپیکر صاحب بلدیہ کے منسٹر صاحب کو ہمیشہ یاد دلاتا رہا کہ میرے حلقہ میں ایک نالہ ہے دارالسلام کے پاس ہے وہاں پر اسکا سلاب ٹوٹ گیا ہے اسمیں ایک لاری گر گئی تھی ایک بچہ بھی گر گیا تھا اسپر سلاب ڈالنے کیلئے میں اسپیشل آفیسر کو توجہ دلایا تھا لیکن آج تک بھی کوئی توجہ نہیں دیجا رہی ہے ۔ میں منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ فوری طور پر نالہ پر سلاب ڈلوایا جائے ۔

مسٹر اسپیکر ۔ سوال ایسا نہیں ہونا چاہیئے بلکہ یہ کہنا چاہیئے کہ نالہ کا سلاب ٹوٹ گیا ہے اسپر سلاب جلد سے جلد ڈلا دیا جائے ۔

شری ایم ۔ نرسمہا ریڈی ۔ ہمیں بہلانے اور دھوکہ دینے کی ضرورت نہیں ہے ۔ میں جو بھی کہتا ہوں ٹھیک طور پر کہتا ہوں ۔ مجھے جھوٹ بولنے کی عادت نہیں ہے ۔ میں اسپیشل آفیسر کو فوری مرمت کرنیکی ہدایت دونگا ۔

## సుజాతానగర్‌ను అనుసూచిత ప్రాంతంగా ప్రకటించుట

22-

*9482-(క్యూ)- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), కె. భిక్షం (బూర్గంపాడు), వి. నారాయణరావు (మునుగోడు), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), ఎమ్.టి. చౌహాన్ (దేవరకొండ):- ఆర్థిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖమ్మం జిల్లా, కొత్త గూడెం మండలంలోని సుజాతానగర్ (సిరిపురం)ను జి.ఓ.ఎమ్ఎస్.నెం.217/9/92 ద్వారా అనుసూచిత ప్రాంతంలో ఉన్నట్లుగా ప్రభుత్వం పొరపాటున ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) కాయినచో, దానిని సరిదిద్దుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యఏమి?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) అవునండీ. 28.12.1991 తేదీగల ఆర్థిక, ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.టి.ఎ.) శాఖ వారి ఎంఎస్.నెం.297 జి.ఓ.లో సుజాతానగర్ (సిరిపురం) గ్రామాన్ని ప్రతికూల వాతావరణ భత్యం అనుమతించే అనుసూచిత గ్రామాల జాబితాలో చేర్చడమయింది.

(ఆ) ఖమ్మం జిల్లా కలెక్టరు నుండి అందిన నివేదిక ఆధారంగా, సుజాతానగర్ (సిరిపురం) గ్రామాన్ని అనుసూచిత గ్రామాల జాబితాలో నుండి తొలగిస్తూ 24.5.1994 తేదీగల ఆర్థిక, ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.టి.ఎ.) శాఖ వారి జి.ఓ.ఎంఎస్.నెం.232 లో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, చాలా సంతోషం, వారు కరెక్ట్ చేశారు, ఇలాగే ప్రతికూల ప్రభావం ఉన్న గ్రామాలు ఉన్నాయి అటువంటివి కూడా కన్సిడర్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– ప్రభుత్వానికి సమాచారము అందిన వెంటనే తప్పకుండా చర్య తీసుకొంటాము, శ్రీ నాగేశ్వరరావుగారి దగ్గర అటువంటి సమాచారం ఉంటే తప్పక పంపించండి, మేము వాటిని కరెక్ట్ చేస్తాము.

## ఎ.పి.డి.డి.సి.ఎఫ్.చే బి.టెక్. పట్టభద్రులకు ఉపాధి

23–

*9483–(వి)–సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్), డి. రాజగోపాల్ (ఆచంట), కె. రాములు (ఇబ్రహీంపట్నం):– పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ బి.టెక్. (పాడి పరిశ్రమ సాంకేతిక విజ్ఞానం) పట్టభద్రులను ఎ.పి.డి.డి.సి.ఎఫ్. వారు ఉద్యోగాలలో నియమించుటలేదను విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్రంలో బి.టెక్. (పాడి పరిశ్రమ సాంకేతిక విజ్ఞానం)ని వృత్తి సంబంధమైన డిగ్రీగా గుర్తించడం జరుగుతున్నదా; లేనిచో, అందుకుగల కారణములేవి?

పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):– (అ) లేదండీ, 1993 మే నెలలో ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య కొన్ని ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ నిర్వహించినపుడు బి.టెక్. (డైరీ టెక్నాలజీ) పట్టభద్రులు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు. అందువల్ల వ్యవసాయ విశ్వవిద్యాలయంనుండి ఉత్తీర్ణులయిన బి.టెక్. పట్టభద్రులను నియమించే సందర్భం ఇంతవరకు రాలేదు.

(ఆ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 1991లో ఈ కోర్సును ప్రారంభించింది. ప్రాసెస్సింగు సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ డైరీ మేనేజర్లు, అసిస్టెంట్ క్వాలిటీ కంట్రోల్ అధికార్లవంటి పదవికి ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య నిర్వహించే రిక్రూట్‌మెంట్‌కు దీనిని ఒక వృత్తిపరమైన కోర్సుగా పరిగణించవచ్చును.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 9.20 వారు 1991లో బి.టెక్. (డైరీ టెక్నాలజీ) ప్రారంభించారని చెపుతున్నారు. మరి 1993 ఉ. సంవత్సరంలో వారు నిర్వహించిన పరీక్షలకు ఎవరూ హాజరు కాలేదు, కనుక వాళ్లను తీసుకోలేదన్నారు. అసలు వారి సమాధానంలో కోర్సు ప్రారంభించాక కూడా అభ్యర్థులు లేకపోవడానికి కారణం ఏమిటి? ఈ కోర్సు ఎన్ని సంవత్సరాలది? రెండోది ప్రాసెసింగు సూపర్‌వైజర్లు, అసిస్టెంటు డైరీ మేనజర్స్, అసిస్టెంటు క్వాలిటీ కంట్రోలర్స్ వంటి అధికారుల పదవులకు ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య నిర్వహించే రిక్రూట్‌మెంట్‌కు వృత్తిపరమైన కోర్సుగా పరిగణించడం అన్నది కొనసాగిస్తారా? ఇవి పరిమితమైన పోస్టులా? ఎంతమందిని తీసుకున్నారు? దీనికొరకు పత్రికల్లో ప్రకటించారా? ఈ కోర్సుకొరకు యికముందు కూడా తీసుకుంటారా లేదాన్న వాటికి సమాధానాలు చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– బి.ఎస్‌సి. డైరీ టెక్నాలజీ కోర్సును 1983–84లో ప్రారంభించారు. ఇంతవరకూ ఈ డిగ్రీ పుచ్చుకున్న వారు మొత్తం 57 మంది మన రాష్ట్రంలో వున్నారు. అందులో చాలా మంది ఇతర రాష్ట్రాలకూ, ఇతర దేశాలకూ వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారు. కొందరు మన డైరీ ఫెడరేషన్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. మిగిలిన వారు ప్రైవేటురంగంలో పనిచేస్తున్నారు. ఈ కోర్సును ప్రారంభించిన తరువాత 1991లో ఎన్.డి.ఆర్.ఎల్ (ఎన్.డి.ఆర్.ఎల్.) మరి అగ్రికల్చరల్ యూనివర్శిటీ వారూ కలిసి ఇంతకుముందున్న నాలుగున్నర సంవత్సరాల బి.ఎస్‌సి. టెక్నాలజీ కోర్సును, బి.టెక్. డైరీ టెక్నాలజీ కోర్సుగా మార్చి, ఈ రోజు దేశం మొత్తంలో ఒకే విధమైన తరహాలో ఈ డిగ్రీని ప్రారంభించారు. ఈ విద్యకు సంబంధించిన పోస్టులు 43 వున్నాయి. ఇదివరకు క్వాలిఫై అయిన వారు లేక ఈ పోస్టులకు అభ్యర్థులు అప్లై చేసుకోలేదు. ఇప్పుడు అర్హులైన వారు మళ్లీ అప్లై చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన కాలేజీ కామారెడ్డిలో కూడా ఒకటి వుంది. దానినుండి కూడా పట్టభద్రులు వస్తున్నారు. కామన్‌గా ఇక్కడి వారినీ, వారికీ కలిపి అందరినీ అర్హులుగా కన్‌సిడర్ చేస్తున్నాము.

శ్రీ డి. రాజగోపాల్:– మంత్రిగారూ అందరు అభ్యర్థులూ అప్లై చేశారా? అసలు పాడిపరిశ్రమశాఖవారు అడ్వర్టైజ్ చేస్తారా? మరి ఈ బి.టెక్ డైరీటెక్నాలజీ కోర్సు వారికి ఎలిజిబిలిటీ యిచ్చారా? మరి ఈ ఫిలప్ చేయబోయే 43 పోస్టుల గూర్చి ఎందులో అనౌన్స్ చేస్తున్నారు? మరి దీనిని వృత్తి కోర్సుగా గుర్తించాలి. మా రిక్వెస్టు ఏమిటి అంటే ప్రొఫెషనల్ గ్రాడ్యుయేషన్ కోర్సుగా ఇది జి.ఓ. క్రింది ఎప్పటికి గ్రహిస్తారు?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– గౌరవ సభ్యుల సూచనలను తప్పకుండా చూస్తాం· మాకు ఈ విషయమై రిప్రజెంటేషన్స్ వచ్చాయి· అధికారులకు ఆదేశాలు యిచ్చాం గానీని వృత్తి కోర్సుగా పరిగణించే అమెండ్‌మెంట్ అతి త్వరలో చేస్తాము·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– సభ్యుడు సూటిగా అడిగినా మీరు యిచ్చిన జవాబులో కోర్సు 1983లో ప్రారంభించారు, మొత్తం 57 మంది అర్హులు వచ్చారు. ఇప్పుడు 43 పోస్టులు వున్నాయి. అయినా అర్హులైన వారు లేక పోస్టులు అలాగే వుండి పోయాయి అంటున్నారు· ఇచ్చిన ప్రశ్న వేరొగా వుంది· అసలు కోర్సు ఎందుకు ప్రారంభించబడింది? ఈ కోర్సును చదివిన వారి కోసం నిర్ణయించబడిన పోస్టులు వుండగా ఆ పోస్టులకొరకు దరఖాస్తులు రావేమ అనడం అసమంజసం· కనుక మీరు అవసరాన్ని దృష్టిలోపెట్టుకుని ఈ కోర్సును ప్రారంభించారా? దీనిని కొనసాగిస్తారా? ఇప్పుడు ఉత్తీర్ణులైన వారిని ఉపాధి కల్పిస్తారా మాకు చెప్పండి?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– ఈ బి·టెక్· డెయిరీ టెక్నాలజీ పాస్ అయిన విద్యార్థులు యింకా బయటికి రాలేదు· వారు 1994 నవంబరులో పరీక్షలు ముగించి బయటకు రాబోతున్నారు· బి·ఎస్‌సి· డెయిరీ టెక్నాలజీ వాళ్ళు చాలా మంది ఉద్యోగాలలో వున్నారు· ఈ ఖాళీ పోస్టుల కోసం అడ్వర్టైజ్ గతంలోకూడా చేశారు· ఇప్పుడు వున్న వారిని రిక్రూట్ చేస్తాము· భవిష్యత్తులో కూడా అడ్వర్టయిజ్ చేస్తాం·

శ్రీ బి· వెంకటేశ్వరరావు·– అధ్యక్షా, మరి ఈ బి·టెక్· డెయిరీ టెక్నాలజీ చేసిన

·50 వాళ్ళు ఏమి కావాలి? బి·టెక్· వాళ్ళ అవసరం ఉందా లేదా, బి·టెక్· డెయిరీ టెక్నాలజీ కోర్సు ప్రారంభం చేసిన తరువాత వాళ్ళను రిక్రూట్ చేసే అవకాశం ఉందా లేదా? మీరు వాళ్ళు 1994లో బయటకు వస్తారు అన్నారు· మేము ప్రశ్న అడిగేముందు వాళ్ళు దరఖాస్తు పెసుకోలేదు అన్నారు· ఎన్ని సంవత్సరాల కోర్సు అని నేను అడుగుతున్నాను· కాబట్టి ఇకముందు తీసుకొనే గ్యారంటీ ఉందా? వాళ్ళ అవసరం ఉందా లేదా?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రశ్న, సమాధానం రెండు వారె చెప్పారు· విద్యార్థులు బి·టెక్· కోర్సు పూర్తి చేసి బయటకు రాలేదు· వాళ్ళ అవసరం ఉండే కోర్సు ప్రారంభించడం జరిగింది· అగ్రికల్చర్ యూనివర్శిటీ ద్వారా రో కోర్సు ప్రారంభించారు· ఇది 4 సంవత్సరాల కోర్సు· నవంబరు, 1994లో మొట్టమొదటి బ్యాచి బయటకు వస్తుంది· వాళ్ళ అవసరం చాలా ఉంది· చాలా డిమాండు ఉంది· నాట్ ఓన్లీ ఫ్రంమ్ గవర్నమెంటు సెక్టార్, ప్రైవేట్ డెయిరీలు కూడా చాలా వస్తున్నాయి· మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి· బి·టెక్· స్టూడెంట్స్ ఎవరైతే ఉన్నారో వాళ్ళకోసం కొన్ని పోస్టులు ఎడ్వర్‌టైజ్ చేయడం జరుగుతుంది·

Sri K.R. Suresh Reddy (Balakonda):- Mr. Speaker, Sir, I would like to put a question though it is not directly related to the subject. In the last couple of years we have seen the Department of Animal Husbandry and Dairy Development

undergoing a lot of changes. We have also seen creation of the Principal Secretary for the Department at the Government level. What I would like to know from the Hon'ble Minister is, keeping this development in view and also the necessity, whether there is any proposal pending with the Government to start a separate Veterinary University? If so, is there any area identified to locate the University?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, ప్రధానమైన ప్రశ్నకు సమాధానం లేకపోయినా గౌరవనీయులైన సభ్యుడు అడిగినటువంటి ప్రశ్న యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉంది· ప్రభుత్వంలో కొంతమంది నిపుణులతోనే అధ్యయనం చేస్తున్నారు· అతి త్వరలో దీనిమీద నిర్ణయం తీసుకొంటాము·

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, అగ్రికల్చరల్ యూనివర్సిటీలో వెటర్నరీ ఫ్యాకల్టీ అగ్రికల్చరల్ ఫ్యాకల్టీ రెండు కలిపి వున్నాయి· ఇప్పుడు దానిని సపరేటు చేసి రెండుఫ్యాకల్టీ స్పెన్‌సెస్‌పెట్టడానికి ప్రభుత్వదృష్టిలో ఉందా? ఆంధ్రఏరియాలో వెటర్నరి కాలేజీలేదు· రాయలసీమలో ఉంది· తెలంగాణాలో ఉంది· ఆంధ్రలో విజయనగరంలో వెటర్నరీ కాలేజీ పెట్టమని డిమాండు ఉన్నది· దాని గురించి మీరు నిర్ణయం తీసుకొన్నట్లైతే వెటర్నరీ యూనివర్శిటీ పెట్టడానికి కాని అదే విధంగా వెటర్నరీ కాలేజి, స్థాపించే దానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంది·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు ఎక్కడెక్కడికో పోతున్నారు· ఇంతకుముందే గౌరవసభ్యులు సురేష్‌రెడ్డిగారు అడిగినటువంటి ప్రశ్న వెటర్నరీ యూనివర్శిటీ గురించి అది యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉంది· ఉత్తర కోస్తా ఆంధ్రలో ఒక వెటర్నరీ కాలేజి ఏర్పాటుచేయాలని కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది·

శ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, గత సమావేశాల్లోను మంత్రిగారు హామీ ఇచ్చినారు· పరిశీలన ఇంకా ఎన్ని రోజులు చేస్తారు చెప్పండి· పరిశీలన 10 రోజులా, 20 రోజులా, 30 రోజులా, 2 సంవత్సరాలు కావాల మీకు· గత శాసనసభ సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఏర్పాటుచేస్తాము అన్నారు· ఈరోజు పరిశీలిస్తాము అంటున్నారు· ఇంకా 3 మాసాలే ఉంది ఎన్నికలు· మీరు ఎప్పుడు పరిశీలన చేస్తారు చెప్పండి· ఎప్పుడు అమలుచేస్తారు· ఉత్తర ఆంధ్ర జిల్లాలో చాలా కాటిల్ ఉంది· రాయలసీమలో ఉంది· తెలంగాణాలో ఉంది· ఆ గౌరవం పొందండి· ఈ పరిశీలన 3 నెలలు జరుపుతారా? అమలుచేస్తామని చెప్పండి మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను·

శ్రీ టి· సీతారాం:– ***

---

***Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I am not allowing you. You sit down. This will not go to records. This is history. Again repetition.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి.- అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులకు భయ ఆందోళన అవసరం లేదు 3 నెలలు గురించి కాదు 100 సంవత్సరాలనుంచి దేశాన్ని కాపాడుతున్నాము. ఇంకా 100 సంవత్సరాలు ఉంటాము అటువంటి ఆంధోళన గౌరవసభ్యులకు అవసరం లేదు. 3 నెలలో ఎలక్షన్స్ వస్తే మేమే మళ్లీ గెలిచి వస్తాము. 3 నెలల కోసం చేసేటటువంటి ప్రభుత్వం కాదు. రాబోయే తరాలకోసం ఆలోచనచేసేటటువంటి ఈ పార్టీ. తప్పకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకోసం సరైనటువంటి చర్యలు తీసుకొంటాము.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, ఇదే శాసనసభలో ముఖ్య మంత్రిగారు, శ్రీ రోశయ్యగారు సంవత్సరం 6 నెలల క్రితం ప్రజలకు హామీ ఇచ్చారు. ఉత్తర కోస్తాలో వెటర్నరీ కాలేజి పెడతామని. వైజాగ్‌లో టెక్నికల్ కమిటీ సైటు కూడా సెలక్టు చేయడం జరిగింది. కానీ ఈనాడు కర్నూలుజిల్లాలో పెట్టడానికి బడ్జెట్టు శాంక్షన్ లేకపోయినా, లెఫ్టు ఓవర్ ఫండ్స్ అని చెప్పి మీరు జి.ఓ. ప్రకారం కోటి రూపాయలు కేటాయించాడు. ప్రధానమంత్రి నియోజకవర్గంలో, కర్నూలు పార్లమెంటు ఎలక్షన్స్‌కు ముందు 10.5 కోట్ల రూపాయలు కేటాయించారు. శ్రీశైలం ల్యాండు ఎక్విజిషన్ ఇవ్వడానికి 45 కోట్ల రూపాయలు కేటాయించారు; మీరు బడ్జెట్టు లేకపోయినా - అటువంటి పరిస్థితులలో సంవత్సరం 6 నెలలు అయినప్పటికి కేవలం టెక్నికల్ కమిటీ రిపోర్టు స్పష్టం చేసింది - నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ఉత్తరాంధ్రలో వెటర్నరీ కాలేజ్ ప్రారంభించడానికి ఎందుకు వెనక అడుగువేస్తారు. మీరు స్పష్టంగా ఫలానా సమయంలో ప్రారంభిస్తున్నామని చెప్పండి. మీరు 2 సంవత్సరాలనుంచి ఆలోచిస్తూనే ఉన్నారు. 100 సంవత్సరాల చరిత్ర ఉందని అంటున్నారు. ఇదేనా పరిపాలన 100 సంవత్సరాల చరిత్ర He said it. He, himself, provoked us. He says his party has got 100 years history. A party with 100 years experience requires two years to categorically announce the date of commencement of the college? Let him tell the date. Let him say the stipulated time within which the Government will start the college? This is not included in the Annual Budget. He is cheating the public.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, మొత్తాన్ని అభివృద్ధిని తీసుకొని మాట్లాడితే ఫర్వాలేదు ఏదారికి అది తీసివేసి సపరేట్ చేసి మాట్లాడితే అది మంచిది కాదు. శాఖలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గత సంవత్సరం 200 నూతన ఆసుపత్రులు స్థాపించు చేసినాము. వాళ్ల హయాంలో ఒక్క ఆసుపత్రి కూడా స్థాపించు చేసిన పాపాన పోలేదు.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌లో కూడా ఇలువంటి ప్రొవొకేషన్ పద్ధతులు వస్తే ఎలాగ? 9.40 ఉ.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సమాధానం చెప్పకుండా కప్పదాట్లు చేస్తున్నారు. 200 వెటర్నరీ హాస్పిటల్సు అన్నారు. మంత్రి మారినప్పుడల్లా ఒక జి.ఓ. ఇచ్చారు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా జి.ఓ.లు మారాయి. ఇది వాస్తవం కాదా చెప్పమనండి. మీరు వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో ఎన్ని వెటర్నరీ హాస్పిటల్స్ ఇచ్చారు? ఇచ్చినవి మీరు క్యాన్సిలు చేసారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఈ సంవత్సరం 200 హాస్పిటల్సు నూతనంగా ఇస్తున్నాము. వీరి రెండు నాల్కల ధోరణి అర్థంకావడం లేదు. కాని ఇప్పుడు నూతనంగా 275 హాస్పిటల్సు బై వే ఆఫ్ రిడిప్లాయ్‌మెంట్ - అక్కడ కన్సల్టేటివ్ కమిటీలోను, జాయింటు డైరెక్టర్సు - వాళ్ళందరూ ఒప్పుకున్నట్లు చేస్తూ ఉంటే టి.డి.పి. వాళ్ళు పంపించి నిన్న హైకోర్టులో స్టే తీసుకొని వచ్చినటువంటి దైన్యమైన పరిస్థితి ఉంది. ఆ పరిస్థితి వారికే దక్కింది.

శ్రీ కె. విద్యాధరరావు:- శ్రీ సంగీతం వెంకటరెడ్డిగారు ఇచ్చిన జి.ఓ.ను రద్దుచేసి మళ్ళీ ఎందుకు హాస్పిటల్స్ మార్చారు? శ్రీ జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీ సంగీతం వెంకటరెడ్డిగారు జి.ఓ. ఇచ్చారు. అది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. దానిని రాజకీయ లబ్ధికోసం మీరు మార్చారు. శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత శ్రీ జగన్నాయక్‌ద్వారా మీరు హాస్పిటల్స్ మార్చలేదా అని అడుగుతున్నాను? దానికి కారణాలేమిటి? ఒక నెల రోజులలో మీరు జి.ఓ.లు మార్చారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఈ సంవత్సరం మేము ఈ విధంగా 275 హాస్పిటల్స్ ఇస్తే ప్రజలలో మంచి స్పందన వస్తుందని, మాకు మంచి పేరు వస్తుందని భయపడి సిగ్గు లేకుండా వారు రెండు నాల్కలతో అభివృద్ధి నిరోధకులుగా కోర్టుకుపోయి స్టే తీసుకొని వచ్చిన పరిస్థితి వారికే దక్కుతుందని మనవిచేస్తున్నాను. We stand by it.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్‌కు ఆన్సరు ఇవ్వండి. 100 సంవత్సరాల చరిత్ర వద్దు, 5 సంవత్సరాల చరిత్ర వద్దు. ఎవరి ప్రొవొకేషన్ వద్దు.

(ఇంటరప్షన్స్)

నేను ఎవరినీ ఎలో చేయడం లేదు. నెక్స్టు క్వశ్చన్.

## బైతుపల్లి వరద ప్రవాహ కాలువకొరకు ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్.

24–

*9481–(హెచ్)–సర్వశ్రీ జలగం ప్రసాదరావు (సత్తుపల్లి), వి. శివరామకృష్ణారావు (గద్వేల్), అంబటి రాంబాబు (రేపల్లె), ఎన్. వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు), వి. గోపీనాథ్ (ఉరవకొండ)లు– చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖమ్మం జిల్లాలోని బైతుపల్లి వరద ప్రవాహకాలువకు ప్రత్యామ్నాయ అలైన్‌మెంటుతో ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా;

(ఆ) ప్రారంభ అంచనాలకు, టి.ఎఫ్.ఎఫ్.సి. ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్ అంచనాలకు మధ్య తేడాఎంత;

(ఇ) ఆ విషయమై తుది నిర్ణయం ఎప్పుడు తీసికొంటారు; పని ఎప్పుడు ప్రారంభిస్తారు?

చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (డాక్టర్ పి. శంకరరావు):– (అ) లేదండీ. ప్రభుత్వం ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను పరిశీలించిన తరువాత, బైతుపల్లి వరదనీటి కాలువను పాత అలైన్‌మెంట్ ప్రకారం త్రవ్వవలసిందిగా ఆదేశిస్తూ ఆ మేరకు ఉత్తరువులను జారీచేసింది.

(ఆ) బైతుపల్లి వరద నీటి కాలువ తొలి అంచనా విలువ రూ. 291.50 లక్షలు. కాగా, సవరించిన అంచనా ఖర్చు రూ. 613.29 లక్షలు కాగలదు. ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌కు సవివరమైన అంచనాను తయారుచేయలేదు. అయితే, తాత్కాలిక అంచనా మొత్తం రూ. 484.00 లక్షలు ఉండగలదు. ఇప్పటికే రూ. 212.00 లక్షలు పెట్టుబడిపెట్టి, అనేక అంశాలను పరిష్కరించినందువల్ల, ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను అమలుచేయలేదు.

(ఇ) పాత అలైన్‌మెంట్‌నే పాటించాలని ప్రభుత్వం ఇప్పటికే తుది నిర్ణయం తీసుకుంది.

శ్రీ జలగం ప్రసాదరావు:– పాత అలైన్‌మెంట్ చేయమని చెప్పినప్పుడు మీరు ఆర్.ఇ. ఎప్రూవ్ చేసారా? చేస్తే ఎంత ఆర్.ఇ. ఎప్రూవ్ చేసారు? They have given the G.O. Whether the old alignment has been agreed by the Government? దానికి ఆర్.ఇ. ఎందుకు ఇవ్వలేదు. కొత్త ఎలైన్‌మెంట్‌కు పాత ఎలైన్‌మెంట్‌కు కాస్టులో తేడా ఎంత? పాత ఎలైన్‌మెంట్‌లో సేఫ్ ఉన్న మాట వాస్తవమేనా? లాండు ఎక్విజిషనులో సేఫ్ ఉన్న మాట వాస్తవమేనా? పాత ఎలైన్‌మెంట్ కంటిన్యూ చేయమని చెప్పినప్పుడు

What is the cost of the old alignment as per the new S.S.R.? కొత్త ఎస్.ఎస్.ఆర్. ప్రకారం దానిని తీసుకొనడానికి డబ్బు శాంక్షన్ చేస్తూ ఆర్డరు ఇచ్చారా?

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, పాత ఎలైన్‌మెంట్ విషయం, కొత్త ఎలైన్ మెంట్ విషయం నేను గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. పాత ప్రపోజలు ప్రకారం 10 విలేజెస్, కొత్త ప్రపోజలు ప్రకారం 10 విలేజెస్. పాత ఎలైన్‌మెంట్ ప్రకారం నంబర్ ఆఫ్ బెనిఫిషరీస్ 2008 ఫ్యామిలీస్. కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం 1516. అదే విధంగా పాత ఎలైన్‌మెంట్ ప్రకారం కవర్ అయిన టాంక్స్ 49, కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం 46. పాత ఎలైన్‌మెంట్ ప్రకారం కవర్ అయ్యే ఆయకట్టు 4,206 ఎకరాలు, కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం 3,637 ఎకరాలు. దీనివల్ల 3 టాంక్స్ డిలేట్ అవుతున్నాయి. 391 ఎకరాల ఆయకట్టు డిలేట్ అవుతున్నది. ఒరిజినల్ ఎస్టిమేటు ప్రకారం దాని కాస్టు 291.50 లక్షలు, రివైజ్డ్ ఎస్టిమేటు ప్రకారం 619.29 లక్షలు. అదే విధంగా కొత్త ప్రపోజలు ప్రకారం 484 లక్షలు. దానిమీద ఆల్‌రెడీ 212 లక్షలు ఖర్చు చేసారు ఇంకా 420 లక్షలు ఆ పనులు పూర్తి చేయడానికి అవసరం ఉంది. ఇప్పుడు కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం 484 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ వర్కు రీచ్ నెం. 1 లో 0.2 కిలో మీటర్సులో 100% పూర్తి అయింది. రెండవ రీచ్‌లో 6 కిలో మీటరు నుంచి 8.6 కిలో మీటరు వరకు 62% పూర్తి అయింది. మూడవ రీచ్‌లో 40% పూర్తి అయింది. పాత ఎలైన్‌మెంట్‌లో లాండు ఎక్విజిషను ఆల్‌రెడి పూర్తి అయింది. కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం 107 ఎకరాలు ఎక్వయిర్ చేయవలసి ఉంటుంది. దానిలో 73 ఎకరాలు ఫెర్టయిల్ లాండ్స్ ఉన్నాయి. 34 ఎకరాలు ఎస్సైన్డ్ లాండ్స్ ఉన్నాయి. ఈ ఇబ్బంది ఉండటంవల్ల, ఎమ్.ఎల్.ఏ.గారు ఇచ్చిన రిప్రజెంటేషనును కూడా దృష్టిలో ఉంచుకొని పాత ఎలైన్ మెంట్‌నే తీసుకోవాలని అనుకున్నారు. దీనికి టి.డి.పి. గవర్నమెంటు రేజీయంలో క్లియరెన్స్ ఇచ్చారు. ఫేజ్ I క్రింద 1987 లో టేకప్ చేశారు. 9వ ఎప్రయిజల్ కమిటీ వారు దీనికి 19.10.1987న క్లియరెన్స్ ఇచ్చారు. ఈ వర్కు 1988లో గ్రౌండు అయింది.

శ్రీ జలగం ప్రసాదరావు:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- నేను రెండవ సప్లిమెంటరీ ఎలౌ చేయడం లేదు.

**హైదరాబాదు నగరంలో దోమల బెడద**

25-

*9085- శ్రీ వి. జయపాల్ (పర్కాల):- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరపాలక సంస్థ దోమల నిరోధక చర్యలను ఆపివేయడంవలన, హైదరాబాద్ నగరం ప్రస్తుతం భయంకరమైన దోమల బెడద గుప్పెట్లో ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) నగరంలో చాలచోట్ల మురికి నీటి కాలువలు పొంగి పొరలుట, మురుగునీటిని వర్షపు నీటిపారుదల డ్రైనులలోకి వదలివేయుట, దీనికి ప్రధాన కారణమా;

(ఇ) ఎటువంటి పనిలేకుండా దోమల నిరోధక దళం సిబ్బందిపై ఎం.సి.హెచ్. పెద్ద మొత్తం ఖర్చు చేయుచున్న విషయం కూడా వాస్తవమేనా; అయినచో ప్రస్తుతం వారి జీతాలబిల్లు ఎంత;

(ఈ) హైదరాబాదు నగర నివాసులకు దోమల బెడదను నివారించడానికి ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలేవి?

మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి (శ్రీ ఎమ్. నరసింహారెడ్డి) :– (అ) హైదరా బాదు నగరంలో దోమల బెడద ఉన్నప్పటికీ, అది భయంకరమయిన దోమల బెడద గుప్పెట్లో మాత్రం లేదు. దోమల నిరోధక చర్యలను నియతకాలికంగా తీసుకోవడం జరుగుతున్నది.

(ఆ) లేదండీ.

(ఇ) దోమల నిరోధక దళంలోని సిబ్బంది దోమలను నివారించే కార్యకలాపాలకు నియతకాలికంగా హాజరవుతున్నారు. వారి జీతాల బిల్లు మొత్తం ఏడాదికి రూ. 80.00 లక్షలు.

(ఈ) దోమల బెడదను నివారించడానికి పొగవదలడం, నీరు నిల్వవున్న గుంటలలో మందుచల్లడం వంటి కార్యకలాపాలను హైదరాబాదు నగరపాలక సంస్థ ఇదివరకే చేపట్టింది.

నగరంలో మాగాణి పంటలను నిరోధించడానికి చర్యలుతీసుకోబడుతున్నాయి. అంతే కకుండా, పాడి కేంద్రాలను మునిసిపలు హద్దుల వెలుపలకు తరలించే ఆలోచనకూడా ఉన్నది.

శ్రీ ఎ నరేంద్ర (హిమాయత్‌నగర్) :– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వాస్తవానికి చాలా దూరంగా ఉంది. వారికి తెలుసో తెలియదో, నగరంలో తిరిగారో లేదో, అధికారులు ఇచ్చిన రిపోర్టు మీద వారు సమాధానం చెబుతున్నారేమో నాకు అర్థంకావడం లేదు. దోమల బెడద వస్తే మూసీ నదికి చుట్టుప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాలలో మరీ ఎక్కువగా
9.50 ఉంటుంది. నోరు తెరిస్తే అన్నం తినలేని పరిస్థితి, నోరు తెరిస్తే మంచినీళ్లు త్రాగలేని
ఉ. పరిస్థితి ఈ రోజున నగరంలో ఉన్న మాట వాస్తవం. అంతేకాదు, ఎం.ఎల్.ఏస్. క్వార్టర్సులో

ఎన్ని దోమలుంటే, ఏ ఎం·ఎల్·ఏ·లను అయినా అడగండి చెబుతారు ఎంత దోమల బెడద వుందో? దోమల బెడదలేదని మంత్రిగారు అంటున్నారు· దోమలు ఎంత ప్రయత్నము చేసినా పోవడం లేదని అంటున్నారు· దోమలకొరకు ఒక యంత్రాంగముంది· అది ఏమి పని చేస్తున్నదో అర్థముకావడం లేదు· ముఖ్యంగా మురికి కాలువల నీరు, డ్రెయిన్ వాటర్ ఒకే కాలువగుండా పోవడంవల్ల, నీరు స్టాగ్‌నెట్ అయి బయటికి పొర్లిపోతూ ఉంటుంది· అనేక బస్తీలలో ఈ పరిస్థితి వుంది· కావాలంటే మంత్రిగారిని నా వెంట రమ్మనండి, నేను చూపించడానికి సిద్ధంగా వున్నాను· ఈ విధమైన సమాధానము చెప్పడం వల్ల, సభను త్రప్పు త్రోవపట్టించడం సబబు కాదు· కనుక సరియైన చర్యలు తీసుకో వలెనని, వెంటనే దోమల బెడద నివారించుటకు యుద్ధప్రాతిపదికన ఏమి చర్యలు తీసు కుంటారో చెప్పాలని కోరుతున్నాను· దోమల బెడద ఎక్కడెక్కడున్నట్లు గుర్తించారు తెలపాలి·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:- నేను దోమల బెడద లేదని అనలేదు· ప్రశ్నకు అనుగుణంగా సమాధానమిచ్చాను· హైదరాబాదు నగరములో దోమల బెడద వున్నప్పటికినీ, మీరు సరిగ్గా వినలేదు· దోమల బెడద వుంది· కానీ మీరు అడిగినట్లు భయంకరంగా దోమల బెడద గుప్పెటొల్లో వున్నట్లుగా లేదు·

శ్రీ ఎ· నరేంద్ర:- ఎన్ని దోమలుంటే భయంకరంగా వున్నట్లు?

(నవ్వులు)

శ్రీ ఎం· నరసింహారెడ్డి:- 1972లో అర్బన్ మలేరియా స్కీమును ఎప్రూవ్ చేశారు· దోమలను ఎట్లా చంపితే ఏ స్టేజిలో చంపితే మరలా రావంటే, లార్వా స్టేజిలో చంపితే మరల దోమలు రావు· యాంటీ లార్వా ఆపరేషన్స్ చేస్తున్నారు· స్టాగ్నేటెడ్ వాటరులో సమ్ కెమికల్స్‌ను, ఫిష్‌ను పంపి, లార్వాను చంపడం జరుగుతుంది· ఎక్కడెక్కడ దోమల బెడద వుందని అడిగారు· నరేంద్రగారు చెప్పినట్లు దోమల బెడద వున్నది వాస్తవము· అది సిటీలో ముసారాంబాగ్, గడ్డిఅన్నారం, దిల్‌సుక్‌నగర్, సలీంనగర్, నింబోలిఅడ్డ, ఇస్లామియా బజార్ ప్రదేశాలలో దోమల బెడద బాగా వుంది· కెమికల్స్ చల్లి లార్వాను చంపడం, లేదా ఫాగ్ మెషిన్‌తో పొగ వదలడం జరుగుచున్నది· అధికారుల గురించి శాలరి గురించి అడిగారు· సీనియర్ ఇంటమాలజీ ఆఫీసర్లు ముగ్గురున్నారు· శానిటరీ ఇన్‌స్పెక్టర్లు 9, హెల్త్ సబ్‌ఇన్‌స్పెక్టర్స్ 5, ఇన్‌సెక్ట్ కలెక్టర్లు 9, యాంటీ లార్వల్ స్క్వాడ్ ఫీల్డు అసిస్టెంట్స్ 85, మొత్తం ఫీల్డు వర్కర్స్ 255, మొత్తం 368 మంది ఈ దోమల నివారణ కార్యక్రమం క్రింద పనిచేస్తున్నారు· ఈ సిబ్బంది సరిపోదు· సిబ్బంది మీద 75 లక్షలు ఖర్చు అవుతున్నది· 5 లక్షల రూపాయలు మందులకు ఖర్చు అవుతున్నది· కొంత యూనిసెఫ్ వారు మందుల క్రింద సహాయం చేశారు· 1991 లో 4,138 కేసులు నమోదు కాగా, 1992 లో 3,209కి వచ్చింది· 1993లో 2,290 వుంటే, 1994 జూన్ ఆఖరునాటికి 738 కి వచ్చింది· లాస్టు ఇయర్ ఇదే నెల నాటికి, 1,132 వుండింది· మెయింటెనెన్స్ క్రింద బొంబాయిలో 69 శాతం, మద్రాసులో 60 శాతం, బెంగుళూరులో 50 శాతం

వుండగా మన మెయింటెనెన్స్ 40 శాతం మాత్రమే వుంది. మెయింటెనన్స్ బడ్జెటు పెరగవలసి వుంది. వున్నటువంటి సిబ్బందితోనే బాగా పనిచేయించి దోమల బెడదను తక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం. 9518 మినిస్టర్ ఫర్ హాయ్యర్ ఎడ్యుకేషన్.

(ఇంటరప్షన్స్)

I cannot help....I am not going to hear.....I am not allowing anything.....

آپ لوگ بیٹھ جائیے۔ میں کچھ نہیں کر سکتا۔

شری محمد وراثت رسول خان:۔ ہم کو بولنے دیجئے۔

مسٹر اسپیکر:۔ آپ بیٹھئے۔ اصول کو مت توڑیئے۔

I have to name.... It is not good at all.....

اسپیکر پر مت ریمارک کیجئے۔

I am not allowing.... I have to name.... Please resume your seats....

میں کسی کو سپلمنٹری نہیں دے رہا ہوں۔ آپ چاہیے تو باہر جاکر بات کر سکتے ہیں۔

(Interruptions from S/Sri A. Narendra, Syed Sajjad and Md. Virasat Rasool Khan continued)

I am again asking.... Please resume your seats.... I don't want to divert..... Please resume your seats....

(Interrupting members resumed their seats)

**సామాజిక శాస్త్రంలో పరిశోధనకొరకు తెలుగు అకాడమీకి నిధులు**

26–

*9518– శ్రీ ఎస్. సత్యనారాయణరావు (అవనిగడ్డ):– ఉన్నతా విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తెలుగు అకాడమీలోని సామాజిక, భాషా శాస్త్ర పరిశోధన శాఖ పనికి, నిధుల కొరత, భాషా నిపుణులకొరతల కారణంగా ప్రతిబంధకము ఏర్పడిన విషయం వాస్తవమేనా;

(ఆ) తెలుగు భాషకు వర్ణనాత్మక వ్యాకరణం రూపొందించుట, జిల్లా బులెటిన్లను మోనో గ్రాఫులను తయారుచేయుట నిలిపివేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరు పనులను పూర్తి చేయడానికి తీసికొనదలచిన చర్యఏమి?

ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ ఆలపాటి ధర్మారావు):– (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:– ప్రభుత్వము 1992–93, 1994 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం ఎంత ఖర్చుచేశారో చెప్పాలని కోరుతున్నాను. పరిశోధనా నిపుణులు ఎంత మంది వున్నారు?

శ్రీ ఆలపాటి ధర్మారావు:– రీసర్చ్‌కి సంబంధించి ఖర్చు ప్రత్యేకంగా నా దగ్గర వివరాలు లేవు. అది జనరల్ ఎక్స్‌పెండిచర్ వుంటుంది. సర్వే క్రింద ముగ్గురు రీసర్చ్ ఆఫీసర్లు వున్నారు నిధుల కొరతవల్ల పని కుంటుపడలేదు. 17 జిల్లాల్లో సర్వేచేశారు. రోజుల్లో పని స్టార్ట్ అవుతుంది.

**ఖనిజ హక్కు పన్నుచట్టం కింద సొమ్ము వసూలు**

27–

*9474–(ఎస్)– సర్వశ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి):– చిన్నతరహా పరిశ్రమలు, గనులు, భూగర్భ విజ్ఞానశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖనిజ హక్కు పన్ను చట్టం క్రింద సింగరేణి కాలరీస్‌నుంచి గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వంకు అందుతున్న సొమ్ము ఎంత;

(ఆ) దానిని ఏ ఏ పనులపై ఖర్చుచేశారు?

విద్యుత్‌శక్తి శాఖామంత్రి శ్రీ ఎస్. చంద్రశేఖర్, లఘుపరిశ్రమల శాఖామంత్రి తరఫున:–(ఎ) ఖనిజహక్కుల పన్ను క్రింద గత 5 సంవత్సరాలకు మెసర్సు సింగరేణి కాలరీస్ కంపెనీనుండి ఈ క్రింది మొత్తాలను వసూలు చేయడమయింది:–

| సంవత్సరం | రూ. కోట్లలో |
|---|---|
| 1988–89 | 25.12 |
| 1989–90 | 26.18 |

| సంవత్సరం | రూ. కోట్లలో |
|---|---|
| 1990-91 | 32.75 (డిమాండును పెంచడమైనది) |
| 1991-92 | ఏమీలేదు |
| 1992-93 | ఏమీలేదు |

(బి) 1988-89 సంవత్సరంలో, మినరల్ రోడ్లకోసం బొగ్గుకలిగి ఉన్న జిల్లాలకు చేసిన మొత్తం గ్రాంటు రూ. 132.88 లక్షలలో, రూ. 69.17 లక్షల మొత్తాన్ని బొగ్గుకలిగి ఉన్న జిల్లాలైన వరంగల్లు, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాదులలో ఖర్చు చేయడమయింది.

10.00 ఉ. శ్రీ జె. రత్నాకరరావు:- మంత్రిగారు సమాధానంలో 5 సంవత్సరాలు కొరకు యీ గనుల హక్కుల పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. దీన్ని కరీంనగర్ జిల్లాలో ఏ ఏ పథకాలకు ఉపయోగించారో వారు చెప్పలేదు. 1991-92, 1993 సంవత్సరాలలో వసూలు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి?

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- (గనులు, పరిశ్రమల శాఖమంత్రి తరఫున) అధ్యక్షా, 1991లో సుప్రీంకోర్టులో అప్పీలు చేయడం జరిగింది. దాని తరువాత ఆ పన్ను వసూలు చేయడం జరగలేదు. కరీంనగర్ యూనిట్ కాకుండా మొత్తం నాలుగు జిల్లాలలో ఖర్చు చేయడం జరిగింది.

## విశాఖపట్టణం ఉక్కు కర్మాగారంకోసం భూమి సేకరణ

28-

*3474-(ఎం)- శ్రీ జి. గురునాథరావు (పెందుర్తి):- భారీ పరిశ్రమలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్టణం ఉక్కు కర్మాగారంకోసం ఇప్పటివరకు సేకరించిన భూమి విస్తీర్ణమెంత;

(ఆ) సదరు ఉక్కు కర్మాగారానికి ఇంకనూ ఏమైనా భూమి అవసరమున్నదా;

(ఇ) అయినచో, దానిని ఏ ప్రాంతంనుంచి సేకరిస్తారు?

ఉన్నత విద్య, న్యాయ మరియు కోర్టులు మంత్రి (శ్రీ ఆలపాటి ధర్మారావు):- (అ) విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం కోసం ఇప్పటివరకూ సుమారు 13,353.51 ఎకరముల విస్తీర్ణం సేకరించడమైనది.

(ఆ) ఇంకను సుమారు 909.07 ఎకరములు సేకరించవలసినదిగా విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినారు.

(ఇ) వివరములతో కూడిన స్టేట్‌మెంట్ జతపరచడమైనది.

స్టేట్‌మెంట్

| వరుస సంఖ్య | భూమి వినియోగ అవసరం | గ్రామం పేరు | ప్రైవేటు భూమి విస్తీర్ణం |
|---|---|---|---|
| | | | ఎకరములు సెంట్లు |
| 1. | రెండవ విద్యుత్ కేంద్రం, మరియు స్లాగ్ డంప్ ఏరియా | అప్పికొండ<br>నర్సాపురం | 511.34<br>321.79 |
| 2. | భవిష్యత్తు గంగవరం పోర్టుకు రైల్వే సౌకర్యాలు | కణితి | 49.55 |
| 3. | ఉక్కు కర్మాగారమునకు రైల్వే సౌకర్యాలు | వెంకటాపురం | 0.81 |
| 4. | గ్రీన్ బెల్ట్ | సానివాడ | 18.68 |
| | | పెదగంట్యాడ | 6.90 |
| | | సిద్దేశ్వరం | – |
| | | వడ్లపూడి | – |
| | | అగనంపూడి | – |
| | | మొత్తం | 909.07 |

శ్రీ జి. గురునాధరావు:– విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ఇదివరకే 13 వేల ఎకరాలు సేకరించడం జరిగింది. అందులో ఆరు వేల ఎకరాలు మాత్రమే కార్యాలయాలు నిర్మించి, మిగతా, సుమారు 8 వేల ఎకరాలు భూమి ఖాళీగా వున్న మాట వాస్తవమా? అదేగాక, ఇవాళ, 900 ఎకరాలు మళ్లీ సేకరించాలని స్టీలుప్లాంటు మేనేజ్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి కోరడం జరిగింది. 8 వేల ఎకరాలలో ఖాళీగావున్న స్థలాలలో కొత్తగా నిర్మించుకోవాలి. కొత్తగా సేకరించకుండా వుండాలి. కొత్తగా సేకరించబోయే 900 ఎకరాల వల్ల నాలుగు గ్రామాలలోని ప్రజలు నిర్వాసితులు అవుతారు. అక్కడ 6 వేలమందికి ఉపాధి లేకుండా ఖాళీగా వున్న విషయం గతంలో సభలో చెప్పడం జరిగింది. 8 వేల ఎకరాలు

సర్‌ప్లస్‌గా వున్న దానిలోంచి 200 ఎకరాలు ఉపయోగించుకుంటే బాగుంటుందని నేను శ్రీ [illegible]గారు, ఇండస్ట్రియల్ మినిస్టరుగారితో ఒక కమిటీ ఏర్పాటుచేసి, ఒక తీర్మానము ఏర్పాటుచేశాము. ఆ కమిటీ రిపోర్టు వచ్చిందా యని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు (వాణిజ్య పరిశ్రమల శాఖమంత్రి తరఫున).– అధ్యక్షా, ఉక్కు ఫ్యాక్టరీ వారు ఎక్వయిర్ చేసిన భూమిలో 8 వేల ఎకరాలు ఉపయోగించకుండా వున్నారు అనే మాట ఎక్కువ కాదు. ఫ్యాక్టరీలో కొన్ని ఖాళీ స్థలాలు వుండాలి. ప్రతీది అవసరమైన మేరకు ఉపయోగించబడి వేకెంటుగా మిగిలి లేదు. యీ 909 ఎకరాలు వారు ఎక్విజిషన్‌కొరకు ప్రతిపాదించినది ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇదివరలోనే వేసి ఒక ఎక్స్‌పర్టు కమిటీ ద్వారా ఎగ్జామిన్ చేయించి ఉన్న స్థలంలో ఖాళీ స్థలం ఎక్కడా లేదని ఎక్వయిర్ చేయడం తప్పనిసరి అని చెప్పారు. యీ ఎక్విజిషన్ ఎల్లా సాధ్యమైనంతవరకు హౌస్ హోల్డ్సు వారు ఎఫెక్టు కాకుండా ప్రభుత్వం కోరడం జరిగింది. దాంతో వారు చాలా కేర్‌ఫుల్‌గా ఎగ్జామిన్ చేసి మినిమమ్ ఎక్స్‌టెంటు మాత్రము 180 హౌస్ హోల్డింగ్సు మాత్రమే ఎఫెక్టు అయ్యేటట్లు 909 ఎకరాలు మాత్రమే కావలెనుగా అంగీకరించారు. యిది కంప్లయి కావాలి అతి వాస్తు ప్రాజెక్టు మన రాష్ట్రంలో వచ్చినప్పుడు దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయవలసిన అవసరం వున్నది ఫ్యాక్టరీ డెవలప్‌మెంట్‌కు తప్పని సరిగా అవసరం అవుతుంది. అందువేత ఎక్వయిర్ చేయకతప్పదు.

## హైదరాబాద్ నగరంలో భూ కబ్జాదారులచే భూమి ఆక్రమణ

29–

*9470–(డి)– సర్వశ్రీ ఎమ్. కోదండరెడ్డి (ముషీరాబాద్), సుధీర్ కుమార్ (మలక్‌పేట్), సి. నర్సిరెడ్డి (ముక్తల్), సి. దామోదర్ రాజనర్సింహా (అందోల్).– రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరంలోను దాని చుట్టు ప్రక్కల గ్రామాలలోనుగల ప్రభుత్వ భూములను భూ కబ్జాదారులు చాల మేరకు ఆక్రమించిన విషయం వాస్తవమేనా; అయినచో, దాని విస్తీర్ణం ఎంత;

(ఆ) అయినచో, భూ కబ్జాదారులను తొలగించడానికి ఇంతవరకు తీసికొన్న చర్య ఏమి;

(ఇ) పిక్నిక్ ఆట స్థలానికి ఎదురుగా మూసీనది గట్టులను ఆక్రమించుచున్న విషయం వాస్తవమేనా, అయినచో దురాక్రమణదారులను తొలగించడానికి తీసికొన్న చర్యలేవి.

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ కె. రామిరెడ్డి).– (అ) అవునండీ. 1145 కేసులకు సంబంధించి మొత్తం ఆక్రమించిన విస్తీర్ణం సుమారుగా 519.14 ఎకరాలు ఉంటుంది.

(ఆ) 193 కేసులలో 237.39 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి [illegible] భూ కబ్జా కేసులను దాఖలు చేయడం జరిగింది. [illegible] కేసులలో 79.00 ఎకరాలకు విస్తీర్ణానికి సంబంధించి ట్రిబ్యునలులో కేసులు దాఖలు చేయడం జరిగింది. మిగిలిన 153.05 ఎకరాలు (190 కేసులు) ప్రాంతానికి సంబంధించి భూ కబ్జా కేసులను దాఖలు చేయడానికి చర్య చేపట్టడం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం క్రింద చేపట్టే చర్యకు ఇది అదనంగా ఉంటుంది.

(ఇ) చాదర్‌ఘాట్ వంతెన దగ్గర వికృతి ప్రాంతానికి ఎదురుగా [illegible] ఎటువంటి ఆక్రమణలు జరగలేదు. మునిసిపలు, [illegible] అధికారుల [illegible] కు చెందిన [illegible] సరిహద్దులలో కొన్ని ఆక్రమణలు జరిగాయి.

శ్రీ ఎం. కోదండరెడ్డి – అధ్యక్షా, మంత్రిగారు వివరంగా సమాధానం యిచ్చారు. ఇందులో, మూసీనది, హుస్సేన్‌సాగరంకు సంబంధించి రెండు [illegible] ఇరుపక్కల భూమి అన్యాక్రాంతం అవుతోంది [illegible] ఒకంగా కాకుండా [illegible] కూడా వస్తోంది. దీనివల్ల వర్షాకాలంలో యీ మూసీనదికి ఎక్కువ నీరు వచ్చినప్పుడుగాని హుస్సేన్‌సాగర్‌లో ఎక్కువ నీరు వచ్చినప్పుడు యీ రెండు ప్రక్కల [illegible] పోవడానికి అవకాశం వుంది. పేద ప్రజానీకానికి నష్టం జరుగుతుంది. [illegible] అమాత్యులతో మనవిచేస్తున్నాను రెవిన్యూశాఖ, మునిసిపల్ [illegible] రెండూ [illegible] సమన్వయపరచి యీ ఇబ్బందులు లేకుండా, ఎంక్రోచ్‌మెంట్స్ [illegible] పేద ప్రజానీకానికి యిబ్బంది లేకుండా ఏదైనా మీరు గట్టి నిర్ణయం తీసుకుంటారా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి.– గౌరవ సభ్యులు కోదండరామిరెడ్డిగారు చెప్పిన యీ [illegible] ఆ విషయమ్మై నిన్ననే ఒక మీటింగు పెట్టడం జరిగింది. మునిసిపాలిటీకు, రెవిన్యూకు సంబంధించిన అధికారులతో ఒక మీటింగు పెట్టి [illegible] మీటింగులో, వర్షాకాలంలో అపాయం జరిగే అవకాశం ఉంటుంది కనుక [illegible] ఎంక్రోచ్‌మెంట్లను తొలగించాలని సమావేశపరచి చెప్పడం జరిగింది.

## ఆంధ్ర రిజర్వాయర్

30–

*9483-(ఎస్)– శ్రీమతి పి. అరుణ (గజపతినగరము) శ్రీమతి డి. నాగావళి (ఒక్కలి), శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) - మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఆంధ్ర రిజర్వాయర్ కొరకు ఇప్పటివరకు కేటాయించిన మొత్తమెంత, ఆ ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి అవుతుంది,

(ఆ) స్పిల్‌వే మరియు రెగ్యులేటర్‌ను ఏర్పాటుచేయుటకు ప్రతిపాదన అందినదా; అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ బి· సత్యారావు):– (అ) ఆంధ్ర రిజార్వాయరుకు పనిని ప్రారంభించిన నాటినుండి అంటే 1983–84 నుండి 1994–95 వరకు రు· 847 లక్షలను కేటాయించడం జరిగింది· వనరుల కొరత దృష్ట్యా, ప్రాజెక్టును పూర్తిచేయడానికి వీలుపడలేదు· మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల అమలును శీఘ్రతరం చేసే ఉద్దేశంతో మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల కోసం ద్వైపాక్షిక సహాయాన్ని కోరుతూ ప్రాజెక్టు నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది· అవసరమయిన నిధులు లభ్యమయినట్లయితే 1997–98 నాటికి ప్రాజెక్టును పూర్తిచేయ వచ్చును·

(ఆ) స్పిల్‌వే రెగ్యులేటర్ నిర్మాణానికి సంబంధించిన అంచనా అందింది· ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది·

శ్రీమతి పి· అరుణమ్మ:– అధ్యక్షా, యీ ఆంధ్రా ప్రాజెక్టు నా నియోజకవర్గములో వున్నది· 1983 నుంచి దాని వర్కు 1989 వరకు కంటిన్యూయస్‌గా జరిగినా, 1993లో డివిజన్ ఎత్తివేశారు· అది ఎత్తివేసిన తరువాత స్పిల్‌వే రెగ్యులేటర్ కోసం ప్రతిపాదనలు 1991–92లో పంపినా యింతవరకు ఆర్డర్స్ రాలేదు· 1985లో మొదటి రీచ్ పని కోసం 10 వేల ఎకరాలు ఆయకట్టుకు సంబంధించినది; వర్కు పూర్తికాకుండా ఉండడంతో రైతులు నిస్పృహాయులై వున్నారు· మా జిల్లాలో క్రిందటేడు కూడా కరువు వుంది· దాన్ని పూర్తి చేస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నాను· 1985లో ప్రభుత్వం కాంట్రాక్టరుకు, ప్రసాద్ కన్‌స్ట్రక్షన్స్ వారికి యిచ్చారు· అపుడున్న రేట్సు ప్రకారం ఒక ఒప్పందం చేశారు·
10·10 ఉ· అక్కడ వున్న వెహికిల్స్‌ను ఉపయోగించకుండా ప్రైవేట్ వెహికిల్స్‌ను ఉపగించినట్లుగా బిల్స్‌ను క్లెయిమ్‌చేస్తే కాంట్రాక్టర్లకు అధికారులు ఆ విధంగా డబ్బు చెల్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడడం జరిగింది· తరువాత అదే కాంట్రాక్టరుకు రివైజ్డ్ ఎస్టిమేట్ అని చెప్పి సుమారు 78 లక్షల రూపాయలు చెల్లించాలని చెప్పి జి·ఓ· ఇస్యూచేసి ఇప్పటికే 20 లక్షలు చెల్లించారు· మొదట వున్న రేట్స్ ప్రకారం డబ్బు చెల్లించినప్పటికీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ పేరిట అక్కడ వున్న అధికారులు మరియు ప్రముఖ నాయకులు కుమ్మక్కయి వాటాలు పంచుకొని అక్కడ వున్న ఒక డివిజన్‌నూ, రెండు సబ్–డివిజన్లను కూడా ఎత్తివేశారు· ఈ విధంగా ఎందుకు ఎత్తివేశారని మేము ప్లానింగ్ బోర్డు సమావేశంలో ప్రశ్నిస్తే ఎమౌంట్ లేదు కాబట్టి ఎత్తివేశామని అధికారులు అన్నారు· కాంట్రాక్టర్లు బాగుపడడానికి మీరు 78 లక్షలు ఇచ్చారు కాని డివిజన్‌ను, సబ్–డివిజన్లనను ఎత్తివేయడం ఏమిటి? ఇలా ఎత్తివేసి అక్కడ స్పిల్‌వే రెగ్యులేటర్ కూడా శాంక్షన్ కానివ్వకుండా చేశారు, అలాగే రైట్ కెనాల్‌కు ప్రపోజల్ పంపినా ఆ పని ఇప్పటివరకూ జరగలేదు·· అసలే వర్షాలు లేక అక్కడి పది వేల ఎకరాలలో నీరులేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు· అందువల్ల వర్క్సను త్వరలో పూర్తిచేయాలని మనవిచేస్తున్నాను· అదే విధంగా 78 లక్షల

విషయంలో జారీచేసిన జి.ఓ.ను ఇమిడియట్‌గా సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. కాంట్రాక్టర్లకు డబ్బు చెల్లించేందుకు శ్రద్ధ తీసుకొంటున్నారే తప్ప ప్రజలను గురించి పట్టించుకోవడంలేదు. స్పిల్‌వే రెగ్యులేటర్‌ను ఎప్పటిలోగా శాంక్షన్ చేస్తారో కూడా చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. సత్యారావు:- అధ్యక్షా, శాసనసభ్యురాలి ఆవేదనను అర్థం చేసుకొన్నాను. వారి నియోజకవర్గంలో 1983లో ప్రారంభించబడిన వర్క్స్ ఇంకా పూర్తికాలేదు కాబట్టి రైతులకు ఆవేదన ఉండవచ్చు. నేను మొదట చెప్పినట్లుగా ఈ పనులను తొందరగా పూర్తిచేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నప్పటికీ నిధులకొరత వున్న మాట వాస్తవమే...

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి):- ఇది సప్లిమెంటరీస్‌తో అయిపోయేది కాదు, కాబట్టి వారిని మీ ఛేంబర్‌కు పిలిపించి వారికి ఉన్న ఇబ్బందులను తొలగించండి.

శ్రీ టి. సత్యారావు:- సరే, వారితో నా ఛేంబర్‌లో మాట్లాడతాను, ఆఫీసర్స్‌ను కూడా పిలిపిస్తాను.

శ్రీమతి పి. అరుణమ్మ:- థాంక్యూ సర్.

## సభా కార్యక్రమము

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ ప్రాంతంలో పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరిగింది, దాని విషయంలో మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.....

మిస్టర్ స్పీకర్:- ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజలో చేశాను, 304 రూపంలో అది వస్తోంది, అదీ ఈ రోజే వస్తోంది.....

శ్రీ టి. రాజేశ్వరరావు:- థాంక్యూ సర్.....

శ్రీ డి. బాలకోటి రెడ్డి (సత్తెనపల్లి):- అధ్యక్షా, నా నియోజకవర్గమైన సత్తెనపల్లిలో గల సబ్-రిజిష్ట్రార్ ఆఫీసు పరిధిలోకి నా నియోజకవర్గంలోని కొన్ని పంచాయతీలు వస్తాయి. అక్కడ కేవలం 5, 6 లక్షల రూపాయల మేరకు రిజిస్ట్రేషన్ ఫీజు క్రింద రావలసి వుండగా అక్కడి సబ్-రిజిష్ట్రారూ, సబ్-ట్రెజరీ ఆఫీసరూ మొదలైనవారు ఏకమై ఒక కోటి 29 లక్షలు డ్రా చేశారు. దీనిలో ఎంతమందికి భాగాలు ఉన్నాయో తెలియదు కాని లెక్కలు బయటకు వచ్చాయి. ఇంతకుముందు అక్కడ కోటి రూపాయలమేరకు కుంభకోణం జరిగింది. మా సత్తెనపల్లి, ఏరియాలో, పెదకూరపాడు ఏరియాలో విచారణ జరిపి 96 లక్షల రూపాయలమేరకు కుంభకోణం జరిగిందని తేల్చి

కేసును సి.బి.సి.ఐ.డి.కి. అప్పగించారు. ఇప్పుడు అదే ఏరియాలో సర్పంచులు,, అధికారులూ కలిసి కోటి 29 లక్షలు కాజేశారు. ఆ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులమైన నేనూ, కన్నా లక్ష్మీనారాయణగారు ఈ విషయంలో నోరు మెదపలేదని కొంతమంది మొన్న స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ విషయంలో ఓంకార్‌గారికి కూడా ఒక నివేదికను ఇచ్చినట్లు తెలుస్తోంది. అందువల్ల నేను మనవిచేసేది ఈ విషయంలో విచారణ జరిపి దోషులు ఎవరైనాసరే వారిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- డెప్యూటీ చీఫ్ మినిస్టరుగారు నోట్ చేసుకొన్నారు.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాలకోటిరెడ్డిగారు చెప్పిన అంశానికి సంబంధించి తగు ఆధారాలతో ప్రెస్ స్టేట్‌మెంట్స్ కూడా పంపిస్తున్నాను, దయచేసి విచారణ జరిపించమనండి.

(ఈ సందర్భంలో ప్రెస్ స్టేట్‌మెంట్స్ కాపీలను గౌరవ స్పీకర్‌కు అందచేయడం జరిగింది)

ఇక నేను ప్రస్తావించబోయే అంశం పశుసంవర్ధక శాఖా మంత్రిగారికి సంబంధించింది. వారు సభలో లేరు కాబట్టి కనీసం పురుషోత్తమరావుగారు అయినా నోట్ చేసుకొని వారికి అందచేస్తే బాగుంటుంది.

(ఈ సందర్భంలో పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎన్. రఘువీరారెడ్డిగారు సభలో ప్రవేశించారు)

ప్రభుత్వం వారు ఈమధ్యన గొర్రెల పెంపకందారుల మహాసభలు ఏర్పాటుచేసి గంభీరమైన ఉపన్యాసాలు ఇచ్చారు. అందులో గొర్రెలకు వచ్చే జబ్బుల నివారణకు అవసరమైన మందుల్ని ఉచితంగా సప్లయి చేస్తామని వాగ్దానాలు చేశారు, కాని ఇంతవరకూ సప్లయి చెయ్యలేదు. ప్రభుత్వం మందుల్ని సప్లయి చేస్తుందన్న ఆశతో గొర్రెల పెంపకందార్లు మందుల్ని కొనుక్కొని నిలువ ఉంచుకోలేదు. ఫలితంగా రోగాలువచ్చి అనేక గొర్రెలు చని పోతున్నాయి. ఆకస్మికంగా జబ్బులు రాగానే పశుసంవర్ధక శాఖ అధికారులను మందుల గురించి అడిగితే మా దగ్గర డబ్బులు లేవు, మందులు లేవు, మాకు ప్రభుత్వంనుంచి

10.20 ఉ. ఎలాంటి ఉత్తర్వులులేవని అంటున్నారు. గొర్రెల పెంపకందారులు చిక్కులలో పడ్డారు. వందల, వేల సంఖ్యలో గొర్రెలు చనిపోతున్నాయి. ప్రభుత్వం వెంటనే తాము చేసిన వాగ్దానం ప్రకారం ముందుకు రావాలి. మందులు కొని సప్లయ్ చెయ్యాలి. గొర్రెలు చని పోకుండా అవసరమైన రక్షణ కల్పించాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- చర్య తీసుకున్నామని చెబుతున్నాను. గొర్రెల ఆరోగ్యానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసిన ప్రకారం రూ. 7.4 కోట్లు డబ్బు రిలీజ్ చెయ్యడం జరిగింది. డిపార్టుమెంట్‌కి మందులు కాని హాస్పటల్స్‌కు అన్నిటికీ సప్లయ్ చెయ్యడమైంది. ఈ రాష్ట్రంలో గల 50 వేల గొర్రెల పంపెకం సహకార సంఘాలకు 50 శాతం

సబ్సిడీతో పంపిణీ చెయ్యడం జరుగుతుంది. రెండర్‌వెస్ట్ అనే కార్యక్రమం మూడు నెలల నుంచీ బాగా జరుగుతోంది. రూ. 20 కోట్లతో ఆ కార్యక్రమాన్ని ప్రారంభించాము. మందుల కొరత లేదు. ఏదయినా స్పెసిఫిక్‌గా ఉంటే దయచేసి నాకు వ్రాయండి, వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:– డబ్బు రిలీజ్ చేశామన్నారు. రూ. 20 కోట్లలో కార్యక్రమం జరుగుతోందనీ, మందుల నిల్వలున్నాయని అన్నారు. కానీ నా నియోజకవర్గం నుంచీ గొర్రెల పెంపకందారులు వచ్చి మొత్తుకున్నారు. మా అధికారులు డబ్బు ఉన్నప్పటికీ, మందులు ఇస్తున్నట్లు చెప్పలేదు. డబ్బు లేదని చెప్పారు. మార్కెట్‌లో మందుల కొరత ఉంది. దయచేసి ఇప్పుడయినా అమలుజరిగేట్లు చూడండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– తప్పకుండా మేము చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– రెవిన్యూ మంత్రిగారికి సంబంధించినది. శ్రీకాకుళం జిల్లాలో జిల్లా కలెక్టరు 4 మండలాలు పూర్తి స్థాయిలో 12 మండలాలలో పార్షియల్‌గాను కరువు ప్రకటించాలని నివేదిక పంపారు. దాని ప్రకారం కాకుండా, తారుమారు అయి, కొన్ని మండలాలు వచ్చాయి. కలెక్టరుగారు రిమ్మైండర్స్ పంపారు. ఇక్కడ తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులున్నప్పటికీ రెవిన్యూ వసూలు చేస్తున్నారు. కోఆపరేటివ్ ఋణాలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ రాలేదు కనుక చేస్తున్నామనీ అన్నారు. కలెక్టర్ రిమ్మైండర్స్ పంపారు కనుక వెంటనే నోటిఫికేషన్ ఇవ్వండి. చాలామంది వలసపోతున్నారు. కలెక్టర్ నివేదకను అమలుచేస్తే సరిపోతుంది. కలెక్టర్ నివేదికకు జవాబు రాలేదు. అంటున్నారు కనుక వెంటనే జిల్లా కలెక్టరు, శ్రీకాకుళం ఏ మండలాలలో కరువు ప్రకటించాలని నివేదిక పంపారో దానిని యధాతథంగా అమలుచేసి వెంటనే ఉత్తర్వులివ్వాలి. లేకపోతే అక్కడ జప్తులు తీవ్రంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ కె. రాంరెడ్డి:– నోటెడ్ సర్.

శ్రీ వి. జైపాల్:– ఇది హోం శాఖ మంత్రిగారికి సంబంధించినది. కొంగర ఎల్లయ్య అనే ఎస్.ఐ. కరీంనగర్ పోలీస్ స్టేషన్ – ఎస్.పి. బ్రాంచ్‌లో పనిచేస్తున్నారు. గత రెండు మాసాలనుంచి అతడు కనిపించడం లేదు. తల్లిదండ్రులకు ఇంటికి ఉత్తరాలు కానీ, డబ్బు కానీ అందకపోవడంతో వారు పోలీస్ స్టేషన్‌కు పోయి, సంబంధిత అధికారులను అడిగితే గత రెండు నెలల నుంచీ కనిపించడం లేదని, ఎక్కడకు పోయాడో అనీ, సరైన సమాధానం ఇవ్వలేదు. జ్యోతినగర్‌లో అద్దెకు ఉంటున్నాడు. ఆ ఇంటికి పోయి చూస్తే తాళం వేసినట్లుంది. అతని డ్రెస్‌లు, బూట్లు, డైరీ ఇన్‌ట్యాక్ట్‌గా ఉన్నాయి. లుంగీకి రక్తం మరకలున్నట్లు కనుగొన్నారు. ఎవరైనా చంపారా, కిడ్నాప్ చేశారా అన్నది తెలియడం లేదు. తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. హోం శాఖమంత్రిగారు ఎంక్వయిరీ చేయించి, తెలుసుకుని, న్యాయం చెయ్యాలి.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- ఆ ఎస్.ఐ. నా నియోజకవర్గం వారే. అతనితల్లి నా వద్దకు వచ్చింది. కరీంనగర్ ఎస్.పి., డి.ఐ.జీ., వరంగల్ ఎస్.పి., డి.ఐ.జీ.లకు చెప్పాము. అచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాము. చంపబడలేదని, ఈ మధ్యనే గోదావరి ఖనివద్ద ఎవరినో కలిసినట్లు తెలిసింది. వారు మాకు చెప్పడం జరిగింది.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):- ఇది పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారికి సంబంధించినది. 600 మండలాలలో ఎం.డి.ఓ. పోస్టులు ఖాళీగా వున్నాయి. దానివల్ల మండలాలలో అభివృద్ధి కుంటుపడుతున్నది. పంచాయతీరాజ్ శాఖలో చాలా కేటగిరీస్‌లో వేలాది పోస్టులు ఖాళీగా వున్నాయి. ఆ వ్యవస్థలో మొత్తం అభివృద్ధి కుంటుపడింది. ముఖ్యంగా ఎం.డి.ఓ. పోస్టులు భర్తీ చెయ్యకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకంగా ఉంది. రాష్ట్రం మొత్తం మీద గల పోస్టులను వెంటనే ఫిలప్ చెయ్యాలి. మిగతా కేటగిరీస్‌లో కూడా పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రిగారు నోట్ చేసుకున్నారో, లేదో?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

شری ابراہیم بن عبداللہ مسقطی :- ۸ دن پہلے مشیر آباد جیل جانے کا موقع ملا ہمارے لوگوں کو پکڑ کر لے گئے تھے ان کو دیکھنے کیلئے گیا تھا ۔ وہاں کے حالات انتہائی خراب ہیں ۔ اس جیل کے اندر صرف ۷۰۰ قیدیوں کو رکھنے کی گنجائش تھی ۔ لیکن وہاں پر ۱۷۰۰ لوگوں کو رکھا گیا ہے ۔ ان لوگوں کو کھانے کے لئے کوئی رکابی نہیں ہے ۔ سونے کیلئے کوئی چیز مہیا نہیں کیجا رہی ہے ۔ شہر حیدرآباد سے کئی لوگوں کو پکڑ کر ریمانڈ کر کے جیل میں رکھا جاتا ہے ۔ ان لوگوں کیلئے کوئی سہولتیں نہیں ہیں ۔ ان لوگوں کو کھانے کیلئے رکابیاں نہیں ہیں سونے کیلئے کوئی کمبل نہیں ہے ۔ غیر انسانی حرکت ہو رہی ہے ۔ ان لوگوں کو پینے کا پانی بھی نہیں مل رہا ہے ۔ اس جیل کے اندر صرف ۷۰۰ لوگوں کی گنجائش تھی اب ۱۷۰۰ لوگوں کو رکھا جا رہا ہے ۔ ان لوگوں کو کسی قسم کی کوئی بھی سہولتیں نہیں ہیں ۔

మంత్రిగారికి తెలిసిందో లేదో తెలుగులో చెబుతాను. 7 వందల కెపాసిటీ ఉండే జైలులో 17 వందల మందిని పెట్టారు. ఇదెట్లా సాధ్యమవుతుంది? వారికి తిండి లేదు, పడుకోడానికి వసతి లేదు. లెట్రిన్స్ లేవు. త్రాగడానికి నీరు లేదు. చాలా కష్టంగా ఉంది. పోలీసు వాళ్లు పట్టుకుని జైలులో పెడతారు. ఒకసారి మంత్రిగారు అక్కడకు పోయి చూస్తే తెలుస్తుంది. ఎంతోమంది పిల్లలు కూడా ఉన్నారు. వారు కూడా మనుషులే. హ్యూమన్ రైట్స్ వారికి లేవా? చెంచల్‌గూడా జైలుకయినా పంపండి. టెంపరరీగా ఇక్కడకు తీసుకుపోతే ఎట్లా? నెలల తరబడి ఉంచుతారు. చాలా కష్టంగా ఉంది. 7 వందల మంది ఉండవలసిన స్థానంలో 17 వందల మందిని పెడితే ఎట్లా? వారు స్వయంగా చూడాలి.

اس حالت میں ہم بھی کہہ رہے ہیں اسکو منسٹری بنچ والے سننے کیلئے تیار نہیں ہیں۔

مسٹر اسپیکر :۔ روشیا صاحب آپ کی بات سن رہے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ ڈپٹی چیف منسٹر کی ذمہ داری ہے وہ کچھ نہ کچھ اسپر توجہ دینا چاہئیے۔

మిస్టర్ స్పీకర్:- అచ్చతెలుగులో మీరు చెప్పండి· అంటే మీరు మాట్లాడే తెలుగులో చెప్పండి· 10·30 ఉ·

ఉప ముఖ్యమంత్రి (శ్రీ కోనేరు రంగారావు):- నాకు అర్థమయ్యే తెలుగు వారు మాట్లాడారు· నేను నోట్ చేసుకున్నాను· తప్పకుండా వారు పేర్కొన్న జైలును కూడా సందర్శిస్తాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, స్కూల్స్ తెరిచి దాదాపు 25 రోజులయింది· ఈసారి మన విద్యాశాఖ మంత్రిగారు ప్రభుత్వపరంగా టెక్స్ట్ బుక్స్ సప్లయ్ చేయడానికి కొన్ని చర్యలు తీసుకున్నారు· నేను దాన్ని ఎప్రిషియేట్ చేస్తున్నాను మన విద్యావిధానం ప్రకారం కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు కూడా వున్నాయి· సుమారు ఐదువేల స్కూల్స్ వున్నాయి సార్· వారు ఆ విధంగా ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి పర్మిషన్ కూడా ఉంది· కొన్ని ఎయిడెడ్ స్కూల్స్ కూడా వున్నాయి· పరీక్ష ఫీజులు కట్టించుకొని పరీక్షలు కూడా కండక్టు చేస్తున్నారు· కానీ దాదాపు 70 లక్షలమంది విద్యార్థులకు పుస్తకాలను సప్లయ్ చేయడానికి బాధ్యతను మాత్రం తీసుకోలేదు· ఈమధ్య వారొక ప్రకటన చేశారు, నేను కూడా చూశాను· ప్రైవేటు విద్యాసంస్థల వారికి కూడా పుస్తకాలు యిస్తామనేది ఆ ప్రకటన సారాంశం· దాదాపు 25 రోజులు గడిచిపోతోంది· మంత్రిగారు శ్రద్ధగానే వింటున్నారు· మీరు కూడా తెలుసుకుంటేనే న్యాయం జరుగుతుంది· 70 లక్షలమంది విద్యార్థులను స్కూల్స్‌లో చేర్పించుకోవడానికి అవకాశం యిచ్చి, పరీక్షలకు వెళ్ళడానికి అవకాశం యిచ్చి, పుస్తకాలు యివ్వడంలో వెనకబడడం అనేది సరి అయినది కాదు· మీరు దీన్ని స్పీడప్ చేయడానికి ప్రయత్నం చేయాలి· (2) పుస్తకాలు వచ్చిన తరువాత టీచర్స్‌ను వేయరు· దాదాపు ముప్పది వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి· ఈ టీచర్స్ పోస్టులను భర్తీచేయు వలసింది గాను, విద్యావిధానం సరిగా వుండేలా చూడవలసిందిగాను, పాఠ్య పుస్తకాలను సకాలంలో అందజేయవలసిందిగాను కోరుతున్నాను· అంతేకాకుండా బి·సి·, ఎస్·సి·, ఎస్·టి· విద్యార్థులకు స్టైఫండ్స్‌ను వెనుకబెడుతున్నారు· అధ్యక్షా, గత రెండు, మూడు సంవత్సరాలుగా బి·సి·, ఎస్·సి·, ఎస్·టి· స్టైఫండ్స్ వెనుకబడి వున్నాయి· వారికి వెంటనే స్టైఫండ్స్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను· పుస్తకాలు సకాలంలో యిచ్చి, విద్యార్థులకు టీచర్స్‌ను యిచ్చి, స్టైఫండ్స్ యిచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· విద్యామంత్రిగారు తగు విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నాను·

విద్యాశాఖమంత్రి(శ్రీ పి·వి· రంగారావు):- అధ్యక్షా, జీరో అవర్‌లో నోట్ చేసుకోవడమే సాంప్రదాయం కనుక నోట్ చేసుకున్నాను·

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నోట్ బుక్ దగ్గర లేకుండా ఎలా నోట్ చేశారు సర్?

(నవ్వులు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వారు పుస్తకాలు యిస్తామని చెప్పలేరా? పుస్తకాలు యివ్వలేకపోతే యివ్వలేమని చెప్పమనండి. పుస్తకాలు లేక 70 లక్షలమంది బాధపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో తప్పకుండా సమాధానం చెప్పాలని లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అమలు చేయకపోతే, పుస్తకాలు యివ్వకపోతే నోట్ చేసుకున్నంత మాత్రాన ఏమి ప్రయోజనం?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో యింతకంటే సమాధానం రాదు.

ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యా శాఖమంత్రి (శ్రీ పి.వి. రంగారావు):- అధ్యక్షా, సమాధానం సంసిద్ధంగా వుంది. నోట్ చేసుకోవడం సాంప్రదాయం కనుక నోట్ చేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్:- వారు అడిగిన దానికి సమాధానం యిన్ రైటింగ్ పంపించండి. సమాధానం ఈరోజే పంపితే బాగుంటుంది. దట్ యీజ్ మోర్ బెటర్.

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, పెద్దలు నాగేశ్వరరావుగారికి తెలియంది కాదు. అనేక ప్రశ్నలకు వెంటనే సమాధానాలు యివ్వడం సాధ్యం కాదు. (2) వారు చెప్పిన సంఖ్యా వివరాలు అతిశయోక్తులతో కూడినవి. తగిన విధంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం తీసుకుంది. అంతేకాకుండా ఉచితంగా పుస్తకాల పంపిణీ జరుగుతున్నప్పుడు, ఆ సందర్భంగా పార్టీ ప్రమేయం లేకుండా స్థానిక శాసనసభ్యులు ఆయా గ్రామాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. నాకు చాలా ఆనందంగా వుంది. ప్రతిపక్ష శాసనసభ్యులు, స్వపక్ష శాసనసభ్యులు ఫొటోలు కూడా తీయించుకున్నారు, చాలా మంచి కార్యక్రమం అని అభినందించారు. ఇంకాక వారు చేసిన సూచన గుర్తింపు లేని పాఠశాలలకు మాత్రమే సంబంధించింది. ఆ పాఠశాలలలో 70 లక్షలమంది విద్యార్థులు లేరు. హైదరాబాదులో అన్నీ కలుపుతే ఐదు, ఆరు వేల మంది విద్యార్థులు వుండవచ్చు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ కనుక రిటన్‌గా సమాధానం పంపండి.

(ఇంటరప్షన్స్)

జీరో అవర్‌లో వారికి తెలిసినంతవరకు వారు చెబుతున్నారు.

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, ప్రశ్న ఒక వాక్యంలో వుంటుంది. సమాధానం వివరంగా చెప్పవలసిన బాధ్యత మాకు వుంది. కనుక మేరు సమాధానం చెప్పమంటే చెబుతాను. జీరో అవర్‌లో సాంప్రదాయం ప్రకారం నోట్ చేసుకుంటాను అని అంటున్నారు కనుక అది సత్‌సంప్రదాయమని ఉటంకిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో యింతకంటే సమాధానం రాదు అవసరమైతే షార్ట్ నోటీస్ క్వశ్చన్ యివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, జవాబు యిప్పుడే కావాలి. 70 లక్షలమంది విద్యార్థులు బాధపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- కొద్దిగా వినండి. జీరో అవర్‌లో యింతకు మించి ఆశించకూడదు.

శ్రీ డి. వీరభద్రరావు:- అధ్యక్షా, ఒక సంవత్సరం వృథా అవుతే విద్యార్థులకు ఆ సంవత్సరం తిరిగిరాదు కదా.

మిస్టర్ స్పీకర్:- ప్రతిదానికి రూల్స్‌ను డీవియేట్ చేసి అవకాశం యివ్వాలంటారా? జీరో అవర్‌లో పట్టుపట్టకుండా షార్ట్ నోటీస్ క్వశ్చన్ ద్వారానో, 304 ద్వారానో రావచ్చు కదా. జీరో అవర్‌లో వారికి తెలిసినంతమటుకు సమాధానం చెప్పి, వ్రాతపూర్వకంగా పంప వలసిన అవసరం వుంది. వారు సమాధానం పంపుతారు. జీరో అవర్‌లో ఒకరికి నలుగురు లేచి ఛాన్స్ తీసుకుంటారు. మరలా ఛాన్స్ ఎలా వస్తుంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక్క నిముషం.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో అంతాపాడుచేసి, మరలా టైమ్ లేదంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇది బర్నింగ్‌ప్రాబ్లం.

మిస్టర్ స్పీకర్:- కావచ్చు. అంతకంటే ఎక్కువ సమాధానం జీరో అవర్‌లో ఎందుకు వుంటుంది చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది సీరియస్ యిస్యూ.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో అవకాశం యిచ్చిన వారు తప్ప వేరే వారు సమయం తీసుకోకూడదు.

10.40 డాక్టర్ పి.వి. రంగారావు:- జీరో అవర్‌లో పెద్దలు నాగేశ్వరరావుగారు అడిగారు.
ఉ. మరి జీరో అవర్‌ని మిగతా సభ్యులకు కూడా విస్తరించే సంప్రదాయం ఉన్నదా, చెప్పండి. నేను ఎంతమంది అడిగినా అంతమందికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక ప్రశ్న మాత్రమే అడగాలి. జీరో అవర్‌లో ప్రతిపక్ష సభ్యులు మిగతా శాసన సభ్యులు ప్రతిపక్ష నాయకులు కూడా తీసుకుంటే నాకు అభ్యంతరం లేదు. నేను సమాధానం చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇంపార్టెంట్ ఇష్యూస్ వచ్చినప్పుడు పొలిటికల్ పార్టీస్ వారి అభిప్రాయాలు చెప్పిన సంప్రదాయాలు గత 12 సంవత్సరాల నుంచే చూస్తున్నాం తమరికి నాకన్నా కొద్దో గొప్పో ఇంకాస్త అనుభవం ఉంది. జీరో అవర్ కాని ఏ ఇష్యూ అయినా కాని స్టేట్ సబ్జెక్ట్ వచ్చినప్పుడు – విద్యార్థులందరికీ స్కూల్స్‌లో టెక్స్టు బుక్స్ లేవని సభ్యురాలు ఉమా వెంకట్రామరెడ్డిగారు లేచారు అడగడానికి. అదే విషయంపైన అడగడానికి ఈరోజు పల్లెలలా అందోళన చెందుతున్నారని పుస్తకాలు అందలేదని అంటే దానికి సమాధానం చెప్పడం పోయి షార్ట్ నోటీసు క్వశ్చన్ ఇవ్వండి అంటే – శాసనసభ 10 రోజులు పెట్టండి. ఒక ఎస్.ఎన్.క్యు. ఇస్తాము. శాసనసభ పెట్టడానికి మీరు వెనుకంజ వేస్తారు. సమాధానం చెప్పడానికి లేదా? పిల్లలను ఏమి చేయాలని?

మిస్టర్ స్పీకర్:- ఆ మాట అడిగితే పోయే. ఇంకా ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- పుస్తకాలను వెంటనే ఇస్తారా, లేదా? ఎంత సమయం లోపల ఇస్తారు? గడువు చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. ఒక సెకన్డ్, మంత్రిగారు చెబుతారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీకు కూడా తెలుసు. మీరు కూడా అందోళన చెందుతున్నారు. 25 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. పదే పదే మీ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. కనీసం రిక్రూట్‌మెంట్ ప్రొసీజర్ కూడా ఇష్యూ చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు అనేది జీరో అవర్‌లో అడిగేది ఇంపార్టెన్సు. కొన్ని ఘడియలలో, కొన్ని గంటలలో ఇంపార్టెన్స్ అని దానికి సమాధానం చెప్పమంటున్నారు. అంటే మిగతావన్ని అన్‌ఇంపార్టెంట్ అనే కదా? నేను అడిగేదానికి సమాధానం మీరు చెప్పండి.

Sri P. Nageswara Rao:- They have to be attended immediately. There are some burning issues which were to be attended immediately.

మిస్టర్ స్పీకర్:- ది థింగ్ యీజ్ సెషన్ అయ్యేంత లోపల మీకు కావలసినది సమాధానం రావాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అలాగని మీరు డైరెక్షన్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– మీకు కావలసిన సమాధానం గవర్నమెంటు పుస్తకాలు ఇస్తున్నారా అని అడిగితే వారే ఇస్తాను అంటారు. ఇప్పుడు విద్యాధరరావుగారు అడిగారు. మీరు అడిగారు. వారు అడిగారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మంత్రిగారికి తెలునో, తెలియదో నాకు తెలియదు కాని రాష్ట్రంలో ఇప్పుడు టెక్స్టు బుక్స్ ఇవ్వలేకపోతున్నారు. నోట్ బుక్స్ కూడా కొని పంపించి రెండూ కొనమని ఫోర్స్ చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. టెక్స్టు బుక్స్ వరకే పరిమితం చేయండి. నోట్ బుక్స్ కొనమని ఫోర్స్ చేస్తున్నది వాస్తవమా? వాస్తవం అయితే ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, తమకు విజ్ఞప్తి. నేను జీరో అవర్‌లో రెండవ తరగతికి పుస్తకాలు అందలేదని చెప్పాను. ఈ శాసనసభ చివరి శాసనసభ. మళ్లీ నోట్ చేసు కొన్నాము అంటే నోట్ చేసుకున్నట్లే అవుతుంది. తమరికి తెలుసు అందుకని దయచేసి చివరి రోజులు కనుక ఏదయినా యాక్షన్ తీసుకోండి. మాకు గవర్నమెంటుతో తగాదా పెట్టే సమస్యలు కాదు. పిల్లలకు పుస్తకాలు అందాలన్న విషయం. అలాగే వృత్తి విద్యా ఉపాధ్యా యుల విషయం ఏం చేశారు? మంత్రిగారు ఇప్పటికీ చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి. ఆయన సంప్రదాయం తప్పే వ్యక్తి కాదు. తప్పరు. తప్పనప్పుడు ఎందుకు తప్పిస్తారు ఇప్పుడే చెప్పమని. అందుకని సమాధానం పంపవలసిన అవసరం ఉంది. ఏమి చేస్తారన్నది సెషన్‌లోపల చెబుతారు.

డాక్టర్ పి.వి. రంగారావు:– పెద్దలు నాగేశ్వరరావుగారు జీరో అవర్‌లో అడిగిన ప్రశ్న మిగతా శాసనసభ్యులు కూడా తీసుకున్నారు. వారికి సమాధానం చెప్పడానికి 5 నిముషాలు టైము ఇస్తే చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పమనే వాడిని కాను. మీకు తెలిస్తే చెప్పండి. జీరో అవర్ పని మాత్రం ఇది.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, సభ్యుల ఆందోళన దృష్టిలో ఉంచుకుని...

మిస్టర్ స్పీకర్:– ఆవేదన. ఇప్పుడు అది ఆందోళన అంటే పంచాయతీలో పడతాము అందరమూ.

డాక్టర్ పి.వి. రంగారావు:– ఆందోళన అంటే వారు చేసే ఆందోళన కాదు. మనసులో ఉన్న ఆందోళన. పోనీ ఆవేదన దృష్టిలో ఉంచుకుని – ఆవేదన అయినా, ఆందోళన అయినా, ఆదుర్దా అయినా – రెండు మూడు వివరాలు మాత్రమే వారికి

అంజేయదలచుకున్నాను. రూల్సుకు కాస్త అటూ, ఇటూగా పర్మిషన్ ఇస్తే. ఇచ్చారని అనుకుంటున్నాను. చంద్రబాబునాయుడుగారు పుస్తకాలతోబాటు నోట్ బుక్స్‌ను కొంటున్నారు కొనాలని కంపెల్ చేస్తున్నారని వారు నా దృష్టికి తెచ్చారు. నా వివరణ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారు కొన్ని చోట్ల పుస్తకాలతోబాటుగా ఫలానా నోట్ బుక్స్‌ను కొంటే ఈ పుస్తకాలను విక్రయిస్తున్నామని మాకు చెబుతున్నారు. అదే విధంగా కొన్ని షాపుల వాళ్ళు కూడా ఈ పుస్తకాలు కొనాలని, ఈ నోట్ బుక్స్ కొనాలని వారు నిబంధనలు పెడుతున్నారు. వాటిని అదిగమించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రతి స్కూలుకు వెళ్ళి ఉదాహరణకు హైదరాబాదులోనే 104 డిస్ట్రిబ్యుషన్ సెంటర్స్ ఏర్పాటుచేసి డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీని ఏర్పాటు చేసి పాఠశాల ప్రాంగణంలోకి పుస్తకాలు తీసుకువెళ్ళి అక్కడ వారికి ఇవ్వడం జరుగుతోంది. ఇది అవాయిడ్ చేయడానికి మాత్రమే కనుక ఒకటి రెండుచోట్ల మీ దృష్టికి వస్తే ఆ వివరాలు పంపిస్తే తప్పకుండా తగిన చర్య తీసుకుంటాము. ఇందులో వారి ఆవేదన అన్-రికగ్నయిజ్డ్ స్కూల్స్ వారు మొత్తం స్టూడెంట్స్ లిస్ట్ ఇస్తే చాలు మేము తగిన పుస్తకాలు అందజేస్తాము అంటే వారు అనేక సందేహాలు భయాలు వెలిబుచ్చుతున్నారు. ముఖ్యంగా 213 ప్రైవేటు పాఠశాలలు హైదరాబాదు, సికిందరాబాద్‌లో ఉన్నాయి. వారికున్న భయం ఏమంటే మనకు ఎప్పుడయితే అప్లికేషన్స్ ఇస్తున్నారో మీ సందేహాలకు తావులేదు ఇప్పుడు మాత్రం మేము అడగము. ముఖ్యంగా పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు తగిన విద్యార్హతలు ఉన్నాయా అని ఇప్పుడు అడగము. అదే విధంగా మీ పాఠశాలలో వసతులున్నాయా అని ఇప్పుడు అడగము. కాని మీరు అప్లికేషన్ ఇచ్చి ఆ అప్లికేషన్‌లో ఇంతమంది విద్యార్థులున్నారని చెబితే చాలు ఆ విద్యార్థుల సంఖ్య దయచేసి ఇవ్వమని అన్నాము. దానికి కూడా అనేక పాఠశాలలు ముందుకు రావడంలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పరీక్షలప్పుడు ప్రైవేటు స్టూడెంట్స్ కూర్చుంటారు. ఎన్ని లక్షలమంది ప్రైవేటు స్టూడెంట్స్ కూర్చుంటారో వారికి తెలుసు. They have allowed they have taken the fees. లాస్ట్ ఇయర్ దానినిబట్టి అంచనా కట్టవచ్చు. లాస్ట్ ఇయర్ కూడా ఎలౌ చేశారు. ప్రైవేటు విద్యార్థులు ఎక్జామినేషన్స్‌కు కూర్చుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:– నేను అందుకే అన్నాను. సమాధానం రాదని. వినరు.

Sri P. Nageshwara Rao:- They know that some lakhs of students are appearing for exams. The students are paying the fees, and they are collecting the fees. తెలుసుకోవచ్చు కదా?

డాక్టర్ పి.వి. రంగారావు:– పెద్దలు నాగేశ్వరరావుగారూ, వివరాలు నాకు తెలుసు ప్రైవేటు పాఠశాలల్లో కాని, ఎయిడెడ్, అన్ అయిడెడ్ పాఠశాలల్లో కాని ప్రభుత్వ, మునిసిపల్, పంచాయతీరాజ్ పాఠశాలల్లో కాని ఏజెన్సీస్ డైరెక్టుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. పుస్తకాల పంపిణీలో అన్‌రికగ్నైయిజ్డ్ పాఠశాలలకు ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది. వారు అనేకరకాల అవసరమైన భయాందోళనలకు

గురవుతున్నారు. వారు అప్లికేషన్సు ఇచ్చినంతమాత్రాన ప్రభుత్వ అధికారులు, విద్యాశాఖ అధికారులు వచ్చి ఫలానా టీచర్లకు క్వాలిఫికేషన్స్ ఉన్నాయా, లేదా అని అడుగుతారని, కార్పస్ ఫండ్ గురించి భయపడి డొనేషన్స్ గురించి భయపడి కనీస వివరాలు కూడా ఇవ్వక పోతే ప్రభుత్వ చర్య చాలా తక్కువగా ఉంటుంది. పెద్దలు నాగేశ్వరరావుగారికి తెలియనది కాదు. ఏ పాఠశాల అయినా సరే. ప్రొఫెసర్ యష్‌పాల్‌గారు యు.జి.సి. అధ్యక్షులుగా పనిచేశారు. అలాగే ఫ్రొబిన్స్ జర్మన్ చైల్డ్ సైకాలిజస్టు 'ప్లే వే – వే ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్' గురించి ఒక పెద్ద థీసిస్ వ్రాసారు. దాని ప్రకారంగా పిల్లల బరువుకు మించిన పుస్తకాలు, నోట్‌బుక్స్ బరువు ఉండకూడదని మేము ఆదేశాలు జారీచేశాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సర్ ఇవన్నీ ఏమిటండి?

మిస్టర్ స్పీకర్:– నేను అప్పుడే చెప్పాను. మీరు అడిగిన దానికి వారు మంచిపనే చేశారు. వద్దు అనేదాకా చెప్పండి. సమాధానం.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆ బరువుకు పిల్లలకు గూని వస్తున్నది.

డాక్టర్ పి.వి. రంగారావు:– చైల్డ్ సైకాలజీ ఎడ్యుకేషన్ అన్న గ్రంథం ఆధారంగా పిల్లల బరువు కంటే పుస్తకాల బరువు తక్కువ ఉండాలనే ఉద్దేశ్యంతో చాలా చక్కటి ఆదేశాలు మేము ప్రభుత్వం తరఫున జారీచేశాము. ఏ పాఠశాల కాని ప్రభుత్వం గుర్తించిన ప్రింట్ చేసిన పుస్తకాలను....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏమిటి సర్.

డాక్టర్ పి.వి. రంగారావు:– కొనమని వారు తగిన చర్యలు తీసుకోవలసిందిగా విద్యాధికారులు చాలా స్పష్టమయిన ఆదేశాలు జారీచేశారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు వద్దు అనేదాకా సమాధానం ఇస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వద్దు వద్దు.

డాక్టర్ పి.వి. రంగారావు:– పాఠశాలల్లో అనేక రకాల వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న మాట వాస్తవం. దానికి అనుగుణంగా డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీస్ యాక్టివేట్ చేశాము. అయితే ఒకరు హైకోర్టులోను, ఇంకొకరు సుప్రీంకోర్టులోను వేసినందువల్ల వాళ్ళు స్టే ఇచ్చినందువల్ల కొంత ఆలస్యం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఇప్పుడు ఇంకొకరి ఛాన్స్. ఇది ఆపండి.

10.50 ఉ. శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, మా రోశయ్యగారు అప్పుడప్పుడు సామెతలు చెబుతూ వుంటారు. 'అందరు శాఖాహారులే కానీ బుట్టలో రొయ్యలు మాయం అవుతున్నాయి అని అలా వున్నది ఈ ప్రభుత్వం యొక్క పనితీరు. 'మాది నీతి గల ప్రభుత్వం మేము రైతుల కోసం పాటు పడుతున్నాము, మా ముఖ్యమంత్రి రైతు ప్రతినిధి అని' చెబుతూ వుంటారు. అది వారికి అలవాటు. నేను సూటిగా చక్కెర శాఖామాత్యులను ఒకటి అడుగుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో సహకార చక్కెర పరిశ్రమలలో చెరకుకు గిట్టుబాటు ధర లభించడం లేదని ప్రతిపక్ష పార్టీలు, పాలకపక్ష పార్టీలు ఆందోళన చేస్తున్నాయి. ఈనాడు రాష్ట్రంలో వున్న సహకార చక్కెర పరిశ్రమలన్నీ నష్టాల ఊబిలో వున్నాయని చెప్పి కొన్ని పరిశ్రమలను అమ్మచూసారు. ఈనాడు ఈ సహకార చక్కెర పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోవడానికి కారకులు ఈ ప్రభుత్వమే. ఈనాడు భారతదేశ వ్యాప్తంగా మొలాసిస్ డీ కంట్రోల్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. ఆ నిర్ణయం తీసుకున్న తరువాత 60 శాతం స్థానికంగా అమ్ముకోవచ్చు, 40 శాతం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకోవచ్చని చట్టం చేసే అధికారం ఈ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు? పోనీ చట్టం చేసిన స్థానికంగా న్యాయమైన మార్కెట్ ధర ఈనాడు చక్కెర కర్మాగారానికి మొలాసిస్‌కు వచ్చేసరికి తగు చర్యలు తీసుకున్నారా అంటే అక్కడ స్థానిక చక్కెర పరిశ్రమ మేనేజింగ్ డైరక్టర్లు, చక్కెర పరిశ్రమ కమీషనర్, ఈ మంత్రిగారికి అందులో సంబంధం వున్నదని చెప్పకతప్పదు. ఈ మంత్రిగారికి కూడా తెలుసు. ఈనాడు భారీ ఎత్తున కోట్లాది రూపాయలు కుంభకోణం జరిగిందని మనవిచేస్తున్నాను. ఎందుకు ఆరోపణ చేస్తున్నానంటే ఒకసారి తమరు కూడా ఆలోచించండి. మన రాష్ట్రంలో అనేక జిల్లాల్లో సహకార చక్కెర పరిశ్రమలు వున్నాయి. అన్ని సహకార చక్కెర పరిశ్రమలు కూడా ఒకే సమయంలో ఒకే రకమైన తీర్మానం, ఒకే ధరకు మొలాసిస్ అమ్మాలని నిర్ణయం తీసుకుందంటే అది ఏ విధంగా సాధ్యం అని నేను అడుగుతున్నాను. పరిస్థితులను బట్టి జరిగివుండవచ్చని మంత్రిగారు చెప్పవచ్చు. అది ఎంతవరకు సాధ్యం అని అడుగుతున్నాను. ఈనాడు ఐ.ఎఫ్.బి ఆగ్రో కెమికల్స్ అనే కలకత్తాకు చెందిన ఫర్మ్‌తో కుమ్మక్కై ఈ సహకార చక్కెర పరిశ్రమ దగ్గర వున్న 30 వేల మెట్రిక్ టన్నుల మొలాసిస్‌ను వాళ్లకు విక్రయించాలని ఒక పన్నాగం పన్ని కోర్టు ద్వారా ఆర్డర్ తెప్పించుకుని మరుసటి రోజున మధ్యాహ్నం గం. 3.45 లకు ఈ యాజమాన్యం అన్నిటితో పాటు ఒక్కొక్క టన్ను రూ. 1300 లకు ఐ.ఎఫ్.బి.కి యివ్వాలని తీర్మానం చేయించారు. అన్ని చక్కెర ఫ్యాక్టరీలు ఒకే సమయానికి తీర్మానం చేయడానికి బోర్డు మీటింగ్‌లు వేసుకున్నాయా అని నేను అడుగుతున్నాను. ఒకే రేటుకు విక్రయించాలని తీర్మానం చేసుకున్నాయా? ఐ.ఎఫ్.బి. ఆగ్రో కెమికల్స్ కలకత్తా ఫర్మ్ ఎక్సైజ్ కమీషన్‌కు పర్మిట్స్ కోసం అప్లయ్ చేస్తే కేవలం 800 మెట్రిక్ టన్నులకు అతను పర్మిషన్ యివ్వడం జరిగింది. మరి మంత్రిగారు కలుగజేసుకున్నారా, లేకపోతే కమీషనర్ కలుగచేసుకున్నారా? మూడు కోట్ల రూపాయలు చక్కెర పరిశ్రమలకు నష్టం కలుగజేసి ఈనాడు రైతులకు రావలసిన సొమ్ము కొంతమంది అధికారులతోబాటు ఈ ప్రభుత్వం మేస్తే రైతులకు న్యాయం జరిగేది ఎక్కడ?

ప్రజలలో వున్న అనుమానాలను తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. ఈనాడు మార్కెట్‌లో ఒక మెట్రిక్ టన్ను మొలాసిస్ రూ. 2,500 పై చిలుకు అమ్ముతున్నది. మొత్తం ఈ రాష్ట్రంలో వున్న పౌల్ట్రి ఫీడ్‌కు కానీ, మరి క్యాటిల్ ఫీడ్‌కు కానీ మొలాసిస్ అవసరం వున్నది. వాళ్ళకు మొలాసిస్ యివ్వాలంటే ఎంత ఇబ్బంది పడుతున్నారో చెప్ప నక్కరలేదు. ఆ విషయం ఇక్కడ కూర్చున్న సహచర శాసన సభ్యులందరికి కూడా తెలుసు. ఒక టన్ను మొలాసిస్‌కు పర్మిట్ యివ్వడం కోసం ఇబ్బంది పెడుతున్నారు. వాళ్ళకు మొలాసిస్ దొరకకుండా ఈనాడు కలకత్తా ఫర్మ్‌కు నేను స్థానికుడిని అని వాడి చేత అప్లికేషన్ పెట్టించి ఈనాడు 13 వేల టన్నులకు ఫస్ట్ ఫేజ్ క్రింద పర్మిట్ ఇష్యూ చేశారు. ఇది వాస్తవం కాదా? ఈనాడు మార్కెట్ ధర రూ. 2,500 వుంటే రూ. 1,300 లకే విక్రయించి దాదాపు రూ. 3 కోట్ల పై చిలుకు ఈనాడు చక్కెర పరిశ్రమలకు నష్టం కలుగచేశారు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు జీరో అవర్ లోపల దీనికి సమాధానం రాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యంగా విశాఖపట్టణం చుట్టూ వున్న సహకార చక్కెర పరిశ్రమలు చోడవరం, తాండవ, ఏటికొప్పాక, కడప, శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర పరిశ్రమ, చిత్తూరు వీటినుంచి ఐ.ఎఫ్.బి. సంస్థకు వీరు ఎలాట్ చేయించారు. ఇది గాకుండా పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న భీమడోలు సహకార చక్కెర పరిశ్రమకు కూడా రూ. 1100 లకే దాదాపు 2 వేల టన్నులు క్రషింగ్ సీజన్‌కు ముందు అమ్మడం జరిగింది. ఈనాడు ఈ రాష్ట్రంలోని రైతాంగానికి ఇంత నష్టం ఈ ప్రభుత్వం కలుగజేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటంటే 'దొరికితే దొంగలు, దొరకకపోతే దొరలు' అన్నట్లుగా ఈ ప్రభుత్వ పరిస్థితి తయారు అయింది. పర్మిట్ ఇష్యూ చేసింది వాస్తవం కాదా, చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో మెన్షన్ చేసిన వాటికి సమాధానం రాదు.

చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ పి. సాంబశివరాజు):- వారు చెప్పినవన్నీ నోట్ చేసుకోవడం జరిగింది. సరైన విషయాలు చర్చించకుండా వారు బేస్‌లెస్ ఎలిగేషన్స్ చేస్తున్నారు. ఇది కరెక్టు కాదు. తమరు కూడా 304 క్రింద అడ్మిట్ చేశారు. అది చర్చకు వచ్చినప్పుడు సమాధానం చెబుతాను. రూ. 1300 లకు అమ్మడం కరెక్టు కాదు. రూ. 30 వేలకు అమ్మడం కరెక్టు కాదు. ఇవన్నీ కూడా సమయం వచ్చినప్పుడు చెబుతాను. ఒకవేళ ఈ అసెంబ్లీ సెషన్‌లో రాకపోతే తరువాత జవాబు పంపుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రేపు సమాధానం చెబితే మంచిదే. తప్పుడు సమాచారం అందిస్తున్నారు. మేము ప్రూవ్ చేస్తాము. హౌస్ కమిటీని వేయండి. లేకపోతే లోకాయుక్తగారు ఇష్టం వచ్చిన మనిషితో విచారణ జరిపించండి. ఫైల్ తెప్పించండి. లేకపోతే ఫ్లోర్ లీడర్‌కు చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము రుజువు చేస్తాము. ఐ.ఎఫ్.బి. ఆగ్రో కెమీకల్స్, కలకత్తా ఫర్మ్‌కు ఈ రాష్ట్రంనుంచి స్థానికంగా వాళ్ళు ఉపయోగించుకుంటామని చెప్పుకుంటే మొలాసిస్ ఎలాట్ చేయలేదని చెప్పమనండి.

శ్రీ పి. సాంబశివ రాజు:- అధ్యక్షా, తమరు అడ్మిట్ చేశారు. నేను జవాబు చెబుతాను. అప్పుడు కూడా సాటిస్ఫై కాకపోతే ఫర్దర్ కన్సిడర్ ది ఇష్యూ.

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి ఒకటి ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్:- మీరు కొద్దిగా అర్థం చేసుకోండి. మంత్రిగారిని ఇబ్బంది పెడితే ఎలా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు.- ఈ మొలాసిస్ విషయంలో రైతులకు వాటా లేకపోవడం అనే విషయం అవాస్తవం చెబుతున్నామని అంటున్నారు. కమిటీని వేయమనండి.

శ్రీ పి. సాంబశివరాజు:- మొలాసిస్‌కు సంబంధించిన దానికి రైతులకు కూడా ఇవ్వడం జరిగింది. రేపు సమావేశంలో చెబుతాను.

شری ابراہیم بن عبداللہ مسقطی :- مولاسس کی پرمٹ جو ڈائری والوں کو دیا جاتا تھا ہم لوگوں کو دینے کی بجائے دوسری طرف اضافہ دام پر بیچ دیا جارہا ہے۔ کلکتہ 'اڑیسہ' کو زیادہ دام پر فروخت کردیا جارہا ہے۔ ہم لوگوں کو مولاسس نہیں مل رہا ہے

·00 శ్రీ పి. సాంబశివరాజు:- తమరు అడ్మిట్ చేస్తే నేను జవాబు చెప్పుతాను సార్.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు అడ్మిట్ కాదు. మొలాసిస్‌కొరకు మళ్ళీ అడ్మిట్ చేసే అవసరం పడదు. మీరు వ్రాసి పంపండి. మొలాసిస్‌కొరకు ఇప్పుడు అడ్మిట్ చేసి, రేపు అడ్మిట్ చేయాలా? ఇప్పుడు వద్దంటే వాళ్ళు వినలేదు. అందుకనే నేను అడ్మిట్ చేయను. 304 అవసరం లేదు దానికి. మీరు ఏమ్మైన either you prefer any Committee or any answer.

Sri P. Sambasiva Raju:- I will send the written answer to the opposition parties with my signature. ఎక్కడెక్కడ ఎంతెంత అమ్మకం జరిగింది, ఐ.ఎఫ్.బి., ఫిల్మ్ వారికి ఎంత ఇచ్చింది వారికి చెప్పుతాను.

Mr. Speaker:- You want that I should admit 304?

శ్రీ పి. సాంబశివరాజు:- అవునండీ. వారికి వ్రాసి అన్నీ పంపుతానండీ. వాటిలో తేడా ఏమైనా ఉంటే మీరు డిసైడ్ చేయండి. Then you can discuss it and decide it.

మిస్టర్ స్పీకర్:- రేపు అడ్మిట్ చేయమంటే చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్ మంత్రిగారు ఐ.ఎఫ్.బి., ఢిల్లీ అన్నారు. ఇది తప్పు. ఐ.ఎఫ్.బి. ఆగ్రో కెమికల్స్ కలకత్తా. వారికి ఇచ్చారో లేదో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఇంత టైమ్ తీసుకోవలసిన అవసరం లేదు

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఒక గౌరవ శాసనసభ్యుడు, పార్టీ నాయకుడైన మస్కలిగారి డెయిరీ ఫారమ్‌కు మొలాసిస్‌కు పర్మిట్ ఇస్తే, ఆయన బ్లాక్‌లో మొలాసిస్ కొనుక్కోనవలసిన పరిస్థితి వచ్చింది. ఇట్ యీజ్ ఏ ఫ్యాక్ట్. విజయవాడ నుండి పౌల్ట్రీ అండ్ క్యాటిల్ ఫీడ్ అర్గనైజేషన్ వారు మా దగ్గరకు వచ్చి, "మాకు మొలాసిస్ అలాట్ చేయడం" లేదని చెప్పుకున్నారు. ఈవేళ మిశ్రాగారు 800 మె.ట.ల మొలాసిస్‌ను ఐ.ఎఫ్.బి. వారికి అలాట్ చేశారు. అందులో వీరు (శ్రీ పి. సాంబశివరాజు) కమీషనర్ ఫర్ షుగర్స్ ఇంటర్‌ఫియర్ అయి మొదటి ఫేజ్‌లో ఐ.ఎఫ్.బి. వారికి 1100 మెట్రిక్ టన్నులను ఇచ్చారు.

శ్రీ పి. సాంబశివరాజు:- రేపు సంబంధిత ఫైళ్లను వారికి, నాగేశ్వరరావుగారికి చూపిస్తాను. వారికి అందులో ఏమైనా అనుమానాలు ఉంటే చెప్పమనండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే.....

మిస్టర్ స్పీకర్:- ఫైళ్లు పంపుతామన్నాక, ఇంకా మీ రిక్వెస్ట్ ఏమిటి?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఏమి పంపుతామన్నారండీ? నాకు అర్థంకావడం లేదు.

శ్రీ కె. రోశయ్య:- వెంకటేశ్వరరావుగారు ఐ విల్ యాడ్ వన్ థింగ్. ఇప్పుడు ఇది జీరో అవర్ అయినప్పటికీ కూడ, విషయానికి ఉన్న ప్రాధాన్యతను బట్టి, మీరు ఒకరికి నల్గురు మాట్లాడితే కూడ, స్పీకర్‌గారు అనుమతి ఇచ్చారు, మంత్రిగారు జవాబు చెప్పారు. రేపు 304 క్రింద ఈ అంశం అడ్మిట్ అయింది కనుక రేపు సమాధానం చెప్పుతానని మంత్రిగారు అన్నారు. ఒకవేళ అడ్మిట్ కాకపోతే, మీ నల్గురిని పిలుస్తానని మంత్రిగారు చెప్పారు. ఇంకా ఏమి కావాలండీ? He is prepared for a discussion.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అలాగే కానివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:— రోశయ్యగారు చెప్పింది బాగుంది. తమరి సమక్షంలోనే ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి చెప్పమనండి. నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య:— 304 అడ్మిట్ అయిందని మంత్రిగారి భావం. కాకపోతే వారిని పిలిచి మాట్లాడతామన్నారు. ఇంకా వాటీజ్ మోర్ రిక్వైర్డ్.

మిస్టర్ స్పీకర్:— ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడుతారా?

శ్రీ కె. రోశయ్య:— ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచే మాట్లాడుతారు అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు:— రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, రేపు ఉదయం 11 గంటలకు ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి ఫైళ్ళు ముందు పెడతామన్నందుకు మాకు అభ్యంతరం లేదు. చాలా సంతోషం. రోశయ్యగారు కూడ ముందుకు వచ్చారు. చాల సంతోషం.

(పిటీషన్ల స్వీకరణ)

శ్రీ అగిశం వీరప్ప (నల్లమడ):— అధ్యక్షా, సంక్షేమ హాస్పటల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్థులకు సంబంధించిన అర్జీ అనంతపురం జిల్లా కదిరి తాలూకాలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. హాస్టల్స్ 36, రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. అందులో సుమారు 300 మంది డెయిలీ వేజెస్ క్రింద పనిచేస్తున్నారు. అయితే ఇటీవల ప్రభుత్వం జారీచేసిన జి.ఓ.వల్ల వారందరిని ఉద్యోగాల నుండి తీసివేశారు. వారందరికీ పని లేక, బజారున పడ్డారు. వారు చాలా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి వారందరినీ తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ గౌ. సభాపతికి అందచేయడం జరిగింది)

శ్రీమతి ఎస్. ఉమా వెంకట్రామరెడ్డి (మేడ్చల్):— అధ్యక్షా, జంట నగరాల్లోని చాల థియేటర్స్‌లో బ్లూ ఫిల్మ్స్ చూపిస్తున్నారు. మా ఇంటి ప్రక్కనే న్యూసైన్స్ కాలేజ్ ఉంది. దానికి ఎదురుగా కొద్ది గజాల దూరంలోనే ఉన్న షాలిమార్ థియేటర్‌లో ప్రతి రోజూ బ్లూ ఫిల్మ్స్ చూపిస్తున్నారు. దాని ప్రభావం ఆ కాలేజ్ స్టూడెంట్స్ మీద పడుతున్నది. క్లాస్‌లకు విద్యార్థులు హాజరు కావడం లేదు....

మిస్టర్ స్పీకర్:— పిటీషన్ పంపండి.

(పిటీషన్ గౌ సభాపతికి అందచేయబడలేదు)

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):- నా ఇందుర్తి నియోజకవర్గంలో నాలుగు కరువు మండలాలు వున్నాయి· కాని చిగురుమామిడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించ లేదు·

అదే విధంగా కరువు మండలంలో ఉన్న మత్స్యకారులు, గొర్రెకాపరులు తమ వృత్తిని కోల్పోయి అనేక ఇబ్బందుల పాలవుతున్నారు· డి·ఆర్·డి·ఏ· ఇచ్చే డబ్బు వారికి సరిపోవడం లేదు· దానివల్ల మత్స్యకారులు పెంచే చేప పిల్లలు చనిపోతున్నాయి· చేప పిల్లలను రక్షించేందుకు చర్యలు తీసుకోమని ఇదివరకు మత్స్యకారులు ఒక పిటీషన్ ఇచ్చారు· కాబట్టి ఈ విషయంలో వెంటనే చర్య తీసుకొని, చేప పిల్లలను రక్షించేందుకు అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను·

(పిటీషన్ గౌ· సభాపతికి అందచేయడమయినది)

శ్రీ ఎం· ఓంకార్:- అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్‌కు సంబంధించిన విషయం· ఈ విషయాన్ని మీ ద్వారా గౌ· ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను· ఇందులో రెండు ప్రధాన విషయాలున్నాయి· అక్కడ ఉన్న ఎం·డి· 18, 20 సంవత్సరాలుగా పనిచేస్తూ, అనేక అవకతవకలకు పాల్పడి, ఆరోపణలకు గురయ్యారు· దురదృష్టవశాత్తు ఎన్ని ఫిర్యాదులు చేసినా, ఎవరూ పట్టించుకోవడం లేదు పైగా రిటైరు అయిన తరువాత అతనికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగు తున్నాయి· దయచేసి అతనికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వకండి· అది మొదటి కోరిక· రెండవది, అతనిపై వచ్చిన ఆరోపణలపై ఎంక్వయిరీ జరిపించి, తగిన చర్యతీసుకోవాలి·

(పిటీషన్ గౌ· సభాపతికి అందజేయడమయింది)

శ్రీ సిహెచ్· రా[illegible]ంద్రరావు (తాళ్లరేవు):- కోస్తా తీర ప్రాంతంలోని మత్స్య కారుల సహకార సంఘ[illegible]ోని 60 శాతం మందికి ప్రభుత్వ భూములను లీజ్‌కు ఇవ్వాలని ప్రభుత్వం జీ·ఓ· ఇచ్చింది· ఆ జీ·ఓ·ను ఇంప్లిమెంట్ చేయవలసిందిగా మత్స్యకారులు ఆందోళన చేస్తున్నారు· తూర్పు గోదావరి జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది· కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన జీ·ఓ· ప్రకారం, వారందరికీ ప్రభుత్వ భూములను లీజ్‌కు ఇవ్వమని కోరుతున్నాను·

(పిటీషన్ గౌ· సభాపతికి అందచేయడమయినది)

శ్రీ కె· విద్యాధరరావు.- అధ్యక్షా, రోశయ్యగారు ఉంటారనుకొన్నాను· వెళ్లి పోయారు· అయినా సరే ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలని చెప్పుతున్నాను· ఈనాడు ప్రపంచ బ్యాంక్ సహకారంతో అయితేనేమి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్లనేమి, తీర ప్రాంతంలోని వేలాది హెక్టార్ల భూమిని రొయ్యల పెంపకానికి మనం కేటాయిస్తున్నాం,

ప్రోత్సహిస్తున్నాం కూడ. అయితే రొయ్యల పెంపకంవల్ల నీరంతా కలుషితం అవుతున్నది. అది ప్రజలకు, పశువులకు హానికరంగా తయారవుతున్నది. ఎందుకంటే, ఫాస్ఫరస్, నైట్రోజన్ పర్క్యులేట్ అయి, అక్కడ ఉన్న నీరంతా విషంగా తయారవుతున్నది. అక్కడి వాతావరణం కూడ కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. ఈనాడు ప్రపంచంలో మలేషియా, థాయివాన్ వంటి దేశాల్లో పొల్యూషన్ కంట్రోల్‌కు సంబంధించిన ఏయిర్ ఫ్యూరిఫయర్ వంటి పరికరాలను ప్యాకేజీతోబాటు జతపరిస్తేనే, శాంక్షన్ చేయడం జరుగుతున్నది. కాని మన రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్‌కు గాని, ఫ్యూరిఫికేషన్‌కు గాని ఎవరు పట్టించుకోవడం లేదు. సార్ నోబడీ యీజ్ హియరింగ్.

శ్రీ ఎ. ధర్మారావు:- నేను నోట్ చేసుకొంటున్నాను అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్ నేను ప్రభుత్వాన్ని కోరేది, వెంటనే ఆర్డినెన్స్ ద్వారా, ఎందుకంటే బిల్లు తీసుకొనిరావడానికి టైమ్ లేదు కాబట్టి, ఎక్కడయితే రొయ్యల ఫార్మ్స్ మంజూరు చేస్తున్నామో, ఎవరు ముందుకు వచ్చినా సరే, "మస్ట్ అండ్ షుడ్"గా అక్కడ నైట్రోజన్, పాస్ఫరస్ పర్క్యులేట్ అయ్యే ప్రమాదం జరగకుండా ఉండటానికి, ఫ్యూరిఫికేషన్‌కు, పొల్యూషన్ కంట్రోల్‌కు ఆటోమేటిక్‌గా తగు మెషినరీ ప్యాకేజీలో ఉంటేనే శాంక్షన్ చేయాలని, ఇందుకు సంబంధించి బిల్లును గాని, ఆర్డినెన్స్‌ను గాని, తీసుకొని రావాలని తమరి ద్వారా మత్స్యశాఖ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటీషన్ గా. సభాపతికి అందచేయబడలేదు)

(పిటీషన్ల స్వీకరణ పూర్తి అయింది)

## ప్రకటన

## శాసనసభ్యుల (గ్రూపు ఫొటో) సామూహిక ఛాయాచిత్రము గురించి

## ANNOUNCEMENT

Mr. Speaker:- I am to announce to the House that there will be a group photo of the Members in the Assembly premises, tomorrow, at 11.00 a.m. the 15th of July, 1994.

## రూలు–304 క్రింద సభా దృష్టికి తెచ్చిన విషయం

## ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలో గల ఎస్.సి., ఎస్.టి.ల బోధన, బోధనేతర సిబ్బంది బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీచేయుట గూర్చి

శ్రీ ఎం. నరసింహులు (అలేరు):– అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 47 సంవత్సరాలయింది. వంద సంవత్సరాల పార్టీ ప్రభుత్వమని చెప్పుకుంటున్నా, ఈ ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో హరిజన, గిరిజన బడుగు, బలహీనవర్గాల విషయంలో ఏ విధంగా చేస్తున్నదీ అంటే, యూనివర్సిటీలలో బ్యాక్‌లాగ్ పోస్టులే దీనికి నిదర్శనం. ముఖ్యంగా కులాలకు, మతాలకు అతీతంగా వుండాల్సిన యూనివర్సిటీలలో కులాధిపత్యాలు ఏ విధంగా వున్నాయో చెప్పడానికి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే అఘాయిత్యాలే నిదర్శనం. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీలో వున్న బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయడానికి స్వామి గారి అధ్యక్షతన ఒక కమిటీ వేయడం జరిగింది. వారు మొత్తం రాష్ట్రం అంతటా వున్న 12 యూనివర్సిటీలలో వున్న బ్యాక్‌లాగ్ వేకన్సీలను ఏ విధంగా ఫిలప్ చేయాలో ఒక రిపోర్టు ప్రభుత్వానికిచ్చారు. గత అసెంబ్లీలో కూడా ఈ విషయాన్ని తెలుగుదేశము, మిత్రపక్షాలు అడిగినపుడు మంత్రిగారు 10 రోజులలో ఆ కమిటీ రిపోర్టు పెడతామని చెప్పారు. ఈనాటి వరకూ ఆ రిపోర్టు సభలో పెట్టలేదు. ఈ మధ్యలో ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న ప్రొఫెసర్లు జె.డి. గౌడ్, యింకా ఇతర ప్రొఫెసర్లు అక్కడి బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయాలనీ, హరిజన, గిరిజన, బలహీనవర్గాలకు సంబంధించిన నిరుద్యోగ యువకులు చదువుకుని రోడ్లమీద తిరుగుతున్నారని, వైస్–ఛాన్సలర్‌గారి దృష్టికి తీసుకువెడితే, పోయిన 24వ తేదీన వారిని కొట్టి, పోలీసులతో అరెస్టు చేయించడం జరిగింది. వాళ్లను ఉద్యోగాలనుంచి తీసివేస్తామని, షోకాజు నోటీసులు యిష్యూ చేసిన పరిస్థితి వుంది. ఒక ప్రక్క చదువుకోడానికి వీలు కల్పిస్తామని, మరోపక్క చదువుకుని 20 ఏళ్ల నుంచి పని చేస్తున్న ఆ ప్రొఫెసర్ల గతి చూస్తే అత్యున్నత స్థాయిలో వుండాల్సిన యూనివర్సిటీలు ఏ విధంగా కొనసాగుతున్నాయో తెలుస్తుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీలో 454 మంది లెక్చరర్లు పనిచేస్తూ వుండగా అందులో 25 మంది మాత్రమే హరిజనులు. ఎస్.టి.లు యిద్దరు. బి.సి.లు 85 మంది. ఇక రీడర్సు 414 మంది వుంటే అందులో హరిజనులు కేవలం 5 మంది. ఎస్.టి.లు ఎవరూ లేరు. ఒక్క వ్యక్తి కూడా లేడు. ఇది సిగ్గుతో తలవంచుకోవాల్సిన విషయం అని మనవిచేస్తున్నాను. ఈనాడు ఎంతోమంది చదువుకుని అర్హత కలిగి వున్న నిరుద్యోగ యువకులకు అడ్డంకులు కల్పించి, 1976 నుంచి బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీచేయకుండా, అన్ని యూనివర్సిటీలలో ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు అన్యాయం చేస్తూ, రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌కు మాత్రమే 'నెట్' ఎగ్జామ్ వర్తిస్తుంది కాని బ్యాక్‌లాగ్ వేకన్సీలకు కాదని యు.జి.సి. నుంచి డైరెక్షన్ ఉన్నప్పటికీ ఈనాటి పరిస్థితుల్లో మనసులో ఏదో పెట్టుకుని హరిజన, గిరిజన, బలహీనవర్గాల వారు బాగా చదువుకున్నప్పటికీ వారి ఆటలు సాగవంటున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మల్లారెడ్డి ప్రభుత్వానికి తొత్తుగా వుండి, వారి ఆధిపత్యాన్ని నిలుపుకుంటున్నారు. రీడరు పోస్టులు 414కి 5 గురు మాత్రమే హరిజనులున్నారు.

గిరిజనులు జీరో. ఈ విధంగా ప్రభుత్వం ఒక పక్క భర్తీచేస్తామని, మరొకప్రక్క చేయకుండా తొత్తును పెట్టుకుని పనులు కాకుండా చేయడం ప్రభుత్వ లక్ష్యం, ఉద్దేశ్యమా? అడగడానికి వెళ్లిన ప్రొఫెసర్లను కొట్టించిన వి.సి. మీద యాక్షన్ ఎందుకు తీసుకోలేదు? ఆయన్ని ఎందుకు డిస్‌మిస్ చేయలేదు. ఈనాడు మొత్తం రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో రెండువేల పోస్టుల బ్యాక్‌లాగ్ వేకెన్సీలున్నాయి. రెండు వేలమంది హరిజన, గిరిజన బలహీనవర్గాల యువకులకు ఉపాధి దొరికే పరిస్థితి వుంది. 1976 నుంచి వేకన్సీలు పెట్టి భర్తీచేయకుండా ఆటంకాలు కలిగిస్తున్నారు. నిబంధనలు పెట్టి ఉద్యోగాలలో చేరకుండా చేస్తున్నారు. 11వ తేదీనాడు అన్యాయంగానూ, అగౌరవంగానూ జె.డి. గౌడ్, వెంకట రాజయ్య, మరో ఐదుగురు లెక్చరర్లు ఆమరణ నిరాహారదీక్ష చేస్తే, నిన్న రాత్రి వాళ్లను కొట్టి ఇబ్బందులు పెట్టి పోలీసులు ఉస్మానియా ఆసుపత్రిలో పెట్టారు. 50 సంవత్సరాల వయసున్న ప్రొఫెసర్ మంచినీళ్లు కూడా త్రాగకుండా వున్నాడీరోజు. ఈ ప్రభుత్వం పేద వర్గాలకు, హరిజన, గిరిజనులకు వ్యతిరేకంగా ప్రయాణం చేస్తోంది. అంతేకాకుండా ఓట్ల కోసం పన్నాగం. ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్నది దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. స్వామి కమిటీ రిపోర్టు 10 రోజుల్లో పెడతామన్నారు, ఎందుకు పెట్టలేదు?

(అధ్యక్ష స్థానంలో శ్రీ సి. నర్సిరెడ్డి ఉన్నారు)

వేలాదిమంది నిరుద్యోగ యువకులున్నారు. రెండు వేల పోస్టులున్నాయి. బ్యాక్‌లాగ్స్ ఫిలప్ చేస్తారా? హరిజన గిరిజనులకు వ్యతిరేకంగా వుండి ప్రొఫెసర్లను కొట్టించిన వి.సి.ని వెంటనే బర్తరఫ్ చేయాలని కోరుతున్నాను. పేదవర్గాల విద్యార్థులు ఉద్యోగాలు కావాలని, ఎలిజిబిలిటీ వున్న వాళ్లకు వెంటనే ఉన్న కండిషన్స్ రిలాక్స్ చేసి వాళ్లందరికీ ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఈ ప్రభుత్వం ఎన్ని రోజులలో ఈ బ్యాక్‌లాగ్ ఫిలప్ చేస్తారో చెప్పవలసిన అవసరం ఉందని కూడా మనవి చేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితవర్గాల పేద ప్రజలకు ఏదోరకంగా మాయ మాటలు చెప్పి దెబ్బకొట్టే ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నాము. జరుగుతున్న పరిస్థితులను గమనించి కండ్లుతెరచి ఎన్ని రోజులలో ఈ పోస్టులు భర్తీచేసేది, స్వామి కమిటీ రిపోర్టు గత సమావేశాలలోనే శాసనసభలో పెడతామన్నారు అది ఇప్పుడయినా వెంటనే అసెంబ్లీలో పెట్టాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :– అధ్యక్షా, నేను నర్సింహులు మాట్లాడిన విషయాల జోలికిపోకుండా మిగిలిన విషయాలు సభదృష్టికి తెస్తాను. ఉన్నతమయిన రాజ్యాంగ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉపయోగించుకుంటూ, వెనుకబడినవర్గాలకు బలహీనవర్గాల అభ్యున్నతికి వారి అభివృద్ధికి చేయవలసిన నిబంధనలను గౌరవించి దానిని ముందుకు నడపవలసిన బధ్యత మనందరిమీద వుంది. దానికి భిన్నంగా ఈరోజు వున్నది విశ్వవిద్యాలయాలలో జరగవలసిన న్యాయం ఈ ఎస్.సి.,

ఎస్.టి., బి.సి.లకు జరగడం లేదు. ఈ విషయం చెప్పడానికి మనకు తలవంపులు కలుగుతాయి. శాసనసభలో పదే పదే ఎన్ని విధాలుగా మాట్లాడినా, విశ్వవిద్యాలయాలలో వున్న వైస్-ఛాన్సలర్స్, ఉన్నత కులాలవారు, ఉన్నతవర్గాల వారు వెనుకబడినవర్గాల వారికి ఏవిధంగా హాని చేస్తున్నారో రాజ్యాంగాన్ని ఏవిధంగా ఖూనీ చేస్తున్నారో, రాజ్యాంగాన్ని ఏ విధంగా భ్రష్టు పట్టిస్తున్నారో ఈ విషయాలను పదే పదే శాసనసభలో ఉటంకించాను. దీనిని అమలుజరపడంలో ప్రభుత్వం వైఫల్యంపట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను. ఇందువలన జరుగుతున్న అన్యాయాలు ఏమిటో నిన్నగాక మొన్న జరిగినవి చెబుతున్నాను. తమకు జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా ఆ వర్గాలవారు ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటే, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహారదీక్షలో వున్నవారిని, ఇక్కడ ఆ విషయం 304 క్రింద ఎడ్మిట్ అయిన తరువాత కూడా, 304 ను లెక్కచేయకుండా, 304 గౌరవం మంటగలిపి, అక్కడ కూర్చున్న వాళ్లను బెదించి, బెదించి వారు విరమించే పరిస్థితికి దిగజార్చారు అంటే హక్కులను కాలరాయడానికి అక్కడ వున్న యంత్రాంగం గానీ ఉన్నతాధికారులు గానీ ఎలా ఆలోచిస్తున్నారనేది పరిశీలించి వెంటనే ఆపని చేసిన వారిమీద యాక్షన్ తీసుకోమని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉస్మానియా యూనివర్శిటీలలో బి.సి., ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగాల రోస్టర్లు పరిశీలించినపుడు కనిపించిన సత్యం చూస్తే, అక్కడ ఉండే ఫ్యాడలిస్టు మంటాలిటీ అధికారులు వెనుకబడినవర్గాలను ఏవిధంగా అణచిపెడుతారో మీకు రెండు మాటలు చెబుతాను. 161 పోస్టులు ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సంబంధించిన బ్యాక్‌లాగ్ వుండగా ఇంతవరకు భర్తీచేయలేదు. 700 పోస్టులు ఎన్.ఎం.ఆర్. లను తీసుకుంటే అందులో రిజర్వేషనే ఖాతరు చేయలేదు. ఎన్.ఎం.ఆర్.లకు రోస్టర్ అవసరం లేదంటున్నారు. పై పోస్టులకు రోస్టర్‌లో నిమిత్తం లేదు. మధ్యవర్తిగా వున్నవాటికి ఏదోవిధంగా అవాంతరం కలిగించి పోస్టులు రిక్రూట్ చేయకుండా చేస్తున్నారు. డెప్యూటేషన్ పేరుతో ట్రాన్స్‌ఫర్ పేరుతో, చనిపోయిన వారి బిడ్డల పేరుతో, క్వాలిఫికేషన్ లేదనే పేరుతో, మార్కులు రావనే పేరుతో అనేక ఉద్యోగాల నియామకాలలో అనేక పద్ధతులుగా అన్యాయం చేసి బి.సి., ఎస్.సి., ఎస్.టి.ల తలకాయలు తీసివేసి వాటిని ఉన్నతవర్గాలకు అంటకట్టడమనే దుర్మార్గం జరుగుతోంది. ఎన్నోసార్లు ఎత్తి చూపించడం జరిగింది. రిపోర్టులలో చూపించడం జరిగింది. అయినా కూడా ఈనాటి వరకు ఎలాంటి చర్యలేదు. ఇంత అన్యాయం జరుగుతోంటే, ఉన్నత విశ్వవిద్యాలయాలు మొనోపొలిస్టు నిలయాలుగా మారి అందులో వున్న అధికారులు వాళ్ల తాబేదారులుగా పనిచేస్తుంటే ఎందుకు అధ్యక్షా, మనం కూర్చొని ఆలోచన చేయడం. దీనిపై కట్టుదిట్టమయిన చర్యతీసుకొనేదానికి ఏర్పాటుచేయమని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మొట్టమొదట కనీసం 55 మార్కులు రిజర్వేషన్ వాళ్లకు వస్తే చాలా అన్నారు. తప్పనిసరిగా పోస్టులు ఇస్తాము అన్నారు. వాళ్లు అంత ఎదగలేదు.

ఎదిగిన వాళ్ళు లేరు కాబట్టి ఉన్నత వర్గాలవారికే ఆ పోస్టులు అంటగట్టారు. ఎదిగిన తరువాత, పైకి వస్తున్న తరువాత అనేక ఆంక్షలు పెట్టి, ఎన్.ఇ.టి, ఎం.ఫిల్, పి.హెచ్.డి పేరుతో అరికట్టే దుర్మార్గమయిన సంఘటన జరుగుతోంది. ఇటువంటి వారిని ఎప్పటి కప్పుడు స్వామికమిటీ ఆలోచించి ఎస్.సి., ఎస్.టి. బి.సి.లకు వర్తించదు అన్నారు. అన్నా కూడా అదేవిధంగా వర్తింపచేసి పోస్టులు కాకుండా చేస్తున్నారు. రీడర్స్ పోస్టులకు 5 ఏండ్లు బోదనానుభవం వుంటే చాలు అన్నారు. ఆ విధంగా వున్నవాళ్ళు పైకి రాగానే దానిని 8 సంవత్సరాలకు పెంచారు. ఎవరు ఇస్తున్నారు ఈ అధికారం? ఎట్లా చేస్తున్నారు? వీళ్ళు రాకుండా అరికట్టే చర్యలు వాళ్ళ ఇష్టానుసారం చేస్తూ, ఇంకా ఉద్యోగాలు ఎందుకు నింపుతారు; వీరు ఎంత మొత్తుకున్నా, మొరపెట్టుకున్నా అక్కడ వున్న అధికారులు వినకుండా, కనీసం సత్యాగ్రహం చేస్తే దానికి కూడా ప్రాముఖ్యత లేకుండా ఇటువంటి సంఘటనలు చేస్తున్నారు. గత 10, 12 సంవత్సరాలుగా ఉన్నత కులాలకు చెందినవారు వైస్ ఛాన్సలర్లుగా ఉంటున్నారు. అటువంటి పరిస్థితిలో రిజిస్ట్రార్ తప్పనిసరిగా రిజర్వేషన్‌కు చెందినవారయి ఉండాలి. ఎవరయినా అట్లా వస్తే వారికి ఆటంకాలు కలిగించి, రిజిస్ట్రార్ పదవి నుండి వెనక్కు పంపిన సంఘటన ఉంది అటువంటి వాటి గురించి ఆలోచించమని అప్లికేషన్ ఇస్తే వాటిని పట్టించుకొనే నాథుడు లేడు. ప్రిన్సిపాల్, వైస్ ఛాన్సలర్, డైరెక్టర్ వంటి పదవులలో బలహీనవర్గాల వారికి ఏమాత్రం న్యాయం చేయడంలేదు. సామాజిక న్యాయంకొరకు మనకు నిర్దేశించబడిన ఆర్టికల్ 15/4, 16/4 కు విరుద్ధంగా వీళ్ళు రోస్టర్లు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. ఇటువంటి వారిని ఆ పదవుల నుండి తొలగించడమే కాకుండా శిక్షించవలసిన బాధ్యత ఉంది. ఇటువంటి వాళ్ళను ప్రోత్సహించడానికి పాలకవర్గంలో మార్పులు చేర్పులు అనేకం జరుగుతున్నాయి. ఒక్క ఉస్మానియా యూనివర్శిటీ మాత్రమే కాక, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర ఇంకా ఇతర యూనివర్శిటీల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. దీనిని పరిశీలించడానికి ఇదివరకు వేసిన కమిటీ కాకుండా మరొక అధికార పూర్వక కమిటీని వేసి జరిగిన అన్యాయాల మీద తీవ్రమయిన, ఖచ్చితమయిన చర్య తీసుకోవాలి. లేకపోతే చాలా తిరుగుబాటు వస్తుంది. రేపు దానికి సరయిన జవాబు చెప్పుకోలేని పరిస్థితి కాంగ్రెస్ గవర్నమెంట్‌కు ఉంటుంది. 100 సంవత్సరాల జీవితం మాకుంది అంటున్నారు, పేదవాళ్ళకొరకే పుట్టామని అంటున్నారు. పేదవాళ్ళనే ఉద్ధరిస్తామని అంటూ, కాకులకు ఎంగిలిమెతుకులు చిలకరించి నట్లుగా ఎవరో ఒకరిద్దరికి అటువంటి అవకాశం కలిగించి వాళ్ళను పక్కన పెట్టుకొని, ఆ వర్గాలను దెబ్బకొడుతున్నారు. ఇటువంటి చర్యలు గమనించి ప్రజలు సరయిన సమాధానం చెబుతారు. సమాధానం తీసుకుంటారు. కాబట్టి నేను కోరేది ఈ పోస్టులన్నీ ఈ మూడు మాసాలలో నింపితే మీకు భవిష్యత్తు ఉంటుంది. మీరేమయినా ముందుకుపోయే అవకాశం

11-30 ఉ. ఉంటుంది. లేకపోతే భవిష్యత్తు ఉండదు, అని గట్టిగా విజ్ఞప్తి చేయదలచుకున్నాను. దీని ద్వారా మీరు వెంటనే ఆలోచన జరుపమని కోరుతున్నాను. పోస్టులు నింపమని కోరు తున్నాను. నిన్న దెబ్బలు కొట్టినవారిని, అరెస్టు చేసిన వారిని, ఎవరికైతే అన్యాయం

చేశారో వారిని విడుదల చేసి, వారి హక్కులను రక్షించడానికి తమద్వారా ఈ ప్రభుత్వానికి మరోసారి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, యూనివర్సిటీలలో పేరుకుపోయిన బ్యాక్‌లాగ్ పోస్టులను నింపాలను ఆందోళన బాగా తీవ్రతరమైంది. ఈ ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి., బి.సి. వర్గాలవారిని ఉద్ధరిస్తామని చెప్పి అదేపనిగా వారి సంక్షేమాన్ని గురించి చెప్పే ఈ ప్రభుత్వం ... నేను ఈ ప్రభుత్వమని ప్రత్యేకించి ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, అది వారి సొంత హక్కుగా, పాలకవర్గం భావించి మేమే వారిని కాపాడుతామని చెప్పుకునే ప్రభుత్వం ఈ ప్రభుత్వం. ఈ రోజు ఆమరణ నిరాహారదీక్ష చేసే పరిస్థితిదాకా పోవడం విచారకరం. గౌరవనీయులు మన విద్యాశాఖామాత్యులు ఈ నోటీసుపై ఇచ్చిన సమాధానంలో ఈ పోస్టులు ఎన్ని పేరుకుపోయాయో చెప్పారు.

ఈ యూనివర్శిటీలలో పేరుకుపోయిన పోస్టులనుభర్తీ చేయడంలో ప్రభుత్వం తాను ప్రకటించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా అన్య వర్గాలవారిని, అన్యకులాల వారిని తీసుకువచ్చి నింపుతున్నారు అనేది తీవ్రమైన ఆరోపణ. ఇది వాస్తవమని నేను కూడా భావిస్తున్నాను. నేను భావించడానికి గల కారణాలు ఏమిటంటే గత కొంతకాలంగా పత్రికలలో వచ్చే వార్తలను చూచినట్లయితే, వెంకటేశ్వరా యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీ, ఇంకా అనేక యూనివర్శిటీలలో – విజ్ఞులైన ప్రతి ఒక్కరూ సిగ్గుతో తల వంచుకునే వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వానికి ఈ విషయంలో సిగ్గు పడాల్సిన స్పందన ఎందుకు రావడంలేదో అని నేను అనుకునే పరిస్థితికి గల కారణాలను వివరిస్తాను ఎందుకంటే, అది వాస్తవం. కొన్ని పద్ధతులు వారు అనుసరిస్తున్నారు. పాలకవర్గ పార్టీ ఈ పేర్లు చెబుతూ ఓట్లుకోసం ఈ పద్ధతులు అవలంభిస్తున్నారు. కొన్నిచారిత్రక కారణాలు, ఆనాడు ఉన్న రాజకీయ, ఆర్థిక కారణాలవల్ల కొన్ని కులాలు, ఎస్.సి., ఎస్ టి., బి.సి.లు వెనుకబడ్డ మాట వాస్తవం. రాజ్యాంగ ప్రకారం వారికి కొన్ని రిజర్వేషన్లు కల్పించారు. వాటిని ఒదిలిపెట్టి, వయోలేట్ చేసి, రెండోవైపున ఏ కులం ఎక్కడ వీలుగా ఉంటే, అక్కడ కుల మహా సభలకు ముఖ్యమంత్రితోసహా వెళ్ళి, కులాలను రెచ్చగొట్టే పరిస్థితి వచ్చిన తరువాత అవి పాములై మనలను కరుస్తున్నాయి. అందుకని ఈ ప్రభుత్వం ధైర్యంగా ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించే పద్ధతులలో నిర్దిష్టమైన వైఖరి అవలంభించకుండా తత్సారం చేస్తోంది. కనీసం పత్రికలలో వచ్చే వార్తలకు సమాధానం కూడా చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ప్రభుత్వమే ఒక రకంగా దీనికి కారణం. ఈ ప్రభుత్వం మాటలు బి.సి.లకు, ఎస్.టి.లకూ, ఎస్.సి.లకూ, చేతలు మాత్రం ఉన్నత వర్గాలకు అనేది చాలా స్పష్టంగా రుజువు అవుతోంది దీనిని బట్టి.

నిన్న పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన అనేక అవకతవకలను గురించి ఉదాహరణపూర్వకంగా చెప్పాను. ఒక చోట 50 పోస్టులు ఖాళీగా ఉంటే, వాటిని ఒక కులం వారితోనే నింపారనే వార్తలు పత్రికలలో వచ్చాయి. కులాలకు నేను వ్యతిరేకిని, మా పార్టీ

కూడా వ్యతిరేకం. కాని ఈనాడు ఉన్న పరిస్థితులలో ఈ కుల సంఘాలకు వారే ప్రాతినిధ్యం వహించి, వారే కుల సంఘాలను నడుపుతున్నపుడు వారు అంతకంటే ఎక్కువ సమాధానం చెప్పలేరు. ఆర్థికంగా, సామాజికంగా అనేక వెనుకబడిన వర్గాలు ఉన్నాయి. వారిని ఉద్ధరించడానికి రాజ్యాంగపరంగా కొన్ని "గ్యారంటీలు" ఉన్నాయి. వాటిని పాటించాలి. పాటించడం లేదు అనే దానికి పత్రికలలో ఈ రకమైన వార్తలు వస్తున్నాయి. ఔనో, కాదో వారే చెప్పాలి. వీటికి సంబంధించినంతవరకు ప్రభుత్వం చెప్పే కారణాలు ఏమిటంటే, క్వాలిఫైడ్ అభ్యర్థులు లేరు అనే పేరుతో ఈ బ్యాక్‌లాగ్స్ పేరుకుపోతున్నాయని చెబుతున్నారు. దీనిమీద 22-2-1992న విద్యాశాఖ కార్యదర్శి, వివిధ యూనివర్శిటీలతో కూడుకున్న రిజిస్ట్రార్‌లతోఒక సమావేశం ఏర్పాటుచేశారు. వాస్తవంగా జరుగుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని, వారు కొన్ని గైడ్‌లైన్స్ రూపొందించుకున్నారు. ఒక తీర్మానాన్ని ఆమోదించారు. అది, "Immediate action has to be taken to fill up the backlog vacancies by limited recruitment by way of advertisement wherever candidates of STs and SC categories are not available. With reference to the qualifications prescribed to the posts the Secretary, Higher Education suggested that such cases may be examined and necessary proposals sent to the Government for relaxing of qualifications, experience etc, for consideration and necessary action at Government level."

(డా. టి. వెంకయ్య అధ్యక్ష స్థానములో వున్నారు.)

ఈ క్వాలిఫికేషన్స్‌కు సంబంధించినంతవరకు దీనిలో అర్హతలు లేనివారు ఉంటే, ప్రభుత్వం రిలాక్సేషన్ కూడా ఇవ్వాలని, ఆ రిలాక్సేషనన్‌కు సంబంధించినంతవరకు కూడా దీనికి కొన్ని నియమనిబంధనలు ఉన్నాయని చెప్పి, అందుకు ప్రతిపాదనలు పంపించమని చెప్పారు.

"Even in the case of non-teaching staff, the Secretary, Higher Education desires that all these posts should be also filled in by limited recruitment and if necessary, proposals be sent to Government for relaxation of qualifications etc., Lastly, the Secretary desired that all the Registrars of the Universities should bestow their proposals specially and see that the backlog vacancies are filled in before 31.3.92. Otherwise the Govt. will take very verious view in the matter. అని చెప్పి ఆ రకమైన తీర్మానం చేసుకుంటే, అర్హులైన ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు లేనట్లయితే, గవర్నమెంటు రిలాక్సేషన్ ఇస్తుందని మీరు గైడ్‌లైన్స్‌లో రూపొందించుకుని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించమన్నారు. నేను అడుగుతున్నాను. విద్యాశాఖ

మంత్రిగారిని, ఇప్పటికి ఏ యూనివర్సిటీ ప్రతిపాదనలు పంపించింది? 1992 ఫిబ్రవరిలో తీర్మానం చేశారు. ఆనాడు ప్రభుత్వం మీకు ఆర్డర్ పంపించింది. దానికి సంబంధించిన మీరు రెవ్యూచేసి, ఏ యూనివర్శిటీ అయినా దానికి ప్రపోజల్స్ పంపించిందా? పంపిస్తే, దానిమీద ఏమి యాక్షన్ తీసుకున్నారు? కుంభకర్ణుడు నిద్రపోతున్నారు. కుంభకర్ణుడి నిద్ర కూడా కాదు, వారు తెలిసే నిద్రపోతున్నారు. కారణం దానికి వారే కారకులు కాబట్టి. అందుచేత నేను మనవిచేసేదేమిటంటే, ఈ సమస్య మీద ప్రభుత్వం నోరు మెదపకుంటే తీవ్రమైన ఆందోళన పరిస్థితుల్లు వచ్చిన తరువాత చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు ఉంటుంది. మాకు అన్యాయం జరిగిందని చెప్పి ఎస్.సి., ఎస్.టి.లు అక్కడ పాలకవర్గం వారితో చెబుదామని పోతే, వారిమీద అమానుషంగా లాఠీచార్జ్ చేశారు. నిరాహార దీక్షలు చేయడం వారికి గల ప్రజాస్వామ్య హక్కు. రిలే నిరాహార దీక్షలుగాని, నిరాహార దీక్షలు కాని, ఒకానొకప్పుడు మనం జాతీయోద్యమంలో రూపొందించుకున్నవే.

ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు ఈ రోజు శాసనసభలో చర్చకు వస్తుంది. ప్రభుత్వానికి వీరిపట్ల ఏ రకమైన జాలి ఉందో చెప్పడంకోసం చెబుతున్నాను. రాత్రి అమానుషంగా, వర్షం కురుస్తుంటే వారి క్యాంప్‌పై దాడిచేసి, వారిని లాఠీఛార్జి చేసి, హాస్పిటల్స్‌లో పడేశారు. ఏ రకమైన చర్య ఇది? ఇది రెచ్చగొట్టే చర్య కాదా? వారితో సంప్రతింపులకు మీరు పూనుకున్నారా అని అడుగుతున్నాను. ఈవాళ ఒకవైపు శాసనసభలో చర్చకు వస్తోంది. ఈనాడు ఇది తీవ్రమైన సమస్యగా రాష్ట్రమంతటా ఉంది. అలాంటి సమస్యమీద వారితో చర్చలు జరపకుండా, లాఠీఛార్జి చేశారు. కనీసం ఈ రోజు శాసన సభలో చర్చ సందర్భంలో ప్రభుత్వం తన వైఖరితో స్పష్టపరచే దశలో రాత్రి వారిమీద అమానుషంగా దాడిచేయడం అనేది వారిని రెచ్చగొట్టే చర్య కాదా అని అడుగుతున్నాను. ప్రభుత్వానికి ఏమి బాధ్యత ఉందని అడుగుతున్నాను. నేను మనవిచేసేది, యూనివర్శిటీలలో క్వాలిఫికేషన్లు గలవారు లేని సందర్భాలలో, యూనివర్శిటీ రిజిస్ట్రార్, కార్యదర్శి తయారుచేసిన గైడ్‌లైన్స్ ప్రకారం ఇది చాలా సీరియస్ సమస్య కాబట్టి కొంటనే నిబంధనలకు అనుగుణంగా చర్య తీసుకోవాలి. మీరు ఏమి చర్య తీసుకున్నారని నేను అడుగుతున్నాను. దానిమీద ఏమి చర్య తీసుకున్నారని అడుగుతున్నాను. దీనికి రోజూ మనం పత్రికలలో 11.40 చూస్తున్నాము. మనం సిగ్గుచెందే విధంగా వార్తలు వస్తున్నాయి. అన్యాయాలు జరిగాయా ఉ. లేదా? దీనికి బాధ్యులు ఎవరు? రాజకీయ జోక్యం ఉందా లేదా. ఈనాడు విద్యావేత్తలు కూడా మనరాష్ట్రంలో కులాల పేరుతో కలుషితమయిన వాతావరణాన్ని ఏర్పరచారు. నిజంగా ఏదో కొద్ది తాత్కాలిక చిట్కాలద్వారా ఈ సమస్య పరిష్కారం కాదు. అన్యాయం జరిగిందా లేదా అంటే రాష్ట్రేతరులున్న కమిటీని పరిశీలించమని చెప్తున్నాను. అప్పుడు అనుమానాలు తీరుతాయి. దానితోబాటు వీరు తీసుకునే నియమనిబంధనలకు అనుగుణంగా సడలింపు ఇవ్వ మనండి. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కి పి.హెచ్.డి. ఉండాలి. 8 సంవత్సరాల సర్వీస్ ఉండాలి అని చెప్పారు. యు.జి.సి. వారి ఒక గైడ్‌లైన్ ప్రకారం మెరిట్ ప్రమోషన్ పథకం క్రింద 5 సంవత్సరాలు ఉంటే చాలు

అలాంటి వారిని తీసుకోవచ్చని ఉంది. దానికి గుర్తింపు ఇస్తున్నారా అని అడుగుతున్నాను. ప్రభుత్వం విజ్ఞతను ప్రదర్శించి ఓట్లకోసం కులతత్వాలను ప్రోత్సహించడం మానుకోవాలి. ఎస్.సి., ఎస్.టి. బి.సి.లకు హామీలు ఇచ్చిన ప్రకారం దానికి అనుగుణంగా నడిస్తే ఇప్పటికయినా రాష్ట్రం తగలబడకుండా ఉంటుంది. ఇన్ని సంవత్సరాల నుండి ఏమీ జరగలేదు. 1992లో వీరు తీసుకొన్న నిర్ణయాల ప్రకారంగా రిలాక్సేషన్ ఇవ్వాలనుకున్నమేరకు ఏ యూనివర్శిటీ ఏ ప్రపోజల్స్ పంపించిందో దానిమీద వీరు పూర్తిచేశారా లేదా ఆ విషయం చెప్పాలనీ, ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ముందుకు రావాలని మరొక్కసారి విజ్ఞతను ప్రదర్శించాలనీ, ఉన్నత విద్యావేత్తలతో కమిటీవేసి దీనిని పరిశీలించి వాస్తవాలను బయటపెడితే తప్ప ఈ విషపూరిత వాతావరణం పోదని మనవిచేస్తున్నాను. వెంటనే ఎస్.సి., ఎస్.టి.లకు వీరిచ్చిన రిలాక్సేషన్ ప్రకారం ఆ పోస్టులు భర్తీచేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, చాలా బాధాకరమయిన విషయం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16 ప్రస్తావించినప్పటికీ ఈ శాసనసభలో ఎన్నో చట్టాలు చేసినప్పటికి ఈ శాసనసభలో ఉన్నతస్థాయి ఎస్.సి., ఎస్.టి., బి.సి. కమిటీలు అనేక పర్యాయాలు యూనివర్శిటీలకు వెళ్లినప్పటికీ ఈ రోజు యూనివర్శిటీలలో ఎస్.సి., ఎస్ టి., బి.సి.లకు రిజర్వేషన్‌లో సక్రమమయిన పద్ధతిలో అమలుచేయడం లేదని, కాబట్టి దీనికి ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో అన్ని డిపార్ట్‌మెంట్స్‌లోనూ ఈ రిజర్వేషన్ ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఈ యూనివర్శిటీల్లో ఉన్న రిజర్వేషన్‌మీద ఎప్పుడూ పత్రికా ప్రకటనలు, ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని ఆలోచించడం లేదు. దీనికి ఒక విధానం స్పష్టంగా ఉన్నప్పటికీ, నిర్దేశించినప్పటికీ ఆ విధానానికి రూపకల్పన జరిగినప్పటికి అవి అమలుజరగకపోతే ఆ వైస్‌ఛాన్సలర్‌మీద ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు. ఒకసారికాదు, రెండవసారికాదు, మూడుసార్లు తప్పులు చేస్తున్నారు. మూడు సంవత్సరాలు ఈ విధంగానే జరుగుతున్న సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఈ రోజు ప్రత్యేకంగా 304లో ఏ ఉస్మానియా యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీ, ఓపెన్ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీకి సంబంధించి బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఎన్ని ఉన్నాయో అన్నింటికీ వివరణతో ప్రభుత్వం స్పష్టంగా తెలియపరచలేదని తెలియచేస్తున్నాను. ఆంధ్ర యూనివర్సిటీలో మొన్న నియామకాలు జరిగాయి. 160 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి 205 పోస్టులు భర్తీ చేశారు. ఎన్నో అవకతవకలు జరిగాయి. ఒక్క కులానికే అగ్రతాంబూలం ఇచ్చారనిచెప్పి పత్రికలలోనూ వచ్చింది. అందరూ ఘోషించారు. మేనేజ్‌మెంట్ 11వ తేదీలో ముగిసిపోతుంది. ఇంకా 4 రోజులలో బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అయిపోతుంది అంటే హైదరాబాదులో కూర్చొని ఆమోదించారు. అది కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందులో మన శాసనసభ్యులు గణపతిరావుగారు సభ్యులుగా ఉన్నారు. ఈ విధంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్లు అమలుచేయడం లేదని వాకౌట్ చేసిన విషయం పత్రికలలో వచ్చింది. అక్కడున్న కొంతమంది వారికి కావలసిన వారికి ఉద్యోగాలు ఇప్పించి బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌ని

సంతృప్తిపరచి వెంటనే ఉత్తరప్రత్యుత్తరాలు ఆఘమేఘాలమీద వారికి అందించారు. ఈ రోజు ఒక్క యూనివర్శిటీనే కాదు. ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా వారు ఆమరణ నిరాహారదీక్ష గాంధీ పాలసీమీద చేస్తూ ఉంటే ఈ రోజు పోలీసులు చిత్రహింసలు పెట్టి వారిని కొట్టడం జరిగింది. రాజ్యాంగంలో ప్రథమంగా ఇచ్చినవి ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు ఇవ్వమంటున్నారు తప్ప అంతకన్నా అక్కరలేదు. ఈరోజు ఒక వర్గానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని చెప్పే నాట్ అప్ టుది మార్క్ అని, రీడర్స్ విషయంలో గానీ, లెక్చరర్ల విషయంలోగానీ రోస్టర్స్ అమలుచేయకుండా ఉన్నారు. నేను బి.సి.కమిటీ ఛైర్మన్‌గా అనేక యూనివర్సిటీలు పరిశీలించాను. మొత్తం పోస్టులు తీసుకొన మేము ఇచ్చామని వారు చెప్తున్నారు. ఏ క్యాటగిరీకి ఆ క్యాటగిరివైజ్ రోస్టర్స్ విధానం అమలు చేయరా అంటే సమాధానం చెప్పలేకపోతున్నారు. మహిళలందరూ మహిళా యూనివర్సిటీ మీద అనేక ఆరోపణలు చేశారు. అదేవిధంగా వెంకటేశ్వరా యూనివర్సిటీ గురించి పత్రికలలో వచ్చింది. కమీషన్ వేశారని, సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిచే ఎంక్వయిరీ చేశారు. ఈ విధంగా జరుగుతూంటే ఈనాడు ఏ ప్రభుత్వమయినాసరే ఎందుకు ఈ యూనివర్సిటీల మద కంట్రోల్ చేయడంలేదని మనవిచేస్తున్నాను. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో చిన్నచిన్న తప్పులు ఉంటే సరిచేస్తున్నారు. యానిమల్ హజ్బెండరీ రోస్టర్స్ ప్రకారంగా జరుగుతోంది. ఈ విదంగా విభిన్నమయిన శాఖలలో జరుగుతూ ఉంటే ప్రత్యేకంగా యూనివర్సిటీలలోనే ఎందుకు అమలుజరగడం లేదు. నేను బి.సి. కమిటీ ఛైర్మన్‌గా, మెంబర్‌గానూ అనేక పర్యాయాలు సమీక్షించాను. ఈనాడు శాసనసభలో ఉన్నతమయిన కమిటీలు ఇచ్చిన నివేదికలు ఏమవుతున్నాయి. ప్రభుత్వానికి తెలియడం లేదా? కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టుకొని ఎస్.సి, బి.సి, ఎస్.టి. కమిటీలు కొన్ని సంవత్సరాలు పరిశోధించి వారు చేస్తున్న తప్పులను దృష్టిలో పెట్టుకొని నివేదికలు సమర్పిస్తే వాటిని ప్రభుత్వం ఏమి చేస్తుంది? వాటికి విలువ లేకుంటే చర్చలు చేయనక్కరలేదు. ఈ కమిటీలు క్షుణ్ణంగా పరిశోధించి ఎక్కడెక్కడ ఏ ఏ అన్యాయాలు జరిగాయో వాటి నివేదికను సభలో పెట్టిన తర్వాత దానిమీద చర్యలు తీసుకుంటే ఈనాడు శాసనసభలో చర్చించవలసిన అవసరం ఉండేదికాదని మనవిచేస్తున్నాను. ఈనాడు యూనివర్సిటీలో వైస్‌ఛాన్సలర్స్ ఎవరు అపాయింట్ చేయబడితే వారి తాలూకా కులానికి అగ్రతాంబూలం ఇస్తున్నారు. ఇది నగ్నసత్యం. ప్రభుత్వం చాలా కఠినమయిన చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగం ప్రసాదించిన హక్కు, శాసనసభ చట్టాల ద్వారా వచ్చిన హక్కు ఇది. అసలే రిజర్వేషన్‌ని గుడ్డిగా అమలుచేయవచ్చు. దీనికి పెద్ద పరిశోధించవలసిన అవసరం లేదు. నూరు పాయింట్లు ఉంటే ఏ స్థానం ఎవరికి ఇవ్వాలనేది స్పష్టంగా సూచించి ఉంది. దీనిలో ఉన్నతమయిన వారుకూడా తప్పులు చేస్తున్నారు. ఈ బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ గురించి శాసనసభలో సుదీర్ఘమయిన చర్చ జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించి ఉత్తర్వు జారీచేసింది. బోడేపూడి వెంకటేశ్వరరావుగారు కూడా జి.వో. గురించి స్పష్టంగా గ్నైడ్‌లైన్స్ తమ దృష్టికి తెచ్చారు. అసలు ఎన్ని యూనివర్శిటీలు వీరు ఇచ్చిన జి.వో.ను అమలుచేయడానికి ప్రతిపాదనలు పంపారు. జి.వో.లకు స్పందించి ఎంతమంది ప్రభుత్వ జి.వో.లకు స్పందించి పర్మిషన్‌కు పెట్టారు. ఎంతమందికి పర్మిషన్

ఇచ్చారు అనేది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను· జి·వో ఇచ్చి రెండు సంవత్సరాలు అయింది· ఏ యూనివర్సిటీనుండయినా ప్రతిపాదనలు రాకపోయినట్లయితే వారిమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు· ఈ జి·వో·మీద ఏ యూనివర్శిటీ స్పందించలేదో వారిమీద చర్యలు వెంటనే తీసుకోవాలని అంటున్నాను· అందరూ కూడా ఈ యూనివర్సిటీలమీద ఎన్నో పర్యాయాలు మాట్లాడడం జరిగింది· అన్ని పేపర్లలోనూ వీటి గురించి ఒక జాడ్యంగా వస్తోంది· ప్రమోషన్స్ విధానంలో 'నాట్ అఫ్ టుది మార్క్" అని అంటున్నారు· ఎందుకు మరి రిజర్వేషన్ అనేది ఉంది· అభ్యర్థులు ఉంటే ఎందుకు ఎంపిక చేయలేదు అని అంటే 'నాట్ అఫ్ టుది మార్క్' అని అంటున్నారు· దయచేసి మనవిచేసేదేమంటే చాలామంది సభ్యులు అన్ని వివరాలు ఇస్తున్నారు· స్పష్టంగా చెప్పాలంటే దీనికి ఒక ఫుల్‌స్టాప్ చెప్పాలి·
11·50 ఉ· ఎవరు ఏ స్థాయిలో ఉన్నా యూనివర్సిటీలో రోస్టర్స్ అమలుచేయకపోతే వారిని స్యాక్ చేయాలి· అలా చేయకపోతే యూనివర్సిటీలు అన్ని ఒకే వర్గానికి అగ్రతాంబూలం ఇచ్చినట్లు అవుతుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మంత్రిగారు ఒక నోట్ ఇచ్చారు· ఆ నోట్ పైన డిస్కస్ చేద్దామంటే దాంట్లో సరైన ఫిగర్స్ ఏమీ లేవు, ప్రాపర్ ఇన్ఫర్మేషన్ అందించక పోతే ఎట్లా? ఈ నాలుగు యూనివర్సిటీలలో జరిగిన అవకతవకలను హైడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు·

శ్రీ ఎ· ధర్మారావు:- కూర్చోండి· నేను చెపుతాను· ఆ రోజు నాకు రాత్రి 6గంటలకు సమయం ఇచ్చి మరునాడు ఉదయానికల్లా సమాచారం ఇవ్వమన్నారు· అప్పటికి యాక్యురేట్‌గా సమాచారం రాలేదు· మా దగ్గర ఉన్న సమాచారంతో ఒక స్టేట్‌మెంటు తయారుచేసి సభ్యులకు సర్క్యులేట్ చేశాము తరువాత నేను ఫిగర్స్ అన్నీ తెప్పించుకొన్నాను· అవి నేను ఇప్పుడు చెప్తాను·

Chairman:- The Hon'ble Minister is prepared to submit or he wants to give some more information. You can hear it. Let us go with the discussion.

Sri A. Dharma Rao:- In my further clarification, I will give information. If they do desire I can supply them the information in writing also. The Government is interested in supplying the information. We are not interested in hiding the information.

Chairman:- We can have further clarification and we can get answer from the Hon'ble Minister. Now, Mr. Rasool Khan Please.

Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, I have prepared a lengthy speach but many of my colleagues have repeated my points. So, sir, I don't want to repeat them. I don't want to take much time Sir.

The Government of Andhra Pradesh is boasting of giving reservation benefits etc., to ST and SC people. But, when the question of implementation comes, the Government of Andhra Pradesh has miserably failed. Whenever atrocities are committed-like burning of S.C. Houses or looting properties of STs and SC people, the Government is taking some action. But when the question of appointment is coming, the Government is keeping quiet. The Officers are not advising the Government properly. Whenever the implementation of Government job is concerned i.e., teaching and non-teaching staff, there are some rules which are coming in the way. Sir, the rules have to be immediately implemented. The Rules and Regulations have to be immediately implemented.

In this regard number of representations, have been given by STs and SC. Community to the Government. The Government is keeping quiet for changing the rules and regulations. Unless the rules and regulations which are coming in the way for implementation of jobs - unless amendments take place - this implementation will not take place Sir.

As you are aware, Sir, in the Osmania University, as far as the Lelcturers' pots are concerned, already my colleagues have spoken - and out of 454 posts reserved for STs and SCs only 25 posts have been given for SC and 2 have been given for ST. The total becklog of seats for appointment to be made is about 2500 jobs which are available.

More over, recently with the Professor belonging to SC/ ST, community - they went in a procession to the Vice-Chancellor

but the Vice Chancellor instead of giving them patient hearing, he has ordered the Police to lift them and sent them out of the University. And on 11th June, Professor Goud and Prof.Venkatarajaiah and others went on hunger strike. Sir, the Vice-Chancellor of Osmania University spoke to them in harsh language and asked the police authorities to lift them forcibly and they have been taken to the Osmania General Hospital and till this time they have not broken their fast and the police is forcing them to brake their fast.

One more thing is - Sir, I do not know why such harsh measures are taken against STs and SCs community. Whereas the Government of Andhra Pradesh is boasting that theyare taking lot of steps for the benefit of ST and SC community.

Another small thing Sir, I welcome STs and SCs community people to read Urdu. For Urdu medium also the Urdu Department gives some reservation for STs and SCs community people but nobody is coming for that. Urdu language should be imparted to them. Sir, I want justice to be done and I welcome STs and SCs community people to learn Urdu so that the teaching and non-teaching posts should be filled in by them. Thus the STs and SCs community people should get benefit.

Thank you sir.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I):-అధ్యక్షా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అన్ని ప్రభుత్వశాఖలలో అమలుచేయాలని ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉన్నా ముఖ్యంగా ఈ యూనివర్సిటీలు అటానమస్ బాడీ తమదని, తమ విషయంలో ఎవరూ జోక్యం చేసుకోకూడదని ప్రభుత్వ ఉత్తరువులను కూడా తాము ఖాతరు చేయమనే విధంగా కాస్త నిరంకుశంగా ప్రవర్తిస్తున్నమాట నా దృష్టిలో కూడా ఉందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే ఈ బ్యాక్‌లాగ్ అనేది ముఖ్యంగా నాగార్జున యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్శిటీ, ఆంధ్ర యూనివర్శిటీలో ఎక్కువ సంఖ్యలో ఉంది. గతంలో నేను కూడా ఎర్రన్నాయుడుతో కలిసి, టి.సి. కమిటీలో పనిచేయడం జరిగింది. అనేక విశ్వ విద్యాలయాలలో రోస్టర్స్‌ని పరిశీలించడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ బ్యాక్‌లాగ్స్, నాన్ టీచింగ్ స్టాఫ్‌లో అట్లాగే ఉన్నాయి. వీటిని భర్తీచేయాల్సిన అవసరం

ఉంది. దీనిని అయిరన్ హ్యాండ్‌తో డీల్ చేయండి. వారు వైస్-ఛాన్సిలర్ కావచ్చు. రిజిస్ట్రార్ కావచ్చు ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేట్లుగా కార్యక్రమాలు ప్రభుత్వాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా నాగార్జున యూనివర్శిటీలో చూసినట్లయితే బి.సి. ఖాళీలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వీటిని వైస్-ఛాన్సిలర్ మరియు రిజిస్ట్రార్ దృష్టికి తీసుకొని రావడం కూడా జరిగింది. భర్తీ చేయాలని కోరడం కూడా జరిగింది. మీద్వారా మంత్రిగారిని కోరేది ఏమంటే మీరు రికార్డ్సు తెప్పించుకొని పరిశీలన చేయండి. మేము చెప్పిన మాట వాస్తవమో కాదో అర్థమౌతుంది. తద్వారా వారెప్పైన కఠినమైన చర్యలు తీసుకొని ఈ బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఆంధ్రా యూనివర్శిటీలో కూడా ఇదే పరిస్థితి ఉంది. గత సంవత్సరం నేను అక్కడికి వెళ్లినప్పుడు చాలామంది ఈ సంగతి నా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ ఫైల్స్ అన్నీ మంత్రిగారు తెప్పించుకోండి, పరిశీలనకు డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. శాసనసభ కమిటీలు ఉన్నాయి. ఇవన్నీ పనిచేస్తున్నా, ఆ యూనివర్శిటీల ఆఫీసర్లయొక్క, ప్రభుత్వంయొక్క, కళ్లు కప్పి పనిచేస్తున్నారు. వారిప్పై కఠిన చర్యలు తీసుకొని ఈ రోజువరకు బ్యాక్‌లాగ్ ఖాళీలన్నిటినీ వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్(నర్సంపేట):- అధ్యక్షా, మేము చాలా తీవ్రమైన, చాలా 12-00
ప్రాముఖ్యత కలిగిన అంశాన్ని లేవదీస్తున్నాము. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనేది ఒకరి దయా దాక్షిణ్యాలమీద లభించింది కాదు. అది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు. మానవుల మధ్య సాంఘిక న్యాయం, సాంఘిక సమానత్వానికి సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలలో ఇది ఒకటి. అలాంటి అవకాశం ఉద్దేశపూర్వకంగా కొన్ని యూనివర్శిటీలలో నిరాకరింప బడుతున్నది. నేను ప్రస్తుతానికి ఉస్మానియా యూనివర్శిటీకి పరిమితం అవుతున్నాను. ఉస్మానియా యూనివర్శిటీలో 11వ తారీఖునుంచి ప్రొఫెసర్ జె.డి. గౌడ్‌గారు, లెక్చరర్ టి. వెంకటిరాజయ్యగారు మరియు ముగ్గురు విద్యార్థులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. బహుశ ఉస్మానియా యూనివర్సిటీలో తప్ప ఇలాంటి పరిణామం ఎక్కడా జరిగి ఉండదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి.-ఈ వర్గాలకు చెందిన అధ్యాపకులు, ఉద్యోగస్థులూ మరియు విద్యార్థులూ కలిసి సాంఘిక న్యాయంకోసం సమైక్యంగా ఆందోళన చేయడమనేది ఒక ప్రత్యేకమైన విశేషం. దీని ప్రాముఖ్యతను మిగతా వారందరూ అర్థం చేసుకొంటే మంచిది. అర్థం చేసుకోకుండా మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తే ఎవరూ చేయగలిగేది ఏమీలేదు. చరిత్ర దానిని నిర్ణయం చేస్తుంది. అసలు ఇక్కడ బేక్‌లాగ్ అనే పదం ఎందుకు వస్తోందంటే పాయింట్లప్రకారం ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు ఇవ్వవలసిన పోస్టులను ఇవ్వకుండా ఎగనామం పెట్టి ఇతరులచే నింపుకొంటూ పోయినందువల్లే బేక్‌లాగ్ ఏర్పడింది. అంతేతప్ప మొదటినుంచీ జాగ్రత్తగా నియామకాలు జరిపివున్నట్లయితే బేక్‌లాగ్ ఏర్పడేది కాదు. ఉస్మానియా యూనివర్సిటీ కార్యాచరణ సమితివారు ప్రకటించిన లెక్కల ప్రకారంగా 161 లెక్చరర్స్ మరియు రీడర్స్ పోస్టులు, 281 నాన్‌టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఇన్ని ఖాళీలు ఎందుకు ఉన్నాయన్న విషయాన్ని చూడవలసివస్తుంది. ఇంతకుముందు నేను కూడా వెల్‌ఫేర్ కమిటీలో ఉండి ఈ విషయాన్ని గురించి చర్చించినప్పుడు ఒక సబ్జెక్టుకు సంబంధించి ఒకే పోస్టు ఉంటుంది. దానిని బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు ఎట్లా విభజించాలని ఒక వికృత వాదన చేయడం మొదలుపెట్టారు. అందువలన సబ్జెక్టులు మొదలైన వాటితో సంబంధం లేకుండా ఒకే గ్రేడు పోస్టులన్నింటినీ కలిపివేసి రిజర్వేషన్‌ను పాటించాలని చెప్పడం జరిగింది. ఉదాహరణకు పై స్థాయిలో ఉన్న వైస్–ఛాన్సలర్, రిజిష్ట్రార్, రెక్టార్ – ఈ మూడు పోస్టులను ఒకే కేటగిరీ క్రింద పరిగణించి రిజర్వేషన్‌ను పాటించమని చెప్పడం జరిగింది. అయితే ఈ రకమైన సూచనలు ఉన్నా పాటించలేదు. అట్లాగే విద్యార్హతల విషయంలో కొంత సడలింపు ఇవ్వాలని చెప్పినా ఇవ్వలేదు. ఇప్పుడు విద్యార్హతలు పెంచారు. ఉస్మానియా యూనివర్సిటీ కార్యాచరణ సమితివారు ప్రకటించిన లెక్కల ప్రకారంగా ఇదివరకు లెక్చరర్స్ పోస్టులలో నియమించబడే అభ్యర్థులకు 55శాతం మార్కులు రావాలి. అయితే దీనివల్ల అగ్రకులాలవారే ఎంపికవుతారు, దళితులు ఎంపిక కారు కాబట్టి దీనిని సడలించమని కమిటీ సిఫారసు చేసినా దానిని అమలుచేయకపోగా అదనంగా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్టు పాస్ కావాలని షరతు పెట్టడం జరిగింది. అసలే, మొదటికే మోక్షం లేదాయె, దానికి ఎక్కడ పోతారు. ఇక రెండవ విషయం ఏమిటంటే రీడర్ పోస్టులో నియమింపబడే అభ్యర్థికి 5 సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ – అందులో మూడు సంవత్సరాలు టీచింగ్ ఎక్స్‌పీరియన్స్, రెండు సంవత్సరాలు రీసెర్చ్ వగైరా వుంటే సరిపోతుంది. పి.హెచ్.డి. డిగ్రీ ఉంటే సరిపోతుందన్న నిబంధన ఉంటే ఇప్పుడేమో 8 సంవత్సరాలు టీచింగ్ ఎక్స్‌పీరియన్స్ ఉండాలంటున్నారు. ఆయన లెక్చరర్ అయ్యేనాటికే పి.హెచ్.డి. పొందివుండాలంటున్నారు. ఉద్యోగంలో చేరాక పి.హెచ్.డి. అయితే పనికిరాదని అంటున్నారు. ఇదంతా కేవలం దళితులను పైకి రానివ్వకుండా అణచివేయడానికి అతి తెలివి తేటలతో కుచ్ఛిత బుద్ధితో చేసింది తప్ప మరొకటి కాదు. ఇలా కుచ్ఛిత బుద్ధితో రిజర్వేషన్ ద్వారా రావలసినవారిని రాకుండా చేస్తూ మరొకవైపున 18వ తారీఖునాడు రిక్రూట్‌మెంట్ కొరకు ఆర్డర్స్ జారీచేశారు. అందువల్ల 18వ తారీఖునాడు జరగబోయే రిక్రూట్‌మెంట్స్‌ను ఆపివేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అసలు ఓ.సి. పోస్టులలో కూడా బి.సి., ఎస్.సి., ఎస్.టి.లను ఎందుకు నియమించకూడదని అడుగుతున్నాను. రిజర్వేషన్ పోస్టులను భర్తీచేయకుండా ఓపెన్ కాంపిటేషన్ పోస్టులను భర్తీచేస్తూ అందులో అగ్రవర్ణాల వారిని నింపుకొంటున్నారు. ఇక మరొక అంశం ఏమిటంటే యూనివర్సిటీలో వైస్–ఛాన్సలర్ పోస్టు, రిజిస్ట్రారు పోస్టు – ఈ రెండూ చాలా కీలకమైనవి. ఈ రెండూ ఒకే వర్గానికి చెందినవారికి ఇవ్వడం ఎందుకు? ఒక పోస్టును ఎస్.సి., ఎస్.టి., బి.సి.లలో ఎవరికైనా ఇవ్వండి. అంతేకాదు. ఇప్పుడు వారు ప్రకటించిన లెక్కలు చూస్తే ఎవరికైనా కడుపు తరుక్కుపోతుంది. వైస్–ఛాన్సలర్, రెక్టార్, రిజిష్ట్రార్, ఈ మూడు కీలకమైన పోస్టులలో ఉన్నవారు అగ్రవర్ణాలవారే. బి.ఓ.ఎం. మెంబర్స్ 12 మందిలో 11 మంది అగ్రవర్ణాలవారే. డైరెక్టర్ ఆఫ్ ఎకడమిక్ ఆడిట్ సెల్ ఒక పోస్టు ఉంటే అందులో ఉన్నది అగ్రవర్ణంవారే. ఎకడమిక్ డైరెక్టర్స్ 20 మందిలో 17 మంది వాళ్ళే. డిస్టెంట్ ఎడ్యుకేషన్

సెంటర్ డైరెక్టరు పోస్టు ఒకటి వుంటే ఒకటికి ఒకరు వారే. డీన్స్ 12 మందిలో 9 మంది, ప్రిన్సిపాల్స్ 17 మందిలో 17 మంది వారే. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒకటికి ఒకరు వారే. చీఫ్ వార్డెన్ ఒకరికి ఒకరు వారే. డైరెక్టర్ ఆఫ్ యూనివర్సిటీ ప్రెస్ వారే. ఎస్టేట్ ఆఫీసర్ ఒక పోస్టు ఉంటే అందులో వారే. యూనివర్సిటీ ఇంజనీర్ పోస్టు ఒకటే వుంటే ఈ పోస్టును మాత్రం బి.సి.కి ఇచ్చారు. పబ్లిక్ రిలేషన్స్ ఎడ్వయిజరీ ఆఫీసర్స్ ఇద్దరికి ఇద్దరూ వారే. మొత్తం 73 కీలకమైన పోస్టులలో అగ్రవర్ణాలకు చెందినవారు 56 మంది. ఇది ఏ రకంగా సాంఘిక న్యాయం అనిపించుకొంటుంది? ఏ విధంగా దీనని సమర్థించుకొనే వీలుంటుంది? ఇంతకంటే ఘోరమైన అన్యాయం మరొకటి లేదు. చివరకు ఇటీవల బీ.సి. వ్యక్తి రిజిష్ట్రారుగా ఉంటే ఆయన టర్మ్ మొత్తం మూడు సంవత్సరాలు కాగా రెండు సంవత్సరాలు పూర్తి అయి ఇంకొక సంవత్సరం మిగిలివుండగానే ఆయనను తొలగించి అగ్రవర్ణంవారిని నియమించారు. అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌పై ఆయనను తొలగించాము న్నారు పోనీ ఆయనను తొలగిస్తే బలహీన వర్గాలకు చెందిన ఇంకెవరికైనా ఆ పోస్టును ఇవ్వవచ్చుకదా? అగ్రవర్ణం వారినే ఎందుకు నియమించాలి? ఇది అగ్రవర్ణం దురహంకారం తప్ప ఇంకొకటి కాదు. తొలగించబడిన రిజిష్ట్రారు పేరు పోలాసా. ఇలా సాంఘిక న్యాయ మనేది కాలరాచివేయబడుతున్నది. మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు యూనివర్సిటీలు అటానమస్ కాబట్టి మేము ఏమీ చేయలేమన్న పద్ధతిలో సమాధానం చెపితే అది ఎట్లా ఉంటుందంటే పెద్దపులి బోనులోకి మేకల్ని తోసివేసి, మేకల్లారా, పెద్దపులి అటానమస్ కాబట్టి మిమ్మల్ని మేము రక్షించలేము అని అన్నట్లుగా ఉంటుంది. మంత్రిగారు ఆ రకమైన సమాధానం చెపితే అన్యాయమే అవుతుంది. అలాగే వారికి సంబంధించి మరి కొన్ని డిమాండ్స్ కూడా ఉన్నాయి కాబట్టి వాటిని గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. మా మొదటి డిమాండ్ ఏమిటంటే యూనివర్సిటీలో వున 161 లెక్చరర్స్ మరియు రీడర్స్ బేక్‌లాగ్ పోస్టులను, అలాగే 281 నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీచేయాలి. రేపు 18వ తారీఖున జరగబోయే రిక్రూట్‌మెంట్‌ను వెంటనే ఆపుచేయాలి. ఇక రిక్రూట్‌మెంట్ బోర్డులో ఎస్.సి, ఎస్.టి. లేదా బి.సి.కి చెందిన ఒక సభ్యుడు తప్పకుండా ఉండేట్లు చూడాలి. 1992కు ముందునుంచి ఉన్న లెక్చరర్‌పోస్టులలో నియమింపబడే అభ్యర్థులకు ఎన్.ఇ.టి. ఉండకూడదు. రీడర్స్ పోస్టులకు పి.హెచ్.డి., ఉండకూడదు. ఈ విద్యార్హతలను సడలించాలి. అదేవిధంగా 8 సంవత్సరాల అనుభవం కాకుండా 5 సంవత్సరాల అనుభవం వున్నవారిని నియమించాలి. ఇదివరకు ఉన్నటువంటి దానిని రెటిన్ చేయమని అంటున్నారు. 3. రిజిస్ట్రార్ పోస్టు బలహీన వర్గాలనే కొనసాగించాలని, వైస్-ఛాన్సలర్ కాని రిజిస్ట్రార్ కాని ఇద్దరిలో ఎవరైనా 4. అడ్మినిస్ట్రేటివ్‌పోస్టు ఎస్.సి., ఎస్.టి. 12.10
బి.సి., అధ్యాపకులకు నాన్‌టీచింగు స్టాఫ్‌కు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి. 5. 2 సంవత్సరములు మ.
సర్వీసు ఉన్న బి.సి., ఎస్.సి., ఎస్.టి.లు డైలీవేజెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్తులను వెంటనే పర్మనెంటుచేయాలి. 6. అరుణకుమార్ అనే ఇంజనీరింగ్ స్టూడెంటును దారుణంగా చంపినటువంటియొక్క నేరస్థులను విద్యార్థులను రెస్టిగేటు చేయాలి. వాళ్లను యూనివర్సిటీ నుంచి వెళ్లగొట్టండి. 7 బి.సి., ఎస్.సి., ఎస్.టి., అధ్యాపకులపై వేధింపు చర్యలను

మానుకొని షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలి. ఈ సందర్భంగా తాము సాంఘికన్యాయం కోసం నిలబడి మా హక్కు ఉన్నది అంటూ నేర వైఖరిగా పరిగణించి షోకాజ్ నోటీసు పంపేటటువంటి నిరంకుశత్వాన్ని మధ్య యుగాలనాటి నిరంకుశత్వాన్ని ప్రభుత్వం మానుకోవాలి. యూనివర్సిటీ అటానమస్ అయినప్పటికీ ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, చాలా వివరాలు మిగతా సభ్యులు అందరూ వివరించారు కాబట్టి కేవలం రెండు అంశాలు చెప్పి ముగిస్తాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనేది అన్ని యూనివర్సిటీలకు సంబంధించినటువంటి విషయాల్లో కొన్ని వేల మంది హరిజనులు, గిరిజన విద్యార్థులు అధ్యాపకులుగా నాన్ టీచింగ్‌కు సంబంధించినటు వంటి వారికి అన్యాయం జరిగిందని చెప్పబడింది. ప్రత్యేకంగా ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించినటువంటి విషయాన్ని కొన్ని ఫిగర్సు చెప్పడం జరిగింది. ప్రభుత్వపరంగా ఇచ్చినటువంటి వివరంలో ఎస్.సి. ఎస్.టి.లకు సంబంధించినటువంటి అధ్యాపకులు అర్హులు అయినటువంటివారు లభించకపోవడంతో బ్యాక్‌లాగ్ విషయాన్ని వారు చెప్పారు. ఇది వాస్తవ విరుద్ధం అని మీకు మనవిచేస్తున్నాను. ఎవైలబుల్ కాదు ఎక్సెస్ ఉన్నారు అని మీకు మనవిచేస్తున్నాను. కావాలనే కృత్రిమంగా సృష్టించి వాళ్ళు ఎవైలబుల్ లేదని చెప్పడం జరిగింది. అంతేకాకుండా పర్టిక్యులర్ సబ్జెక్టులో ఎవైలబుల్ రాలేదనేటువంటి అంశాన్ని వారు చెప్పడం, ఒకవేళ పర్టిక్యులర్ సబ్జెక్టులో లేకపోతే ప్రభుత్వానికి రిలాక్సేషన్ పెట్టుకొంటే యూనివర్సిటీ రిలాక్సేషన్ తీసుకుని వారు అపాయింటు చేయవచ్చు. ప్రొఫెసర్లకు రూల్ ఆఫ్ పెట్టుకుంటే యూనివర్సిటీ రిలాక్సేషన్ తీసుకొని వారు అపాయింటు చేయవచ్చు. ప్రొఫెసర్సుకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ చేయవలసిన అవసరం లేదు. ప్రొఫెసర్సుగా ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించినటువంటి వారు లేకుండా, జాగర్త పడుతున్నారు. అర్హులైన వారు ఉన్నా కూడా, గత కొన్ని సంవత్సరాలుగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్‌ని ఒక ఎస్.సి.ని నియమించాలని ఉద్యమం కూడా వచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీ అఖిల భారత విద్యార్థి పరిషత్తువారు ఏజిటేషన్ చేసినారు. నిరాహారదీక్ష చేసినారు. శిబిరాలు కూడా నడిచినాయి. సాంఘిక న్యాయం జరగాలి రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కావాలని చెబుతున్నాము. శ్రీ జగజీవన్‌రామ్‌గారి స్మృతించు వచ్చినటువంటి సభలో కానీయండి. అంబేద్కర్ జయంతి సభలో కానీయండి ఈ చర్చ జరిగింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ రాష్ట్రంలో అమలు జరగడం లేదు. రాష్ట్రానికి సంబంధించినటువంటి మంత్రి శ్రీ రోశయ్యగారు చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పకడ్బందీగా అమలుచేయడానికి ఐ.ఎ.ఎస్. ఆఫీసరుతో కమిటీ ఉందని, వాళ్ళు అందరూ చేస్తున్నారని ప్రకటన చేయడం జరిగింది. నాకు తెలిసినంత మటుకు అలాంటిది లేదు. ఎవరు కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అసలు చూస్తే ఇంతవరకు పరిశీలించలేదు గాబట్టి బ్యాక్‌లాగ్ ఉన్నది. కేవలం కొంతమంది కావాలనే వాళ్ళ స్వార్థంకోసం ఇది

చెబుతున్నారు. అర్హులైన వారు ఉన్నప్పటికీ, వాళ్ళు కావాలనే వారు ఉద్యోగాల్లోకి రాకుండా ఎవరైతే చేసినారో వాళ్ళ చేతులకి బేడీలు పెట్టేటటువంటి శక్తి మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. కాని చట్టసభలో ఇంతకుముందు కూడా ఎన్నో సంవత్సరాలు సాంఘిక న్యాయం లేదు. అగ్రవర్ణాల దురహంకారం అని, రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ప్రతి డిపార్ట్ మెంటులోకూడా చాలా అతి సునాయాసంగా ఫ్లౌటు అవుట్ చేస్తున్నారు. మన అందరం కూర్చొని ఒకసారి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేయకపోతే శిక్షార్హులను చేస్తే వాళ్ళకు శిక్ష విధించి పీనల్ ప్రొవిజన్ ఒక చట్టాన్ని ఎంతవరకు రచిందమో అంతవరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫ్లౌటు అవుతుంది. శాసనసభ సమావేశాలు అయిపోతున్నాయి. ఈ సమావేశంలో అవుతుందని నేను అనుకోను. గతంలో ఎన్నోసార్లు ప్రయత్నం చేసినాము. చట్టం తీసుకురావాలి లేకపోతే ఆర్డినెన్సు ద్వారా అయినా చేయవచ్చు. ఇటువంటి వ్యక్తులను శిక్షార్హులైతే మనం చేపట్టాలి. ఒక హైకోర్టు జడ్జితో మీరు వెంటనే ఉస్మానియా యూనివర్సిటీలో జరిగినటువంటి అవకతవకలు గురించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోతే ఎస్.సి., ఎస్.టి. వాళ్ళు అర్హులైనటువంటి వారు లేరని చెప్పడం అంశాన్ని వాళ్ళ ఎంక్వైర్ చేయాలి. ఎంక్వైర్ చేసిన తరువాతనే రేపు 18వ తేదీన వున్న రిక్రూట్‌మెంట్‌ను పోస్ట్‌ఫోన్ చేయాలి వెంటనే, వెంటనే జుడీషియల్ ఎంక్వైర్ వేయాలి. చట్టాన్ని తీసుకురావడానికి కూడా ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస):- అధ్యక్షా, ఇప్పుడు నాకన్నా ముందు మాట్లాడిన వక్తలు ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో సీరియస్‌నెస్ వ్యక్తపరచడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వంలో జరుగుతుందని ఆశ రోజు రోజుకు అడుగంటి పోయినటువంటి పరిస్థితులు, చివరికి గతిలేక గత్యంతరం లేక ఇవ్వాళ ఉస్మానియా యూనివర్సిటీలో ఆమరణ నిరాహార దీక్ష చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. బూర్జువావర్గ ప్రతినిధిగా, పెత్తందార్ల వర్గానికి ప్రతినిధిగా ఉన్నటువంటి ఈ ముఖ్యమంత్రిగారి హయాంలో ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంటు అవుతుందని ఆశ మాకు లేదు. ఈ ఎన్నికల రిజర్వేషన్‌లో డిప్యూటీ ముఖ్యమంత్రిగా అపాయింటుమెంటు చేయబడిన శ్రీ కోనేరు రంగారావుగారు అయినా సరే ఫైల్సు అన్నిటిని తెప్పించేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి పరిశీలించాలి. మాకు హక్కు కల్పించబడింది. శ్రీ కోనేరు రంగారావుగారు మా హక్కులు పరిరక్షిస్తారని....

Chairman:- Rule of resrvation is in the University and not to Sri Ranga Rao or anybody. Please come to the point.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఎస్.సి.ని ఉప ముఖ్యమంత్రి చేశామని. That is why, we are appealing to the Deputy Chief Minister to come to our rescue. ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్నటు వంటి దానిని గమనించండి. వీళ్ళు రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్సు మనం చదివితే

15(4)(16)(4) మొత్తం సోషల్ జస్టిస్ వ్యతిరేకంగా ఏవిధంగా వైస్ ఛాన్సలర్సుద్వారా యూనివర్సిటీలో ఉన్నటువంటి బ్యాక్‌లాగ్ పోస్టులు ఒకే కులానికి అగ్రవర్ణాల వారికి వీటిని కేటాయిస్తూ, నియామకాలు చేస్తూ ఈవిధమైనటువంటి రాజ్యాంగ అపచారానికి వాళ్ళు పాలు పడుతున్నారో ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. నాకంటే ముందు పెద్దలు శ్రీ ఓంకార్‌గారు చెప్పారు. అయ్యా అటానమస్ అంటున్నారు. కాని మీరు అపాయింటుమెంటు చేసినటువంటి వాళ్ళు ఒకే కులానికి చెందినటువంటి వాళ్ళు వైస్ ఛాన్సలర్స్‌గా మీరు అపాయింటు చేస్తున్నారు. మీరు మళ్ళా అందుకు సంబంధించినటువంటి ఒకే కులం వాళ్ళను మీరు తీసుకొంటూ వస్తున్నారు. మీరు అది ప్లాన్డుగా, సిస్టమేటిగ్గా స్కెకిలింగ్ సిస్టమ్‌లో వైస్ ఛాన్సలర్‌లను ఒకే కులం వారిని అపాయింటుమెంటు చేసి మరల వాళ్ళకి పట్టం కట్టేటటువంటి పరిస్థితి ఈ రోజు కల్పించడం దారుణమైనటువంటి చర్య అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్నటువంటి నియామకాలను తక్షణమే రద్దు చేయవలసిన అవసరం ఉంది. ఇవాళ ముఖ్యంగా ఆంధ్రా యూనివర్సిటీలో, కాకతీయ యూనివర్సిటీలో, ఉస్మానియా యూనివర్సిటీలో, వెంకటేశ్వరా యూనివర్సిటీలో నియామకాలు జరిగినాయి. వెంకటేశ్వరా యూనివర్శిటీకి సంబంధించి శ్రీ సమ్మయ్యగారి కమిటీ చాలా స్పష్టమైనటువంటి కామెంటు చేసింది. ఈ సందర్భంగా చదువుతున్నాను. "Sri Sammaiah, Chairman, SC & ST Committee, Government of India and Sri Reddia Nayak, Chairman, Legislative Committee on the Welfare of Scheduled Tribes, categorically stated that S.V. University has violated the rule of reservation for the S.Ts and that there are 7 posts of Lecturers and 3 posts of Readers to be filled with the S.Ts eventhough many S.T. Candidates had applied for the posts of Readers and Lecturers in August, 1992 "No one was selected". చాలా స్పష్టంగా చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ వైలేట్ చేశారని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను. శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీకి సంబంధించినంతవరకు కొన్ని పోస్టులు నియామకాలు జరిగినాయి. ఇవి కేవలం ఇవాళ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నటువంటి వాళ్ళ బంధువులకు ఆశ్రితపక్షపాతంతో నియామకాలు చేసుకొన్నారు. క్లియర్‌గా రూల్ ఆఫ్ రిజర్వేషన్ వైలెట్ చేసి వాళ్ళు వేసుకొన్నారు. ఇవి ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. One Mr. Subba Reddy was appointed as Asst. Director in the Institute of Correspondence Courses without any interview. *** Sri O. Vijaya Sarathi Reddy was appointed as Lecturer in Bio-Chemistry though he has no prescribed degree. A person with only B. Tech. qualification from a private engineering college was appointed as Lecturer of Electronics

*** Expunged as ordered by the chair.

overlooking many M. Tech. and Phd. candidates. He is a close relative of ***. Dr. Ranga Reddy a close relative of *** was appointed as Reader.

Sri A. Dharma Rao:- Hon'ble Member may express his views about the injustice done to the weaker sections.

Chairman:- You come out and say whether the posts are filled by O.Cs. in the place of B.Cs or S.Cs or S.Ts. 12·20 మ·

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా నేను అదే చెబుతున్నాను. ఇక్కడ క్లియర్‌గా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్‌కు రావలసినటువంటి ఆ పర్సంటేజిని వైలేట్‌చేసి చేశారు.

Chairman:- I think, in this connection, you need not mention the names of M.L.As' and Ministers'. It is expunged from the records.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, ఇది అన్యాయం. ఈవేళ ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, బంధుగణాలతో ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌ను నింపుకుంటూ ఉంటే చూస్తూ ఊరుకోమంటారా? ఒకవైపు రాజ్యాంగం ప్రసాదించినటువంటి హక్కులను కాలరాస్తూ ఉంటే దళిత వర్గాలు, నిమ్నవర్గాలు, హరిజనులు, గిరిజనులు - మొత్తం పోరాటపథంలో వస్తూ ఉంటే అణచివేస్తూ ఉంటే, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను తుంగలో తొక్కుతూ ఉంటే మమ్మల్లను సహించి ఊరుకోమంటారా?

ఛైర్మన్:- ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల ప్లేసెస్‌లో ఇతరులను తీసుకొని వచ్చారని అంటే అర్థం ఉంది.

శ్రీ టి. సీతారాం:- మేము మంత్రుల తాలూకు బంధువులను వేసారనేటంటి స్వీపింగు స్టేట్‌మెంట్ అంటున్నారు. ఉదాహరణలతో చెప్పమని అంటున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పుడు ఆయన డిటెయిల్సులోకి వెళితే పేర్లు వద్దు అంటున్నారు.

Chairman:- I never asked you not to go to the details of names. You can come out with the names definitely and say whether they are posted in B.C. or S.C. posts. That is quite alright. I request the Hon. Member not to mention the names of Hon. Members and Ministers unnecessarily.

*** Expunged as ordered by the chair.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమకు ఒక సబ్‌మిషన్. మీరు మినిస్టర్స్, మెంబర్స్ పేర్లు వద్దు అని అంటున్నారు. ఒకవైపు ఎస్.సి.లు ఆమరణ నిరాహారదీక్షకు కూర్చున్నారు. మంత్రిగారు సమాధానం ఇచ్చారు చూడండి. Backlog of S.Cs and S.Ts in Osmania, Venkateswara and like that 6 యూనివర్సిటీల పేర్లు ఇచ్చాము. వాటికి సంబంధించి ఎక్కడైనా స్టాటిస్టిక్స్ ఉన్నాయేమో చూడండి. Is it not suppression of facts? ఉస్మానియా యూనివర్సిటీలో ఇన్నిపోస్టులు రొటేషను ద్వారా ఎవ్వైలబుల్ అవి ఇమ్మని అనండి. You have to come to our rescue. It is unfortunate that you are, there and I am not in a position to stress it.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఆ విషయం శ్రీ చంద్రబాబునాయుడుగారు రెయిజు చేయడం ఆన్సరు చేయడం అయిపోయింది. మళ్లీ రెడ్డొచ్చి మొదలాడమని అదే రెయిజు చేస్తే ఎట్లాగ?

శ్రీ కె. విద్యాధరరావు:- చంద్రబాబునాయుడు చేయనీయండి. ఇంకొకరు చేయ నీయండి. Every member will get the opportunity when you have given. This Government is wilfully suppressing the facts. He has to come out with the names.

Chairman:- You are right. Already this point has been raised by Sri Chandrababu Naidu and the Minister has promised to clarify all the things necessary. You need not tell once again.

శ్రీ కె. విద్యాధరరావు:- అందుకని పేర్లు చెప్పాలి. ఈ ప్రభుత్వం కొల్యాప్స్ అవుతున్నది కనుక ఫలానా ముఖ్యమంత్రికి, ఫలానా మంత్రికి, ఫలానా శాసనసభ్యునికి ఈ విధంగా సంబంధం ఉందని చెప్పాలి. మీరు దానిని రికార్డులోకి పోకుండా చేస్తే బడుగు, బలహీన వర్గాలవారికి అన్యాయం చేసినవారం అవుతాము.

శ్రీ టి. సీతారాం:- మేము చెప్పింది ఏ ఒక్కటి అయినా అవాస్తవం అయితే, అన్‌పార్లమెంటరీ అయితే మీరు రికార్డునుంచి తొలగించండి. నేను ఈవేళ చెప్పిన మాటలకు నిలబడతాను. మొత్తం యూనివర్శిటీలలో జరిగినటువంటి నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషనును తుంగలో తొక్కినటువంటి పరిస్థితిమీద, అవకతవకలమీద ఈ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే జుడీషియల్ ఎంక్వయిరీ వేయమనండి. మేము ప్రూవ్ చేస్తాము. ఈవేళ మేము లబ్ది పొందాలనే అభిప్రాయంతో మేము చెప్పడం లేదు. మంత్రిగారు ఒక విషయం సెలవిచ్చారు. రెడ్డొచ్చి మొదలుపెట్టె అని. అక్కడే వచ్చింది తంటా అంతా. ఈ ప్రభుత్వానికి తమద్వారా అప్పీల్ చేస్తున్నాను. మంత్రిగారు రిపోర్ట్ ఇచ్చారు.

As candidates belonging to S.Cs and S.Ts are not available for certain posts, it was decided by the Government that reservation in the teaching posts should be made by grouping the faculties into three groups. అసలు క్యాండిడేట్సు లేరని అంటున్నారు. నేను ఛాలెంజి చేస్తున్నాను. మెరిటోరియస్ స్టూడెంట్సు ఉన్నారు. గోల్డు మెడలిస్టులు ఉన్నారు. అసలు మీరు పిలవడంలోనే, పత్రికలకు ఇచ్చే ప్రకటనలలోనే కాటగారికల్‌గా ఉండటం లేదు. మీరు డైరెక్టుగా నియామకాలు చేసుకునే పరిస్థితులు యూనివర్సిటీలలో ఉన్నాయి. మేము అవసరం వస్తే రుజువు చేయగలము. ఆంధ్రాయూనివర్సిటీకి సంబంధించి తమ దృష్టికి తీసుకొనివస్తున్నాము. ఏనాడు ఆంధ్రా యూనివర్సిటీ గురించి ఈ విధంగా జరగలేదు. వారు క్లియర్‌గా పాంప్లెట్సులో వేశారు. ఆంధ్రా యూనివర్శిటీలో "రెడ్డి రాజ్" అని వేశారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో, ఆంధ్రాయూనివర్సిటీ చరిత్రలో ఏనాడు కూడా ఒక కులం పేరుతో ఇంత పెద్ద పాంప్లెట్ వేసి మేధావులు, విజ్ఞులు అయినవారు విశాఖ పట్టణంలో డిస్ట్రిబ్యూట్ చేసినటువంటి పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. ఆ పాంప్లెట్ తమకు పంపిస్తున్నాను. తమరు దయచేసి స్టడీ చేయండి. మీరు మా రెస్క్యూకు రండి. అవి వెనుకబడిన జిల్లాలుగా, హరిజన, గిరిజనులకు ప్రాధాన్యత కలిగినటువంటి జిల్లాలుగా ఉన్నాయి. ఆ జిల్లాలకు సంబంధించిన ఆ యూనివర్సిటీలో-రెడ్డి రాజ్యం ఇన్ ఆంధ్రా యూనివర్సిటీ అని వేసారు. ఈవేళ కాంగ్రెస్ పార్టీ సభ్యులైన శ్రీ గణపతిరావుగారు ఆ ఆంధ్రాయూనివర్సిటీ సిండికేటులో మెంబరుగా ఉన్నారు. ఆయన హరిజన కులానికి సంబంధించినటువంటి వ్యక్తి. ఈవేళ వారు అక్కడినుంచి వాకౌట్ చేస్తూ బైటకు వచ్చినటువంటి పరిస్థితి జరిగింది. అలాగే శ్రీ బాలాగౌడ్‌గారు - మీ పార్టీకి చెందిన వారు ఉన్నారు. వారు నిర్మొహమాటంగా స్టేట్‌మెంటు ఇచ్చారు. ఒకే కులానికి - రెడ్డి కులస్థులకు మొత్తం అగ్రపీఠం వేశారు. ఎవరైతే గోపాల కృష్ణారెడ్డిగారు వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారో వారు మొత్తం తన బంధువులకు, ఆశ్రితపక్షపాతులకు, తన తాలూకు వర్గీయులకు ప్లాన్డ్‌గా ఇవ్వడం జరుగుతున్నదని అక్కడివారు చెప్పడం జరిగింది. శ్రీ గణపతిరావుగారు కూడా వాకౌట్‌చేసి వస్తే వారికి కొన్ని పోస్టులు ఇచ్చి సంతృప్తి పరిచారు. మజ్జి తులసీదాస్‌గారిని అక్కడ పేపర్లలో వచ్చాయి. డెప్యూటీ చీఫ్ మినిస్టరు శ్రీ కోనేరు రంగారావుగారి తాలూకు క్యాండిడేట్సును వేశారని పత్రికలలో ఫ్రంటులైన్సులో వచ్చాయి. మీరు మా రెస్క్యూకు వచ్చి ఆదుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్నటువంటి విషయాలు తమకు తెలుసు. మల్లారెడ్డిగారు మల్లయుద్ధాలు అక్కడ జరిపిస్తున్నారు. ఈవేళ వారు ఉస్మానియా యూనివర్సిటీని కులాల కురుక్షేత్రానికి వేదికగా తయారుచేశారు. 25-6-1994వ తేదీన అక్కడ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంటు మీటింగు జరిగేటప్పుడు అయ్యా, మా కులాలకు ఈ విధంగా అన్యాయం జరుగుతున్నదని బి.ఇసి., ఎస్.సి., ఎస్.టి. వర్గాలవారు ఒక రిప్రజెంటేషను సబ్‌మిట్ చేయడానికి వెళితే పోలీసులను పిలిపించి నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జి

జరిపించి డిసిప్లినరీ యాక్షను క్రింద కేసులు బుక్‌చేసి వారిని షోకాజ్ నోటీసులు పంపించి నటువంటి ఘనత వహించినటువంటి వైస్-ఛాన్సలర్‌గారు వారు. ఈ సందర్భంగా తమకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ హైదరాబాద్‌లోని యూనివర్సిటీకి హరిజన, బి.సి.కావాలని, ముస్లిమ్స్‌కు సంబంధించిన వారిని వేయాలని గతంలో అనేక పోరాటాలు జరిగాయి. మేము గర్వంగా చెప్పుకొంటున్నాము. మేము వరంగల్ యూనివర్సిటీకి ఒక ముస్లిము శ్రీ నిజాం అలీగారిని ఆనాడు వైస్-ఛాన్సలర్‌గా వేశాము. ఆ ఘనత మా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఇప్పుడు వేయమనండి. హయ్యర్ ఎడ్యుకేషను కౌన్సిలుకు ఒక ముస్లిము ఛైర్మన్‌గా వేసినటువంటి ఘనత మాకు దక్కింది. ఈ రాష్ట్రంలో 12 యూనివర్సిటీలు ఉన్నాయి. వాటికి ఎంతమంది ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్ వారిని వైస్-ఛాన్సలర్స్‌గా వేశారు. ధైర్యం వుంటే, దమ్ము ఉంటే, శక్తి ఉంటే ముందుకు వచ్చి ఈ ప్రభుత్వాన్ని చెప్పమనండి. ఈవేళ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లను అణగద్రొక్కితే రాబోయే తీవ్రమైన పరిణామాలకు ఈ రాష్ట్రప్రభుత్వమే బాధ్యత వహించ వలసినటువంటి అవసరం ఉంటుందని మనవిచేస్తున్నాను. నేను చాలా స్పష్టంగా మనవి చేస్తున్నాను. 160 పోస్టులు ఉస్మానియా యూనివర్సిటీలో ఉంటే మీరు టోటల్‌గా ఓ.సి.లనే వేశారు. ఎందుకు వారు ఇంత యాజిటేషనుకు వెళ్ళవలసి వచ్చిందో విషయం మననిచేస్తున్నాను. ఈవేళ వి.సి. రెక్టార్ అండ్ రిజిస్ట్రార్-3 పోస్టులు అయితే ఆ 3 ఓ.సి.లే. అలాగే బోర్డు ఆఫ్ మేనేజిమెంటు మెంబర్లు 12 మంది అయితే 11 మంది
12.30 ఓ.సి.లు, ఒకే ఒక ఎస్.సి. ఉన్నారు. డైరెక్టర్ ఆఫ్ ఎకడమిక్ ఆడిట్ సెల్ ఒకరు అయితే
మ. ఆ ఒక్కటీ ఓ.సి.కే ఇచ్చారు. ఎకడమిక్ డైరెక్టర్లు 20 మంది అయితే 17 మంది ఓ.సి.లు ముగ్గురు బి.సి.లు ఉన్నారు. డైరెక్టరు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో అసలు పూర్తిగా పోస్టులే లేవు. ఇక డీన్స్ ఉన్నారు. 12 మందిలో 9 మంది ఓ.సి.లకు ఇచ్చారు. ఒకటి ఎస్.సి.కి 2 బి.సి.లకు ఇచ్చారు.

Chairman:- As you know, Mr. Narasimhulu gave all the details. I believe you are repeating the same points. You send the details to the Minister. You can have a clarification later.

శ్రీ బి. సీతారాం:- ఈ విధంగా మొత్తం యూనివర్శిటీలలో చాలా అవకతవకలు జరిగాయి. వ్యక్తిగతంగా ఏ ఏ పోస్టులు ఇవ్వబడ్డాయి. ఎవరి రిలేషన్స్ అని అడిగితే మీరేమో ఎలా చేయడం లేదు. మంత్రులు, ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు వాళ్ళ తాలూకు బంధువులు, బ్రదర్‌ఇన్‌లాస్, సోదరులు, డాటర్-ఇన్‌లాన్ వాండ్లను వేసుకొన్నారు, అని అంటే మీరేమో ఇండివిడ్యువల్ కేసెస్‌లో ఎలా చేయనీయడం లేదు. సభలోనైనా సరే చెప్పుకోడానికి అవకాశం ఇవ్వండి. అవకాశం ఇచ్చినప్పుడు ఆ వివరాలను మీద్వారా మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొంటాము. మీరొక జుడీషియల్ కమిటీని వేయండని

అంటున్నాము. ఎన్ని యూనివర్సిటీలలో జరిగాయో ఈ అవకతవకల మీద జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి అని అడుగుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీలో బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేసే విషయంలో ఎంతో దారుణంగా అవకతవకలు జరుగుతూ వుంటే, 18వ తేదీన ఇంటర్వ్యూలు జరపడానికి నోటిఫికేషన్ ఇచ్చారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మొత్తం భర్తీ చేసిన తరువాతనే ఫ్రెష్ ఇంటర్వ్యూలు జరపాలని కోరుతున్నాము. పేపర్లవరకే మీరు పరిమితం అవుతున్నారు. పేపర్లమీద రిజర్వేషన్ చూపడం కాకుండా, ఆచరణలో చేసి చూపించండని ఈ సందర్భంగా తమరికి మనవిచేస్తున్నాను. హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులవారు పోరాటపథంలోకి, ఒక తాటిమీదకు రాకముందే, ప్రభుత్వము జాగ్రత్తగా ఈ అవకతవకలను సరిదిద్దవలసిన అవసరం వుందని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):- అధ్యక్షా, పదే పదే అన్ని రాజకీయ పార్టీలవారు హరిజన, గిరిజన బలహీన వర్గాలవారికి మేలు జరగాలని చాలా ఆందోళన చేస్తున్నారు. ఇది అందరికీ తెలిసిందే. ఇది రాజకీయం చేయబడుతున్నది. కేవలం మొసలి కన్నీరు కారుస్తూ, వాళ్ల ఓట్లు కాజేయడానికో మభ్యపెడుతూ ప్రచారం కొందరు చేస్తున్నారు. ఆచరణలో బ్యాక్‌లాగ్ పోస్టులు నింపడం జరగలేదు. చాలా వివరాలు నా దగ్గర కూడా ఉన్నాయి. వాటి వివరాల్లోకి పోవడం లేదు. మంత్రిగారికి మీద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగు యూనివర్సిటీ, ఓపెన్ యూనివర్సిటీలకు బాలమురళి కృష్ణగారిని ప్రో ఛాన్సెలర్‌గా వేసినప్పుడు మేమంతా సంతోషించాము. కాస్త వెయిటేజి ఇచ్చి, ఆయనను గౌరవించారు. ఆయన వచ్చిన తరువాత కూడా ఆయనను కనీసం ఒక మాట కూడా చెప్పకుండా, 6-4-94 నుండి కూడా మరల.రిక్రూట్‌మెంట్ ప్రోగ్రాము అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. గతములో కూడా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. ఓపెన్ యూనివర్సిటీలో మేనేజిమెంట్ కమిటీ The Management Committee refused to accept the appointments. This is a serious one. For that they want to change the Management Committee. నేను ఛార్జ్ చేస్తున్నాను. మినిస్టరుగారిని మీద్వారా అడుగుతున్నాను. మేనేజిమెంట్ కమిటీని మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఎందుకు ఆ ఆలోచన చేస్తున్నారు.. ప్రో ఛాన్సెలర్ వారికి ఎందుకు ఒక మాట అయినా చెప్పలేదు. వారినే ఎంతో గౌరవించామని అని చెప్పారు కదా? ఆయన్ని కూడా బాధపెట్టేలాగా ఎందుకు ప్రయత్నిస్తున్నారు? బ్యాక్‌లాగ్‌ను పూర్తిచేయుటకు ప్రయత్నించండని కోరుతున్నాను. ఏ పోస్టు రిజర్వుడు పోస్టో You come out with facts. కాంపిటెంట్ వాళ్ళు వస్తారు. పోస్టులు మీరు అడ్వర్‌టైజ్ చేశారు. మీకు సూట్ అయిన పక్షములో సెలెక్టు చేయడం ప్రయత్నం చేస్తే, అది కానిస్టిట్యూషన్‌ని వయొలేట్ చేసినట్లవుతుంది. వంద పోస్టులున్నాయి. ఇన్ని పోస్టులు ఎస్.సి.లకు,ఎస్.టి.లకు, బి.సి.లకు రిజర్వు చేశామని అంటే ఎలిజిబుల్ వారు వస్తారు. It is clear violation of the rules and of the Constitution. ఉస్మానియా యూనివర్సిటీ గురించి ఒక మాట చెబుతాను. అక్కడ లాఠీఛార్జ్ చేశారని అన్నారు. నిన్న రాత్రి ఏదో చేశారు. మీకు చిత్తశుద్ధి ఉంటే,

డా. స్వామి కమిటీరిపోర్టును బయట పెట్టండి. What is wrong in taking some recommendations? అందులో మంచి వుంటే తీసుకొనడానికి ప్రయత్నం చేయండి. 161 రీడర్స్, లెక్చరర్ పోస్టులు, 281 నాన్ టీచింగ్ పోస్టులున్నాయి. సార్, సి.ఎం.గారు డా.అంబేద్కర్ ఉత్సవం రోజున అట్లాగే బాబు జగజ్జీవన్‌రామ్ ఉత్సవం రోజున బ్యాక్‌లాగ్ పోస్టులన్నీ భర్తీ చేస్తామని అన్నారు. చెప్పిన తరువాత, ఈ బ్యాక్‌లాగ్‌ను భర్తీ చేయక పోగా, మీరు మేనేజిమెంట్ కమిటీని చేంజి చేయడం - ఉస్మానియా యూనివర్సిటీ అయితే, ఒక సంవత్సరంలో - ఉరిశిక్ష వేసేదానికి ముందుగా అయినా నీ కోరిక ఏమిటని అడుగుతారు. ఒక సంవత్సరంలో రిటైర్ అయ్యేవాణ్ణి ఎందుకు చేంజ్ చేయాలండి? simply because he is a B.C. Registrar? మీరు ఓ రిజిస్ట్రార్‌ను పెట్టుకొని, మీ ఇష్టము వచ్చినట్లు వేసే ఆలోచన ఎందుకు చేస్తున్నారు? అందువల్ల అనుమానాలు అన్నీ కలుగుతున్నాయి. ఇదివరకే వయొలేషన్స్ జరిగాయి. దయచేసి మినిస్టరుగారు, ఆయనకు వచ్చిన సమాచారం ప్రకారం You go into the details. వాళ్ళకు న్యాయం చేయ టానికి, వాళ్ళ అనుమానం తొలగించడానికి ప్రయత్నం చేస్తే మంచిదే. ఉపయోగం ఉంటుంది. లేకపోతే ఏదో అడ్వాంటేజీ కోసము చెప్పింది కాదు. విత్ ఆల్ సీరియస్‌నెస్ ఈ మాటలు చెప్పాను.

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):- అధ్యక్షా, మిత్రులు అపోజిషన్ పార్టీ సభ్యులు కొన్ని విషయాలు ఉస్మానియా యూనివర్సిటీ గురించి చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో బి.ఎం. మీటింగు జరిగేటప్పుడు జరిగని ఇన్సిడెంట్స్ కొన్ని చెప్పారు. ప్రత్యేకంగా ఇప్పుడు మాట్లాడిన ఇద్దరు సభ్యులు. నేను ఉస్మానియా యూనివర్సిటీ బోర్డాఫ్ మేనేజిమెంట్ కమిటీ సభ్యులుగా మీటింగునకు అటెండ్ అవుతూ వుండేవాణ్ణి. అక్కడ టీచర్స్ గేటు దగ్గరకు వచ్చి మేము మెమొరాండం ఇస్తామని లోపలకు రావడానికి ప్రయత్నం చేశారు. బోర్డు మీటింగులోనే మేము సబ్‌మిట్ చేస్తామని వాళ్ళు వాదించారు. చట్టప్రకారంగా బోర్డుమీటింగు జరిగేటప్పుడు అక్కడనే రెప్రజెంటేషన్ చేసే అవకాశం లేదు గనుక, రెక్టారుగా వుండే యతిరాజులు అనే ఆయనను పంపి, రెప్రజెంటేషన్ తీసుకొని రమ్మని చెప్పి పంపాము. వారు వెళ్ళి, తీసుకొని వచ్చారు. ఆ తరువాత వాళ్ళు గేటుదగ్గర నుండే వెళ్ళిపోయారు. కానీ లాఠీఛార్జి గాని, ఏ విధమైన అసభ్యకరమైన పదజాలాన్ని వారిపై వాడడం గానీ, పోలీసులు కూడా ఏమీ అనడం గాని జరగలేదని ఖచ్చితంగా చెబు తున్నాను. ఇందులో ఏమి...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నరసింహులు: ఈ విధంగా చెప్పడం బాగాలేదు. షోకాజ్ నోటీసు ఎందుకు ఇచ్చారు?...

(ఇంటరప్షన్స్)

Chairman:- Mr. Narasimhulu, is that the way of doing? You take your seat. You take permission and speak. Mr.Chandra Babu Naidu, is this the way of doing things?

శ్రీ పి. నరసింహారెడ్డి:- నరసింహులుగారూ వినండి సార్. మీరు మాట్లాడే టప్పుడు నేనేమీ అనలేదు. వారికే వింటూ ఉన్నాను. వారికిప్పుడు ఏమి అధికారం వుంది సార్ ఇంటర్‌ఫియర్ అవడానికి? వాళ్ళు ఎన్నో విషయాలు వాగారు. ఎన్నో అబద్ధాలు చెప్పారు. అయినా మేము వినుకుంటూ కూర్చున్నాము. ఇంటర్‌ఫియర్ కాలేదు. నేను నిజా నిజాలు చెబుతూ ఉంటే చంద్రబాబునాయుడి గారికి కోపం వస్తున్నది. నరసింహులుగారికి కోపం వస్తున్నది కావలసి వస్తే జరిగిన ఇన్సిడెంట్ పైన ఒక కమిటీని వేసి, విచారణ చేయించండి. వెంకయ్యగారూ, స్పీకరుగా మీరు ఎంక్వయిరీ కమిటీని వేయించండి. ఒక వేళ వాళ్ళుచెప్పింది అబద్ధమైతే, వాళ్ళ సభ్యత్వానికి రాజీనామా చేస్తారా అని క్వశ్చన్ వేస్తున్నాను. చంద్రబాబునాయుడిగారిని కూడా అడుగుతున్నాను. లాఠీఛార్జి జరగలేదు. ఏమీ జరగకుండా వుంటే సీతారాంగారికి, నరసింహులుగారికి, చంద్రబాబునాయుడిగారికి ఏవిధమైన శిక్ష వేస్తారని అడుగుతున్నాను? అనవసరంగా మా ప్రభుత్వాన్ని, బోర్డాఫ్ మేనేజిమెంటును, యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ని బదనాం చేయటానికి, కనికట్టుకొని ఒక ప్లాన్డ్‌గా ప్రచారం చేస్తున్నారు. ఇవన్నీ అబద్ధాలు. గౌరవంగా రెప్రజెంటేషన్ తీసు కొన్నాము. వారి సమస్యలు తప్పకుండా సాల్వు చేస్తాము. బ్యాక్‌లాగ్ వుంటే సరిదిద్దుతాము. అని యూనివర్సిటీ నుండి, మీద్వారా హౌస్‌కు అస్యూరెన్స్ ఇస్తున్నాను. ఇది నోట్ చేసుకో వలసిందిగా కోరుతున్నాను. థాంక్యూ.

(ఇంటరప్షన్స్)

(శ్రీ యం. నర్సింహులు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ టి. సీతారాం, 12.40
శ్రీ బి. సత్యనారాయణమూర్తి మొదలైనవారినుంచి అంతరాయం) మ.

శ్రీ యం. నర్సింహులు:- వీరెవరు ఎస్యూరెన్స్ ఇవ్వడానికి.

Sri P. Narasimha Reddy:- As a responsible Member of the Board of the Management of the University, I am stating that on that particular day there was no laticharge, no highhandedness by the management and no attrocities committed by the Police. This is the fact and this fact should be made known to the public through this August House. I am speaking the truth and these people are telling lies to this House. That is my submission.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు వారికి (శ్రీ నరసింహారెడ్డిగారికి) అవకాశం ఇవ్వండి. నష్టంలేదు. అయితే నేను అనేది మంత్రిగారు ఉన్నారు. సమాధానం చెప్పవచ్చు. మేము అనేది ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు అన్యాయం జరిగింది. ఓ.సి.లకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. దానిని అరికట్టాలని మేము మాట్లాడుతున్నాం. అయితే ఆయన ఒక ఓ.సి. అయి ఉండి ఓ.సి.ని సపోర్ట్‌చేస్తూ అక్కడ అలా జరగలేదని చెప్పడం అన్యాయం. ప్రజలు అపార్థం చేసుకొంటారు. అది మంచిదికాదు. అక్కడ షోకాజ్ నోటీసు ఇచ్చారన్నారు. వారు అక్కడ లాఠీఛార్జ్ జరగలేదని అన్నారు. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది మంచిది కాదు.

శ్రీ పి. నరసింహారెడ్డి:- అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు నన్ను గురించి ప్రస్తావించి ఒక ఎం.ఎల్.ఏ. అన్నారు, అంటే నన్ను ఒక ఆర్డినరీ ఎం.ఎల్.ఏ.గా ట్రీట్ చేస్తున్నారు. నేను కేవలం ఎం.ఎల్.ఎ.ను కాదు. అక్కడ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో మెంబర్ని, ఇక ఓ.సి.గా ఉండి ఓ.సి.ని సపోర్ట్ చేస్తున్నారన్నారు. ఓ.సి.గా సపోర్ట్ చేయడం కాదు. నేను చెప్పే విషయం ఏమిటంటే ఆ రోజున లాఠీఛార్జ్ జరగలేదు. అనవసరంగా అబద్ధాలు చెపుతున్నారు చంద్రబాబునాయుడుగారు, నర్సింహులుగారు మరియు సీతారాంగారు అని చెపుతున్నాను. లాఠీఛార్జ్ జరిగిందా లేదా అనేది ఎంక్వయిరీ చేయించండి. వారు మాట్లాడేది పచ్చి అబద్ధం. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. నన్ను ప్రూవ్ చేయమంటున్నారు. నేను ప్రూవ్ చేస్తానని చెపుతున్నాను. I am a responsible Member of the Board of the Management of the University.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ళ):- అధ్యక్షా, ఈ రోజు విశ్వవిద్యాలయంలో నియామకాలకు సంబంధించిన వ్యవహారంలో పెద్దలు - సీతారాంగారుగానీ, నర్సింహులుగారు గానీ, నాగేశ్వరరావుగారు గానీ, ఓంకార్‌గారు గానీ అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్ రూలును పాటించకపోవడానికి ఈ ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంది. విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్ రూలును అమలుచేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని శాంతిభద్రతలకు సంబంధించిన అంశంగా ఇక్కడ చర్చించడం బాగుండదు. ఇది హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారికి జీవన భద్రత, ఉపాధి భద్రతలకు సంబంధించిన అంశంగా దీనిని చర్చించవలసిన అవసరం ఉంది. ఈనాడు రాష్ట్రంలో ఉన్న అనేక విశ్వవిద్యాలయాలలో సుమారు 450 లెక్చరర్స్ పోస్టులు, అలాగే మిగతా పోస్టులు 1600 ఖాళీగా ఉన్నాయి.

Chairman:- Mr. Indra Reddy, all the details are given by the Hon'ble Members.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- రిజర్వేషన్ నిబంధనను అమలుచేయడంలో రాష్ట్రప్రభుత్వం ఒక నిర్దిష్టమైన విధానాన్ని ప్రకటించవలసిన అవసరం ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీ

అధికారంలో ఉండగా విద్యాశాఖా మంత్రిగా పనిచేసే అవకాశం నాకు లభించింది. ఆనాడు ఇక్కడ చర్చ జరిగినప్పుడు ఇటువైపు (ప్రతిపక్షంలో) కూర్చున్న సమరసింహారెడ్డిగారి లాంటి అనేకమంది పెద్దలు విశ్వవిద్యాలయాలలో రిజర్వేషనును అమలు జరపాలని కోరారు. అప్పుడు మేము ఈ విషయం గురించి పరిశీలించడానికి ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ స్వామిగారితో ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. వారు 1988-89లో రాష్ట్రప్రభుత్వానికి నివేదికను సమర్పించడం జరిగింది. స్వామికమిటీ నివేదికను యథాతథంగా అమలుచేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. అందులో స్పష్టంగా తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వం గ్రాంట్సు నిర్ధారణ చేసినప్పుడుగానీ, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సంబంధించి 1992 ముందుకన్నా ఉన్న నిబంధనల ప్రకారంగా లెక్చరర్ల పోస్టులను, రీడర్స్ పోస్టులను, ప్రొఫెసర్స్ పోస్టులను భర్తీచేయవలసి ఉందని స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవడం జరిగింది. పెద్దలు ధర్మారావుగారికి తెలియందికాదు. కాని ఇక్కడ మాకు ఇచ్చిన సమాధానంలో ప్రొఫెసర్స్ పోస్టులకు రిజర్వేషన్ విధానాన్ని వర్తింపజేయడంలేదని పేర్కొనడం జరిగింది. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని వ్రాసినప్పుడు స్పష్టంగా చెప్పారు. ఈ భారతదేశం ఎవరో ఒక కులానిది కాదు. ఒక వర్గానిది కాదు. ఈ దేశంలోని తాడితులు పీడితులు, ప్రజా ప్రభుత్వాల పాలనలో తృప్తికరమైన విధానాలద్వారా సామాజిక వెనుక స్థానంనుంచి కదిలిపోవాలన్నారు.

(గౌరవ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

అధ్యక్షా, మీరు బెల్ కొడుతున్నారు. నేను ఇప్పుడే మొదలుపెట్టాను. "రెచ్చిపోయి మొదలాడి" అన్నట్టుగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:- అవసరం వున్న మేరకు మీరు అన్నీ చెప్పారు. వారు ఏదో మాట్లాడారని మీరు పర్సనల్‌గా తీసుకొని ఎక్కువసేపు మాట్లాడకుండా ఈ ఇష్యూను ఎట్లా సాల్వ్ చేయాలనేది ఆలోచించండి. ఇదికాక రూల్ 304 క్రింద ఇంకో రెండు అంశాలు ఉన్నాయి. రూల్ 304 క్రింద వున్న అంశాలను గం.12.30లోగా ముగించాలని మనం అనుకొన్నాం, కాని ఇప్పుడు 12 గంటలు దాటి 47 నిమిషాలు కావస్తున్నా మొదటిదే పూర్తి కాలేదు. ఇంకా బిల్స్ కూడా తీసుకోవాలి. తొందరగా పూర్తి చేయండి...

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్‌పై స్వామికమిటీ నివేదికను అమలుచేయాలని మనవిచేస్తున్నాను. ఇక ప్రొఫెసర్స్‌కు రిజర్వేషన్ రూలును వర్తింపజేయడంలేదని అన్నారు. వారు ఇచ్చిన ఆన్సర్‌ను చదువుతాను. ఇలా రిజర్వేషన్ రూలు వర్తించదని ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్‌లో పేర్కొంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- ఒక్క దానిని గురించి రెండు గంటలు అయ్యేవరకూ చర్చిస్తే ఎట్లా? తరువాత నేను మిగతా వాటిని గురించి 'డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్' అని

అనవలసి వస్తుంది. మిగతా రెండు నోటీసులను పోస్ట్‌పోన్ చేద్దామా చెప్పండి విద్యాసాగర్ రావుగారూ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నా రిక్వెస్టు ఏమిటంటే టర్నోవర్ టాక్స్‌కు సంబంధించిన అంశాన్ని పోస్ట్‌పోన్ చేయండి. కాని కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అంశాన్ని మాత్రం తప్పకుండా తీసుకోవాలి. అది చాలా సీరియస్ సబ్జక్టు. ఇంద్రారెడ్డిగారు మాట్లాడిన తరువాత మంత్రిగారు ఒప్పుకొంటే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:- ఇంద్రారెడ్డిగారూ, త్వరగా ముగించండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- బేక్‌లాగ్ పోస్టుల గురించి అధ్యయనం చేసి వాటిని భర్తీ చేయాలన్న అంశంపై ఈ రోజు మనం మాట్లాడుతున్నాం. అలాంటి సందర్భంలో ప్రొఫెసర్స్ రూలు ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదు. మంత్రిగారు నోట్‌లో వర్తించదని చెప్పడం జరిగింది.
12.50 1992 కన్నా ముందు వున్న విధానం ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు అమలు పరచేటప్పుడు
మ ఏమి చేశారంటే, స్టేట్ గవర్నమెంట్ ఒక విధానాన్ని అమలుపరచింది. నేడు 'నెట్' అనగా నేషనల్ ఎడ్యుకేషన్ టెస్టు పెట్టడం, జూనియర్ రీసెర్చి ఫెలో వుండాలని, 55 పర్సెంటు మార్కులు వుండాలని, 5 సంవత్సరాలు సీనియారిటీ వుండాలని, మాస్టర్స్ డిగ్రీ క్వాలిఫికేషన్ ఉండాలని పెట్టారు. ఇదివరలో ఎలాంటి షరతులు లేకుండా తీసుకునే విధానం ఉండేది. మధ్యకాలంలో 1992లో రాష్ట్రప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ఆదేశాలు యిచ్చింది. వెనుకబడిన కులాల నియామకాల్లో రిజర్వేషన్ అమలులో జె.ఆర్.ఎఫ్. అనే ఒక విధానాన్ని పెట్టడం జరిగింది. ఇది మంచిది కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ టెస్టు లేకుండా జూనియర్ రీసెర్చి ఫెలోషిప్ లేకుండా, 5 సంవత్సరాలు సీనియారిటీ లేకుండా టాకువార్డు క్లాసు పోస్టులను ఫిలప్‌చేయాలని మనవిచేస్తున్నాను. యీరోజు వున్న పరిస్థితి ఏమిటంటే, విశ్వ విద్యాలయాల గురించి అనేక విషయాలు శ్రీ సీతారాంగారు తెలియచేయడం జరిగింది. విశ్వవిద్యాలయాల నియమాలకు సంబంధించిన విధానంలో యు.జి.సి. వారి గైడ్‌లైన్స్ ప్రకారంగా ప్రభుత్వం తక్షణమే ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు అమలుపరచాలని కోరుతున్నాను. ఖాళీపోస్టులను, తరువాత బాక్‌లాగ్ పోస్టుల గురించి ప్రభుత్వం ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించాలని కోరుతున్నాను. పేద, బడుగు వర్గాలకు సామాజిక న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం):- ఇది చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు. ఎస్.సి., బి.సి., ఎస్.టి.లకు తరతరాలుగా అన్యాయం జరుగుతూ ఉంది. అదేవిధంగా ఇక్కడున్న యూనివర్శిటీలలో మనం చూస్తే వెంకటేశ్వరగాని, ఆంధ్రగాని, ఉస్మానియాగాని, తెలుగు యూనివర్సిటీగాని, మిగిలిన యూనివర్సిటీలలో చాలావరకు బాక్‌లాగ్ ఫిలప్ చేయకుండా, క్వాలిఫైడ్ పర్సన్స్ వున్నా కూడా ఉద్యోగాలు యివ్వకుండా ఓ.సి.లకు యివ్వడం జరుగుతోంది. దీన్ని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకోవలసినదిగా కోరుతున్నాను. యీరోజు మీరు ఏ పేపరు చూసినా-ఆంధ్రలో ఏజిటేషన్, ఉస్మానియాలో ఏజిటేషన్,

వెంకటేశ్వరలో ఏజిటేషన్, యీ విధంగా ఎవరు అయితే టీచింగు చేయాలో వారూ, విద్యార్థులు రోడ్డుమీద పడే పరిస్థితి వచ్చింది. కోర్టులలో తిరుగుతున్నారు. ప్రభుత్వానికి మాత్రం ఏమీ పట్టడంలేదని తెలియచేస్తున్నాను. యీ రోజు మంత్రిగారు యిచ్చిన సమాధానం చూస్తే క్లియర్‌గా యీ మంత్రిగారు ప్రభుత్వాన్ని షీల్డు చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. వైస్-ఛాన్సలర్ ఎవరు అయితే వున్నారో, వారు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారు. 50 వేలు, 70 వేలు ఒక లక్షకు లెక్చరర్ పోస్టులు ఓ.సి.లకు అమ్ముకున్నారు. బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు యివ్వకుండా ఇంకా షీల్డు చేయబోతున్నారు. అంటే ఇంతకంటే సిగ్గులేదు. సిగ్గుతో మనమందరం తలవంచుకోవాలని తెలియచేస్తున్నాను. వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎప్పాయింటు చేస్తే 17 బి.సి.లు, 11 ఎస్.సి.లకు యిచ్చి 10 ఎస్.టి.లకు యిచ్చి 77 పోస్టులను ఓ.సి.లకు యివ్వడం జరిగింది. దీనికి సమాధానం చెప్పాలని అడుగుతున్నాను. మొత్తం చూస్తే దాని ప్రకారం 105 పోస్టులు ఎలాట్ చేసి యింకా 70 పోస్టులు ఎడిషనల్‌గా ఒకే కులం వారికి యివ్వడం జరిగింది. మీ దగ్గర అంతా ఇన్‌ఫర్‌మేషన్ వున్నది. అదేమాదిరిగా కాన్‌సిక్వెన్షియల్ వెకెన్సీస్ 37 ఎనౌన్సు చేసి 9 బి.సి.లకు ఎలాట్ చేసి, ఎస్.టి. ఎస్.సి.లకు 8 యివ్వడం జరిగింది. మిగిలిన 21 మందికి ఓ.సి. పోస్టులు యిచ్చారు. ఇంతేకాకుండా, ఉస్మానియాలో అందరూ చెప్పుతున్నారు. 161 లెక్చరరు పోస్టులు, 281 నాన్‌టీచింగు స్టాఫ్ యివన్నీ కూడా బాక్‌లాగ్ వుంటే, ఎవరూ ఫిలప్‌చేయడం లేదు. యీరోజు అడ్మినిస్ట్రేటివ్ పోస్టులు ఉస్మానియాలో చూస్తేమాత్రం 73 వున్నాయి. వాటిలో 66 మంది ఓ.సి.లు ఉన్నారు. బి.సి.లు 5 మంది; ఎస్.సి.లు 2; ఎస్.టి. సున్నా - యిది వాస్తవం కాదాయని అడుగుతున్నాను. 60 మంది ఓ.సి.లను పెట్టుకుంటే, మొత్తం ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు 7 పోస్టులు యిస్తే వారిలో రియాక్షన్ ఎట్లా వుంటుంది? ఎందుకు ఫిలప్‌చేయలేదు. ఒక్క ఓ.సి.లే సమర్థులా? బి.సి., ఎస్.సి., ఎస్.టి.లు సమర్థులు కారాయని అడుగుతున్నాను. యీరోజు రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తంలో ఆందోళన జరుగుతోంది. అది కూడా గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. ఆంధ్రాయూనివర్శిటీలో మొత్తం పోస్టులు చూస్తే 181 రీడర్స్ ఫిలప్‌చేయడంలో అక్కడ కూడా అన్యాయం జరిగింది. బాక్‌లాగ్ 109 వుంటే అడ్వర్టయిజ్‌మెంటు యివ్వకుండా అన్నీ పెండింగులో పెట్టారు. మీ గవర్నమెంట్ యిటీవల ఒక జీవో యిష్యూ చేసింది. ది.22.2.92లో మంత్రిగారి దగ్గర వుందో లేదో తెలియదు గాని, జీవో యిష్యూ చేశారు. ఆ జి.వో.లో బాక్‌లాగ్ పోస్టులు వున్నాయో రూలు ఆఫ్ రిజర్వేషన్ పోస్టులు ఉన్నాయో, వాటిని టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌ద్వారా ఫిలప్ చేయాల్సి ఉంది. అయితే, ఏవి అయితే క్వాలిఫికేషన్ ఉన్నాయో వాటిని ఎగ్జంప్టు చేసి, అవసరం అయితే - ఉద్యోగాలు యివ్వాలని డెసిషన్ తీసుకున్నారు. ఎక్కడ ఇంప్లిమెంటు చేశారని అడుగుతున్నాను. అదేకాదు. యీరోజు రాష్ట్రంలో చూస్తే లోకాయుక్తలో కంప్లయింటు వచ్చింది. సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ వేశారు. ఐ.ఎ.ఎస్. ఆఫీసరును వెంకటేశ్వర యూనివర్సిటీలో పంపగా తెలిసింది. ఆయనపై దౌర్జన్యం చేశారు. రాంగ్ ఇన్‌ఫర్‌మేషన్ యిచ్చారు. యీ ప్రభుత్వం ఏమి ఏక్షన్ తీసుకోలేదు. యిది వాస్తవం కాదా

అని అడుగుతున్నారు. యిదే అసెంబ్లీలో వి.రాజం, మంత్రిగారు ఉన్నప్పుడు క్లియర్‌గా చెప్పారు. వైస్-ఛాన్సలర్ రూలు ఆఫ్ రిజర్వేషన్స్ పాటించడం లేదు. ఏక్షన్ తీసుకోవాలని అన్నారు. ఏమి యాక్షన్ తీసుకున్నారు? వైస్-ఛాన్సలర్‌మీద సమ్మయ్యగారున్నారు. యూనివర్సిటీలో యింప్లిమెంటు కాలేదని అన్నారు. ఏమి ఏక్షన్ తీసుకున్నారు? ఎస్.టి. కమిటీ ఛైర్మన్ శ్రీ రెడ్యానాయక్ కూడా చెప్పడం జరిగింది. దానిపై ఏక్షన్ లేదు. ఆంధ్రా యూనివర్సిటీలో బి.సి. బాక్‌లాగ్ గురించి స్టేట్‌మెంట్ యిచ్చారు. మీ గణపతిరావుగారు ఆయనను విమర్శించారు. మొత్తం ఎస్.సి.లకు యివ్వలేదు. దానికి ఏమి చేశారు? మేము గవర్నరుగారికి మూడుసార్లు మెమోరాండాలను యిచ్చాము. ఆ కాపీలు మీకు వచ్చాయో లేదో తెలియదు. వాటిమీద ఏమి ఏక్షన్ తీసుకోలేదు. మీరు తీసుకునే పరిస్థితి లేదని తెలియచేస్తున్నాను. స్వామికమిటీని 1989లో వేశారు. బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు ఏవి అయితే ఉన్నాయో, వాటిని ఐడెంటిఫై చేశారా? ఎందుకు ఓ.సి.లకు యిచ్చారని అడుగుతున్నాను. యీరోజు మంత్రిగారి పరిస్థితి చూస్తే వాస్తవాలు చెప్పలేని పరిస్థితులలో ఉన్నారు. యిదే అసెంబ్లీలో మనం డిస్కషన్ చేశాము. గవర్నమెంటు ప్లీడర్స్ ఎస్.సి., ఎస్.టి.లకు ఎంతమందికి యిచ్చారో చెప్పమని అడిగాము. వారి లిస్టు పెట్టాలని అడిగితే పెట్టలేదు. మీకు ఆ ధైర్యము లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:– లిస్టు అక్కర లేదని వాకౌట్ చేశారు అప్పుడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు పెట్టలేదు. మీ గవర్నమెంటు ఎస్.సి., ఎస్.టి.లను అణగద్రొక్కారు. ఇంకా వారిని అణగద్రొక్కడానికి కంకణం కట్టుకుని పని చేస్తున్నారు. మేము లేకపోతే పెట్టకూడదా? పెట్టివుంటే చూసుకోలేమా? ఎందుకు పెట్టలేదు ఆ లిస్టు? పెడితే మీ బండారం బయటపడుతుంది కాబట్టి మీరు పెట్టలేదు. అది గుర్తు పెట్టుకోండి. అదేవిధంగా, కాకతీయ యూనివర్సిటీలో కూడా వున్నది. అయ్యా, మంత్రిగారు మీరు వెంకటేశ్వర యూనివర్సిటీలో చూస్తే భాస్కరరెడ్డికి లెక్చరరు పోస్టు ఇంజనీరింగు కాలేజీలో యిచ్చారు. ఆయనపై ఆరు కేసులు పెండింగులో వున్నాయి. వైస్-ఛాన్సలర్‌ను కొట్టాడు. ప్రొఫెసర్‌ను కొట్టాడు; లెక్చరర్‌ను కొట్టాడు. ఆరు క్రిమినల్ కేసులు పెండింగులోవుంటే, అతనికి ఉద్యోగం యిచ్చారు. మీకు తెలియదా అని అడుగుతున్నాను. అతనిపై ఏక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా, యీరోజు అన్ని యూనివర్సిటీలలో అన్యాయం జరిగింది. ఈ అన్యాయాన్ని ఆపుదల చేయాలి. అందుకు మిమ్మల్ని కోరుతున్నాను. తక్షణమే రిక్రూట్‌మెంట్ ఆపుచేయండి. ఇంకా కూడా ఉద్యోగాలు అమ్ముకుంటున్నారు. యీ ఉద్యోగాలు అమ్మకాన్ని ఆపకపోతే మీకు కూడా భాగం వుందని చెప్పి నమ్మాల్సి వస్తుంది. అందరూ కూడా క్లియర్‌గా చెప్పుకున్నారు. డబ్బులు యివ్వాలి కాబట్టి పోస్టు ఎలాట్‌మెంట్‌కు రూపాయలు వసూలు చేస్తున్నాము అని ఓపెన్‌గా చెప్పారు. అందుకని మీకు ధైర్యం వుంటే జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి?. మీకు మొత్తం వాస్తవాలు వస్తాయి. వారు డబ్బులు తీసుకుని ఎస్.సి., ఎస్.టి. బి.సి.లకు

యివ్వలేదు; రిజర్వేషన్‌ను వయొలేట్ చేశారు. వారిపై ఏక్షన్ తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. అదేమాదిరిగా స్వామికమిషన్ రిపోర్టును యిమీడియేట్‌గా హౌస్‌లో పెట్ట 1-00 మనండి. రిపోర్టును హౌస్‌లో పెట్టి వారు ఎంత సిన్సియర్‌గా వున్నారో నిరూపించుకోమ. మనండి. రేపు హౌస్‌లో పెట్టండి. మేము ఒప్పుకుంటాము. రేపు హౌస్‌లో స్వామికమీషన్ రిపోర్టు పెట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. యస్.సి., యస్.టి./బి.సి.లకు అన్ని యూనివర్సిటీస్‌లో అన్ని అడ్మినిస్ట్రేటివ్ పోస్టులకు దామాషాప్రకారం, రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను.

(బెల్)

నేను నాలుగే డిమాండ్స్ కోరుతున్నాను. 1. రిక్రూట్‌మెంట్‌ను ఆపు చేయాలి. 2. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి అన్యాయాలు, అవకతవకలు బయట పెట్టించాలి. 3. స్వామి కమిషన్ రిపోర్టు రేపు అసెంబ్లీలో, ప్లేస్ చేయాలి. 4. నేషనల్ ఎడ్యుకేషన్ టెస్టు. (యన్.ఇ.టి.) ఎగ్జామ్స్ చేస్తూ, బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయాలి. అవసరం అవుతే బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయడం కోసం రిపీటెడ్‌గా ఎడ్వర్టయిజ్‌మెంట్స్ యివ్వడమే కాకుండా, ఆ పోస్టులు ఫిలప్ అయ్యేవరకు, ఓ.సి.లకు ఉద్యోగాలు యివ్వకుండా బ్యాన్ చేయాలి. ఉస్మానియా యూనివర్సిటీలో 18వ తేదీన రిక్రూట్‌మెంట్ వుంది. వారిని వొదిలి పెడితే మరలా డబ్బు తీసుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తారు. దాన్ని ఆపవలసిందిగా కోరుతున్నాను.

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):- అధ్యక్షా, 304 మీద 13 మంది సభ్యులు మాట్లాడారు. నర్సింహులుగారు, చినమల్లయ్యగారు, టి. వెంకటేశ్వర రావుగారు, ఎర్రన్నాయుడుగారు, రసూల్‌ఖాన్‌గారు, మహమ్మద్ జానీగారు, ఓంకార్‌గారు, విద్యాధరరావుగారు, సీతారాంగారు, పి. నాగేశ్వరరావుగారు, నరసింహారెడ్డిగారు, ఇంద్రారెడ్డిగారు, చంద్రబాబునాయుడుగారు, మొత్తం 13 మంది మాట్లాడారు. ఇంకా యిన్‌ఫార్మల్‌గా మధ్య మధ్యలో కొంతమంది మాట్లాడారు. మొత్తంమీద చాలా వివరాలు వారికి తెలిసినవి, నమ్మినవి చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నమ్మినవి అనడానికి డిఫర్ అవుతున్నాము. తెలిసినవి అంటే బాగుంటుంది.

శ్రీ ఎ. ధర్మారావు:- వారు మాట్లాడిన స్పీచెస్ అన్నింటికి జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నాను. అంతకుముందు, ప్రభుత్వం యిచ్చిన స్టేట్‌మెంట్ చదువుతాను.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే రిజర్వేషను నియమాన్ని, విద్యాశాఖ యొక్క పరిపాలక నియంత్రణ క్రిందవున్న అన్ని విశ్వవిద్యాలయాలలోని బోధనా సిబ్బంది పదవులకు కూడా వర్తింపచేస్తూ,ప్రభుత్వం 20.11.1982 తేదీగల విద్యాశాఖ ఎం.ఎస్.నెం. 927 జి.ఓ.లో ఉత్తరువులు జారీచేసింది. ఈ జి.ఓ.ను జారీచేయడానికి పూర్వం, భర్తీకాకుండా

వున్న ఖాళీలకు సంబంధించి రోస్టరు విధానాన్ని నిర్వహించకుండాను, క్యాటగిరీ వారీ నియమాన్ని పాటించకుండాను లెక్చరర్ల పదవుల విషయంలో రిజర్వేషను నియమాన్ని అనుసరించడం జరుగుతున్నది.

ప్రొఫెసర్ల పదవులకు రిజర్వేషను నియమం వర్తించదు. వేరు నియామకం వర్తించే అన్ని ఇతర బోధనేతర సిబ్బంది పదవులను రిజర్వేషను నియమనిబంధనల క్రిందకు తేసుకు రావడమయింది. ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయాలతో సహా, అన్ని విశ్వ విద్యాలయాలు డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం రిజర్వేషను నియమాన్ని అమలు పరుస్తున్నాయి. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు సంబంధించి ఎక్కువగా బోధనా సిబ్బంది విషయంలో రిజర్వు చేసిన పదవులు భర్తీకాకుండా ఉన్నాయి. కొన్ని సబ్జెక్టులలో షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులు లభ్యంకానందున, ఫాకల్టీలను మూడు గ్రూపులుగా వర్గీకరించడం ద్వారా బోధనా సిబ్బంది పదవులలో రిజర్వేషను చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగా గ్రూపులుగా వర్గీకరించినప్పటికీ, దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలలోను షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు రిజర్వుచేసిన కొన్ని ఖాళీలు భర్తీకాకుండా ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం పరిస్థితిని సమీక్షిస్తూ రెగ్యులర్/స్పెషల్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీకాకుండా వున్న ఖాళీలను భర్తీచేయవలసిందిగా విశ్వవిద్యాలయాలను కోరుతున్నది. వివిధ విశ్వవిద్యాలయాల మేనేజిమెంటు బోర్డులలో వున్న ప్రభుత్వ నామినీలు ఈ పరిస్థితిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నారు. భర్తీకాకుండా వున్న ఈ ఖాళీలను భర్తీచేయడానికి అన్ని ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. అధ్యక్షా, ఫిగర్స్ అడిగారు. ముఖ్యంగా తెలుగు విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, వీటికి సంబంధించి అడిగారు. అధ్యక్షా, వివరాలు యిస్తాను. 1992 నుండి వివరాలు కావాలని ప్రత్యేకంగా అడిగారు.

**శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం:**

1992 నాటికి ఈ విశ్వవిద్యాలయంలో రీడర్స్‌పోస్టులు 173 వుండగా, అందులో యస్.సి. ఖాళీలు, 6, యస్.టి. ఖాళీలు 9, మొత్తం 15 ఖాళీలు ఉన్నాయి. దరిమిలా పూర్తిచేయగా ఈనాటికి యస్.సి. ఖాళీలు 6, యస్.టి. ఖాళీలు 8, మొత్తం 14 ఖాళీలు వున్నాయి. బ్యాక్‌లాగ్

లెక్చరర్స్ పోస్టులు 1992 నాటికి యస్.సి. పోస్టులు 5, యస్.టి. పోస్టులు 13, మొత్తం 18 ఖాళీలు వున్నాయి. ఈనాటికీ ఆ 18 పోస్టులు ఖాళీగానే వున్నాయి.

నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి ఒకే ఒక యస్.టి. పోస్టు ఖాళీగా ఉన్నది.

**తెలుగు యూనివర్సిటీ:**

ఈ యూనివర్సిటీకి సంబంధించి 1992 నాటికి రీడర్స్ పోస్ట్సు యస్.టి.లకు సంబంధించి ఒకటి ఖాళీగా ఉన్నది. ఇప్పటికీ ఒకే పోస్టు ఖాళీగా ఉన్నది.

లెక్చరర్స్ పోస్టులకు సంబంధించి 1992 నాటికి యస్.సి. 2 పోస్టులు, యస్.టి. 1 పోస్టు, మొత్తం 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికి 3 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.

నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి యస్.సి. పోస్టులు 3, యస్.టి. పోస్టు 1. మొత్తం 4 పోస్టులు 1992 నాటికి ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికీ ఆ 4 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

**ఆంధ్రా యూనివర్సిటీ:**

రీడర్స్ పోస్టులు యస్.సి. 10, యస్.టి. 10 మొత్తం 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

లెక్చరర్స్ విషయంలో యస్.సి. 4, యస్.టి. 10, మొత్తం 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

నాన్ టీచింగ్ స్టాఫ్ విషయంలో 1994 నాటికి 8 యస్‌టి. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యస్.సి. పోస్టులు లేవు.

**ఉస్మానియా యూనివర్సిటీ:**

రీడర్స్ పోస్ట్సు శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 439. యస్.సి. పోస్టులు 31, యస్.టి. పోస్టులు 26, మొత్తం 57 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి 1992 ఫిగర్స్. ఇప్పటికి యస్.సి. 37, యస్‌టి. 28, మొత్తం 65 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

లెక్చరర్స్ పోస్టులకు సంబంధించి శాంక్షన్ స్ట్రెంగ్త్ 458 పోస్టులు. 1992 నాటికి యస్.సి. పోస్టులు 18, యస్.టి. పోస్టులు 33, మొత్తం 51 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈనాటికి యస్.సి. పోస్టులు 28, యస్.టి. పోస్టులు 38, మొత్తం 66 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఫిజికల్ డైరెక్టర్స్ పోస్టులు యస్.సి. పోస్టు 1, యస్.టి. పోస్టు 1, మొత్తం రెండు పోస్టులు అప్పుడూ యిప్పుడూ ఖాళీగా వున్నాయి.

నాన్‌టీచింగ్ స్టాఫ్ 1992 నాటికి యస్.సి. పోస్టులు 96, యస్.టి. పోస్టులు 82. మొత్తం 178 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు యస్.సి. 95. యస్.టి. 82 మొత్తం 177 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రధానంగా వారు అడిగిన నాలుగు యూనివర్సిటీల ఫిగర్స్ తెప్పించాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– బి.సి.ల సమాచారం వుందా?

శ్రీ ఎ. ధర్మారావు:– మీరు అడగలేదు. మేము తెప్పించలేదు. రిజర్వేషన్ అనేది కానిస్టిట్యూషన్‌లో ప్రొవైడ్ చేసినటువంటి హక్కు. దాన్ని ఆయా సంస్థలకు వర్తింప చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. వాటిని ప్రభుత్వాలు అప్లయ్ చేసుకుంటూ వస్తున్నాయి. 1982కు పూర్వం, స్టేట్‌మెంట్‌లో చెప్పినట్లుగా దాన్ని స్ట్రిక్టుగా అమలు చేయాలని నిర్ణయిస్తూ ఎటువంటి జి.వో.లు రాలేదు. గవర్నమెంట్ డిపార్టుమెంట్స్‌లో అమలు చేయకపోతే గవర్నమెంట్ చర్య తీసుకుంటోంది. అధ్యక్షా, తమరు ఫాలో కావాలి. రిజర్వేషన్ పోస్టులను క్యారీఫర్వార్డ్ చేయడం, బ్యాక్‌లాగ్ వేకెన్సీలను అట్టిపెట్టడం అనేది 1982కి ముందు లేదు. అందువల్ల పోస్టు ఫిలప్ కావలసిన సమయంలో ఫిలప్ కాకపోతే, అంతటితో వదలకుండా, క్యారీ ఫర్వార్డ్ చేసి, ఆ వేకెన్సీలను బ్యాక్‌లాగ్ క్రింద పెట్టి దరిమిలా తప్పనిసరిగా పూర్తిచేయాలనే జీ.వో. 20.11.82న విజయభాస్కరరెడ్డిగారి
1.10 హయాంలోనే యిచ్చారు. స్ట్రిక్టుగా ఈ జి.వో. అమలు చెయ్యాలని ఎస్.సి, ఎస్.టి.లకు
మ. న్యాయం చెయ్యాలనే ఉద్దేశంతోనే ఆ జి.వో. ఇచ్చాము. అంతకుముందు లేనటువంటి జి.వో.ను ఇవ్వడం జరిగింది. జి.వో ఉన్నప్పటికీ కూడా యూనివర్సిటీకి సంబంధించినంతవరకు అటానమస్ బాడీ కనుక ఏవో కొన్ని ప్రత్యేకమైన అధికారాలు వారికి ఉన్నాయి. కనుక దీనిమీద జి.వో. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌గా ఉంది. దీనిని అమలు చెయ్యకపోతే ఏమిటన్నది ఒకటుంది. అయినంత మాత్రాన వదలిపెట్టే స్థితిలో లేదు. స్ట్రిక్టుగా అమలు చెయ్యాలనే ఆలోచన ఉంది. యూనివర్సిటీల అటానమస్ స్టాటస్‌ను చిన్నబుచ్చినా, తగ్గించినా కొన్ని ఇబ్బందులున్నాయి. అయితే మన పర్పస్ మనం సాధించుకోవాలి. ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్స్ అమలుజరపాలి అన్నదే ప్రభుత్వ ధృడసంకల్పం. కానీ యూనివర్సిటీల వ్యవహారాలలో ఇంటర్‌ఫియర్ కావడం మంచిది కాదు. అంతేకాక వాటికి అటానమస్ అథారిటీ ఉండాలని ఆల్ ఇండియా స్టాండర్డ్ ప్రకారమే కాదు వరల్డ్ స్టాండర్డ్ ప్రకారంగా కూడా ఉంది కనుక అంత తేలికగా వాటి స్టేటస్‌ను తగ్గించలేము కానీ మన పర్పస్ నెరవేరాలి. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ అమలు చెయ్యకపోతే, శాసనసభ ఎస్.సి, ఎస్.టి. కమిటీలు ఉన్నాయి. అవి డైరెక్షన్స్ ఇస్తున్నాయి. స్ట్రిక్చర్స్ పాస్ చేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, మళ్లీ మళ్లీ ఇనస్ట్రక్షన్స్ చేస్తోంది. అయినప్పటికీ బ్యాక్‌లాగ్ ఉంటోంది. 12 సంవత్సరాల నుంచీ పేరుకోగాని, బ్యాక్‌లాగ్ ఉంటోంది. దీనికి ఇటీవల ఒక ఆలోచన చెయ్యడం జరిగింది. ఇంతవరకూ కార్యరూపంలోకి రాలేదు. యాక్టు చెయ్యాలి. యూనివర్సిటీ యాక్టులో ఈ రిజర్వేషన్స్‌కు ప్రొవిజన్ ఎక్కడా లేదు. లేనప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ స్ట్రిక్టుగా అమలు చెయ్యడానికి, కోర్టుకు పెడితే ఇబ్బందులు వస్తాయి. కనుక ఎస్.సి., ఎస్.టి., రిజర్వేషన్స్ అమలుకు స్టాట్యూటరీ ఎన్‌యాక్టుమెంట్ పెట్టాలని, యూనివర్సిటీలలో అమలుచెయ్యడానికి ఒక మెషినరీని ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సెషన్‌లోనే తేవాలని అనుకున్నాము. కానీ సాధ్యం కాలేదు. అవసరమైతే ఆర్డినెన్స్ ద్వారా అయినా రిజర్వేషన్స్ విధిగా అమలుజరిగేట్లు చట్టం తెచ్చే ప్రయత్నం చేస్తాము. ఎఫెక్టివ్‌గా జరపాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎప్పుడు తెస్తారు?

శ్రీ ఎ. ధర్మారావు:- విజయభాస్కరరెడ్డిగారి టైంలో బ్యాక్‌లాగ్ సిస్టమ్‌పెట్టాలని జి.ఓ. తేవడం జరిగింది. మళ్లీ ఈ ముఖ్యమంత్రిగారి టైంలోనే ఎఫెక్టివ్‌గా రిజర్వేషన్స్ అమలు చెయ్యడానికి మెకానిజం పెడతామని మనవిచేస్తున్నాను. బ్యాక్‌లాగ్ నెంబర్ చూస్తే అన్ని విశ్వవిద్యాలయాలకు సంబంధించి చాలా ఎక్కువగా ఉంది. ఇది ఏ 1992 నుంచో, 93 నుంచో వచ్చింది కాదు. 1982వ సంవత్సరం నుంచీ కూడా బ్యాక్‌లాగ్ వస్తూనే ఉంది. గతంలో గల ప్రభుత్వం సెల్ఫిష్ అని నేను అనడం లేదు. ఆ ప్రభుత్వం కూడా ఇండివిడ్యువల్ డిపార్ట్‌మెంట్స్‌తో రిజర్వేషన్స్ చూడాలంటే కావడం లేదు కనుక గ్రూప్స్ చేస్తే బాగుంటుందని డిపార్ట్‌మెంట్స్ కలిపి గ్రూప్ చేసి ప్రయత్నం చేశారు. దానిని అమలు చెయ్యడానికి మేము కూడా కృషి చేస్తున్నాము. ఎన్నివిధాల చూసినా బ్యాక్‌లాగ్ క్రమంగా పెరుగుతోందే కానీ తగ్గడం లేదు. కనుక సీరియస్‌గా ఆలోచిస్తున్నాము. బ్యాక్‌లాగ్ క్లియర్ చెయ్యడానికి, వీకర్ సెక్షన్స్‌కు అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం దీక్షతో ఉంది. చంద్రబాబు నాయుడుగారు మిగతా సభ్యులు అడిగారు. క్వాలిఫికేషన్ రిలాక్స్ చెయ్యవచ్చు కదా తగిన క్యాండిడేట్స్ దొరకకపోతే అన్నారు. సర్వీస్ సీనియారిటీ రిలాక్స్ చెయ్యవచ్చు కదా అన్నారు. యూనివర్సిటీలన్నీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ క్రింద ఉంటాయి. వాటికి యు.జి.సి. నిబంధనలున్నాయి. యు.జి.సి. ఫండ్స్ వస్తాయి. టీచింగ్ స్టాఫ్‌కి సంబంధించి అప్‌గ్రేడేషన్ ఆఫ్ స్టాండర్డ్స్ కోసం నిబంధనలు పెట్టారు. వాటిని అమలుచేసే చర్యలు తీసుకుంటున్నారు. స్టాండర్డ్స్ రిలాక్సేషన్‌కు వారు ఒప్పుకోవడం లేదు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ రిలాక్స్ చెయ్యడం జరగదని అన్నారు. 1992లో జి.వో. ఇచ్చారు కదా. అవసరమయితే రిలాక్స్ చెయ్యాలని అన్నారు కదా అంటున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆ జి.వో ఇచ్చింది. కానీ యు.జి.సి. ఒప్పుకోలేదు. స్టాండర్డ్స్ పడిపోతాయన్నారు. కోర్టు నుంచి రిలాక్సేషన్ చెయ్యరాదని స్టే తెచ్చారు. ఆ పరిస్థితులలో ఆగిపోయింది. మరొకటి ఉంది. ఆంధ్రప్రదేశ్‌ను యూనిట్‌గా చేస్తే రిక్రూట్‌మెంట్ స్టాండర్డ్స్‌లో, ఎస్.సి., ఎస్.టి. క్యాండిడేట్స్ లభించే అవకాశముంటుంది. అయితే ఒక కన్వెన్షన్‌గా యూనివర్సిటీలు ఫాలో అవుతున్నాయి. విశ్వవిద్యాలయ టెరిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్ వరకు ప్రిఫరెన్స్ ఇవ్వ వచ్చని భావించడం జరిగింది. ఆయా విశ్వవిద్యాలయ టెరిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్‌లో రెసిడెన్స్ గల క్యాండిడేట్స్‌కు ప్రిఫరెన్స్ ఇవ్వాలని పద్ధతి ఒకటి పెట్టారు. స్టేట్‌వైడ్ యూనిట్ కాకపోవడం వల్ల ఈ బ్యాక్‌లాగ్ పెచ్చుగ వచ్చింది. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది. స్టేట్ మొత్తం ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి ఒకే యూనిట్ చేస్తే తద్వారా బ్యాక్‌లాగ్ తగ్గించే అవకాశం ఉంది. దానిని పరిశీలిస్తాము. రీడర్స్, లెక్చరర్స్‌కు సంబంధించి అన్ని యూనివర్సిటీలలోను క్యాండిడేట్స్‌కు ఇబ్బంది లేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ఒక సమస్య ఉంది. పూర్వంనుంచీ ఎన్.ఎం.ఆర్.లను రిక్రూట్ చెయ్యడం, రోస్టర్ సిస్టం ఫాలో కాకపోవడం జరిగింది. దాంతో ఉస్మానియా యూనివర్సిటీలో నాన్‌టీచింగ్‌లో యస్.సి. యస్.టి. పోస్టులు ఒ.సి.లకు

ఇచ్చారు. ఇప్పుడు సమస్య అయింది. వారికి జరిగిన అన్యాయం తప్పకుండా రెక్టిఫై చేస్తాము అవసరమయితే అక్కడ రిక్రూట్‌చేసిన వారికి ప్రభుత్వంలో అవకాశం ఇచ్చి, ఆ పోస్టులలో ఎస్.సి., ఎస్.టి.లను వేసుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. 18వ తేదీన రిక్రూట్‌మెంట్స్ ఉన్నాయి. వాటిని ఆపమని అంటున్నారు. అవి ఎస్.టి. ఎస్.సి.లకు ఎఫెక్ట్ అయ్యేట్లు ఉంటే ఈ లోగా స్క్రుటినైజ్ చేసి, ఎఫెక్ట్ అయితే ఆపుతాము. ఎఫెక్ట్ కాని పోస్టులను ఆపడం వల్ల ఇబ్బంది అవుతుంది. మొన్ననే కాలేజెస్ రీఓపెన్ అయినాయి. కనుక ప్రొసీడ్ అవుతాయి. ఎఫెక్ట్ అయ్యేటట్లయితే మేము తప్పకుండా ఆపుతాము.

శ్రీ ఎం. నర్సింహులు.- బ్యాక్‌లాగ్ పూర్తి చేసేవరకూ ఆపండి.

శ్రీ ఎ. ధర్మారావు:- అట్లా చేస్తే యూనివర్సిటీ నడవదు. ఓ.సి. పోస్టులకు సంబంధించి ఆపితే, యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ దెబ్బతింటుంది. ప్రొఫెసర్స్‌కు రిజర్వేషన్ అప్లయ్ కాలేదని అన్నారు. ఇండియాలో ఎక్కడా లేదు. మెరిట్ ప్రాతిపదిక మీద ఉంటుంది

1.20 మ. కన్సిడర్ చేస్తామని చెబుతాను కానీ ఎస్యూరెన్స్ ఇవ్వలేము. సభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. Sir, if there is anything that will affect the rights of recruitment or claims of S.Cs and S.Ts in any University, the Government will certainly stop them, to that extent. Regarding the backlog, the Government will take vigourous steps. We will pursue with the Universities. This Govrnment is very much interested in safeguarding the interests of SCs, STs and BCs. Their recruitment will be safeguarded, they will certainly be provided with jobs. We won't tolerate OCs to encroach upon the jobs reserved for SCs and STs. For that we will take all necessary steps.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా,

శ్రీ విరాసత్ రసూల్ ఖాన్:- సర్.

మిస్టర్ స్పీకర్:- వుయ్ కాన్ కండక్ట్ లైక్ దిస్. మీ ఇష్టం వచ్చినట్లు మీరు లేచి మాట్లాడే పవర్ ఉంటే సభ ఎందుకు? స్పీకర్ ఎందుకు? మంత్రులు ఎందుకు? సభ్యులు ఎందుకు? మీరు కొద్దిగా కూర్చోండి. వారిని కూడా మాట్లాడనివ్వండి. సర్, సర్ అని నలుగురు లేచి మాట్లాడితే ఎలా? ఎవరు ఏమి చేస్తారు? Somebody should come and take all these things. ఇది కొశ్చెన్లు గడిచినా బిజినెస్ కాదు. మంత్రిగారు చెప్పేది పూర్తి కానివ్వండి. మంత్రిగారు మీది అయిపోయిందా?

శ్రీ ఎ. ధర్మారావు:- అయిపోయింది.

మిస్టర్ స్పీకర్:- మిస్టర్ నర్సింహులు. ఒక్కటే సెకండ్ ఇస్తున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు:– ఇప్పుడు డిస్కషన్ అంతా కూడా బ్యాక్‌లాగ్ పూర్తి చేయాలన్నది. అలాగే ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు కనుక ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నప్పుడు ఇన్ని రోజులలో చేస్తామని అది పూర్తి అయ్యేవరకు రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ ఆపాలని సభ్యులు అందరూ చెప్పారు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ దానిని రిలాక్సేషన్ వేరే యూనివర్సిటీస్ చేసి ఉన్నాయి. పోగా మన యూనివర్సిటీలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎస్.టి.లకు సంబంధించిన క్యాండిడేట్స్ తక్కువ ఉన్నారు. ఇవ్వాళ అన్ని పోస్టులకు కూడా ఎస్.సి.లు ఎలిజిబిలిటీ ఉన్నారు. అయితే రిక్రూట్‌మెంట్ చేయడానికి ఇష్టంలేక కొంతమందికి జరుగుతున్నది. ఓపెన్ ఫ్యాక్ట్ ఇది. ఎస్.టి.లకు ఈ మధ్య చేసి ఉన్నారు. దయచేసి అర్థం చేసుకోవాలి. రిలాక్సేషన్ వచ్చేసింది. రిక్రూట్‌మెంట్ ఇచ్చారు. ఎస్.సి.ల విషయంలో కూడ, బి.సి.ల విషయంలో కూడ ఈనాడు కొంచెం రిలాక్సేషన్ నేస్తే అన్ని పోస్టులను ఫిలప్ చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అది వెంటనే చేయాలి. బ్యాక్‌లాగ్ పూర్తి చేసేవరకు రిక్రూట్‌మెంట్ పూర్తిగా ఆపివేయటి. స్వామి కమిటీ ఉంది రిపోర్టు ఇచ్చారు. రేపు అసెంబ్లీలో పెడితే మంచిది. పోయిన అసెంబ్లీలో పెడతామన్నారు. అది గమనించవలసిన అవసరం ఉంది. పోగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రొఫెసర్‌ను అవమానం, అభాసుపాలు చేసిన వి.సి.మీద ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు? పేదవారికి ఏమి అన్యాయం జరిగినా, వారికి ఎంత అవమానం జరిగినా ఓర్చుకోవలసిందేనా? ఇలా ఎంత కాలం జరుగుతుంది? ఎందుకు ఆ విధంగా ఆయన షోకాజ్ నోటీసు ఇష్యూ చేశారు? ఈ షోకాజ్ నోటీసు ఇష్యూ చేయడానికి ఆయనకు ధైర్యం ఎవరు ఇచ్చారు? ఎందుకు ఆ విధంగా జరిగింది?.

మిస్టర్ స్పీకర్:– మీకు ఇచ్చినందుకు ఇదే ఇబ్బంది.

శ్రీ ఎం. నర్సింహులు:– నేను ఉన్న విషయాలను చెబుతున్నాను. ఈనాడు ఉస్మానియా యూనివర్సిటీలో మొత్తం రాష్ట్రంలో రెండువేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. టీచింగ్, నాన్ టీచింగ్ ఉన్నాయి. ఆ రెండువేలు పూర్తి అయ్యేవరకు రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ జరగడానికి వీలులేదు. ఈ రిక్రూట్‌మెంట్ బోర్డులో రిజిస్ట్రార్‌గా పొలాసా అని బి.సి. అతడు ఉన్నారు. 18వ తేదీన రిక్రూట్‌మెంట్ బోర్డులో ఉంటాడని ఆయనను తీసివేశారు. రిక్రూట్‌మెంట్ బోర్డు కమిటీ నుంచి తీసివేశారు. ఆయనకు ఇంకా సర్వీసు ఉంది.

మిస్టర్ స్పీకర్:– మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం. నర్సింహులు:– దయచేసి మంత్రిగారు వెంటనే ఈ రిక్రూట్‌మెంట్ జరపడానికి వీలులేదు. రాష్ట్రవ్యాప్తంగా 2 వేల పోస్టులు భర్తీ అయ్యేవరకు రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ జరగడానికి వీలులేదు. బ్యాక్‌లాగ్ పోస్టులు మొత్తం ఫిల్ అయ్యేవరకు ఆపాలి. వి.సి.మీద యాక్షన్ తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సమయం ఇచ్చినా మీరు కూర్చోరు. ఐ కాంట్ హెల్ప్. నేను చెప్పాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నా అపీల్ ఒక్కటే. తమరు 304ని 304 క్రింద నడిపించండి. 304లో జనరల్ డిబేట్ క్రింద మూర్చి 2, 3 గంటలు అంటే ఆల్ సార్ట్స్ ఆఫ్ ఇష్యూస్ వస్తే కెన్ ఎనీ మినిస్టర్ - నిర్సింలు మినిస్టరయిన ఆయన 304కి జవాబు చెప్పేటప్పుడు ఆల్ సండ్రీస్‌కు జవాబు చెప్పగలుగుతారా? ఈజ్ దిస్ ది వే? కనుక నేను తమకు అపీల్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను అంతకు ముందే చెప్పాను. మీరు ఎక్కువ సమయం తీసుకుని అనవసరంగా మిగతా వాళ్ళకు రానివ్వడం లేదు.

శ్రీ కె. రోశయ్య:- మిగతా 304లు రావడం లేదు. ఒక్క 304కే చూడండి. ఎన్ని గంటలు అయిందో కమెన్స్ అయ్యి.

శ్రీ ఎం. నర్సింహులు:- కానివ్వండి. ఏం పోయింది?

శ్రీ కె. రోశయ్య:- కానివ్వండి మీకు ఏమీ ఫర్వాలేదు. మీకు కావలసింది కానివ్వండి. మిగతా వాళ్ళకు అక్కరలేదు.

Mr. Speaker:- I am not going to allow these things.

శ్రీ కె. రోశయ్య:- యు ఆర్ రన్నింగ్ ది హౌస్. మీకు అపీల్ చేస్తున్నాను.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- మీరు సమయం తీసుకుంటారు. సమయం ఇచ్చి లాభం ఏమిటి?

شری محمد وراثت رسول خاں :- ایک منٹ وقت دیجئے -

مسٹر اسپیکر :- آپ کے حلقہ میں کیا ہوا ------ .

(ఇంటరప్షన్స్)

آپ جو بھی پوچھے ہیں اسکا جواب دینگے -

شری محمد وراثت رسول خاں :- وہ بھول جائینگے -

مسٹر اسپیکر :- آپ پہلے بیٹھ جائیے -

(అంతరాయం)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ***

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయన ఏమి మాట్లాడుతున్నారో మీరు విన్నారా? ***

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దట్ విల్ నాట్ గో టు ది రికార్డ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు వినండి.

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, during my speech I had asked the Hon'ble Minister, for Urdu Medium Schools and Urdu language also. Sir, Jobs have been reserved for SC and ST candidates in Urdu Medium Schools. Sir, these days no S.C. and ST candidates are coming forward to take up jobs in Urdu Medium Schools. So, I request the Hon'ble Minister to atleast make an amendment in the Rule and allow the open category people to takeup these jobs. Sir, I want a clarification on this from the Minister. This is a very important. point...Sir, he has not yet given the answer.....

శ్రీ ఎం.నర్సింహులు:- సర్, సమరసింహారెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారో విన్నారా?

మిస్టర్ స్పీకర్:- آپ پہلے بیٹھ جائیے. నేను ఎవరినీ వినదలుచుకోలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయన ఏమి అన్నారంటే ***

మిస్టర్ స్పీకర్:- నథింగ్ విల్ గో టు ది రికార్డ్. ఏదీ రికార్డులలోకి రాలేదు. ఏదీ రాలేదు. నాకు కూడా వినరాలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాదండి. మిమ్ములను అన్నాడండి.

మిస్టర్ స్పీకర్:-నన్ను ఎక్కడ అంటారు? నన్ను అనేవాడు పుట్టలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- *** అనలేదని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- నన్ను అనేవాళ్ళు మీరు కాదు. వాళ్ళు కాదు. పుట్టించిన బ్రహ్మదేవుడు కూడా లేడు.

*** Expunged as ordered by the chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీ ఛైర్‌ని కించపరచే విధంగా మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:- ఛైర్‌ని కించపరిస్తే వాళ్ల విజ్ఞత ఊడిపోయినట్లే. మీకు కాని, వాళ్లకు కాని విజ్ఞత ఉన్నవాళ్లకు రెండుసార్లు చెప్పవలసిన అవసరం లేదు. ఇఫ్ ఎనీబడి సెస్ ది ఛైర్. వాళ్లకు వాళ్లను ఇన్సల్ట్ చేసుకున్నట్లు. మీది కూడా, మీకు మీరు చేసుకున్నట్లు. స్పీకర్ చెప్పింది వినకుంటే మీ కాళ్లు మీరు విరగగొట్టుకున్నట్లు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్:- ఈ సబ్జెక్టు క్లోజు చేయమని, మళ్లీ మీరు మాట్లాడితే నేను ఏమీ చేయలేను.

డా. జె. గీతారెడ్డి:- అధ్యక్షా, ...

శ్రీ కె. విద్యాధరరావు:- ఐ యామ్ నాట్ యీల్డింగ్.

మిస్టర్ స్పీకర్:- ఐ యామ్ నాట్ ఎలవింగ్. గీతారెడ్డిగారూ ఒక్క నిముషం. 304 మీరు వినండి. మీకు ఇచ్చేది ఇస్తాను. ఒక దిక్కు రూలింగు అనుకుంటూ మళ్లీ నేను మాట్లాడేందుకు ఇవ్వాలంటే నేనేమి చేయాలి? కనుక వాళ్లది ఒక సెకండ్ విని మీకు కూడా ఇస్తాను. ఐ యామ్ నాట్ బాదర్డ్ ఎబౌట్ ఇట్. అయితే మీరు ఎప్పుడో మాట్లాడవలసింది. మీకు ఇప్పుడు బుద్ధి పుట్టింది. నేను అంటే ఐ యామ్ సారీ. ఎప్పుడో సమయం తీసుకోవాలి. ఏమయినా అంటే రెడ్లకు కోపం అన్నట్లు రెడ్డి వచ్చే మొదలాడు అన్నట్లుగా చేయకండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూస్తేనే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం బ్యాక్‌లాగ్ పూర్తి చేయాలన్నది ఎంతవరకూ ఉన్నదో అర్థం అవుతుంది.

మిస్టర్ స్పీకర్:- సమయం లేదు. మీరు రెండు, మూడు గంటలు తీసుకుని దానిలో ఫైనల్ - ఒకసారయినా కానివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, ఇవ్వాళ మా నోర్లు నొక్కుతున్నారు. సమయం లేదని ఆ టైం క్లోజ్ చేయగలరు. అక్కడ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నవారిని లాఠీ ఛార్జి చేసి అరెస్టు చేసి లోపల పడేశారు. మీరు అసమర్థతతో ఎవరినో సపోర్టు చేయాలనే దురుద్దేశ్యంతో ఇతరులమీద లాఠీఛార్జి చేస్తున్నారు. దానిని మేము బలపరచాలా ఇక్కడ?

మిస్టర్ స్పీకర్:- అంత కోపం ఎవరిమీదా పనికిరాదు. మైకు మీద కూడా. కాబట్టి మెల్లగా మంచిగా చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చాలా బ్యాక్‌లాగ్ ఉందని అంగీకరించారు. 18వ తారీఖున జరిగే రిక్రూట్‌మెంట్ దయచేసి నిలుపుదల చేసి బ్యాక్‌లాగ్ పూర్తి చేయమంటే ఎస్.సి., ఎస్.టి. పోస్టులను ఎన్‌క్రోచ్‌మెంట్

కాకుండా చూస్తామన్నారు. అయ్యా బ్యాక్‌లాగ్ ఉందని అంగీకరిస్తున్నారు. బ్యాక్‌లాగ్ పిలవకుండా ఓ.సి. పోస్టులను మళ్ళీ ఎట్లా పిలిచారు? వి.సి.కి చిత్తశుద్ధి ఉంటే ఏ రకంగా పిలిచారు? దానికి సమాధానం చెప్పమనండి. 1992లో ఒక లెటరు డి. రామకృష్ణ, సెక్రటరీ టు గవర్నమెంటు, ఎడ్యుకేషన్ మీద అన్ని యూనివర్సిటీలకు మీరు సర్క్యులేట్ చేశారు. ఎక్కడయితే లెక్చరర్స్ 'నెట్' క్వాలిఫైడ్ అయినవాళ్ళు లేరో క్వాలిఫికేషన్స్ రిలాక్స్ చేయమన్నారు. ఇప్పుడు మంత్రిగారు యు.జి.సి. అడ్డం వచ్చింది అన్నారు. కొన్ని యూనివర్సిటీస్ ఇచ్చినవి. ఆ రకంగా రిలాక్సేషన్ ఇచ్చి బ్యాక్‌లాగ్ ఫిలప్ చేయడానికి. ఈ మహనీయుడు మల్లారెడ్డి ఎవరు అయితే యూనివర్సిటీ స్థలం ఎన్‌క్రోచ్ చేసి దిగమింగే ప్రయత్నం చేశారో, అతను ఎంతమందికి ఈ రిలాక్సేషన్ ఇవన్నీ ప్రయత్నం చేశారో...

(బెల్)

మిస్టర్ స్పీకర్:- మీరు చేయండి. ఒక్క నిమిషంలో పూర్తి చేస్తామని చెప్పి రెండు నిమిషాలు అయినా పూర్తి చేయకపోవడం అలవాటు అయిపోయింది. 1.30 మ.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నది, లేనిది అర్థం అవుతుంది.

Mr. Speaker:- I have to act as per the Rules.

Sri K. Vidyadhara Rao:- When it is an important issue, we have gone upto mid-night to discuss. I am sure that Rosaiah Garu is very much interested in discussing this. The Governments categorical stand will clear the misunderstandings.

మిస్టర్ స్పీకర్:- పాయింట్ మాట్లాడండి.

శ్రీ కె. విద్యాధరరావు:- వైస్-ఛాన్సలర్‌గారు ఈ బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఫిలప్ చేయడానికి అభ్యర్థులను ఎందుకు పిలవలేదు. రిలాక్సేషన్ కొరకు ఎన్ని పర్యాయాలు ప్రభుత్వానికి వ్రాసారు? ఎంతమంది కోసం వ్రాసారు? వ్రాయకపోతే దానికి గల కారణాలు ఏమిటి? యు.జి.సి. అడ్డం వచ్చిందని అన్నారు. There are 50 Professors or Readers in Osmania University who did not have Doctorates or M. Phils' and who are not even First Class Graduates. They are only Second Class Post Graduates. కేవలం 8 సంవత్సరాల అనుభవం వుందని చెప్ప ఆ సాకుమీద ప్రమోట్ చేశారు. యు.జి.సి. లో క్లియర్‌గా వున్నది.

They should be First Class Graduates and Doctorates for the post of Professor. The Vice Chancellor, to favour particular people has relaxed the condition of the University Grants Commission and permitted them. ఇలాంటి పరిస్థితుల్లో వారికి నాన్ టీచింగ్ స్టాఫ్ ఏమి అడ్డం వచ్చింది? నాన్ టీచింగ్ స్టాఫ్‌ను వైస్-ఛాన్సలర్ ఫిలప్ చేయకుండా వుంటే ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? అటానమస్ బాడీ ఎక్కడ వచ్చింది? వీళ్ళకు అథారిటీ మనం ఇచ్చాము. నిన్న పద్మావతీ యూనివర్సిటీ గురించి ఇక్కడ మహిళలు ఒక ఇష్యూ తీసుకువస్తే ......

శ్రీ కె. వీరారెడ్డి:- అధ్యక్షా, .....

శ్రీ కె. విద్యాధరరావు:- వీరారెడ్డిగారు తమరు విప్. మీరు కూర్చోమని చెబితే నేను కూర్చుంటాను. You are a Whip. Of all the people you should not interfere. నిన్న పద్మావతీ యూనివర్శిటీ విషయం ఇక్కడ మనం చర్చిస్తే The Vice Chancellor has given a Rejoinder. What is this non-sense? Where are we going? How can the Vice Chancellor question the authority of the House? And you have not taken any action till now. ఆ రోజున మాకు హామీ ఇచ్చారు. ఇంతవరకు ఆ వైస్-ఛాన్సలర్‌ను వారు ఫిలప్ చేశారా? సమాధానం చెప్పమనండి. ఆవిడను ఫిలప్ చేసివుంటే రిజాయిండర్ ఇచ్చేదా? ఆవిడ రిజాయిండర్ ఇస్తే మాట్లాడకుండా కూర్చున్నారా? ఇవాళ ఉస్మానియా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ గురించి కానీ, కాకతీయ యూనినవర్శిటీలో 43 పోస్టులు బ్యాక్‌లాగ్ వున్నాయని చెప్పి ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి ఇప్పుడే వచ్చి మాతో సంతకాలు పెట్టించుకుని వెళ్ళారు. ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి వచ్చిన తరువాత ఇస్తారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందంటున్నారు; You have also issued a Circular to relax but it is not implemented. Whom are you fooling? ఇవాళ ఇంత బ్యాక్‌లాగ్ వుంటే ఆ బ్యాక్‌లాగ్‌ను ఫిలప్ చేయకుండా ఫార్వర్డ్ కాస్ట్ పర్సన్స్‌తో రిక్రూట్‌మెంట్ జరుగుతే తాత్కాలికంగా ఆపుచేసి బ్యాక్‌లాగ్ పూర్తి అయ్యాక వాళ్ళను ఫిలప్ చేయమని మేము అంటే స్టడీస్‌కు ఆటంకం వస్తుందన్నారు. సమాధానం చెప్పండి. అయ్యా, ఈ ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ What is the attempt he has made to relax as per your letter? ఎంతమందికి చేశారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- గీతారెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు సమాధానం చెప్పాక ఆవిడను మాట్లాడమనండి

మిస్టర్ స్పీకర్:- చెప్పిస్తాను.

Sri K. Vidyadhara Rao:- I am not objecting her to speak. She is the Hon'ble Minister, she has every right and I don't think this is the plotform for a Minister to ask the question.

మిస్టర్ స్పీకర్:- ఆమె బోర్డ్ మెంబర్‌గా వున్నది కాబట్టి ఆమె కూడా ఏమయినా చెబుతుందేమో.

Dr. J. Geetha Reddy:- I am a Member on the Board of Management of Osmania University. I would like to put forward my thought on two points. రెండు విషయాలు నరసింహులుగారు రిపీటెడ్‌గా అన్నారు. హౌలాసా అనే బి.సి. రిజిస్ట్రార్‌ను తీసివేశారు అన్నారు. అది నిజం కాదు. ఆ మీటింగ్‌లో నేను కూడా వున్నాను. హౌలాసాగారు స్వయంగానే నేను వెళ్ళిపోతాను. నాకు ఇంకా థీసెస్ వ్రాసేది వున్నది అన్నారు. ఆ మీటింగ్‌లో నేను రిపీటెడ్‌గా హౌలాసాగారిని అడిగాను.

(తెలుగుదేశం పార్టీనుంచి అభ్యంతరాలు.)

మిస్టర్ స్పీకర్:- చెప్పనియ్యండి. వారికి చెప్పే అధికారం లేదా? చెప్పే అధికారం అంతా మీకే అప్పజెప్పారా?

డా. జె. గీతారెడ్డి:- నేను మీటింగ్‌లో వున్నాను కాబట్టి జరిగింది చెబుతున్నాను. ఆ తరువాత సంగతి వారికే తెలియాలి. వారిని రిపీటెడ్‌గా నేను అడిగాను. కాబట్టి What Narasimhulu said is not correct. Regarding the backlog and all that, they said that there was a lathi-charge. There was no lathi-charge. In case if there was any high-handedness, the Government is prepard to take action on that.

(Interruptions from TDP Members.)

Mr. Speaker:- Nothing will go to the record.

Sri K. Vidyadhara Rao:- I appeal to the Hon'ble Lady Minister to verify whether on 24th when the Members of Scheduled Castes and Scheduled Tribes....

Sri K. Rosaiah:- When the Minister says that she is the Member on the Board of Management, she must be given an opportunity.

Sri K. Vidyadhara Rao:- She made a statement of facts. I want to make a statement of appeal to her to verify the facts. I want to bring it to her notice.

మిస్టర్ స్పీకర్:- ఆమె మాట్లాడుతున్నప్పుడు మీరు అడ్డు తగలడం మంచిది కాదు. గీతారెడ్డిగారు మాట్లాడండి. ఎవ్వరినీ మాట్లాడనియ్యమనీ అంటే ఎలా? మాట్లాడే హక్కు మీకు మాత్రమే వున్నదా? You can make an appeal afterwards.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఒక మాట తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రూల్ 304 క్రింద ముఖ్యమైన ఇష్యూ అనే పేరుతో అనేకమంది అనేక కోణాల నుంచి మాట్లాడారు. అంతా విన్నాను. ఆవిడ బోర్డ్ ఆఫ్ మేనేజిమెంట్‌లో వున్నది కాబట్టి ఇక్కడ జరిగిన చర్చను దృష్టిలో పెట్టుకుని కొన్ని పాయింట్లు చెప్పాలి అన్నప్పుడు ఆవిడకు కూడా అవకాశం యివ్వాలి గదా. నాగేశ్వరరావుగారు తమరే చెప్పండి. ఇలా అడ్డు తగలడం సబబేనా? సభను సజావుగా నడుపుకుందామని ఒక ప్రక్క అంటారు. మరి ఇది ఏమి పద్ధతో అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఆమెను మాటే మాట్లాడనివ్వం. మేము మాట్లాడుతాం అనే పద్ధతి వున్నదా? ఆమె మాట్లాడే రెండు పాయింట్లు కూడా పూర్తి కాలేదు. వాళ్ళకు హక్కు వున్నది గదా.

(అంతరాయం)

Dr. J. Geetha Reddy:- I also have every right to speak here. I keep on listening to all of them every day and when I wanted to say something, as a Lady Member, they should allow me to speak. They can discuss with the Minister concerned later with the permission of the Chair. I think the Minister is answering well and the Government is willing to rectify. The Chief Minister Sri Vijaya Bhaskara Reddy Garu's intentions are very clear. He wants to fillup the backlog vacancies and he has instructed the Chief Secretary that this should definitely happen. What I wanted to say is that they should look at it in a very very clear view and not with the prejudiced view that this Government is against the Scheduled Castes and Scheduled Tribes. I am a Scheduled Caste Member who is in the Board of Management and I am there to fight for the protection of the Scheduled Castes. Thank you very much.

(Interruption)

రూలు-304 క్రింద సభా దృష్టికి తెచ్చిన విషయం 14 జూలై, 1994 56

ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలోగల ఎస్.సి, ఎస్.టి ల బోధన, బోధనేతర సిబ్బంది బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీచేయుట గూర్చి.

శ్రీ కె. విద్యాధరరావు:- స్పీకర్ సర్...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- అధ్యక్షా,....

శ్రీ ఎం. దామోదరరెడ్డి.- అధ్యక్షా, .

శ్రీ ఎం. నరసింహులు.- అధ్యక్షా,..

మిస్టర్ స్పీకర్:- ఒకరు, ఇద్దరు, ముగ్గురు నలుగురు [illegible] లేచి మాట్లాడితే వారుంటుంది గదా రూలు 304 [illegible] ఏమన్నా చెప్పండి మొత్తం [illegible] కూర్చుని ఉంటేండిగా నడిపాల్సిన అవసరం [illegible] అని నమరసింహారెడ్డిగారు అన్నారు

(అంతరాయం)

శ్రీ ఎ. ధర్మారావు.- నరసింహులుగారు అడిగారు [illegible] ఇచ్చాను

మిస్టర్ స్పీకర్ - మీరు ఇప్పుడు చేసేది వేరుగా [illegible] చేయడం మంచి పద్ధతి కాదు

శ్రీ కె. విద్యాధరరావు - ఆమె చెప్పాక కొన్ని [illegible] I wanted to attract her attention. వారు [illegible] I would like the Hon'ble Minister Dr. J. Geeta [illegible] again clarify whether on the day before the Board [illegible] Meeting whether representatives of Scheduled Castes & Scheduled Tribes Professors, Lecturers, Students approached the Vice Chancellor. They were not even given an interview that day. On 24th there was a lathi-charge and cases were booked against them and Show Cause Notices were issued. Do you deny that? If the Minister feels that there was no lathi-charge, there was no cases booked, I would like the Minister to get up and deny it because she has also benefitted from that caste. let her get up and deny. I will show you the F.I.Rs.

(కాంగ్రెస్ పార్టీనుంచి అంతరాయం)

Sri A. Dharma Rao:- The issue is being diverted to some other way. 1·40 మ·

Mr. Speaker:- Now, again I am appealing to resume your seats otherwise I have to ask the Government.....

(తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యులు ఇంకా అంతరాయం కల్గిస్తూ ఉండగా...)

నేను మళ్లీ ఇంకొక తీరుగా పోవలసి వస్తుంది... ఐ హేవ్ టు ఆస్క్ ది గవర్నమెంట్... ఈ పద్ధతి బాగా లేదు. అందరూ కూర్చోండి...ఎస్ మినిస్టర్ ఫర్ హాయ్యర్ ఎడ్యుకేషన్..

(తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యుల నుండి అంతరాయం)

మీరు కూర్చోరు. మీరు నడవనీయరు.

శ్రీ ఎ. దర్మారావు:- అధ్యక్షా విద్యాధరరావుగారు కొన్ని డౌట్స్ రెయిజ్ చేశారు...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇక లాభం లేదు. మీరు సవ్యంగా నడవనీయరు...

శ్రీ ఎ. ధర్మారావు:- (తెలుగుదేశం పార్టీ సభ్యుల నుద్దేశించి) మీరు అడిగిన దానికి కూడ క్లారిఫికేషన్ ఇవ్వద్దంటే ఎట్లా?

( ఈ దశలో శ్రీ డి.కె. సమరసింహారెడ్డి, శ్రీ టి. సీతారాంల మధ్య వాదోపవాదాలు జరిగాయి.)

మిస్టర్ స్పీకర్:- ధర్మారావుగారిని మీరు ఎందుకు మాట్లాడనీయరు? మీరు పర్సనల్‌గా మాట్లాడుకొనేవి ఏవీ రికార్డులోనికి పోవు. ధర్మారావుగారు మాట్లాడండి.

(శ్రీ డి.కె. సమరసింహారెడ్డి మరియు శ్రీ టి. సీతారాంలు "కూర్చో" "కూర్చో", అని వాదులాడుకొన్నారు.)

శ్రీ టి. సీతారాం (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి నుద్దేశించి): ***

మిస్టర్ స్పీకర్:- సీతారాం అన్న మాటలు ఏవీ రికార్డులోనికి పోవు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మనం ఎక్కడకి పోతున్నాం. ఇదేమైనా సబబా?

Mr. Speaker:- Mr. Sitaram, you are doing very wrong.

(శ్రీ డి.కె. సమరసింహారెడ్డికి కూడ అదేవిధంగా చెప్పాలని తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యులు అనగా...)

*** Expunged as ordered by the Chair.

సమరసింహారెడ్డిగారిని కూడ నేను 30 సార్లు మందలించాను.

(తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యులు నిలబడి ఇంకా అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమి తమాషాగా ఉందా? మీ చరిత్ర ఒకసారి చూసుకోండి.

మిస్టర్ స్పీకర్:- అన్ని తమాషాలు చూస్తున్నాను. ప్రజలు చూస్తున్నారు. ప్రతి వారి చరిత్ర అందరికీ తెలుసు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా,...అధ్యక్షా,...

(శ్రీ టి. సీతారాం (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి నుద్దేశించి)***

మిస్టర్ స్పీకర్:- నేను మిమ్మల్ని ఎలౌ చేయలేదు. మీరు మాట్లాడేది ఏది రికార్డుల్లోకి పోదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా,...అధ్యక్షా,...

(ఇంతలో శ్రీ కె. వీరారెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నిస్తుండగా...)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి...రోశయ్యగారు మాట్లాడుతున్నప్పుడు మీరు కూర్చోవాలి కదా! మీ పార్టీ వాళ్ళ ఆయనకు విలువ ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సభలో ఏదైనా తీవ్రమైన విషయాలు వచ్చినపుడు ఉద్రిక్తత రావడం సబబు కావచ్చు. కాని దానికి ఒక పద్ధతి ఉంది. ఇప్పుడు సీతారాంగారు చేసిన కుస్తీ, భాష అందరూ చూస్తున్నారు, వింటున్నారు. ఆయన కుస్తీ పడతాడండీ?

(తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యులందరూ ఒక్కసారే లేచి అంతరాయం కల్గిస్తూ ఉండగా...)

అధ్యక్షా, అధ్యక్షా ... చూడండి అధ్యక్షా, ఎంతమంది లేస్తున్నారో..నేను ఎంత సబబుగా మాట్లాడుతున్నానో, వారు ఎంత మంది లేస్తున్నారో చూడండి. అసలు ఎందుకు వీళ్ళను సభలోకి రానిచ్చామో అని విచారించవలసి వస్తున్నది. ఇందుకా వారిని పిలిచింది? రెండు నిమిషాలు కూర్చొనే ఓపిక లేకుంటే... అధ్యక్షా, మీరు సభను కంట్రోలుకు తీసుకొనిరండి. వారికి సభమీద ఇంటరెస్టు లేదు.

మిస్టర్ స్పీకర్:- (తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యులనుద్దేశించి) మీరు చెప్పనీయడం లేదు కనుక, మీరు ఆటంకం కల్గిస్తున్నారు కనుక నేను మరల ప్రొసీజర్ ప్రకారం యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది.

---

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎం. నర్సింహులు:- తీసుకోండి పరవాలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి పదే పదే అంతరాయం)

మీరు మళ్ళీ నామీద రెండోసారి ఒత్తిడి తెస్తున్నారు... మళ్ళీ మళ్ళీ రిక్వెస్టు చేస్తున్నాను.. కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:- ఏమిటి అధ్యక్షా, సీతారాం కుస్తీ పడతాడా? నేను సబబుగా సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే, వారు డజనుమంది లెగుస్తారా? ఏమి మర్యాద అయ్యా. ఇదేమి శాసనసభగా ఉండటం లేదు.

(ఇంకను తెలుగుదేశం పార్టీ సభ్యులు అంతరాయం కల్గిస్తూ ఉండగా...)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్... జస్ట్ ఏ మినెట్...

All the Papers are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE:

1. A copy of the Report of the Commission of Inquiry into the opening of Fire by Police on 19.6.92 at Muthukur Bus Stop and on 20.6.92 at A.P.S.R.T.C. Complex, Nellore resulting in death of one person and injuries to others together with Memorandum of action taken thereon, in accordance with Section 3(4) of the Commission of Inquiry Act, 1952.

2. A copy of the Report of the Commission of Inquiry on the Astrocities alleged to have been committed on the family ladies of Sri Puli Narasimha Rao on 16.7.93 in amaravathi(v) in Guntur District together with Memorandum of action taken thereon in accordance with Section 3(4) of the Commissions of Inquiry Act, 1952.

3. A copy of the notification issued through G.O.Ms.No.199, G.A.(Gh.I) Dept., dt. 7.4.94, as required under Section 13(3) of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

4. Copies of the amendment to Rule 73 of A.P.C.S. Rules, 1964 issued in G.O.Ms.No. 132, Agr.&Coop.(Coop.III) Dept., dt. 3.3.93 and G.O.Ms.No. 212, Agr.&Coop.(Coop.III) Dept. dt.7.5.94, as required under Section 130(2) of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

5. A copy of the new Rule 73-A to Rule 73 of the A.P.C.S. Rules, 1964, issued in G.O.Ms.No. 207, Agr. & Coop. (Coop.III) Dept., dt. 29.4.94, as required under Section 130(2) of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

6. A copy of the 14th (A) Annual Report and Accounts on the working of the A.P. Fisheries Corporation Ltd., Hyderabad together with the Audit Report for the period ended 31.3.1989 as required under Section 619A of the Companies Act, 1956.

**PAPER PLACED ON THE TABLE:**

Mr. Speaker:- All Papers are deemed to have been placed on the Table.

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 13th July, 1994.

**రూలు-304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం. "ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలోగల ఎస్.సి., ఎస్.టి.ల బోధన, బోధనేతర సిబ్బంది, బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయుట గూర్చి.**

శ్రీ కె. విద్యాధరరావు:- సమరసింహారెడ్డిగారు చాలా రైట్‌గా చెప్పారు She should be given an opportunity to clarify. Every human being may some times miss the facts or grip over the facts. I would like her to rectify.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు అది రాలేదు కదా!

Sri K. Vidyadhara Rao:- I am not questioning her. I appeal to her to correct her stand because on 24th, cases were booked and Show Cause Notices were also issued. I appeal to her to correct her stand because she also belongs to the Scheduled Caste.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా నేను ఒక్కటే అడుగుతున్నాను. 304ని మీరు ఎన్ని గంటలు పొడిగిస్తారండీ?

మిస్టర్ స్పీకర్:- నేను 30 సార్లు చెప్పాను. వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- విజ్ఞతకు అంటే ఎట్లాండీ? You will have to take the other business.

Mr. Speaker:- I am going to take up other Bills.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆమెను(శ్రీమతి జె.గీతారెడ్డి) సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- ఇంకా ఏమి సమాధానం కావాలి? ధర్మారావుగారిని సమాధానం చెప్పనీయండి. రెండు నిమిషాలలో అయిపోతుంది.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలలో గాని, ఇతర యూనివర్సిటీలలో కాని ......

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, 304 అయిపోయింది. ఇంకా వారు చెప్పవలసింది ఏమీ లేదు. మీరు బిజినెస్ తీసుకొంటానన్నారు. మళ్ళీ మీరు వారిని చెప్పమంటున్నారు.

శ్రీ ఎ. ధర్మారావు:- బ్యాక్‌లాగ్ వెకెన్సీలను ఫిల్-అప్ చేయకూడదని కాదు. ట్రైమ్ అండ్ అగేన్ ట్రై చేస్తూ ఉన్నారు. క్వాలిఫైడ్ క్యాండిడేట్సు లేక పోస్ట్‌ఫోన్ అవుతూ వస్తున్నది.

శ్రీ ఎం. నర్సింహులు:- క్వాలిఫైడ్ వాళ్ళు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:- నేను నిన్ను మాట్లాడనీయలేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- క్వాలిఫికేషన్స్‌ను రిలాక్స్ చేసే విషయంలో the Government will again try to obtain the consent of the U.G.C. to relax qualifications also so as to speedily and easily fill up the posts. ఇటీవల యూనివర్సిటీలో ఒక ఇన్సిడెట్ జరిగిందన్నారు. దాని ఫలితంగా కొంత మంది సత్యాగ్రహం చేశారు. వారిని అరెస్టు చేయాలని కాని, అసాల్ట్ చేయాలని కాదు. వారి ఆరోగ్య పరిస్థితి దెబ్బతింటే, అది ప్రమాదానికి దారి తీస్తుందనే ఉద్దేశ్యంతో అరెస్టు చేయడం జరిగింది. అందులో ఏదైన వయొలెన్స్ కాని పొరపాట్లు కాని జరిగి ఉంటే, గవర్నమెంట్ యాక్షన్ తీసుకొంటుంది. యూనివర్సిటీలో ఇటీవల జరిగిన ఇన్సిడెంట్ మీద మేము గవర్నమెంట్ సెక్రటరీద్వారా ఎంక్వయిరీ చేయించి, అటువంటి ఇన్సిడెంట్ రెపీట్ కాకుండా మరియు ఎస్.సి., ఎస్.టి. బి.సి.ల ఇంటరెస్టును పరిరక్షించడానికి కావలసిన అన్నిచర్యలు ప్రభుత్వం తీసుకొంటుంది. బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ భర్తీ చేసేందుకు and in all other aspects the interests of the Scheduled Casts, Scheduled Tribes and Backward Classes in respect of the Universities will be taken by the Government.

Mr. Speaker:- Now, I request the Minister for Power to move the Motion for the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1994.

## GOVT. BILL

## THE ANDHRA PRADESH ELECTRICITY DUTY (AMENDMENT) BILL, 1994.

Sri S. Chandrasekhar:- Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1994".

Mr. Speaker:- The Motion moved.

(Pause)

Mr. Speaker:- The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1994".

The Motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము పదే, పదేసార్లు ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాం. ఆనాడు లీగల్ అడ్వయిజర్స్ పోస్టులకు సంబంధించి ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ కల్పించకుండా జి.వో. రద్దు చేశారు. ఆ లిస్టు పెట్టమంటే పెట్టలేదు. ఈనాడు పద్మావతి యూనివర్సిటీలో జరిగిన అవకతవకల గురించి చెబితే, ఎంక్వయిరీ చేసి సభకు చెప్పుతామన్నారు. ఇంతవరకు చెప్పలేదు. వైస్-ఛాన్సలర్ వ్యతిరేక వైఖరి అవలంభిస్తున్నారు. ఈనాడు బ్యాక్‌లాగ్ వేకెన్సీ గురించి మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తే...

మిస్టర్ స్పీకర్:- మీరు అవన్నీ చెప్పకుండా వాకౌట్ చేయాలని అనుకొంటే ఆ విధంగా చేయండి కాని, 304 అయిపోయింది.

శ్రీ కె. రోశయ్య:- మీరు బిల్లు మూవ్ చేయమన్నారు. సెకండ్ అజెండా తీసుకొన్నారు. దాని తరువాత మళ్లీ వాళ్ల ఉపన్యాసమేమిటండీ? ఇదేమిటి అధ్యక్షా?... ఏమిటండీ ఈ పద్ధతి?

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు "నో" "నో" అన్నారు.)

Mr. Speaker:- You cannot do it. నేనే చెప్పినా, మీరు టైమ్ అంతా వృధా చేశారు. నేను మీకు టైమ్ ఇస్తే మీరు వాడుకోలేదు. యు ఫస్ట్ రెజ్యూమ్ ది సీట్స్...

(Interruptions)

చంద్రబాబుగానీ ఎవరైనా గానీ బెదిరిస్తే ఇది పొరబాటు. సభలో బెదిరించడం అనే మాట 1-50
వాపసు తీసుకోండి మొదలు. రెండు గంటలు తీసుకున్నారు. మిమ్మల్ని అనుమతించి ఏం మ.
లాభం?

శ్రీ కె. విద్యాధరరావు:- అవకతవకలు చెప్పకుండా ఎట్లాగండి?

శ్రీ కె. రోశయ్య:- ఉదయం తమ ఉద్దేశ్యం అర్థం చేసుకుని, మాకు ఎంత బాధ మన్నప్పటికీ, సభను గౌరవప్రదంగా నడుపుకోవాలనే ఆలోచనలో వారిని మరల రిసీవ్ చేసుకున్నాం. దాని పర్యవసానం యిదా? 304 ఎన్ని గంటలండి? మేము అడగ్గా, అడగ్గా తమకు దయ వచ్చి దానిని ఆపుచేసి బిల్ మూవ్ చేయమన్నారు. బిల్ మూవ్ చేశాక మరల వెనక్కు పోవడం ఏమిటి? నాకు అర్థం కావడం లేదు. మరల సాయంత్రం రావాలి.

మిస్టర్ స్పీకర్:- సమయం వాడుకోవడం రాక నన్ను అంటే ఏమి లాభం?

శ్రీ కె. విద్యాధరరావు:- మా పార్టీ స్టాండు చెప్పడానికి అవకాశం లేకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– మీకు ఒ మాట చెబుతాను విద్యాధర్. మీకు 20 సార్లు యిచ్చాను. మీరు ప్రజాస్వామ్య పద్ధతిలో సమయాన్ని వాడుకోకపోవడం పొరబాటు. విద్యాసాగర్ కూడా 304 ఉందని చెప్పారు. ఒక బిల్లు యిప్పటికే మూవ్ కాబడింది.

శ్రీ కె. విద్యాధరరావు:– వాకవుట్ చేయడానికి కూడా మీ అనుమతి యివ్వకపోతే ఎట్లా? దానికి మార్గాలున్నా అవసరమా?

మిస్టర్ స్పీకర్:– మీరు రిక్వెస్టు చేస్తే వేరు. జబర్దస్తీగా తీసుకుంటే ఎట్లా? ఒపెరించే పద్ధతి కాదు. ఎవర్నైనా నవ్వుతారు గుర్తు పెట్టుకోండి.

శ్రీ కె. రోశయ్య:– ఎన్నిసార్లు రిక్వెస్టు? 304కి రూలు లేవా?

మిస్టర్ స్పీకర్:– ఒక రిక్వెస్టు చేశారు.

శ్రీ కె. రోశయ్య:– మీ దయ ఎట్లా వుంటే అట్లా నడపండి. ముందునుంచి వెనక్కి వెనక నుంచి ముందుకి.

శ్రీ కె. విద్యాధరరావు:– బ్యాక్‌లాగ్ ఫిల్‌చేసే విషయంలో జుడీషియరీ ఎంక్వయిరీ విషయం నిరాకరిస్తూ, కేవలం ఒక వర్గానికి చెందిన వైస్ ఛాన్సలర్లను, వాళ్లు చేస్తున్న అవకతవకలను గొడుగుపడుతూ, హరిజనులకు గిరిజనులకు అన్యాయం చేస్తున్నందుకు నిరసనగా మేము తెలుగుదేశం పార్టీ వాకవుట్ చేస్తున్నాం

('షేమ్' 'షేమ్' అంటూ నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభనుంచి బయటకు వెళ్లిపోయారు.)

శ్రీ పి. నాగేశ్వరరావు:– మినిస్టరుగారి సమాధానంతో మేము సంతృప్తి చెందడం లేదు సార్. ఎంక్వయిరీ కమిటీ అపాయింటు చేయడానికి అంగీకరించగలదు కాబట్టి నిరసనగా మా పార్టీ వాకవుట్ చేస్తున్నాం.

(సి.పి.ఐ. పార్టీ శాసనసభ్యులు సభనుండి బయటకు వెళ్లిపోయారు.)

శ్రీ కె. రోశయ్య:– ఈ పద్ధతి బాగా లేదండి.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్. మీరు కోపానికి రాకండి.

శ్రీ కె. రోశయ్య:– మీరు చెప్పే ఆదేశాలు వినడమే తప్ప మేము చేయగలిగిన పరిస్థితి ఏదీ లేదు. మీరు ఎలా నడిపిస్తే అలా నడుస్తుంది. మేము నోరు మూసుకుని కూర్చుంటున్నాం. అంతకంటే ఏమీ చేస్తాం. ఏం చెయ్యగలం?

మిస్టర్ స్పీకర్:– నన్ను రిక్వెస్టు చేసినపుడు . . .

శ్రీ కె. రోశయ్య:– ఏ రూలు ప్రకారం అండీ? బిల్లు యింట్రొడ్యూస్ అయ్యేక?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఎంక్వయిరీ కోరితే కమిటీ వేస్తారని అనుకున్నాం. కాని అది సాధ్యం కాలేదు కాబట్టి మా పార్టీ దానికి నిరసనగా వాకవుట్ చేస్తోంది.

(సి.పి.ఐ.(ఎం.) పార్టీకి చెందిన శాసనసభ్యులు సభనుండి బయటకు వెళ్లిపోయారు.)

---

శ్రీ కె· రోశయ్య:- బిల్లు కూడా అక్కరలేదు· అధ్యక్షా, మీరు ఎలా నడిపితే అలా నడపండి· బిల్లు యింట్రొడ్యూస్ చేయమన్నారు· మళ్లీ వెనక్కి 304కి ఎలా వెడతారు?

Mr. Speaker:- Now, I made a mistake and I will give it to somebody and go out. When I have given permission a little bit.....

Sri K. Rosaiah:- There is no need. మేము మీకు విజ్ఞప్తి మనవి విజ్ఞప్తి చేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పింది విన్నాను· మీరు బిల్లు అవసరం లేదన్నారు కనుక నేను రాసేది రాయడానికి నాకు హక్కు లేదా?

శ్రీ కె· రోశయ్య:- మీకు హక్కని కాదు సార్· మీరు సభను నడిపే సభాపతి·

మిస్టర్ స్పీకర్:- అందుకే సభను సౌమ్యంగా నడిపాను· Whether you want to move it by the Minister for Municipal Administration...

శ్రీ కె· రోశయ్య:- ఒక్కటి ఆలోచించండి· ఎన్నిసార్లు రిక్వెస్టు చేశాం? 304 ఎన్ని గంటలు? ఒక బిల్ అయినాక రెండవ బిల్ యింట్రొడ్యూస్ చేయాలి కదా?

మిస్టర్ స్పీకర్:- వాళ్లు రిక్వెస్టు చేశారు· When they have requested, I have given.....

శ్రీ కె· రోశయ్య:- వాళ్ల రిక్వెస్టు సబబుగా వుంటే ఫరవాలేదు· వాళ్లు మాట్లాడి నంత సేపూ మాట్లాడి···పొద్దుట కూడా మీ మనసు తెలుసుకుని వాళ్లను మరల రిసీవింగ్ చేసుకున్నాం·

మిస్టర్ స్పీకర్:- అందుకే చెప్పాను· మీకు కోపం వద్దని చెబుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:- మీరు సభను నడపాలి· గవర్నమెంటును నడపాలి· వాళ్లు చెప్పిన డిక్టేషను తీసుకుని యిక్కడ టేబిలుమీద అర్డరు వేయడం సాధ్యం కాదు·

ప్రభుత్వ బిల్లులు:

THE ANDHRA PRADESH URBAN AREAS DEVELOPMENT (SECOND AMENDMENT) BILL, 1994.

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas Development (Second Amendment) Bill, 1994."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas Development (Second Amendment) Bill, 1994."

The Motion was adopted and the Bill was introduced.

## THE ANDHRA PRADESH GENERAL SALES TAX (THIRD AMENDMENT) BILL, 1994

Sri Kudupudi Prabhakara Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1994."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Third Amendment Bill), 1994."

The motion was adopted and the Bill was introduced.

## THE ANDHRA PRADESH PRIVATE EDUCATIONAL INSTITUTIONS MAINTENANCE GRANT (REGULATION) BILL, 1994.

Dr. P.V. Ranga Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) Bill, 1994."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) Bill, 1994."

The motion was adopted and the Bill was introduced.

## THE ANDHRA PRADESH GRAM PANCHAYATS (TRANSITIONAL ARRANGEMENTS) BILL, 1994.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I beg to move:

That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Transitional Arrangements) Bill, 1994."

Mr. Speaker:- Motion moved.

(Pause)

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర
ప్రజా ప్రాముఖ్యముగల విషయము:
ప్రకాశంజిల్లా పొదిలి మండలంలో మూసి
ఆనకట్ట నిర్మాణమును గూర్చి.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Transitional Arrangements) Bill, 1994."

The motion was adopted and the Bill was introduced.

## THE ANDHRA PRADESH CO-OPERATIVE SPINNING MILLS (REGULATION) (AMENDMENT) BILL, 1994.

Sri Puli Veeranna:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill, 1994."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill, 1994."

The Motion was adopted and the Bill was introduced.

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE REGARDING CONSTRUCTION OF ANICUT ACROSS MUSI RIVER NEAR TALIAMALLA (VILLAGE), PODILI (MANDAL) PRAKASAM DISTRICT.

Minister for Minor Irrigation (Dr. P. Shankar Rao):- The work of "Construction of an anicut across Musi River near Tallamalla (Village Podili (Mandal)" was approved by the appraisal Committee of European Economic Community Aid Scheme held on 2.12.1985 for Rs. 1,13,00,000/-. The scheme is proposed to irrigate an ayacut of 488 Hectares Khariff wet in 5 Villages viz., (1) Tallamalla, (2) Uppalapadu (3) Yeleru (4) Tseleru (5) Chilamuru. The work was grounded during 12/86 and completed during 9/93. The total expenditure on the work is about Rs. 134.52 lakhs.

During 9/93 water was supplied to 2 Villages on tribal basis. The channel was damaged during 12/93 Cyclone and the damages are being repaired and nearing completion. Water will be supplied to all the 5 Villages covering the ayacut of 1208 Acres during this year.

2.00 మ. శ్రీ జి. అచ్యుతకుమార్ (కొండెపి):- సార్, ముందుగా నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మినిస్టరుగారి సమాధానం చాలా తృప్తికరంగా ఉన్నది. కానీ ఆయన సమాధానంతో మేము ఏకీభవించడం లేదు. 1985 సంవత్సరంలో 13 లక్షలు ఖర్చుపెట్టారని చెప్పడం జరిగింది. తరువాత ఒక కోటి పైచిలుకు ఖర్చు పెట్టినట్లు చెప్పారు. ఈ స్టేట్‌మెంట్ ప్రకారం ట్రయల్‌గా 2 గ్రామాలను తీసుకొని వాటర్ ఇచ్చామని చెబుతున్నారు. ఇంతవరకు అటువంటిది జరగలేదు. 85 సంవత్సరం నుండి అక్కడి 5 గ్రామాలు మెట్టప్రాంతాలయిన తాళ్ళమళ్ళ, ఉప్పలపాడు, యేలేరు, తెసేరు, చిలుమూరు. ఈ గ్రామాలకు ఈ సంవత్సరం పూర్తి చేస్తామంటున్నారు గానీ, వాస్తవంగా దీని లెవెలింగ్ సక్రమంగా లేదు. గతంలో చేసిన వారిమీద ఎంక్వయిరీ వేయండి. అప్పుడు యాక్షన్‌ప్లాన్‌లో దాదాపు 30 లక్షలు కేటాయించారు గానీ పనిమాత్రం సాగలేదు. దయచేసి దీనిమీద సమగ్రమయిన ఎంక్వయిరీ వేయించమని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎస్. పిచ్చిరెడ్డి (దర్శి):- అధ్యక్షా, సభకు మంత్రిగారు సమర్పించిన ఈ యొక్క స్టేట్‌మెంట్‌లో చాలావరకు లేవనేది సభాముఖంగా తెలియజేస్తున్నాను. నిజంగా 13 లక్షల రూపాయలతో ప్రారంభించిన స్కీము 9 సంవత్సరాలయినా పూర్తికాలేదు. ఇదికాక ఎస్కలేషను 22 లక్షల రూపాయలు ఎక్కువ ఖర్చు పెట్టాము. దీనికి కారణం సంబంధిత డిపార్ట్‌మెంటేనని తెలియజేస్తున్నాను. 93 డిసెంబరులో తుఫాను వచ్చినందున కొన్ని రిపేర్లు జరిగినవి కొన్ని కట్టలు తెగిపోయాయని అన్నారు. 93 డిసెంబరులో ప్రకాశం జిల్లాలో వున్న మెట్టప్రాంతానికి తుఫాను తాకిడి లేదు. ఇది చాలా అభ్యంతరకరమయిన విషయమని మనవిచేస్తున్నాను. ఇప్పుడు జరిగిన పనులలో చాలా అవకతవకలు జరిగాయి. ఇ.సి. సాయిల్ లేనిచోట 4 అంగుళాల కాంక్రీట్ చేయవలసి ఉంటే మట్టిమీద సిమెంట్ పోశారు తప్ప కాంక్రీట్ వేయలేదు. కాబట్టి దీనిపై సమగ్రమయిన దర్యాప్తు జరిపించాలి. అవకతవకలకు బాధ్యులయిన వారిని కఠినంగా శిక్షించాలి. దీనికి తప్పకుండా ఎంక్వయిరీ కమీషన్ వేయాలని మనవిచేస్తున్నాను. ఈ స్కీము ఇంకా రెండు సంవత్సరాలయినా పూర్తయే పరిస్థితి లేదు. కాబట్టి తప్పకుండా జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను.

డా. పి. శంకరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయంలో చీఫ్ ఇంజనీర్‌తో ఎంక్వయిరీ చేయించి తప్పకుండా చర్య తీసుకుంటాము. రెండవది దీనిని వెంటనే కంప్లీట్ చేయడానికి కూడా చర్య తీసుకుంటాను.

శ్రీ జి. అచ్యుతకుమార్:- డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ కాకుండా జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని కోరుతున్నాను. లేకపోతే సభాకమిటీ వేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సభాకమిటీ అంటే హౌస్‌కమిటీ వేయమని కోరుతున్నారా?

డా. ఎస్. పిచ్చిరెడ్డి:- వేయాలి సార్.

శ్రీ జి. అచ్యుత్‌కుమార్:- మేము ఊళ్ళకు వెళ్ళాలంటే ఏ ముఖం పెట్టుకొని పోవాలి?

శ్రీ కె. రోశయ్య:- అవకతవకలు జరిగాయని ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు శాసనసభ్యులు చెప్పారు. మంత్రిగారు విచారణ చేయిస్తామంటున్నారు. చేయించి, ఎక్కడ పొరబాటు జరిగినా తగుచర్య తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:- హౌస్‌కమిటీ కాదు గానీ, ఎంక్వయిరీ చేయిస్తామని మినిస్టరుగారు అంటున్నారు. ఈ సభ సాయంత్రం తిరిగి 4.30 లకు సమావేశం కావడానికి గాను వాయిదా వేస్తున్నాను.

(శాసనసభా సమావేశం గం.2.07లకు వాయిదా పడింది.

(తిరిగి సభ సాయంత్రం 4.33 గం.లకు సమావేశమైనది.)

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు.)

**GOVERNMENT BILLS:**

**THE ANDHRA PRADESH ADVOCATES CLERKS' WELFARE FUND (AMENDMENT) BILL, 1994 (L.A. BILL No. 10 of 1994).**

Sri A. Dharma Rao:- Sir, I beg to move:

"That Andhra Pradesh Advocates' Clerks" Welfare Fund (Amendment) Bill, 1994, be taken into consideration".

Mr. Dy. Speaker:- Motion moved.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఇది చాలా సింపుల్ వన్. ఈ అడ్వొకేట్స్ ఫండ్, అడ్వొకేట్స్ క్లర్క్స్ తాలూకు వెల్‌ఫేర్ ఫండ్ విషయాలను చూడడానికి వేరే ఆఫీసర్ లేకుండా బార్ కౌన్సిల్ సెక్రటరీకే ఈ రెండు డ్యూటీలను ఎన్‌ట్రస్ట్ చేస్తూ వచ్చారు ఇంతకాలం. అటు బార్ కౌన్సిల్ విధులు, అడ్వొకేట్ ఫండ్స్, అడ్వొకేట్స్ క్లర్క్ ఫండ్ ఇవి అన్నీ మేనేజ్ చేయడం ఆయనకు కష్టంగా ఉంది. ఈ క్లాస్‌కు సంబంధించి సెపరేట్‌గా ఒక ఆఫీసర్‌ను వేసుకోవడానికి అవకాశం కావాలంటే, దానికోసం యాక్టు ఎమెండ్ చేయడం జరుగుతోంది. వారే వేసుకుంటారు ఆఫీసరును. గవర్నమెంటు ప్రమేయం ఉండదు. At their request this Amendment is being brought, and it is for their facility.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు అడ్వొకేట్లకు సంబంధించింది కాని, సిబ్బందికి సంబంధించింది కాని, వారియొక్క సంక్షేమానికి సంబంధించిన బిల్లును తెచ్చినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. మంత్రిగారు అనేక సంవత్సరాలు న్యాయశాఖలో ఉండడంవల్ల వారికి చాలా అనుభవం ఉంది. వారికి అన్నీ బాగా తెలుసు. ఈ జూనియర్ అడ్వొకేట్లకు, వారికి సహాయంగా పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం అంధకారంలో ఉన్నటువంటి

పరిస్థితి. దీనితోపాటు కొన్ని సవరణలు కూడా చేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ గుమాస్తాల సంక్షేమనిధి చట్టం, 1991, 4వ పరిచ్ఛేదం క్రింద – ఈ సంక్షేమ నిధికి సంబంధించి సమగ్రంగా న్యాయవాదుల సంస్థల్లో పని చేస్తున్న గుమాస్తాలకు న్యాయం జరగాలంటే, లా సెక్రటరీగారు కార్యదర్శిగా ఉంటే బాగుంటుంది. ఈ సంక్షేమ నిధికి సంబంధించి, ప్రభుత్వం కూడా ఈ బిల్లుద్వారా సంవత్సరానికి రెండు లేదా మూడుకోట్ల రూపాయలు గ్రాంటు క్రింద ఇస్తే వారి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి బాగుంటుందని మనవిచేసుకుంటున్నాను. ఈ బిల్లులో – సీనియర్ అడ్వొకేట్స్, బార్ కౌన్సిల్‌లో 5 సంవత్సరాలు సీనియారిటీ ఉన్నవారు సంవత్సరానికి 1000 రూ.లు గుమాస్తాల సంక్షేమం కోసం సంక్షేమనిధికి జమ చేసినట్లయితే బాగుంటుంది. ఈ రెండు సవరణలను మంత్రిగారు పరిశీలిస్తే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను.

సీనియర్ అడ్వొకేట్లుగా ఉన్నవారు ఈ సంక్షేమనిధికి సంవత్సరానికి రు.1000/– సభ్యత్వ రుసుముగా చెల్లించినట్లయితే బాగుంటుంది. సెక్రటరీ బార్ కౌన్సిల్‌వారికి అడ్వొకేట్స్ ఫండ్, అడ్వొకేట్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్, బార్ కౌన్సిల్ విధులు ఇవి అన్నీ నిర్వహించడం భారంగా ఉంది కాబట్టి చట్టబద్ధంగా ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యక్రమాలు అందించాలంటే లా సెక్రటరీ సంక్షేమనిధి కార్యదర్శిగా ఉంటే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.టి. చౌహాన్:– అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు వల్ల ప్రభుత్వానికి 'నో లాస్ నో గెయిన్' కాబట్టి మేము బలపరుస్తున్నాము. దీంట్లో ముగ్గురు సభ్యులతో కూడినదని అన్నారు. ఈ గుమాస్తాలకు ఇచ్చే వేతనం అవన్నీ బార్ కౌన్సిలే పెట్టుకుంటుంది, ప్రభుత్వానికి ఎలాంటి భారం ఉండేది కాదు కాబట్టి ఈ బిల్లును మా పార్టీ తరఫున నేను బలపరుస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఈ బిల్లును మా పార్టీ తరఫున మేము పూర్తిగా బలపరుస్తున్నాము. గతంలో కూడా అడ్వొకేట్స్ యొక్క సంక్షేమ నిధి గురించి బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. అప్పుడు గుమాస్తాలను విస్మరించడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా గుమాస్తాల విషయంలో దయతలచి, గుమాస్తాల గురించి ఆలోచన చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ గుమాస్తాల సంక్షేమనిధికి గతంలో ఏ రకంగా అడ్వొకేట్స్‌కు ప్రభుత్వం రాయితీలు ఇస్తానని వాగ్దానం చేసిందో, ఆ పద్ధతిలోనే ఈ గుమాస్తాలను కూడా పరిగణించాలని మీద్వారా కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

4.40 సా. శ్రీ ఎ. ధర్మారావు:– ఇంద్రారెడ్డి రెండు సూచనలు చేశారు. ఒకటి సెపరేట్ ఆఫీసర్ ఎక్స్‌పెండిచర్ బేర్ చేసేట్లు ఉండకుండా లా సెక్రటరీకి ఫంక్షన్స్ ఎంట్రస్ట్ చేస్తే పోలేదా అని అన్నారు. ప్రభుత్వంద్వారా అడ్మినిస్టర్ చేయాలంటే ప్రభుత్వానికి ఖర్చు ఎక్కువ అవుతుంది. అక్కడ ఈ ఫార్మాలిటీస్ ఫాలో అయితే ఒడిదుడుకులు జరగకుండా వారి

మనుషులను పెట్టుకొని వారు చేసుకుంటే వారికి ఫండ్ [illegible] ఫండ్ విషయంలో క్లర్క్స్ ఫండ్ విషయములో [illegible] జరిగింది. ఇద్దరు సీనియర్ అడ్వకేట్స్ [illegible] కొంచెం అమౌంట్ ఇస్తే దీనికి అనుగుణంగా చేస్తే [illegible] సంవత్సరాల క్రితం ఈ చట్టం తీసుకువచ్చాము. [illegible] మేడ్ ఎ హంబుల్ బిగినింగ్. ఇన్ కోర్స్ ఆఫ్ [illegible] ఎక్స్‌పీరియన్స్‌లో [illegible] నుండి కొంత ఫండ్స్ ఇచ్చే విషయం దరిమిలా ఆలోచిస్తాము. [illegible] చేస్తే we will keep the views of Sri [illegible] Reddy [illegible] and try to further strengthen the Act and the position of funds also. చౌహాన్‌గారు కూడా బలపరచారు. [illegible] చట్టం తెచ్చి రెండు సంవత్సరములు అయింది. [illegible] సభ్యులందరినీ యునానిమస్‌గా ఈ బిల్లు పాస్ చేయమని [illegible]

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు [illegible] తెచ్చిన బిల్లు - దీనికి ఈ మధ్యకాలంలో సమరసింహారెడ్డిగారు న్యాయశాఖామాత్యులుగా ఉన్నప్పుడు చాలా సందర్భాలలో వారు చెప్పగా విన్నాను. గౌరవనీయులు ప్రస్తుత న్యాయశాఖామాత్యులు శ్రీ [illegible]గారు బాగా చట్టాలు తెలిసినవారు. అనుభవశాలి. ఏది ఏమయినా ప్రభుత్వం [illegible] ప్రస్తుతానికి ఈ గుమాస్తాల సంక్షేమం గురించి ఈ చట్టంలో కొంత సవరణ చేసి బిల్లు తీసుకురావడం ఎంతయినా ముదావహం. [illegible] మంత్రిగారు కూడా చెప్పారు. ముందు ముందు ఏమయినా సవరణలు [illegible] ఏదయినా అవసరం వుంటే ప్రభుత్వం సహాయపడే విధంగా [illegible] తమద్వారా గౌరవనీయులైన మంత్రిగారిని అభినందిస్తూ [illegible] సెలవు తీసుకుంటున్నాను.

**GOVERNMENT BILLS:**

Mr. Dy. Speaker:- The question is:

The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 1994, be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 to 4**

Mr. Dy. Speaker:- I shall now put Clauses to vote.

There are no amendments to Clauses 2 to 4.

The Question is:

Clauses 2 to 4 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

## CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Dy. Speaker:- The question is:

Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Dharma Rao:- Sir, I beg to move:

The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 1994 be passed.

Mr. Dy. Speaker:- The question is:

The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 1994 be passed.

(Pause)

The motion was adopted and The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 1994 was passed.

## THE TELUGU UNIVERSITY (AMENDMENT) BILL, 1994
## (L.A. BILL No. 11 of 1994).

Sri A. Dharma Rao:- Sir, I beg to move:

"The Telugu University (Amendment) Bill, 1994, be taken into consideration."

Mr. Dy. Speaker:- Motion moved.

శ్రీ డి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం):- ఇటీవల చట్టసభలో చట్టాలను గురించి మాట్లాడడానికి శ్రద్ధ తీసుకోకపోవడం జరుగుచున్నది. ఎందుకంటే ఆర్డినెన్సులు తీసుకువస్తున్నారు. నేడు సుమారు 3 చట్టాల గురించి మాట్లాడవలసి ఉంటే, మున్సిపల్‌వి రెండు, తెలుగు యూనివర్సిటీమీద తీసుకువచ్చిన ఈ ప్రొ ఛాన్సిలర్‌ది ఒక ఆర్డినెన్స్ తీసుకురావడం తమదృష్టికి తీసుకువస్తున్నాను. ఏదయినా అవసరం అనుకున్నప్పుడు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావచ్చు. చట్టసభ ఉండగా ప్రతీదానికీ చిన్నదానికీ పెద్దదానికీ ఆర్డినెన్సులు తీసుకువచ్చే విధానానికి స్వస్థి చెబితే బాగుంటుందని తమద్వారా కోరుతున్నాను. ఈ చట్టంలో చూస్తూ ఉంటే ప్రొ ఛాన్సిలర్‌కోసం ఒక పొలిటికల్ పోస్ట్ క్రియేట్ చేయడానికి ఆదరాబాదరాగా ఒక ఆర్డినెన్స్ తెచ్చారేమో అనే అభిప్రాయం కలుగుతుందని తమద్వారా రోశయ్యగార్కి తెలియజేస్తున్నాను. చట్టంలో ప్రొ ఛాన్సిలర్‌పోస్ట్ క్రియేట్ చేస్తున్నారని వ్రాశారు. కాని దానికి ఏ పద్ధతిని అడాప్ట్ చేస్తారో ఎక్కడా నిర్దేశించలేదు. దీనిని పొలిటికల్‌పోస్ట్‌గా క్రియేట్ చేద్దామనే ఉద్దేశ్యంతో

ఆదరాబాదరాగా చేసినదేతప్ప వేరేది కాదు. అనేక విషయాలలో ఒక ప్యానల్‌ని ప్రిన్సిపల్ సెక్రటరీ లెవెల్‌లో తయారుచేయడం జరుగుతుంది. 1985లో తెలుగు యూనివర్సిటీని ఎందుకు స్థాపించారంటే లిటరేచర్‌లో, ఫైన్‌ఆర్ట్సులో, కల్చర్‌లో చక్కని రేసర్చ్ చేద్దామనే ఉద్దేశ్యంతో జరిగింది. ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారు ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ గాని తదితరులతో ఒక ప్యానల్ తయారుచేసి అది ఛాన్సిలర్‌కి పంపించి అందులో ఏదో పేరు తీసుకుంటే అప్పుడు అది పొలిటికల్ పోస్టింగ్ అనకుండా ఉండడానికి అవకాశం ఉంటుందికానీ, ఈ రోజు ప్రొసీజర్ లేకుండా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో ప్రొ ఛాన్సిలర్ ఎక్స్‌పెండిచర్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌తో చూపించారు. సుమారు రు. 4,50,000/- ఖర్చు అవుతుందని అన్నారు. ఈనాడు తెలుగు యూనివర్సిటీకి ఇచ్చే ఫండ్స్ చాలా తక్కువ. కానీ ప్రొ ఛాన్సిలర్‌కి రు. 4,60,000/-లు ఎస్టిమేట్‌చేస్తే అది కూడా ఒక ప్రొసీజర్ ఎనాక్ట్‌మెంట్ లేకుండా కేవలం ఆదరాబాదరాగా ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఈ పోస్టుని ఒక పొలిటికల్ పోస్టు క్రింద ఇచ్చి ఎవరినయినా శాటిస్‌ఫై చేద్దామనే ఉద్దేశ్యంతో ఈ రోజు ప్రభుత్వం నుండి ఇలా రావడం సరయింది కాదని తెలియజేస్తున్నాను. ఈ పోస్టు ఒక ప్రొసీజర్ ప్రకారం జరగాలనీ కోరుతూ తెలుగుయూనివర్సిటీకి ఎంత ఇస్తున్నారు అనేది మాకు తెలియచేసి అందులో ఈ ప్రొ ఛాన్సిలర్‌కి అయ్యే ఖర్చు దాదాపు రు. 4,60,000/-ల ఖర్చు చెప్పినప్పుడు, మిగతా వాటికి అంటే ఈ ఫైన్‌ఆర్ట్సు, కల్చర్, లిటరరీ రీసర్చులకు నిధులు ఉన్నాయి లేదా అనే విషయం తేల్చుకోవాలనీ, ఏది ఏమయినప్పటికీ ప్రతీదీ ఆర్డినెన్స్ అనేది సరయినది కాదని అంటున్నాను. ఈ రోజు సభలో రీప్లేస్‌మెంట్ ఆఫ్ ఆర్డినెన్స్ మీద ఎవరూ శ్రద్ధ చూపడం లేదు. ఎందుకంటే డెసిషన్ అయిపోయింది. ఇటువంటి పరిస్థితిలో అభిప్రాయాలు చెప్పినా ఏమీ జరగదు. అందువల్ల చెప్పడం కూడా వృధా అవుతుంది. ఈ రోజు శాసనసభలో చట్టాల క్రింద ఇచ్చిన సమయం చాలా తక్కువని ఇది అన్‌హెల్దీ థింగ్ అని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.బి. చౌహాన్:- అధ్యక్షా, ఈ బిల్లు చూస్తే చిన్నగా ఉంది. దీని వెనకాల ఉన్న ఉద్దేశ్యం సదుద్దేశ్యం కాదు. దురుద్దేశ్యము. దీనిలో ప్రొ ఛాన్సిలరర్ అని పెట్టారు. గతంలో కౌన్సిల్ ఉండేది. నిరుద్యోగులెందరికో అందులో ఉద్యోగాలు కల్పించే వారు. ఇప్పుడు అనేక కార్పొరేషన్లు ఉన్నాయి అలాంటివాటిలో కల్పించవచ్చు. అసలు ఇందులో హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీనా లేదా రీడర్‌నా లేదా ప్రొఫెసర్‌నా లేదా వైస్ ఛాన్సిలర్‌నా ఎవరిని ప్రో వైస్-ఛాన్సిలర్‌గా పెట్టాలనేది ఈ బిల్లులో తెల్పబడలేదు. ప్రభుత్వం ప్రో వైస్-ఛాన్సిలర్‌ని పెట్టాల్సిన ఉద్దేశ్యం ఏమిటో ఈ బిల్లులో తెలపలేదు. 4.50 సా.
తెలుగు భాషా, సంస్కృతి, సాహిత్యం మరియు లలిత కళలు మొదలైన వాటన్నిటికి పరిశోధనా కేంద్రంగా ఈ తెలుగు విశ్వవిద్యాలయాన్ని తీర్చి దిద్దడానికా లేక ఏ రాజకీయ నాయకుడికో లేదా పాలకపక్షం యొక్క ఏజంటుకో, ముఖ్యమంత్రి ఏజంటుకో, లేక హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రియొక్క బంధువుకో, లేక కార్యకర్తలను ఇరికించడానికి అనే ఉద్దేశ్యంతో ఇది పెట్టబడినది. కాబట్టి దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను. మీరు అలా కాక, ప్రొఫెసర్‌నో, లేక రీడర్‌నో, లేక ఉన్నతమైన పదవిలో ఉన్న హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీనో, అటువంటి వారిని ప్రో ఛాన్సిలర్‌గా నియమిస్తామని దీంట్లో అమెండ్‌మెంటు తీసుకువస్తే బలపరుస్తాము. అప్పుడు మాకు ఎటువంటి అభ్యంతరము లేదు. కానీ మీరు చాప క్రింద నీరులాగా పెట్టారు. ఒకటిచూపి ఇంకొకటి పెట్టారు. కాబట్టి నేను దీనిని బల పరచలేక పోతున్నాను.

శ్రీ కె. రాజగోపాల్.— అధ్యక్షా, ఏదైనా బిల్లు యూనివర్సిటీ అభివృద్ధికి వీలుపడే విధంగా ఉపయోగపడగా బిల్లుని పెడతారని ఆశిస్తాము, కానీ ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పటినుంచో ఆర్డినెన్స్ ద్వారా విద్యాలయాలలో, విద్యాసంస్థలలో రాజకీయ పునరావాసం కల్పించడానికి అనేక రకాలుగా ఆర్డినెన్స్‌లు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం పాలక ఏజంటులుగా ఉన్నవారిని వైస్ ఛాన్సలర్లుగా నియమించడం చేస్తున్నారు. అసలు ఇక్కడ వైస్ ఛాన్సలర్‌ని పెట్టవలసిన అవసరమే లేదు. ఎందుకు పెడుతున్నారంటే తెలుగు విశ్వవిద్యాలయంలో కూడా పాలకపక్షం అనుకూల వ్యక్తులను, రాజకీయ పునరావాసం కల్పించుకోవడానికే తప్ప వాస్తవంగా తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికిగానీ, తెలుగు సంస్కృతి, కళల అభివృద్ధికి ఉపయోగపడదు అధ్యక్షా. మీరు చిత్తశుద్ధి ఉంటే ఈ వైస్ ఛాన్సలర్‌ని అపాయింటుచేసే ముందు ఏదు తెలుగు ప్రొఫెసర్‌ని నియామకం చేస్తారా, లేక యూనివర్సిటీలో పనిచేసే డిపార్టుమెంట్ సీనియర్ ప్రొఫెసర్ని నియామకం చేస్తారా అన్నది ఎక్కడా మెన్షన్ చేయలేదు. కేవలం ఇది విద్యావంతులకు కాకుండా, విద్యలో ఆసక్తి కలవారికి కాకుండా, సాహిత్యంలో ఆసక్తికల వారికి కాకుండా రాజకీయ నాయకులకు, మీ కాంగ్రెస్‌పార్టీ ఏజంట్లను, పెట్టడానికి ఈ బిల్లు ఉపయోగపడేట్లు పెట్టారు, తప్ప వాస్తవంగా తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఉపయోగపడేట్లు కాదు. కాబట్టి మా పార్టీ తరఫున వ్యక్తిగతంగా ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాను. వైస్ ఛాన్సలర్‌ని నియమించే ముందు ఆ యూనివర్సిటీలో విద్యావంతులనో సీనియర్ ప్రొఫెసర్‌నో పెడితే బాగుంటుంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:— ఈనాడు ప్రవేశపెట్టిన ఈ బిల్లుగురించి మాట్లాడే ఓప్పుడు ఒక విషయం గురించి చెప్పాలని మీ దగ్గర అనుమతి తీసుకొన్నానని మీకు తెలుసు. సంగీతానికి రాళ్లు కరుగుతాయి అంటారు మనవాళ్లు. కానీ సంగీతానికి రాళ్లు కరిగినాయో లేదో నాకు తెలీదు కాని సంగీతం అంటే మనస్సు ఉన్న ప్రతి మనిషి ఆనందిస్తాడు సంగీతానికి హృదయాన్ని కదిలించే శక్తి, స్పందించే శక్తి ఉంటుందని అనుకొంటున్నాను అందుకోసమే ఈనాడు ఈ ప్రభుత్వం ఒక మహా కళాకారుని ఒక తెలుగువాడిని ఈ దేశంలోనే కాదు దేశ దేశాలలో పేరు ప్రఖ్యాతులు కలిగిన వారిని ప్రపంచంలోనే సంగీతం అంటే ఏమిటో గాని మాధుర్యం ఏమిటో అది మనుషులను ఎలా కదిలించగలదో అటువంటి సంగీత విద్వాంసుని గుర్తించి శ్రీ బాలమురళీకృష్ణగారిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం జరిగింది ఆ విధంగా గుర్తించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని గుర్తు చేస్తున్నాను. ప్రతి విషయంలోనూ విమర్శించడమే కాదు. మంచిని గుర్తించి నాలుగు మంచి మాటలు చెప్పండయ్యా. ఈ ప్రభుత్వం కొన్ని మంచి పనులు చేస్తుంది మంచి పనులతో యావత్ భారతదేశం పులకించినటువంటిది, అందరికీ సంతోషంగా ఉన్నటువంటి శ్రీ బాలమురళీ కృష్ణగారిని గుర్తుచేయడంకోసం ఈ ప్రభుత్వాన్ని అభినందించడం కోసం నేను చెపుతున్నాను. ఈ బిల్లు ప్రవేశపెట్టాలని ఒక మంచి ఆలోచన చేసినప్పుడు, ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారు శ్రీ బాలమురళీ కృష్ణని నియమించడానికి ఆలోచించిన క్యాబినేట్ మంత్రులను, ప్రభుత్వాన్ని మరొకసారి అభినందిస్తూ, ప్రతి కళాకారుని గుర్తించేటటువంటి భాగ్యము, ప్రతి కళాకారునికి సముచిత మైన స్థానాన్ని ఇచ్చే ఒక విధమైన ఆదర్శం ఈ ప్రభుత్వానికి ఉన్నందుకు దీంట్లో కూడా చిత్తశుద్ధి ఉన్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఈ రోజు ఈ బిల్లుపై ఆర్డినెన్స్ ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఏదైనా ఒక ఎమర్జన్సీ పరిస్థితిలో రాష్ట్రంలో ఏదో ఒక విప్లవం జరుగుతుంటే ఆర్డినెన్స్ ప్రభుత్వానికి రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కు. ఆ ఆర్డినెన్స్‌ని ప్రభుత్వం అప్పుడు ఉపయోగించాలి అన్నది గుర్తించండి. ఒక మనిషిని నామినేట్ చేయడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం అన్నది ప్రభుత్వం తాలూకు విధానాన్ని తెలియజేస్తున్నది. దీనికి ఆర్డినెన్స్ ఇవ్వవలసిన పని లేదు. ఇలా ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇచ్చింది అంటే విధానం చాలా లోపభూయిష్టం అని మనవిచేస్తున్నాను. ఈ రోజు తెలుగు భాషా, సంస్కృతి, సాహిత్యం మొదలైన వాటికి పోషణ కల్పిస్తామని అంటున్నారు కానీ ఈ రాష్ట్రంలో తెలుగు భాషకి ఏ విధమైన పోషణ జరుగుతోంది. అసలు మన తెలుగుభాషకి ఏ విధమైన ప్రాచుర్యం ఉంది అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇవన్నీ కూడా ఆలోచించకుండా ఒకపోస్టుని క్రియేట్ చేయాలని చెప్పి ఛాన్సలర్‌చేత నామినేట్ చేయించుకొనే విధంగా ఒక సెక్షన్ పెట్టి ఒక మనిషిని రీ ఎంప్లాయి చేసుకోడానికి తప్ప వాస్తవంగా దీనికి ఉపయోగం ఉండదు. ఎందుకంటే 1985వ సంవత్సరంలో మనం ఒక యాక్టు పెట్టుకొన్నాము. ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయినది. ఇంతకు ముందు లేనటువంటి ఆలోచన ఒక వ్యక్తికి రీ ఎంప్లాయి చేయడానికే పెట్టుకొంటే దానికి ఆర్డినెన్స్ ఇవ్వవలసిన పని లేదు. అసలు ప్రోఛాన్సలర్‌ని ఛాన్సలర్ నియమించాలని అన్నారు కానీ ఎటువంటి వారిని నియామకం చేయాలి ఆ స్థానములో ఎకడమీషియన్ ఉండాలా, ఇంకొకరు ఉండాలా అన్న రూల్స్ అవి పెట్టుకోకుండా రెండు సెంటెన్సులలో ఛాన్సలర్ నామినేట్ చేస్తారు ప్రో ఛాన్సలర్‌ని అన్నారు, ఇది పూర్తిగా భిన్నముగా ఉంది దీనిని వ్యతిరేకిస్తున్నాము. ఇది మొత్తం లోపభూయిష్టంగా ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారంటే మాకు అపారమైన గౌరవం. అభిమానం ఉంది. తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాషను అభివృద్ధిపరచడానికి మా విఠల్‌రెడ్డిగారు, రాఘవరెడ్డిగారు శాసనసభలోనూ బయట తెలుగు భాషను అన్ని రంగాలలో వ్యాప్తిచేయడానికి అదేవిధంగా తెలుగు భాషా ప్రాంతములు అభివృద్ధి చేయడానికి ఏర్పాటు చేసినట్లు గతములో అన్నారు. ఈ రోజు గౌరవనీయ శాసనసభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారిగారు మాట్లాడుతూ సంగీతంకి హృదయాలు కరుగుతాయి అన్నారు హృదయాలు కరుగుతాయి, చింతకాయలు రాలుతాయి అని చెపుతున్నాను. సంగీతానికి ప్రాధాన్యం ఇస్తున్నారా? లేక తెలుగు భాషకి ప్రాధాన్యం ఇస్తున్నారా? ఏదో ఒక కాలేజీలో ఒక సెక్షన్ పెంచాలన్నా, నాలుగు సీట్లు పెంచమన్నా డబ్బులు లేవని ప్రభుత్వంపై అదనపు భారం పడుతోందని ప్రతిరోజూ గౌరవనీయ రోశయ్యగారు మనలను దబాయించుతారు. ఈ పరిస్థితిలో నాలుగు లక్షల అరవైవేలు పెట్టి మళ్లీ ఒక ప్రో ఛాన్సలర్ ఎందుకు? అసలు వైస్-ఛాన్సలర్, సిబ్బందికే పని లేదు. అలాంటి పరిస్థితిలో ఒక ప్రో ఛాన్సలర్‌ని పెట్టి - మాకు బాలమురళీ కృష్ణగారంటే గౌరవం ఉంది. వారికి పదవి ఇచ్చినందుకు మాకు అభ్యంతరం కాదు, ప్రభుత్వంపై అదనపు భారం పడుతుంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, ఏదో ప్రభుత్వాన్ని విమర్శించాలి కాబట్టి ప్రతి విషయాన్ని విమర్శించే వారు వేరే ఒక పార్టీవారు ఉంటారు కానీ భారతీయ

జనతాపార్టీ, కమలం గుర్తు పెట్టుకొని, అందులోనూ హిందూదేశంపై ఎంతో నమ్మకం ఉండి. అటువంటి భావాలు కలిగిన మీరు ఒక సంగీత విద్వాంసుని విమర్శించుతారా; ఇది బాగా లేదు అధ్యక్షా, అభినందించుతారు అనుకొంటే మీరు ఇట్లా మాట్లాడుతున్నారు. నాకు అర్థం కావడం లేదు. దయచేసి అట్లా మాట్లాడవద్దు అని కోరుతున్నాను.

5.00 సా. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మూతి వుండుకు చమురు లేదు ఇంట్ల కొట్టములో 7 దివిటీలు అన్నట్లు అసలు మనకు డబ్బులు లేవు అంటూ పద్దాక చెపుతూ, ఛాన్సలర్ వుండగా యింకో ప్రో ఛాన్సలర్ ఎందుకు? అసలు మీరు అంతా ఎందుకు బల పరుస్తున్నారు? అసలు ఛాన్సలర్ లేకపోతే వి.సి. వుంటారు? మరి అతను వుండగా ఈ ప్రో ఛాన్సలర్ చేసేది ఏమిటి? గవర్నరు లేకుండా మనకు ఎప్పుడు వుంటుంది? గవర్నరు పడిపోవాలని అనుకోవాలా? ఆ ఆలోచన ఎందుకు రావాలి? అసలు మనం అర్థం చేసుకో వలసింది ఏమిటంటే అనవసరమైన ఖర్చులు పెట్టుకుని, అయ్యా మా దగ్గర డబ్బులు లేవు లేవని తిరిగేకంటే యిలాంటివి వద్దు అని మా అభిప్రాయము.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- ఇప్పుడు ప్రతి విషయానికి కూడా హౌస్‌కమిటీ వేయండి. ఆ ఎంక్వయిరీ వేయండని అంటున్నారు. మరి వారంటున్న వాటికి ఎన్ని లక్షలు ఖర్చవుతున్నాయి. మరి ప్రతిదానికీ, చీటికి మాటికీ న్యూస్ పేపర్స్ చూసి హౌస్ కమిటీలు వేయించుకుని చేస్తున్నారు. మరి దానికి, దాని సభ్యులకు ఎన్నెన్ని లక్షలు ఖర్చవుతున్నాయి. అదలా జరగగాలేనిది, ఒక కళాకారుని గౌరవించి, పెద్ద యూనివర్సిటీ బాగా జరగడానికి చేసిన దానికి విమర్శిస్తున్నారా? హౌస్ కమిటీలకు ఖర్చుయ్యేదానికన్నా దీనికి ఎక్కువ ఖర్చవుతుందా? ఒక తెలుగు కళాకారుణ్ణి, విద్వాంసుణ్ణి, సంగీత కళాకారుని గౌరవించడం సముచితమని నేను మరీమరీ చెపుతున్నాను. దయచేసి మీరన్న మాటలను విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంచి మంచి యూనివర్శిటీలకు ఛాన్సలర్స్ లేరు. ఆ సంగతి మీకు తెలుసు. ఈ కళాకారులను, కళాకారులుగా గుర్తించి వాళ్ళకు ఒక స్థానం యివ్వండి. దానికి నాకు అభ్యంతరం లేదు. కానీ ఈ ప్రో ఛాన్సలర్ అని ఎందుకు? ఎందుకు వచ్చిన బాధకానీ ఆ పేరులేకుండా మధ్య యిదెందుకు?

డా. టి. రాజేశ్వరరావు:- సార్, ఇప్పుడు బి.జె.పి. అంటే కమలం గుర్తండి. అంటే అది హిందూ ధర్మం గుర్తు అంటున్నారు. హిందూ ధర్మం గూర్చి రాజకుమారిగారు చెపుతున్నారు, నిజమే. అయితే హిందూ ధర్మం డబ్బులు దుబారా చేయమని ఎప్పుడూ చెప్పలేదే. లేకపోతే ఈ భారతదేశం అప్పులలో మునిగివున్నా ఇంకా విదేశాల నుంచి అప్పులు తీసుకువచ్చి, గ్యాట్‌లాంటి ఒప్పందాలపై సంతకాలు చెయ్యమని చెప్పలేదు. నేనదేది ఈ రకమైన దుబారా ఖర్చుకాకుండా బాలమురళీ కృష్ణగారికి గౌరవం ఆపాదించాలంటే ఏకంగా వి.సి.గా పెట్టండని. ఆ విధంగా మీ గౌరవాన్ని నిరూపించుకోండి. అందుకు మీకు అవకాశమూ ఉంది, మీ రూల్స్‌కూడా పర్మిట్ చేస్తాయి. అలా కాకుండా ఈ క్రొత్తగా ప్రో ఛాన్సలర్ ఎందుకు? రేపు పొద్దున్న మీరూ, మేమూ మనమందరం కలసి ఒక తీర్మానం చేద్దాం. ఏమిటంటే శాసనమండలి తీసుకురావాలని. ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకువచ్చి శాసనమండలి ప్రవేశపెట్టి దాంట్లో యిలాంటివారిని, అంటే రాజకీయ ఎంప్లాయిమెంట్‌కోసం

తీసుకురావడం, యిలాంటి చట్టాలు తీసుకురావడం, వంటివి చేస్తే బాగుంటుంది. అంతే గానీ అవసరం లేని చోట్ల యిలా చట్టాలు తీసుకురావడం, లేనిపోని ఖర్చులూ ఎందుకు? కనుక నేను ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ ప్రో ఛాన్స్‌లర్ పదవి అనవసరం. ఈ రాష్ట్రప్రభుత్వం మీద, రాష్ట్రబడ్జెటు మీద అదనపు భారం పెట్టకండి. కనుక ఇప్పటి కైనా ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి దీనిని ఉపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా, తెలుగు విశ్వవిద్యాలయం స్థాపన అన్నది ఈ రాష్ట్రంలో తెలుగు భాష, సంస్కృతీ ఔన్నత్యాలను పెంపొందించడానికి చేసుకున్నది. ఈ రోజు తెలుగుభాషలోనూ, తెలుగు సంస్కృతిలోనూ అత్యంత మాననీయుడైన వ్యక్తిని ఇక్కడ మనం నియామకం చేయడంకోసం ఖచ్చితంగా ఈ అమెండ్‌మెంట్ అవసరం. ఒకప్పుడు తెలుగుపేరుతో, తెలుగు కళల పేరుతో, తను ఒక కళాపోషకుడనని ప్రచారం చేసుకున్న వ్యక్తిని పెద్దమనిషిని అధికారపీఠం ఎక్కిస్తే, అతను ఈ రాష్ట్రాన్ని తెలుగునూ, దాని సంస్కృతినీ భ్రష్టు పట్టించారు. అది మనమందరం చూశాం. అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండటం కోసం నిజంగా తెలుగు సంస్కృతికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తిని తెలుగు ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా వన్నెకెక్కిస్తున్నటువంటి శక్తి, యుక్తిగల వ్యక్తిని నియమించడం కోసం ఈ సవరణ అవసరం అయింది. కనుక నేను దీనిని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. అందుకోసం మనం యింకా ఎన్నో సవరణలు చేయవలసి వుంది. వారిని ఈ విధంగా నియామకం చేయవలసిన అవసరం ఉందని మరోసారి సంపూర్ణంగా నేను నా ఆమోదాన్ని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఇప్పుడు జానీగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. కానీ ఇక్కడ వచ్చిన చిక్కు ఏమంటే తండ్రికి తద్దినం పెట్టనివాడు పిన తండ్రికి పిండప్రధానం చేసినట్లుంది పరిస్థితి. ఇక్కడ శాసనసభలో తెలుగును అమలు జరపలేకపోతున్నాము. మన ఆంధ్రదేశంలో తెలుగును అమలుజరపలేకపోతున్నాం. అలాంటి దుర్దశ మనది. ఇక తెలుగు సంస్కృతి, భాష గూర్చి పదేపదే ఉపన్యాసాలు చెబితేనూ, యిలా ప్రో ఛాన్స్‌లర్‌ను పెడితేనూ తెలుగు అమలు అవుతుందా? లేకపోతే లేదా? ఏదైనా చెప్పినా దానికో అర్థంపర్థం ఉండాలి. దయచేసి మొట్టమొదట తెలుగుమీద, దాని సంస్కృతిమీద, భాషమీద ఏమాత్రం గౌరవం ఉన్నా ఈ శాసనసభలో తెలుగు తప్పయింకోటి ఉండరాదని ఒక నిర్ణయాన్ని తీసుకుంటే నేను చాలా సంతోషిస్తాను. కానీ తెలుగు యూనివర్శిటీకి ప్రో ఛాన్స్‌లర్‌ను తెచ్చిపెడితే తప్ప సాగదంటే బాగులేదు. అతనిని ఛాన్స్‌లర్‌ను చేయండి. మరీ సంతోషం. ఇంకోటి ఇంకోటి ఎందుకు? ఏ సందర్భంలో అయినా ఛాన్స్‌లర్‌కు కాలూ చేయీ పడిపోతే అనే విధంగా మీరు చేసే దానికి అర్థం వస్తున్నది. మీరు చేసేది శుభం కోరరా అంటే, ఇంకోటి కోరినట్లున్నది పరిస్థితి. అందుకని మనం మొట్టమొదట తెలుగును ప్రతిష్ఠించదలచుకుంటే ఈ శాసనసభలో దానిని వాడుదాము. ఆంధ్రదేశంలో అమలు జరుపుదాము. ప్రతి సంవత్సరం ఉగాదినాడు తెలుగుకు ప్రాధాన్యం యిచ్చి, కార్యక్రమాలు నిర్వహించి మరునాడు దానిని మరచిపోయే తీరుచేయకండి. ప్రస్తుతం మనం తెలుగు అంటూ ఇంగ్లీషును వాడటంతోనే సరిపుచ్చడం జరుగుతోంది. దానిని మాని వేయండి. మీరు చెప్పే సమాధానం ఎలా వుందంటే తెలుగు, తెలుగు అంటూ, చేపలకూ

బ్రాహ్మలకూ ముడిపెట్టినట్లు వుంది. (చేపలకూ బ్రాహ్మలకూ పొత్తుపెట్టినట్లు వుంది.)

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, కనీసం సవరణ చేసిన తరువాత కాకపోయినా రాజకుమారిగారు ఇచ్చిన ఉపన్యాసం విన్న తరువాతనయినా, ఈ ఆర్డినెన్స్‌లో సుప్రసిద్ధ కర్నాటక సంగీత వాగ్గేయకారుడు అయిన శ్రీ బాలమురళీకృష్ణగారిని అప్పాయింట్ చేశారన్న తరువాత రాఘవరెడ్డిగారు లేస్తే, నేను ఆయన తను కూడా కళాకారుడే గనుక లేచి మనకు సపోర్టు చేస్తారని అనుకున్నాను. తీరా చూస్తే ఈయన చేపలకూ బ్రాహ్మలకూ పొత్తు పెడుతున్నారు. ఇంకా ఎలాగండీ?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- ఇక్కడ చట్టపరంగా మనం ఈ విషయాన్ని ఎంతగా ఎలా చర్చించినా ఫరవాలేదు. కానీ మన తెలుగువాడైన బాలమురళీకృష్ణ వంటి గొప్ప విద్వాంసుణ్ణి గూర్చి ఇక్కడ యిలా హేళన చేయడం ఎంతమాత్రం అంగీకారం కాదు. అసలు మన వారి గొప్పతనం గూర్చి మనకు తెలియదు. ఇతరులకు తెలుస్తుంది. నా కళ్ళారా చూసిన ఒక సంఘటనను గూర్చి చెపుతాను. 1969 ఆ ప్రాంతంలో శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నరోజుల్లో లతామంగేష్కర్‌గారి తండ్రిగారియొక్క సంస్మరణార్థం ఇక్కడ హైదరాబాదులో నారాయణగూడాలో వున్న వెంకటేశ్వర థియేటర్‌లో
5.10 సా. ఒక ప్రోగ్రాం పెట్టారు. ఆ రోజు లతామంగేష్కర్ ఫ్యామిలీ సిష్టర్సు, బ్రదర్సు అందరు కూడా వచ్చినారు. దీనానాథ్ మంగేష్కర్ ఆమె తండ్రి వర్ధంతి ఏదో పెట్టినారు. ఆరోజు బాల మురళీకృష్ణయొక్క గాత్రి కచేరీ అవుతున్నప్పుడు లతామంగేష్కర్ వాళ్ళ సిష్టర్సు అందరూ కూడా చూస్తున్నారు. నేను క్లోజ్‌గా అబ్జర్వు చేస్తున్నాను. ఇతడు ఒక తెలుగు వాడు కదా, లతామంగేష్కర్ ఆల్ ఇండియా ఆర్టిస్టు. గొప్ప ఆర్టిస్టు ప్రపంచం అంతా పేరు ఉంది. ఆమెయొక్క ఉద్దేశ్యంలో బాలమురళీకృష్ణగారి విషయంపై ఏవిధమైన గౌరవం ఉందని క్లోజ్‌గా అబ్జర్వు చేస్తూ ఉంటే ఆయన గాత్రం పాడుతున్నారు. ఒక నాగుపాము ఎలా అయితే బూర ఊదితే తలవూపుతూ అలాగే ఇది అయి పోతుంటే ఆ విధంగా ఆ పాటలో నిమగ్నమై అర్థనిమీలిత నేత్రాలతో, ఆయన బ్రహ్మాండంగా గాత్రం చేస్తూ ఉంటే ప్రపంచాన్నే మరచిపోయింది. నాకు అప్పుడు అనిపించింది. అసలు మన తెలుగువాడు ఇంత గొప్పవారు, మనకు తెలుగులో ఇంత గొప్పవారు ఉన్నారా అని నాకు అనిపించింది. అటువంటి మహానాయకుడికి ఇవాళ ఒక గౌరవం రాష్ట్రం చేస్తే సంతోషించాలి తప్ప ఆయన పేరు తీసుకొచ్చి మరొక దానితో ముడిపెట్టి మాట్లాడడం చేయవద్దు. కావాలంటే మీరు చట్టప్రకారంగా ఉంటే విమర్శలు You have got a right to criticise the Bill but not the person.

(అంతరాయం)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, బాలమురళీకృష్ణ అంటే అభిమానం లేదు అని కాని లేకపోతే వారికి గాత్రం లేదు కళ గానం రాదు అని కానీ నేను ఎక్కడ చెప్పలేదు. తప్పనిసరిగా గౌరవించాలి ఆస్థాన కళాకారుడిగా పెట్టండి. లేకపోతే వైస్-ఛాన్సలర్‌గా పెట్టండి. అసలు ఛాన్సలర్‌గా పెట్టండి ఇవి అన్నీ చెపితే మీరు ప్రో ఛాన్సలర్‌గా పెడితే గౌరవం ఉన్నట్లు లేకపోతే బాలమురళీకృష్ణ అంటే మాకు వ్యతిరేకం ఉన్నట్లు మీరు చెబితే

ఎట్లా అండీ· బాలమురళీ కృష్ణ గానంలో ఎలాంటి సందేహం లేదు· ప్రభాకరరావుగారి కంటే కొంచెము ఎక్కువగానే గౌరవం, అభిమానం, వారు అంటే సద్భావం ఉంది· వారు మంచి కళాకారుడు అని ప్రఖ్యాతి ఉంది· ఆంధ్రదేశం అంతా ఎరుగుదురు· గౌరవం కొరకు ఆస్థాన కళాకారుడిగా పెట్టండి, కాకపోతే వైస్ ఛాన్సలర్‌గా పెడితే బాగుంటుంది· ఆ విధంగా లలితకళలను నేర్పుతారు· ఇంకా ఎక్కువగా ఉపయోగంగా ఉంటుంది· అట్లాంటి కళాకారులను అందరం ఆహ్వానిస్తాం·

డా· టి· రాజేశ్వరరావు:– అధ్యక్షా, ఈ మధ్యన ప్రభుత్వానికి బాలమురళీకృష్ణగారి మీద గౌరవం అభిమానం పెరిగింది· మాకు చాల కాలం నుంచి గౌరవం ఉంది· వారి ప్రతి కార్యక్రమం టి వి·లో రవీంద్రభారతిలో మేము చూస్తూ ఉంటాము· వారిమీద అభిమానం లేదని, వారిమీద గౌరవం లేదు· అట్లాంటి అపవాదులు మాత్రం మొట్టిపెట్టడం ఇది మంచి పద్ధతి కాదు· పెద్దలు శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు మామీద లేనిపోని అపవాదు పెట్టడం మంచిది కాదు అని మీద్వారా మనవిచేస్తున్నాను·

డా టి· వెంకయ్య:– అధ్యక్షా, తెలుగు యూనివర్శిటీ మీద ప్రవేశపెట్టిన అటువంటి బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ అసలు చాలామందికి మంగళంపల్లి బాల మురళీకృష్ణ గురించి అట్టే తెలియకపోవడం అనేది ఒక విశేషం· రెండవది ··

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు పేరు పెట్టి ఎవరిని అనలేదే· దయచేసి కూర్చోండి·

డా· టి· వెంకయ్య:– అధ్యక్షా, మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు ఆంధ్ర దేశంలో పుట్టి పెరిగినా ఔటుస్టాండింగు మెరిట్సు సంపాదించి సంగీతంలో ఆయనను దాదాపు ఈ రాష్ట్రంలో వారితో కంపీట్ చేసేటటువంటి వారు లేరు· దురదృష్టవశాత్తు ఆంధ్రదేశం ఆయనను మర్యాద ఎప్పుడు చేయకపోతే మద్రాసు పోయి సాహిత్యాన్ని, సంగీతాన్ని పుణికి పుచ్చుకొని, మద్రాసురాష్ట్రంలో ఉన్నందువల్ల, తమిళనాడు ప్రభుత్వం వారు, వారికి తగినటువంటి స్థానం కల్పించి, ఆయన పెద్ద పండితులనుచేసి స్థానం పొందేలా చేశారు· సంగీత విద్వాంసుడుగా చేశారు· అటువంటి మహా విద్య కల్గిన వారిని ప్రో ఛాన్సలర్‌గా ఏర్పాటు చేసుకుంటూ ఉంటే, అన్నిటికీ తెలుగు, తెలుగు కలిపి తెలుగు వారుణవాహిని, తెలుగు మహిళా ప్రాంగణం, తెలుగు యూనివర్శిటీ పెడితే ఎవరూ క్వొశ్చన్ చేయలేదు· బాలమురళీకృష్ణ ఔటుస్టాండింగు మెరిట్సు ఉన్నాయి కాబట్టి తగినటువంటి స్థానం ఇవ్వాలి· ఆ పెద్ద మనిషిని గుర్తించాలనే ఉద్దేశ్యంతోటే మరి శ్రీ విజయభాస్కర రెడ్డిగారు·······

(అంతరాయం)

డా· టి· వెంకయ్య:– అధ్యక్షా, పెద్దలు శ్రీ ఎన్·టి· రామారావుగారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఈయన పెద్ద కళాకారుడు అయి ఉండి కూడా బాలమురళీ కృష్ణగారిని మర్యాద చేయలేనటువంటి దుస్థితిలో ఉన్న సమయంలో 7 సంవత్సరాలు ఈ రాష్ట్రంలో తెలుగు, తెలుగు చెప్పిన పెద్దమనిషి· తమిళనాడు ప్రభుత్వం ఆయనకు మర్యాద ఇస్తే, ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు వారియొక్క గొప్పతనాన్ని

గుర్తించి బాలమురళీ కృష్ణగారిని ప్రో ఛాన్సలర్‌గా చేయడానికి ఏర్పాటుచేసి ఒక బిల్లు తీసుకొస్తే దానిని విమర్శించే దౌర్భాగ్యం మన అసెంబ్లీలో కనపడింది అంటే చాలా విచారించ వలసి ఉన్నది. కాబట్టి దీనిని హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె. ఎర్రన్నాయుడు – అధ్యక్షా, ఈ రోజు గౌరవసభ్యులు ఎవరు మాట్లాడినా మిత్రపక్షాలనుంచి కాని తెలుగుదేశం పార్టీ నుంచి కాని బాలమురళీ కృష్ణగారినెవరూ తీసుకునాలేదు. అతనంటే వారికంటే అపారమైన గౌరవం మాకు కూడా ఉంది. అతని తాలూకు అన్ని విషయాలు తెలుసు. నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను ఒకవేళ బాలమురళీ కృష్ణగారిమీద కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానికి అభిమానం ఉంటే In the absence of the Chancellor or during the Chancellor's inability to act... వైస్-ఛాన్సలర్ చేయండి. అందరం గౌరవిస్తున్నాము కాబట్టి ఇక్కడ ఒక వ్యక్తి గురించి మేము మాట్లాడలేదు. ప్రభాకరరావుగారు అపార్థం చేసుకొన్నారు. మేము కూడా వారిని గౌరవిస్తున్నాము. మేము ఆర్డినెన్సుమీద మాట్లాడాము తప్ప బాలమురళీ కృష్ణ మంచి వారు కాదు అతనికి ఎందుకు అవసరం అనేది ఇక్కడ చర్చ కాదు. కాబట్టి మీరు చేసేది ఏదో వైస్-ఛాన్సలర్ చేయండి అంత గౌరవం ఉంటే, కాని ఓన్లీ రీఎంప్లాయిమెంటు గురించి ఈ ఆర్డినెన్సు తప్ప ఇంకోటి కాదు మేము ఇక్కడ వ్యక్తి గురించి కాదు మాట్లాడింది అని క్లారిఫికేషన్ ఇస్తున్నాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా! శ్రీ రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ ఉంటే నిజంగా చాలా సంతోషం నాకు. ఎందుకంటే ఈ బిల్లులో ఎవరైతే అవమానం పొంది ఈ రాష్ట్రంనుంచి 7 సంవత్సరాలు పాటు కాలుపెట్టను ఈ రాష్ట్రంలో అన్నటువంటి వ్యక్తి, తెలుగుభాషకు, తెలుగు సాహిత్యానికి తెలుగు కళలను రంగరించి మేళవించి వాటిని చురుకుగా ఇంకా ముందుకు అభివృద్ధిపథంలో తీసుకుపోవాలనే తపనతో తృష్ణతో, కోరికతో ఈనాడు రాష్ట్రప్రభుత్వం ప్రో ఛాన్సలర్ అనేటటువంటి పదవిని సృష్టించారు. ఈ ఆర్డినెన్స్
5.20 ద్వారా తెచ్చిపెట్టి అవమానం పొందినట్లు మాట్లాడినటువంటి సభ్యులందరికీ శ్రీ బాలమురళీ
సా. కృష్ణ అంటే చాలా గౌరవం ఉందనే విషయంలో నేను పరిపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఒక విషయం మనవిచేస్తాను. వాళ్ళ నాయకుడిగా భావించుకునే – తాత్కాలికంగా కాని ఇంతకు ముందు కాని ఇప్పుడు కాని కొత్తగా భావించే వ్యక్తికి ఆయనపట్ల గౌరవం లేదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకున్నప్పుడు రాష్ట్రప్రభుత్వం ఆయనను గౌరవించాలనే ఉద్దేశంతో ఈ ఆర్డినెన్సు తీసుకొని వచ్చింది. ఇప్పుడు దానిని చట్టరూపంగా తీసుకొని వచ్చింది. శ్రీ రాఘవరెడ్డిగారు బాధపడవలసిన అవసరం లేదు. శ్రీ రాఘవరెడ్డిగారు గొల్లసుద్దులలో చాలా ఎక్స్‌పర్టు. శ్రీ బాలమురళీకృష్ణగారికి గొల్లసుద్దులను కర్నాటక సాంప్రదాయం పక్కలో చెప్పడానికి ఏమైనా అవకాశం ఉంటుందేమో రీసెర్చి చేయమని తమ కోరికగా చెబుతానని మనవిచేస్తున్నాను.

(నవ్వులు)

తెలుగుభాష విషయానికి వచ్చినప్పుడు ఇంతకుముందు సుత్తుర్రు వెంకయ్యగారు చెప్పారు. కొన్నికొన్ని పదజాలాలు తెలుగువారికి అర్థం కాని పరిస్థితి వచ్చింది. శ్రీ కోనేరు రంగారావుగారు ఈ మధ్య హోంశాఖ స్వీకరించారు. నేను ఈ మధ్య ఒక బోర్డు చూసాను. వలయాధికారి కార్యాలయం అని పెట్టారు. నాకు అర్థం కాలేదు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఆఫీసుకు వలయాధికారి కార్యాలయం అట. సర్కిల్ అంటే వలయం అట. ఇన్స్పెక్టర్ అంటే అధికారియట. వలయాధికారి కార్యాలయం అట. ఆ పద్ధతులలో భాషా ప్రయోగంచేసి తెలుగును భ్రష్టు పట్టించారు. ఇప్పుడు వోర్ ఛాన్స్‌లర్‌గా ఇటువంటి అనుభవజ్ఞులైన వ్యక్తులు రావడంవల్ల తెలుగుభాషకు ప్రాగ్మటిక్ వ్యూ లో సల చక్కగా తీసుకొని పోవడానికి అవకాశం ఉంటుందనే భావంతో తీసుకొని వచ్చినదానిని గౌరవసభ్యులందరూ సమర్థించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు నా పేరు తీసుకొని వచ్చారు. ఒక విషయం మనవిచేయాలి. తెలుగుదేశం పార్టీవారికి గౌరవం లేదు. వారి పరిపాలన ఉన్న 7 సంవత్సరాల కాలం కాలుపెట్టనని అన్నారు కనుక ....

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- మీరు వకాలత్ తీసుకోవలసిన అవసరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పోనీ మీకు గౌరవం ఉంది. 5 సంవత్సరాలు అవుతున్నది మీరు అధికారంలోకి వచ్చి. ఇప్పుడు పోతూ పోతూ ఎందుకు ఆర్డినెన్సు తీసుకొని వచ్చారు?

Sri D.K. Samarasimha Reddy:- Very very pertinent point is raised, I agree. We have been struggling our best.. ఆయనకు తగిలిన దెబ్బ అటువంటిది. దానిని మాన్పడానికి ఇంతకాలం పట్టింది. ఆయనను ఒప్పించి ఇప్పుడు తీసుకొని రాగలిగాము అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వలయాధికారి అని పెట్టి, భూ రాజస్వమండలాధికారి అని పెట్టి ప్రజలకు తెలుగుమీద యావగింపు కలిగించాలని ప్రభుత్వం ఉద్దేశం. పర్యవేక్షణాధికారి అని అంటే ఏమైనా ఇబ్బంది వస్తుందా? రెవిన్యూ మండల అధికారిని భూ రాజస్వ మండల అధికారి అని అనవలసిన అవసరం ఉందా లేదా అని మొత్తం డిక్షనరీ వెతికి వెనుకటికాలం ఎప్పుడో భూ రాజస్వ అని ఉంది కనుక ఆ పేరు పెడతామని పెట్టారు. ప్రజలకు అర్థం కాని భాష పెట్టి ఈ తెలుగు వద్దు నాయనా అనిపిద్దామని కాకపోతే ఏమిటి?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- మేము పెట్టలేదు. మీ స్నేహితులు పెట్టారు ఆ పేర్లన్నీ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆ పెట్టినదానికి బాధ్యత ఎవరిది? ప్రభుత్వానిదా? దానిని ఇప్పటికైనా చెరిపించి పర్యవేక్షణాధికారి అని వ్రాయమనండి. సరిపోతుంది. అది వదలిపెట్టి వలయాధికారి అన్నారుకనుక ఆ తెలుగు మనకు అక్కరలేదు అనేట్లుపెడితే లాభంలేదు కదా.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నిజంగా తెలుగుభాషలో ఇంతకుముందు చేసిన ప్రయోగాలపట్ల ఉన్న బాధను నేను కూడా షేర్ చేసుకొంటున్నాను. తెలుగు మహిళా బిహార్ ప్రదేశమట. తెలుగు మహిళలే పోవాలా? ఇంకెవరూ లేరా? ఉర్దూ మహిళలు, వేరే మహిళలకు లేదా? ఈ భాషా ప్రయోగంతో తెలుగు భాషను భ్రష్టు పట్టించారు. మార్చమని ఇప్పుడు మీరు సలహా ఇచ్చారు. మేము కూడా పరిశీలన చేస్తూ ఉన్నాము. ఇప్పుడు కోనేరు రంగారావుగారు డెప్యూటీ చీఫ్ మినిస్టరుగా, హోంశాఖామాత్యులుగా ఉన్నారు. వారు తప్పకుండా వలయాధికారి విషయం కాని - రెవిన్యూ మినిస్టరుగా ఉన్న శ్రీ రామిరెడ్డి గారు భూ రాజస్వ మండల అధికారి విషయం కాని, ఇవన్నీ చాలా మార్పులు చేయవలసిన అవసరం ఉంది. మీరు జాగ్రత్తగా ఆలోచించి ఆ వైస్-ఛాన్సలర్‌గారికి సలహా ఇస్తే బాగుంటుంది. ఈ విషయం లోపల సంగీతం ధ్వనించేట్లు పెడదాము. గొల్లసుద్దులకు కర్నాటక సంగీతం ఇచ్చేట్లు చేద్దాము అని మనవిచేస్తున్నాను.

(నవ్వులు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధికారులు, ప్రభుత్వం అందరూ ఆలోచించి చేసినటువంటివి. బోర్డులు ఉంటే సమరసింహారెడ్డిగారు వాటిని వ్యతిరేకించవచ్చు కాని అపహాస్యం చేయడమనేది మంచిది కాదు. తెలుగు మహిళా బహార్ ప్రదేశం గురించి సమరసింహారెడ్డిగారు చెప్పారు. తెలుగు మహిళా బహార్ ప్రదేశంలోకి సమరసింహారెడ్డిగారు పోవద్దని మాత్రమే కాని హిందూమహిళా, ముస్లిం మహిళా అని కాదు. తెలుగు తల్లి అంటే సమరసింహారెడ్డిగారు దానికి వ్యతిరేకమా? మరాఠీ తల్లి, హిందూ తల్లి అని పెడదామనే ఉద్దేశమా? కొంచెము ఆలోచించండి. మీరు మంత్రిగారు. గత ప్రభుత్వం అధికారులతో చర్చించి చేసిన విషయాలను మీరు హాస్యాస్పదంగా తీసుకోవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- హాస్యం చేయడం కాదు. హాస్యం చేశారు. దానిని మారుద్దామని శ్రీ రాఘవరెడ్డిగారు వ్యక్తపరచిన అభిప్రాయంతో నేను కూడా జోడు కలుపుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, మేము ప్రొసీజరల్ యాక్టు కావాలని రిక్వెస్టు చేస్తున్నాము తప్ప బాలమురళీకృష్ణగారి గురించి కామెంటు చేయడం లేదు. ఎప్పుడైనా మనం ఒక ఎనాక్టుమెంటు పాస్ చేసేప్పుడు ప్రొసీజరు గురించి చూస్తాము కాని వ్యక్తులను చూడం. అటువంటిదానిలో శ్రీ సమరసింహారెడ్డిగారు మిస్‌ఇంటర్‌ప్రిటేషను చేస్తూ మమ్ములను ఎటాక్ చేయడం మంచిది కాదు. వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఎనాక్టుమెంటు పాస్ కాదు. ప్రజలను దృష్టిలో ఉంచుకొని చేస్తాము. అటువంటి పరిస్థితులలో ఈ విధంగా డ్రైవర్టు చేయడం బాగుండలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- అధ్యక్షా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఛాన్సలర్ నియామకం గురించి అమెండుమెంటు తీసుకొని వచ్చినప్పుడు ఇంతమంది - ప్రత్యేకంగా ప్రధాన ప్రతిపక్షం, దాని మిత్రపక్షాలు ఇంత పెద్ద రాద్ధాంతం చేయడం, ఇంత చర్చలు

చేయడం బాధాకరంగా ఉంది. పెద్దలు విఠల్‌రెడ్డిగారు కాని రాఘవరెడ్డిగారు కాని ఆయా సందర్భాలలో మాట్లాడినప్పుడు తెలుగు ప్రాధాన్యత గురించి చెబుతూ ఉంటారు. ఇక్కడ బాలమురళీకృష్ణగారి నియామకమా లేకపోతే ఇంకొకరి నియామకమా అనేది ప్రశ్న కాదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగు భాష గురించి, తెలుగు ఆత్మాభిమానం అని, తెలుగు బిడ్డ అని, తెలుగు గడ్డ అని – రకరకాలుగా ఎన్నోమాటలు మాట్లాడి రాజకీయంగా తెలుగు పదాన్ని అంత వాడుకున్నవారు కాని వారి మిత్రపక్షాలు కాని ఇంత రభస చేయవలసిన అవసరం లేదు. ఆ రోజులలో సలహాలు ఇవ్వడానికని ఈ రాష్ట్రంవారిని కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి పిలిపించుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ విషయం గుర్తు చేస్తున్నాను. ఇది ఎవరి నియామకమో గురించి కాదు. తెలుగు సంస్కృతి, తెలుగుభాషను మరచిపోకుండా రాబోయే యువతరానికి మార్గదర్శకత్వంగా ఉండేవిధంగా ఈ బిల్లులో అమెండుమెంటు చేయడం జరిగిందనే మాట అందరూ ఒప్పుకోవాలి. దీనిలో ఎవరూ అభ్యంతరాలు పెట్టకుండా మద్దతు తెలిపితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, ఈ బిల్లు చాలా చిన్నది అయినా కొంతమంది సభ్యులు ఆసక్తిగా పాల్గొన్నారు. చాలాసేపు చర్చ జరిగింది. మొత్తంమీద చాలా ఉల్లాసంగా చర్చ జరిగింది. సంతోషం, ప్రతిపక్ష సభ్యులు శ్రీ అప్పల సూర్యనారాయణగారు మాట్లాడుతూ ఈ బిల్లుమీద ఆర్డినెన్సు ఎందుకు తీసుకొని రావాలని, ఆర్డినెన్సు తీసుకొని రావడం ఎక్కువగా చేస్తున్నారని విమర్శించారు. ఎంతో అబ్జక్షనబుల్ అయితే, సీరియస్ మాటరు అయితే ఆర్డినెన్సు తీసుకొని వస్తే ఆక్షేపణ ఉండవచ్చుకాని ఇది చాలా సింపుల్ విషయం అని ఆర్డినెన్సు తీసుకొని రావడం జరిగింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఆర్డినెన్సులు తీసుకొని వస్తున్నాము. అంత ఫ్రీక్వెంటుగా తేవడం లేదు. ప్రతిపక్ష సభ్యులు రాఘవరెడ్డిగారు నాలుగు లక్షలు ఖర్చు అవుతున్నది. ఇంత ఖర్చుతో 5.30 ఈ పదవి ఎందుకని అంటున్నారు. ఏడుకోట్ల ప్రజలకు సంబంధించింది. ఇక్కడున్న సా. ఏడుకోట్లే కాకుండా, ప్రపంచములో యింకో ఏడు కోట్లు తెలుగు, ప్రజలున్నారు. ఇంతమంది ప్రజలకు ఒకే ఒక యూనివర్సిటీ. ఇంత పెద్ద సంస్థకు నాలుగు లక్షలు ఖర్చు అంటే రాజకుమారిగారు అన్నట్లు ఇది ఒక హౌస్‌కమిటీకి అయ్యేఖర్చు అంత కూడా లేదు. ప్రో ఛాన్సలర్ పదవులు గతములో యూనివర్సిటీకి వుండేవి. ఆంధ్ర యూనివర్సిటీ ఆంధ్ర ఏరియాను అంతా కవర్ చేసే రోజులు అవి. అందువల్ల ఆ యూనివర్సిటీకి ప్రో ఛాన్సలర్ పదవి వుండేది. ఇటీవల నంబర్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ రావడంవల్ల టెరిటోరియల్ జూరిస్‌డిక్షన్ పెరిగినందువల్ల, ప్రో చాన్సెలర్ పదవి లేకున్నా సరిపెట్టు కున్నారు. అందువల్ల మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు యూనివర్సిటీస్ తగ్గినందువల్ల సంబంధించిన తెలుగు యూనివర్సిటీకి ప్రోఛాన్సెలర్ పదవివుంటే బాగుంటుందనిఅనుకొన్నాము. ఇది వారు పొలిటికల్ రియాక్షన్ అని అనుకొంటున్నారు. గతములో ఈ పదవిని ఏర్పాటు చేసిన తరువాత మిస్‌యూజ్ చేసిన సందర్భాలు లేవు. ఈ రోజు తీసుకొని వచ్చిన ఈ చట్టము సద్వినియోగము అవుతుంది తప్ప, దుర్వినియోగము కాదు. ఆంధ్ర యూనివర్సిటీకి ప్రో ఛాన్సెలర్ పదవి వున్నప్పుడు, పి.వి.జీ.రాజుగారు, పట్టాభిరామారావుగారు వుండేవారు.

ఆ పదవులవల్ల యూనివర్సిటీకి ఔన్నత్యం, హుందాతనం, హోదా రావడం జరిగింది. అంతే గానీ అటువంటి వారియొక్క రీహాబిలిటేషన్ కోసము కాదని మనవిచేస్తున్నాను. గొప్ప వ్యక్తులకు ఇలాంటి పదవులు ఇవ్వడంవల్ల, యూనివర్శిటీయొక్క హోదా పెరుగుతుంది. ఈ సంగీతం వచ్చిన ఆయనను తెలుగు యూనివర్సిటీకి ఎందుకని అన్నారు. సంగీతములో యూనివర్సిటీ ఆశయాలలో లలితకళలు కూడా ఒక భాగము. తెలుగుభాషా వ్యాప్తి కోసము ఎట్లా ఖర్చు పెడుతున్నామో, తెలుగు లలిత కళలను కూడా పెంపొందింపుకోవలసిన అవసరం వుంటుంది. తెలుగుభాషకు సంబంధించి ఒకాయన వైస్-ఛాన్సలర్‌గా వున్నారు. ఈ లలిత కళలకు సంబంధించి బాలమురళీకృష్ణగారు ప్రో ఛాన్సెలర్‌గా వుంటే, యూనివర్సిటీకి గౌరవము, హుందాతనం, హోదా రావడమేకాకుండా ఆ పదవిని ఇచ్చి గొప్పవారిని గౌరవించినట్లు కూడా అవుతుంది. అంతేగానీ దాన్ని రిహాబిలిటేషన్ అంటే అది చాలా అన్యాయము. మోస్ట్ అన్‌చారిటబుల్ టరమ్. ఈ పదవి యివ్వడం కోసము వారిని ప్రోత్సహించి, పర్స్యూయేట్ చేయడం జరిగింది. ఆయన్ను గౌరవించినందుకు ఆంధ్ర ప్రజలయొక్క గౌరవం పెరుగుతుంది. ఇలాంటి సంప్రదాయాన్ని ఆంధ్రలో పెట్టకపోయి నప్పటికీ వెయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్సులో స్పష్టంగా ఉంది. పూర్వ సంప్రదాయాలు వదలి పెట్టి an eminent personality with acknowledged literary and cultural background as Pro-Chancellor in Telugu University. వైస్-ఛాన్సెలర్ నామినేట్ చేస్తారు. An eminent personality with acknowledged literary and cultural background లిటరసీ, కల్చరల్ బ్యాక్‌గ్రవుండ్, సంబంధించిన వారుంటారు. పబ్లిక్ ఇంటరస్ట్‌తో చేశాము. దీన్ని అపార్థము చేసుకోవలసిన పనిలేదు. రాఘవరెడ్డిగారు ఆర్టిస్టుని చేయడానికి ఇంటరెస్టుగానే ఉన్నారు గానీ, మొత్తం మీద ఈయననే వైస్-ఛాన్సెలర్‌గా పెట్టరాదా అంటున్నారు. అటు ఆర్టిస్టు కావాలి, ఇటు డబ్బు ఖర్చుకాకుండా వుండాలని అంటే ఎట్లా? ఆయనను వైస్-ఛాన్సెలర్‌గా వేస్తే యాక్సెప్ట్ చేయరు. వైస్ ఛాన్సెలర్ పోస్టు ఫుల్‌టైం జాబ్. వారు యాక్సెప్ట్ చేయరు. ఆయనే కాదు. ఎవరయినా ఫుల్‌టైం జాబ్ అంగీకరించరు. వారేదో గౌరవంగా, హోదాగా పోవడానికి అంగీకరిస్తారు. అందువల్ల ప్రో ఛాన్సెలర్ పోస్టును పెట్టడం జరిగింది. ఈ స్వల్ప ఖర్చుతోయూనివర్సిటీ గౌరవాన్ని, హోదాను పెంచడం జరుగుతుంది. అటు పెద్దవారిని గౌరవించినట్లా అవుతుంది. ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్సుని ఎడాప్టు చేసినట్లవు తుంది. అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారు చెప్పిన దానికి చెబుతున్నాను. బాలమురళీకృష్ణగారిని పెట్టడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. ప్రో ఛాన్సెలర్‌గా కాకుండా, 'ఆస్థాన కళాకారుడుగా' పెట్టవచ్చు. ఈ పదవి అనేది సృష్టించిన తరువాత రేపు మూడు ఏండ్లకు బాలమురళీ కృష్ణగారి పీరియడ్ అయిపోయిన తరువాత, అందులో ఎవరు వచ్చి కూర్చుంటారో ఆలోచన చేయండి. నాలుగు లక్షల 60 వేలు ఇదొక పెద్ద లెక్కనా అని అన్నారు. తెలుగు యూనివర్సిటీ ఖర్చు ఎంత? దానిని పరిపాలనా ఖర్చు ఎంత? మిగతా

దానిమీద వేసిన ఖర్చు ఎంత? ఆ లెక్క చెబితే ఈ లెక్క ఎంతో కొంచెము ఎక్కువ, తక్కువలో చెబుతాను· నేను మొదలే అన్నాను· తండ్రికి తద్దినం పెట్టలేకపోయాము, పినతండ్రికి పిండం ప్రధానం అని అంటున్నాను· ఎందుకంటే తెలుగుభాషలో ఆంధ్రప్రజలకు తెలిసే విధంగా చట్టాలను మార్చలేని దుర్దశ, నలబయి ఏండ్లు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడా ఒక చట్టాన్ని కూడా తెలుగులో చేయలేదని అంటే నవ్వి పోతారు· కాస్త అటు ఏ రాష్ట్రములోనైనా చూడండి· ఏ చట్టమైనా ఈ విధంగా ఉందేమో, దయచేసి ఒక సబ్ కమిటీని వేసుకొని ఇతర రాష్ట్రాలను చూచి రండి· అర్థం అవుతుంది· ప్రజలకు తెలిసే విధంగా చట్టాలను చేస్తున్నారా? తెలియని భాషలో చట్టాలను తెస్తున్నారు· చట్టములో ఏమివుందో తెలియదు· గజెట్‌లో చట్టము ప్రకటించాము గనుక, మీరు చట్టాన్ని పాటించ లేదు గనుక, శిక్ష వేస్తామనే స్థితిలో మనమున్నాము· దీన్నిబట్టి మనం అర్థం చేసుకుంటే బాగుంటుంది· ఏవిధంగా తెలుగును అభివృద్ధి చేస్తున్నామో అర్థమవుతుంది· ఈ నాలుగు లక్షలు పెడితే ఈ బుక్కులన్నీ తెలుగులోకి మార్చవచ్చు· అట్లాగే బాలమురళీ కృష్ణగారిని ఆస్థాన పండితుడిగా పెట్టండి· దానికి ఎలాంటి అభ్యంతరం వుండదు· ఎందుకంటే ఆయనతోనే ఆ పోస్టు ముగుస్తుంది· ఈ ఆర్డినెన్స్‌ను పెట్టారు· ఆర్డినెన్స్‌ను పెట్టడం పొరపాటు కాదా? మీకు అంత అభిమానం ఉంటే 80 రోజులు సెషన్ జరిగింది కదా, అప్పుడు చట్టాన్ని పెట్టవచ్చుకదా? అసలు ప్రతిదానికి తెలుగుదేశంతో ఎందుకు పోల్చుకుంటారు? వారు చేశారు గనుక మేము ఎందుకు చేయకూడదని అంటే ఎట్లా? వారు ఏడాదికి ఎన్ని ఆర్డినెన్స్‌లు ఇచ్చారు? మీరు ఎన్ని ఇచ్చారు లెక్క చూడండి·

శ్రీ ఆలపాటి ధర్మారావు:- మేము వున్నందువల్లనే ఆర్డినెన్స్‌లు తగ్గించాము· అందువల్ల వారితో మాకు పోలిక లేదు· రాఘవరెడ్డిగారు బాలమురళీకృష్ణగారి కోసము పెట్టారని అన్నారు· అది కాదు· అట్లాంటి మంచి వ్యక్తులు దొరికారు· We have made a very good beginning. We have set a good example by appointing Sri Bala Murali Krishna. ఈ ఎగ్జాంపుల్‌ను ముందు ముందు ఫాలో అవుతారన నమ్మకం ఉంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆలపాటి ధర్మారావు:- ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్సులో ఎలాంటివారిని వేయాలనేది వుంది· ఇతర చట్టాల్లో పూర్వం ఎలా వేశారో సంప్రదాయాలున్నాయి· ఇప్పుడు మొదట ఎపాయింట్ వ్యక్తినిబట్టి It will serve as a good example. ఇవన్నీవుండగా ఎవరినో చూసుకొని చేస్తారని అనడం బాగాలేదు· ఇంకా అంతగా అనుకుంటే, రూల్సులో పెట్టుకోవచ్చు· An eminent personality with acknowledged literary and cultural background. అనేమాట రూల్సులో పెట్టుకోవచ్చు· దానికోసము సందేహాలు పెట్టుకోవలసిన అవసరం లేదు· రాఘవరెడ్డిగారు తెలుగు ట్రాన్స్‌లేషన్, తెలుగు అభివృద్ధి తెలుగులోకి స్విచ్‌ఓవర్ అవడానికి ఆలస్యం పట్టవచ్చని అన్నారు· ముందు ముందు చేసే ఖర్చు, ఈ 4 లక్షలతో కాదు· దీనికి డబ్బు లోటు అనేది కాదు·

తెలుగు యూనివర్సిటీకి కావలసిన డబ్బులు ఇస్తూనే ఉన్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా, తెలుగు అకాడమీ వుంది. కొన్ని కొన్ని టెక్నికల్ పుస్తకాలు ట్రాన్స్లేట్ చేయడానికి లా పుస్తకాలు ట్రాన్స్లేట్ చేయటానికి వారు కూడా డబ్బులు ఇస్తున్నారు. లేట్ అనేది కాదు. త్వరగా తెలుగులోకి స్విచ్ఓవర్ అవడానికి మనం ఇష్టపడడం లేదు. ప్రజలలో రాఘవరెడ్డిగారికి వున్న పట్టుదల ఉత్సాహం అందరిలో వుంటే, ఇంక కాస్త త్వరలో అవడానికి అవకాశముంది. దీనిమీద పెట్టిన ఖర్చు అతి స్వల్పం కాబట్టి, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Telugu University (Amendment) Act, 1994 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 4, Clause 1.**
**Enacting Formula & Long Title.**

Mr. Deputy Speaker:- Now the question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Mr. Deputy Speaker:- I shall now request the Minister for Higher Education to move the motion for passing the Bill.

Sri A. Dharma Rao:- Sir, I beg to move:

"That the Telugu University (Amendment) Bill, 1994 be passed."

Mr. Deputy Speaker:- Motion moved.

5.40 సా. శ్రీ ఎ. ధర్మారావు:- ఈ బిల్లులో సుబ్బారెడ్డిగారు ఎక్స్పర్ట్. ఫ్లోర్ అనుమతించి, వారు మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):- అధ్యక్షా, చాలా సంతోషం. ప్రభుత్వం వారు బాలమురళీకృష్ణగారిని గౌరవించడానికి ఈ ఎమెండ్‌మెంట్ తెచ్చినందుకు చాలా సంతోషం. నిజంగా వారికోసమే ఇలాంటి ఎమెండ్‌మెంట్‌ను తేవడం తెలుగుప్రజలకు గర్వ కారణం. అయితే మీరు ఆయనను మూడు సంవత్సరాలు మాత్రమే గౌరవించదలచుకొన్నారు. మూడు సంవత్సరాల తరువాత ఇలాంటి ఎమినెంట్ వ్యక్తులుకాక, ఇలాంటి పండితులు, విద్వాంసులు కాక ఇంకెవరైనా ఈ పదవిలోకి రావడానికి అవకాశం ఉంది. అందువల్ల ఈ ప్రభుత్వం నిజంగా ఆయనను గౌరవించదలచుకొంటే ఆయన జీవితకాలమంతా గౌరవించండి. అందుకు 'లైఫ్ టైం అని ఎమెండ్ మెంట్' తీసుకురండి. అలా అయితే ఆయనను బాగా గౌరవించినట్టు ఉంటుంది. చారిత్రాత్మకంగా కూడా ఉంటుంది. "The Chancellor shall appoint Sri Balamurali Krishna as Pro-Chancellor for his life-time". అని ఎమెండ్‌మెంట్ తీసుకురండి. అందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదిస్తారు కూడా.

శ్రీ ఎ. ధర్మారావు:- ఆయన ఇప్పటికే మూడు సంవత్సరాలకొరకు అపాయింట్ అయి ఉన్నారు. లైఫ్ లాంగ్ అని ఎమెండ్‌మెంట్ తేవాలంటే ఆయనను కన్సల్ట్ చేయవలసి వుంటుంది. గవర్నమెంట్‌కు అలాంటి ఎమెండ్‌మెంట్ తేవడానికి అభ్యంతరం లేదు. ముందు ఎప్పుడైనా తేవచ్చు. ఈ రోజున ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Telugu University (Amendment) Bill, 1994 be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

1994, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు,
(1994 సంవత్సరపు 12 నెం. ఎల్.ఎ.బిల్లు.)

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):- అధ్యక్షా, 1994, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లును పరిశీలనలోనికి తీసుకో వలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

Mr. Deputy Speaker:- Motion moved.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, దీని గురించి వివరించమనండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. అనేక పురపాలక సంఘాల పదవీకాలము 1992 మార్చి 30వ తేదీనాటికి ముగిసింది. కౌన్సిలర్ల పదవీకాలము ముగియకముందే పురపాలికలకు ఎన్నికలు జరపడం సాధ్యపడనపుడు, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 62-ఏ పరిచ్ఛేదము క్రింద ప్రత్యేక అధికారిని నియమించవచ్చును. ఆ విధంగానే ఆయా పురపాలికలకు సకాలంలో ఎన్నికలు జరపడం వీలుపడనందున, పైన తెలిపినట్లుగా 62-ఏ పరిచ్ఛేదము క్రింద 1992 మార్చి 31వ తేదీనుండి 95 పురపాలికలకు ప్రత్యేక అధికారులు నియమింపబడ్డారు. ఆ పరిచ్ఛేదము క్రింద ప్రత్యేకఅధికారి నియామకకాలము మొత్తముమీద రెండు సంవత్సరాలకు మించరాదు. 95 పురపాలికలకు నియమింపబడిన ప్రత్యేక అధికారుల పదవీకాలము ఎప్పటికప్పుడు పొడిగించ బడింది మరియు రెండు సంవత్సరాల కాలము 1994 మార్చి 30తో ముగుస్తుంది. అయితే ఇప్పటికీ ఎన్నికలు జరగలేదు గనక ఆర్డినెన్స్ నెం. 5ను తేవడం జరిగింది. అందులో ప్రత్యేక అధికారుల పదవీకాలాన్ని రెండు సంవత్సరాలనుంచి మూడు సంవత్సరాలవరకు పొడిగించడం జరిగింది. ఆ ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లును తేవడం జరిగింది. కనక దీనిని దయచేసి ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, ఇందాక కూడా చెప్పాను. ఇప్పుడు కూడా చెపుతున్నాను. ఈ ఆర్డినెన్స్ తీసుకురావడానికి కారణం ఏమిటండీ? The intention of the Government is not known to the Legislature. What is the intention of the Government? గతంలో అంటే మార్చి 1992కు ముందుగానే ఈ శాసనసభలో ఇంచుమించు అన్ని పొలిటికల్ పార్టీస్‌వారం చెప్పడం జరిగింది. ప్రత్యేక అధికారుల పదవీకాలం ముగియనున్నది కాబట్టి ఎన్నికలు జరిపించండి అని తెలుగుదేశం పార్టీనే కాదు, సి.పి.ఐ, సి.పి.ఎం, బి.జె.పి., ఇండిపెండెంట్స్- ప్రతి ఒక్కరం కోరడం జరిగింది. మొదల ఆరునెలలకోసం స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. ఆలోగా ఎన్నికలు జరపమన్నాం. జరపలేదు. పైగా వారి పదవీకాలాన్ని రెండు సంవత్సరాలకు పొడిగిస్తూ ఎమెండ్‌మెంటు తెచ్చారు. పోనీ ఆలోగానైనా ఎన్నికలు జరపమంటే అప్పటికీ జరపకుండా ఇప్పుడు వారి పదవీకాలాన్ని మూడు సంవత్సరాలకు పొడిగించారు. ఇప్పుడేమో పురపాలక సంఘాలకు స్వయంప్రతిపత్తిని కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్‌ను తెచ్చింది కనక ఆ ప్రకారం మునిసిపాలిటీలను తీర్చి దిద్దడానికి టైం పడుతుంది కనక ఎన్నికలను వాయిదా వేశామన్నారు. డిసెంబరులో ఎన్నికలు పెడతామంటున్నారు. అసలు ఈ శాసనసభయొక్క కాలమే నవంబరుతో పూర్తి కానున్నది. అలాంటప్పుడు ఈ ప్రభుత్వం ఇంకా మునిసిపాలిటీలకుగానీ, పంచాయతీలకు గానీ ఎన్నికలను నిర్వహిస్తుందని ఎట్లా చెపుతున్నారు? ఈ రోజున రాష్ట్రంలో మునిసి పాలిటీలకు ఎన్నికలు జరగకుండా చేసింది ఈ ప్రభుత్వమే. కేంద్రప్రభుత్వం ఎమెండ్‌మెంట్ తెచ్చింది కాబట్టి వారు ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఇదివరకు బిల్లును తెచ్చామన్నారు. అయితే, అది పర్‌ఫెక్ట్‌గా లేదని సెలక్టు కమిటీకి రెఫర్‌చేసి బిల్లు ప్రవేశ పెట్టకుండా సంవత్సరం పాటు వాయిదావేయడం జరిగింది. ఇదే విషయంలో అనేకమంది

కోర్టుకు వెళ్లడం జరిగింది. అయినా ప్రభుత్వంవారు మేము ఎన్నికలను నిర్వహిస్తాం, ఎన్నికలను నిర్వహిస్తాం అని పదేపదే చెప్పడం తప్పించి ఎన్నికలను నిర్వహించలేదు ఈ ప్రభుత్వ హయాములో మాత్రం మునిసిపాలిటీలకుగానే, పంచాయతీలకుగానీ ఎన్నికలు జరగవనే మనవిచేస్తున్నాను. ఇటీవలే మునిసిపాలిటీలు టాక్సులను పెంచడం జరిగింది. అయినప్పటికీ మునిసిపాలిటీలలో అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ చాలా ఎక్కువైపోయింది ఉన్న డబ్బు జీతభత్యాలకే సరిపోతోంది కాబట్టి స్పెషల్ ఆఫీసర్స్ ఏమాత్రం డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌ను చేపట్టలేకపోతున్నారు. కనీసం ఎలక్ట్రిసిటీ బిల్స్ కూడా కట్టలేకపోతున్నారు. మా శ్రీకాకుళం మునిసిపాలిటీలవారు ఎలక్ట్రిసిటీ బోర్డువారికి 5 లక్షల రూపాయలు బకాయిపడి డబ్బు చెల్లింపలేకపోతే వారు ఎలక్ట్రిసిటీని సప్లయిచేయకపోతే మేము వెళ్లి కలెక్టరుగారితో మాట్లాడితే వారు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌వారితో రిక్వెస్ట్‌చేసి ఎలక్ట్రిసిటీ సప్లయి అయ్యేట్లు చేయడం జరిగింది. మునిసిపాలిటీలలో అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువ అయింది, ఎన్ ఎం.ఆర్ లను పెంచినందువల్ల మాకు చాలా ఇబ్బందిగా ఉంది. ఈవేళ మునిసిపల్ ఏరియాలలోంచి వచ్చిన శాసనసభ్యులం ప్రజల డిమాండ్స్‌ను ఏమాత్రం తీర్చలేకపోతున్నాం. అందువల్ల మునిసిపల్ మినిస్టరుగారు మునిసిపాలిటీలకు ఏమైనా ఆర్థిక సహాయం లభించేట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ఇక ఈ ప్రభుత్వం మాత్రం తన హయాములో ఎన్నికలను నిర్వహించలేదు. మళ్లీ మా ప్రభుత్వం వస్తేనే ఎన్నికలను నిర్వహిస్తుందని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి రాజగోపాల్.— అధ్యక్షా, ఈ బిల్లును తెచ్చి రాష్ట్రంలోని మునిసిపాలిటీలకు ఎన్నికలను జరపకుండా వాటి పరిస్థితిని అగమ్యగోచరంగా తయారుచేశారు. మొదట ప్రత్యేకాధికారులు పదవీకాలం 6 నెలలు అన్నారు. తరువాత రెండు సంవత్సరాలన్నారు. ఇప్పుడేమో మూడు సంవత్సరాలకు పొడిగిస్తూ ఈ బిల్లును తీసుకువచ్చారు. అసలు కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ ఎన్నికలను నిర్వహించాలన్నా, ప్రజలముందుకు పోవాలన్నా భయాందోళనలతో ఉన్నట్లుగా ఉంది. ఎన్నికలు జరపకపోవడంవల్ల ప్రత్యేకాధికారుల పాలనవల్ల మునిసిపాలిటీలలో ఏమాత్రం అభివృద్ధి కార్యక్రమాలు జరగని పరిస్థితి ఏర్పడింది. మునిసిపాలిటీలలో ఉన్న సమస్యలు ఏమాత్రం కూడా పరిష్కారం 5.50
కాకుండా అలాగే ఉన్నాయి. కాని, యిప్పటికైనా మాయొక్క విజ్ఞప్తి ఏమిటంటే, మీరు సా. ఎమెండుమెంటును ఉపసంహరించుకోండి. డేట్లు, ప్రకటనలకు విలువ లేదు. ఆ డేట్లలో ఎన్నికలు జరగడం లేదు. కేవలం ఎమెండ్స్‌తో, సవరణలతో, ఆర్డినెన్సులతో ప్రభుత్వం నడపడం దురదృష్టకరం. మునిసిపాలిటీలు అభివృద్ధి కావాలంటే, వాటి సమస్యలు పరిష్కారం కావాలంటే, వాటికి ఎన్నికలు జరపాలి. యీ ఎమెండు తెచ్చినందుకు మాపార్టీ తరఫున నిరసన తెలుపుతున్నాను. మీరు తొందరగా ఎన్నికలు పెట్టాలని డిమాండు చేస్తున్నాను. కేవలం చట్టాలు, అధికారులతో నడిపించుకోవడం సర్యైంది కాదు. ప్రజలు అయోమయ పరిస్థితిలో వున్నారు. ఎలక్షన్స్ ఎప్పుడు పెడతారో చెప్పాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, పార్లమెంటులో మనం 74వ సంవిధానానికి సవరణ చేశాము. మనం కూడా అసెంబ్లీలో దాన్ని పరిశీలన చేసి పాసు చేశాము. పాసు చేసిన చట్టములో ఆరు నెలల్లో ఎన్నికలు జరపాలని స్పష్టముగా పేర్కొనడం జరిగింది. 1965లో పాసు అయిన చట్టానికి మీరు ఎమెండుమెంటు చేస్తున్నారు. ఏది జీవంలో ఉన్నది, 1965 చట్టం జీవంలో ఉందా? యిది దానికి దీనికి సంపూర్ణంగా వైరుధ్యంగా ఉన్నది. కాన్‌స్టిట్యూషన్‌ను కూడా ధిక్కరిస్తున్నాము. పార్లమెంటులో పాసు చేసిన దానికి మనం ధిక్కరిస్తున్నాం. ఇందులో, ఒక సంవత్సరం తరువాత, అనివార్య పరిస్థితి వస్తే 2 సంవత్సరాల నాటికి ఎన్నికలు జరపడానికి ఎమెండుమెంటు తీసుకువచ్చారు. ఇది కాన్‌స్టిట్యూషన్‌కు విరుద్ధం కాబట్టి, యీ ఎమెండుమెంటును విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం వున్నది. మీకు చిత్తశుద్ధి లేదు. మీరు ఏదో విధంగా ఎలక్షన్స్‌ను పొడిగించాలనే ఉద్దేశ్యంతో యీ ఎమెండుమెంటును తీసుకువచ్చారు. యిప్పటికి అయినా గమనించండి. నేను మీకు స్పష్టంగా చెప్పదలచుకున్నాను. మీరు రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. కాబట్టి, యీ ఎమెండుమెంటును ఉపసంహరించుకోండని స్పష్టంగా చెప్పుతున్నాను. స్పెషల్ ఆఫీసర్స్‌కు అన్ని అధికారాలు యివ్వడానికి మీరు పూనుకున్నారు. మీకు చిత్తశుద్ధి లేదు. ఎన్నికలు జరపాలని, డిసెంబరులో ఎన్నికలు జరుపుతామన్నారు. స్టేట్‌మెంట్ యిచ్చారు. పంచాయతీరాజ్ శాఖమంత్రిగారు చెప్పిన డిసెంబరు కాకుండా రెండేళ్లకు వచ్చింది. మళ్లీ మునిసిపల్ మినిష్టరుగారు ఏమో చెప్పుతున్నారు. అర్థం కావడం లేదు. యిప్పుడు అర్థమవుతున్నది ఏమిటంటే, మీరు ఎన్నికలు జరుపరు? రాజ్యాంగం ప్రకారం మీరు ఎన్నికలు జరిపే పరిస్థితి లేదు. యీ ఎమెండుమెంటును యీ సందర్భంగా ఉపసంహరించుకుంటే మంచిదని నేను ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు, పంచాయతీశాఖ మంత్రి డిసెంబరు 14 పెట్టారు. మునిసిపల్ మినిష్టరుగారు మార్చి అని పెట్టారు. యిప్పటికే అనుమానం ఉన్నది. మార్చివరకు జరుపరని దీన్ని బట్టి తెలుస్తున్నది. హైకోర్టు ముందు చెప్పిన వాయిదాలు పోయాయి. సుప్రీంకోర్టుకు చెప్పినవి పోయాయి. సభ ముందు చెప్పినవి పోయాయి. యిప్పుడు ఆఖరుకు వచ్చింది ఇది అంటున్నారు. మొట్టమొదట యీ కాంగ్రెసు ప్రభుత్వం కేంద్రంలో వుండి, రాజ్యాంగాన్ని సవరించండి. 5 ఏండ్లకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని మీకు ఒక్కరే దిక్కు అని చెప్పుకుంటూ, రెండవవైపున ఐదేళ్లు, రెండేళ్లు, గడిచింది మీరు ఎట్లా సిద్ధం అవుతున్నారని అడుగుతున్నాను. మీపార్టీ తీసుకు వచ్చిన దానికి భిన్నంగా ఏదో వంక పెట్టి ఎట్లా ఆలస్యం చేయాలని చూస్తున్నారు. ఎట్లా ఆలస్యం చేయాలో ట్రిక్కులు డి.కె.సమరసింహారెడ్డిగారికి బాగా వచ్చు. కొత్తది ఎట్లా వున్నదో దాని ప్రకారం చేయాలి కదా అన్నారు. ఆ బిల్లు వచ్చాక పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరిగాయి. వారికి చేయడానికి అవకాశం వున్నది. అది కాకుండా, ఇంకా రెండు మూడు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగాయి. మీరు చూడండి అసలు. అక్కడ జరిగినప్పుడు యిక్కడ ఎందుకు జరగకూడదు? యిక్కడ ఏదో బిల్లు చేయడానికి సెలెక్టు కమిటీకి కొన్ని రోజులు, తరువాత జనరల్ ఎలక్షన్స్ అడ్డం వస్తున్నాయి. లేకపోతే మేము చేసేవారమనే పరిస్థితి – వాయిదా వేయడానికి వీలు అయిన పద్ధతి తప్ప నిజంగా రేపు వచ్చే ప్రభుత్వం

ఎవరిదో వారే జరుపుతారు. ఆ తరువాత జరుపుతారు అని అనుకుంటున్నాను. మీరు పెట్టిన డిసెంబరు 14 ఆ ప్రభుత్వం పాటించాలి. వచ్చే ప్రభుత్వానికి మీరు ముహూర్తం పెడితే అది ఎట్లా కుదురుతుంది? వారు ఎట్లా చేస్తారు. యిది ఏదో జనానికి చెవులో పూలు పెట్టే పద్ధతిలో వున్నది తప్ప యింతకంటే ఏమీ లేదని మనవిచేస్తున్నాను. అందుకని ఏడాది అనవసరం. కనీసం ఆ డిసెంబరులో అయినా పెట్టండి. ఆ కాస్త నమ్మకం వుంటుంది ఏమీ గాని, మార్చివరకు పెట్టినాక యిది తప్పకుండా మార్చి కాదు ఎన్ని ఏండ్లకు పోయే అవకాశం వున్నది అనే అభిప్రాయంలో పెడుతున్నారు. దీన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరు తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- యీ బిల్లు విషయం ప్రస్తావనకు తేవడంలో పంచాయతీరాజ్ శాఖమంత్రిగా నామీద కొన్ని అభిప్రాయాలు వ్యక్తపరిచారు. పంచాయతీరాజ్ గురించి చెప్పారు. కాబట్టి, యిక్కడ పంచాయతీరాజ్ శాఖమంత్రిగా కాకుండా పంచాయతీరాజ్ మినిష్టర్స్‌యొక్క నేషనల్ కమిటీలో సభ్యులుగా కొన్ని విషయాలు మనవిచేస్తాను. దిస్ యీజ్ ఎ కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. దీన్ని ఎట్టి పరిస్థితులలో కూడా కాదనడానికి వీలు లేని పరిస్థితి. ఈ రోజు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ప్రభుత్వము వున్నది. తరువాత ఇంకెవరో ప్రభుత్వం వస్తుంది. వారు చేస్తారు ఏమో మీరు యిక్కడ ఎట్లా పెడతారని అనుమానం అవసరం లేదు. ఖచ్చితంగా మా ప్రభుత్వమే వస్తుంది. మేము యిచ్చిన డేట్లలోనే, ఖచ్చితంగా ఎన్నికలు జరిపి తీరుతామని మనవిచేస్తున్నాను. దానిలో ఎలాంటి అపోహలు వుండవలసిన అవసరం లేదు. ఎందుకంటే, రాజ్యాంగం 73 సవరణ జరిపింది మేము. దానిద్వారా విప్లవాత్మకమైన మార్పులు, స్థానిక రంగంలో, స్థానిక సంస్థలలో తెచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వమే అని యీనాడు గౌరవసభ్యులకు తెలియ చేస్తున్నాను. 73వ సవరణ చట్టం – హరిజనులకు రిజర్వేషన్ పెట్టాము. యిది ఎన్నికల ముందు చేయవలసిన కార్యక్రమము. 73వ సవరణలో గిరిజనులకు రిజర్వేషన్ పెంచాము. మొట్టమొదటసారి రాష్ట్రంలో ఎప్పుడూ గ్రామపంచాయతీల్లో లేనటువంటి బి.సి.లకు రిజర్వేషన్ చేయడం జరిగింది. యీ ఘనత యీ ప్రభుత్వానికి దక్కుతుంది. వారికే కాదు, స్త్రీలకు, రాజ్యాంగ సవరణక్రింద వన్‌తర్డ్ రిజర్వేషన్ పెట్టాము. ఎప్పుడూ లేదు యిప్పుడు మొట్టమొదటగా యిచ్చాము. వీటిని గైడెన్సుగా తీసుకుంటూనే మైనారిటీలను ఇద్దరిని కోఆప్టు తీసుకోవడానికి ఉద్దేశించబడింది. దీని తరువాతనే సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని కొన్ని గ్రౌండు వర్కు చేయాలని ఉన్నది. ఒక కామన్ ఫీచర్ వుండాలనే ఉద్దేశ్యంతో బి.పి.ఆర్. విఠల్‌గారి కమిటీ రిపోర్టు, అశోక్‌మెహతా కమిటీ రిపోర్టు, వీటిని అన్నిటినీ జాగ్రత్తగా పరిశీలనచేసి తరువాత శాసనసభలో సెలెక్టు కమిటీలో, చర్చించి రికార్డు టైమ్‌లో మొట్టమొదటిసారిగా పంచాయతీరాజ్ చట్టాన్ని పాసు చేసుకున్నాము. దాని క్రింద ముఖ్యమైన ఎలక్షన్ కమీషన్, ఫైనాన్సు కమీషన్ వీటిని అప్పాయింటు చేశాము. యివన్నీ ప్రిరిక్విజిషన్ సబ్జెక్టులు. ఆ ఎలక్షన్స్‌లో కాబినేట్ మినిష్టర్స్ ర్యాంకు యివ్వబోతున్నామని యీ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ పద్ధతిలో .00
74వ అమెండ్‌మెంట్ క్రింద సేమ్ కమీషన్ విల్ బి ఎ కమీషన్ ఫార్ మునిసిపాలిటీ ఆల్‌సో సా.

అని గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను. ఊరికే డిసెంబర్ 14వ తేదీ అని చెప్పినట్లు కాదు. మనరాష్ట్రంలో మునిసిపాలిటీస్‌లోను, గ్రామపంచాయతీలోను వున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు గ్రామపంచాయతీల్లో 300 జనాభా అని మహానుభావులు ఇచ్చారు. మరి 2000 జనాభా వున్నచోట గ్రామపంచాయతీ రాజకీయ కారణాలతో యివ్వలేదు. ఈ గ్రామ పంచాయతీలను బైఫర్‌కేట్ చేయమని క్రొత్తగా గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయమని మీరందరు వచ్చి నన్ను అడిగారు. మరి ఆ కార్యక్రమంకూడా పూర్తిచేయాలి. టెరిటోరియల్ కానిస్టిట్యూయెన్సీని వారు పాస్‌చేసిన చట్టప్రకారం చేయాలి. ఇవన్నీ చేయ డానికి కూడా 30-9-94 తేదీ ఇచ్చారు. ఓటర్ల లిస్ట్ ప్రొపర్ చేయాలి. రిజర్వేషన్స్ డీ లిమిటేషన్ పూర్తిచేయాలి. ఇవన్నీ మునిసిపాలిటీ చట్టానికి కూడా వుంటాయి. కాబట్టి అన్నిటికి కూడా డేట్స్ ఇస్తూ డిసెంబర్ 14వ తేదీ అన్నాము. చెప్పిన తేదీ ప్రకారం ఖచ్చితంగా ఎన్నికలు జరిపి తీరుతామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అలాగే మునిసి పాలిటీ బిల్లు కూడా స్థానిక సంస్థల్లో పంచాయతీరాజ్ ఏ పద్ధతిలో వుంటుందో అదే పద్ధతిలో దీనిని కూడా నిర్వహించడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పిన దానిలో మంత్రిగారు అపార్థం చేసుకున్నారు. రేపు వారి ప్రభుత్వం వుంటుందా అని నేను అంటే దాని అర్థం కాంగ్రెస్ ప్రభుత్వం వుండదు అని నేను అనలేదు. లేకపోతే ఇంకొకరి ప్రభుత్వం వుండదు అని నేను అనలేదు. నేను అన్నది ఈ ప్రభుత్వం వుండదు, ఈ శాసనసభ వుండదని నేను చెప్పాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- రాఘవరెడ్డిగారు ఏ ప్రభుత్వం వున్నా Government is a continuing process. Once a Constitutional obligation is there it has to be complied with.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నాకు రాజ్యంగం తెలుసు. గవర్నమెంట్ తెలుసు. దాదాపు 20 సంవత్సరాల నుంచీ చూస్తున్నాను. ఒక గవర్నమెంట్‌ను ఇంకో గవర్నమెంట్ ఎంత పాటించినదో చూస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- రాఘవరెడ్డిగారు ఎంతో అనుభవజ్ఞులు. నేను కాదనడం లేదు. కానీ ఇంతకుమునుపు వున్న పరిస్థితి ఏమిటంటే వాటికి రాజ్యాంగ బద్ధతే లేదు. ఇప్పుడు కానిస్టిట్యూషనల్ స్టేటస్ ఇచ్చాము. కానిస్టిట్యూషనల్ గ్యారంటీ ఇచ్చాము. ఖచ్చితంగా కానిస్టిట్యూషన్ ప్రకారం జరపవలసిన దానిలో ఎన్నికలు కూడా ఒకటనే విషయం వారి దృష్టికి తెస్తున్నాను. కాబట్టి ఇంతకు మునుపు పరిస్థితికి ఇప్పటికీ పోలిక పెట్టవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కేంద్రప్రభుత్వం ఆరు మాసాల లోపల ఎన్నికలు జరపాలని ఆదేశిస్తే దానిని ధిక్కరించి కానిస్టిట్యూషనల్‌లో ఏవో గట్టి కట్టుబాటు వున్నదని చెబితే అదిఎలా నమ్మమంటారు. అర్థం చేసుకోమని మనవిచేస్తున్నాను. ఆరు మాసాల లోపల

ఎన్నికలు జరపాలని కేంద్రప్రభుత్వం వారికి పదే పదే చెప్పింది. నిన్ననో, మొన్ననో మంత్రిగారు కూడా చెప్పారు. అయినా అది కాదన్నారు. ఎన్నికలు అడ్డం పెట్టారు. ఏదో ఒకటి అడ్డం పెట్టడం జరుగుతున్నది. ఆఖరుకు అదీ కాకపోతే ఇంకొకటి అన్నట్లు వుంటుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- మన రాష్ట్ర పరిస్థితి కూడా వారికి తెలుసు. ఇప్పుడు కొన్ని చోట్ల వర్షాలు పడుతున్నాయి. కొన్నిచోట్ల పడలేదు. తీరప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. ఈ మాన్‌సూన్ పీరియడ్ లోపల ఎన్నికలు పెట్టడం అనేది మన రాష్ట్రంలో ఎప్పుడు జరగలేదు. నవంబర్‌లో జనరల్ ఎన్నికలు వున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా వీటిని పెట్టుకునే సమస్య ఉత్పన్నం కాదనే విషయం కూడా గౌరవ సభ్యులకు తెలుసు. ఎ. ఐ. సీసీ. సమావేశంలో కూడా ఈ ఎన్నికల విషయం ప్రస్తావనకు వచ్చింది. ఎ. ఐ. సి. సి. తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగానే రాష్ట్రప్రభుత్వం ఖచ్చితంగా రాజ్యాంగ బద్ధంగా నిర్వహించవలసిన కార్యక్రమాన్ని నిర్వహించి తీరుతుంది. దీనిలో ఎలాంటి అపోహలు వారిదరికి చేర్చుకోవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఎన్నికలు జరపడానికి కమీషన్‌ను అప్పాయింట్ చేశారు. ఆ కమీషనే పంచాయతీ ఎన్నికలను కానీ, జిల్లాపరిషత్ ఎన్నికలను కానీ, మునిసిపల్ ఎన్నికలను కానీ చూసుకోవాలి. వారిని అప్పాయింట్ చేసిన తరవాత వారే తేదీ ప్రకటించాలి. వారే అన్ని కార్యక్రమాలు నిర్వహించాలి. కానిస్టిట్యూషనల్ ప్రకారంగా వారిని అప్పాయింట్ చేసిన తరువాత వారే అన్ని కార్యక్రమాలు చూడాలి. అలాంటప్పుడు మరి ఇందులో జోక్యం చేసుకుని అమెండ్‌మెంట్ తీసుకురావలసిన అవసరం ఎందుకు వచ్చింది. ఎన్నికలు జరపడానికి రెండు సంవత్సరాల సమయం తీసుకుంటున్నారు. మరి ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వున్నదో దీనివలన అర్థం అవుతున్నది. ఒక సంవత్సరం గాక రెండు సంవత్సరాలు కూడా అమెండ్‌మెంట్ పెట్టారు. రాజ్యంగం ప్రకారంగా మనం రూపొందించిన చట్టాన్ని అతిక్రమిస్తున్నారు. రెండవది జనవరి నెలలో క్రొత్త ప్రభుత్వం వస్తుంది. నవంబర్‌లో ఎన్నికలు జరుగుతాయి. మన రాజ్యాంగం ప్రకారం ఆరు నెలల్లో అంటే డిసెంబర్ నెలలో ఎన్నికలు జరగాలి. కొత్త ప్రభుత్వం జనవరి నెలలో వస్తుంది. మరి జనరల్ ఎన్నికలు ఎప్పుడు జరుపుతారు? పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుపుతారు? రాజ్యాంగంగా అందరిని సంతృప్తి పరచడానికి మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎందుకంటే ఈ అసెంబ్లీ ఎన్నికలకు విపరీతంగా అప్లికేషన్స్ వచ్చి పోటీలు పడతారు కాబట్టి వాళ్లందరిని సంతృప్తి పరచడానికి వారి పార్టీలో అందరిని సంతృప్తి పరచడానికి మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అందుచేత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థం అవుతున్నది. ఎన్నికలు జరగవు. కమీషన్‌ను అప్పాయింట్ చేసే వారికి అధికారాలు ఇచ్చిన తరువాత అమెండ్‌మెంట్ తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధం. కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకం. కాబట్టి దయచేసి మంత్రిగారు ఇప్పటికయినా సృజనాత్మక శక్తితో ఆలోచించి విరమించుకుంటే బాగుంటుంది అనేది నా అభిప్రాయం.

Dr. Mohammed Virasat Rasool Khan:- Sir, the period of Municipal Corporations ended in March, 1991 and the period of Municipalities ended in 1992. Since then, the Special Officers have been appointed. I think this is the tenth time that the Hon'ble Minister for Municipal Administration has been giving assurance in this August House that he will not extend the period of Special Officers and to kindly give them six months' time They asked for another year and they asked for two years and now, they are asking for three years. The intention of the Government is not clear. They do not want to hold elections. Yesterday itself, when I asked the Hon'ble Minister repeatedly as to when the elections will be held the reply I got was that the conduct of the elections was in the hands of the State Election Commission and that they did not want to take any responsibility. The intention is not clear and that is the reason why they want to extend the period of Special Officers. If you go to the Municipalities you find that the condition of the Municipalities has gone from bad to worse. They are facing severe financial constraints. They are not able to change one fused out tube-light. But the Special Officers are doing whatever they want. They never take the advice of the public representatives or visit any other organisations. I request the Hon'ble Minister for Municipal Administration to drop the proposal of extending the period of Special Officer. The Hon'ble Minister for Panchayati Raj has stated that they have given reservation for Women, B.C., S.C and S.T. This has been given by the Parliament. No reservation has been given for the minorities. Only co-opted members are there. This practice has been there for a long time. No new decision has been taken by this Government. I want a clarification from the Hon'ble Minister for Municipal Administrtion as to what they have done for the minorities? Only two co-opted members are there. There is one dangerous thing in the Bill. In the first elections some seats will be reserved for S.C., S.T., B.C. and for women. In the next

elections what type of rotation will take place we do not know. The wards will be changed and they will give seats to others where minority candidates have contested and the minority candidates will not be able to contest elections. I have argued about this in the Select Committee meetings also. But, nothing has been done in this matter.

Sir, our Hon'ble Chief Minister said, 'Let them be 6·10
included in the B.Cs.' We have given a representation to the సా·
B.C. Commission, but nothing has happened. When some other people like Kapus go to the Government, immediately they agree. But on the question of minorities there is nobody to hear. Let the Government announce as to when they are holding the elections. Their intention is not at all clear. In the same August House the walls of the House were the witness to the statements and guarantees given by the Hon' ble Municipal Administration Minister that they were not going to extend the period of the Special Officers. The same practice is going on now also. Sir, I think only one day is left now for the session. I want the Government to make their intention clear as far as holding of the election is concerned.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇంతవరకు పంచాయతీరాజ్ మినిస్టరుగారు ఎన్నో విషయాలు చెప్పారు. 73వ భారత రాజ్యాంగ సవరణలో 74వ భారత రాజ్యాంగ సవరణలో కాని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ బిల్లును ఆయా రాష్ట్రాలలో అనుకూలంగా సమగ్రమైన బిల్లు తీసుకువచ్చి పాసయిన తరువాత 6 నెలల్లో ఎన్నికలు పెట్టమన్నారు. మన శాసనసభలో మునిసాలిటీ బిల్లు, కార్పొరేషన్ బిల్లును పంచాయతీబిల్లును సెలక్టు కమిటీద్వారా మనమందరమూ కూడా సరయిన సమయంలో సెలెక్టు కమిటీ పాసు చేసిన తరువాత అసెంబ్లీలో కూడా బిల్లును పాస్ చేసుకోవడం జరిగింది. కాని ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి – కేంద్రంలో కూడా కాంగ్రెసు ప్రభుత్వం ఉంది. కాని చిత్తశుద్ధి లేనట్లుగా కనపడుతున్నది. స్థానిక ఎన్నికలు పెట్టాలంటే గ్రహణం పట్టినట్లు ఉంది. పాపం గౌరవ మునిసిపల్ శాఖామంత్రిగారు నరసింహారెడ్డిగారు పదే పదే ఎలక్షన్స్ పెడతామని అంటున్నారు. రెండు సంవత్సరాల నుంచీ ఎప్పుడూ కూడా నేను ఎలక్షన్స్ పెట్టను అనలేదు. పంచాయతీరాజ్ మినిస్టరుగా సమరసింహారెడ్డిగారు అయినప్పటినుంచీ ఎన్నికలు పెడతాము అంటున్నారు. మళ్లీ వారు అధికారంలోకి వస్తామన్న విశ్వాసం ఉంది. ప్రజలు తెస్తారో, లేదో వేరే సంగతి. నిజంగా చిత్తశుద్ధి కాంగ్రెసు ప్రభుత్వానికి ఉంటే 6 నెలల్లో ఎందుకు పెట్టలేకపోయారు? మార్చిలో సెలెక్టు కమిటీ బిల్లుకు సహకరించినప్పటికీ

ఏప్రిల్‌లో సహకరించినా అక్టోబరులో పెట్టేవాళ్ళు. మళ్ళీ ఇప్పుడు వర్షాకాలం అంటున్నారు. వర్షాకాలంలో ఎలక్షన్సు వస్తాయి అంటున్నారు. ఇవన్నీ కూడా కాలయాపన చేసే మార్గం దీనిద్వారా కాంగ్రెసు పార్టీకి చిత్తశుద్ధి లేదని మీద్వారా తెలియజేస్తున్నాను. ఎందుకు తెలుపుతున్నానంటే గతంలో కూడా 1970లో కార్పొరేషన్ డిజాల్వ్ అయిపోతే 1986లో ఎలక్షన్సు అయ్యాయి. 16 సంవత్సరాల తరువాత అయ్యాయి. మళ్ళీ ఈ కార్పొరేషన్స్ గతి మునిసిపాలిటీల గతి అంతే. 6 నెలలు అన్నారు. 2 సంవత్సరాలవుతోంది. మూడు సంవత్సరాలవుతోంది. వచ్చే రెండు సంవత్సరాలలోనయినా పూర్తి చేస్తారన్న నమ్మకం లేదు. కాని మొత్తం పైన మేము సెలక్టు కమిటీ సభ్యులుగా వాళ్ళు ఇచ్చిన సమయంలో మేము బిల్లును పాస్ చేయడం జరిగింది. అసెంబ్లీలో పాస్ చేసుకున్నారు. వాళ్ళకు అవకాశం దొరికింది. భారత రాజ్యాంగప్రకారం 74వ సవరణ ప్రకారం ఎన్నికలు 6 నెలల్లో జరపాలి. జరపడం లేదు కాబట్టి మీకు చిత్తశుద్ధి లేదని మళ్ళీ ఒకసారి మీ దృష్టికి తెస్తున్నాను. రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు పొడిగించడం కాలయాపన మాత్రమే జరుగుతున్నది. మంత్రివర్యులు నరసింహారెడ్డిగారికి, సమరసింహారెడ్డిగారికి వాళ్ళకు ఎన్నికలు జరపాలని చిత్తశుద్ధి ఉన్నా వాళ్ళు ఉన్న కాంగ్రెస్ గవర్నమెంటుకు చిత్తశుద్ధి లేదన్నది ప్రజల దగ్గర ఎన్నికలు పెట్టి నిలబడతారన్న నమ్మకం లేదన్నది స్పష్టం అయిపోతోంది. త్వరలోనే ఎన్నికలు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎం నరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా శ్రద్ధతో విన్నారు. అసలు నిజాయితీ విషయాలు మాట్లాడడానికి నాకు ఆలోచన ఉంది కాని ఏదో దీనిని విత్‌డ్రా చేసుకోండి అంటే విత్‌డ్రా చేసుకోవడానికి వీలులేదు. ఎందుకంటే ఇప్పుడు 30 మార్చి 94 తరువాత ఆల్‌రెడీ మనం 3 నెలల 15 రోజులకు వచ్చాము. ఇప్పుడు సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు వర్షాకాలం ఎలక్షన్సు పెట్టడానికి వీలులేదు. దాని తరువాత నవంబరులో జనరల్ ఎలక్షన్సు వస్తాయి. వాటి ఫ్యాక్ట్సులోకి పోదలచుకోలేదు. ఎందుకంటే ఇప్పుడు మనం 74వ ఎమెండుమెంటు బిల్లు మనం ఏదయితే మునిసిపల్ యాక్టులో చేసుకున్నామో దాని ప్రకారంగా కూడా ఎలక్షన్సు మునిసిపాలిటీస్‌లో కాని, కార్పొరేషన్స్‌లో కాని ఎప్పటి నుంచీ అయితే కొత్త యాక్టు ఇంప్లిమెంట్ అయితే 'విథిన్ ఏ పీరియడ్ ఆఫ్ వనియర్ ది ఎలక్షన్స్ షల్ బి హెల్డ్" అని చెప్పాము. దానిని అసెంబ్లీలో పాస్ చేసుకున్నాము. దాని తరువాత ఇప్పుడు ఏదయితే కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ యాక్టు 74 పాస్ అయ్యాక 6 నెలల్లో జరపాలనేది లేదు. "దటీజ్ ఏ పీరియడ్ ఆఫ్ వనియర్ అక్కడ కూడా స్టేట్స్ ఇంప్లిమెంటేషన్ తరువాత 'విథిన్ ఏ పీరియడాఫ్ వనియర్' అన్నారు. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదంటున్నారు. మన పరిస్థితి వేరు. మనం నవంబరులో జనరల్ ఎలక్షన్సుకు పోతున్నాము కనుక ఇప్పుడు 6 నెలల్లో జరపడానికి వీలులేదు. కాని సెంటర్సు నుంచీ ఆదేశాలు అన్ని స్టేట్స్‌కు విథిన్ ఏ పీరియడ్ ఆఫ్ సిక్స్ మంత్స్ జరపాలని ఉంది. మన పరిస్థితి వేరు కనుక దానిని ఒక సంవత్సరం పొడిగింపుకు అడిగాము. ఏ రూపంగానయినా వనియర్‌లో ఎన్నికలు జరిగి తీరుతాయి. ఎలక్షన్ కమీషన్ ఏర్పాటు చేశాము. ఇప్పుడు సమరసింహారెడ్డిగారు చెప్పారు. లోకల్ బాడీస్. పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూషన్స్ కాని, మునిసిపాలిటీ ఇనిస్టిట్యూషన్స్ కాని రెండింటికీ

వర్తిస్తాయి. కమీషన్ ఏర్పాటు చేశాము. వాళ్ళకు మినిస్టర్ ఆఫ్ స్టేట్ హోదా ఇవ్వడం జరిగింది. ఈ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో వారు నిర్ణయిస్తారు. But it is incumbent upon the State Government whoever comes into power after November, that is a different question -- according to the Constitution to hold the elections -- Whether you come to power or we come to power that is a different thing. అయ్యా, ఇప్పుడు టి.డి.పి. సభ్యులు చెప్పారు. రసూల్‌ఖాన్‌గారు చెబుతున్నారు. వారి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల తరువాత కార్పొరేషన్ ఎన్నికలు జరిగాయి. వారు రాగానే జరపలేదు. ఈ ఎన్నికలు మాత్రం ఈ కొత్త యాక్టులో మేము స్పెషల్ ఆఫీసర్ ప్రొవిజన్ కూడా పెట్టలేదు. There is no provision in the New Act for the Special Officers. కాని ఎన్నికలు జరిగేంతవరకూ ఇది మేము ట్రైం అడుగుతున్నాము. గౌరవసభ్యులు దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1994 (L.A. Bill No. 12 of 1994) be taken into consideration."

(Pause)

The motion was carried and the Bill was considered.

Mr. Deputy Speaker:- I shall now put the clauses to vote. There are no amendments to clauses 2, and 3 and clause 1, Enacting Formula and Long Title.

The question is:

"That clauses 2 and 3 and clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adodpted and clauses 2 and 3 and clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Mr. Deputy Speaker:- I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for passing the Bill.

Sri M. Narasimha Reddy(Minister for Municipal Administration and Urban Development):- Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1994 (L.A.Bill No. 12 of 1994) be passed."

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1994 (L.A. Bill No. 12 of 1994) be passed."

(Pause)

The motion was carried and the Bill was passed.

Mr. Deputy Speaker:- The Minister for Municipal Administration & Urban Development will now move the motion for taking into consideration the Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 1994 (L.A. Bill No. 13 of 1994).

Sri M. Narasimha Reddy(Minister for Municipal Administration & Urban Development):- Sir, with your permission, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 1994 (L.A.Bill No. 13 of 1994) be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved. Now discussion on the consideration of the Bill.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ మునిసిపల్ పురపాలక సంస్థల (రెండవ సవరణ) బిల్లు 1994 సంవత్సరపు 13వ ఆర్డినెన్సు ప్రకారంగా ఏదయితే వచ్చిందో దానిని పరిశీలనలోకి తీసుకురావలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిపాదించడమయింది.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- హైదరాబాదు పురపాలక కార్పొరేషనులయొక్క సర్వసభ్య మండలి తీర్మానము నెం. 895, తేదీ 10.3.1986 ననుసరించి మామూలు అభివృద్ధి ముప్పైశాతం చొప్పున బాహ్య అభివృద్ధి ఛార్జీలు అని పిలువబడు ఫీజును విధించాలని హైదరాబాదు పురపాలక కార్పొరేషను నిర్ణయించింది. ఆ ప్రకారమే 1986 మార్చి 10వ తేదీనుండి ఆ ఫీజును విధించి, వసూలు చేయడం జరుగుతున్నది. హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో అకస్మాత్తుగా ఏర్పడిన జనాభా పెరుగుదల తత్సంబంధ

కార్యకలాపములతో సరితూగునట్లు ఇప్పుడున్న మౌలిక సదుపాయాలు ఇతర వసతులను మెరుగుపరచుటకు సదరు బాహ్య అభివృద్ధి ఛార్జీలు ఉద్దేశించబడ్డాయి·

హైదరాబాద్ పురపాలక కార్పొరేషన్ పైన తెలిసిన బాహ్య అభివృద్ధి ఛార్జీలు విధించుటకు సవాలు చేస్తూ జూబ్లీహిల్స్ సహకారసంఘం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానంలో రిట్‌పిటిషన్ దాఖలు చేసింది· అట్టి బాహ్య అభివృద్ధి ఛార్జీల విధింపునకు వీలు కల్పిస్తూ హైదరాబాదు పురపాలక కార్పొరేషన్ల చట్టములోగాని, దాని క్రింద రూపొందించిన ఉప విధులలో గాని, ఎట్టి నిబంధన లేదని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము 14·8·90 తేదీనాటి తన తీర్పులో పేర్కొంది· ఆ తీర్పును అనుసరించి ఈ బిల్లులో దానిని మన యాక్ట్‌లో ఇన్సర్ట్ చేస్తున్నాము· ఇది 1986 నుంచీ ఆనాడు మన కార్పొరేషన్‌కు తీర్మానం ప్రకారంగా మనం విధిస్తున్నాము· మొత్తం ఎమౌంట్సు ఇవ్వమంటే ఇస్తాను· 1986–87లో 45,40,841 రూపాయలు కలెక్టు చేశారు ఈ పొద్దు గురించి, 1987–88లో రు·69,72,247లు కలెక్టు చేశారు· 1988–89లో రు· 58,89,575లు కలెక్టు చేశారు· 1989–90లో రు· 62,24,232లు కలెక్టు చేశారు· 1990–91లో రు·74,01,469లు, 1991–92లో ఒక కోటి 4 లక్షల 94 వేల 632లు 1992–93లో రు·95వేలు కలెక్టు చేశారు· ఈ ప్రకారంగా 1994–95 వరకూ కలెక్టు చేశారు· ఇప్పుడు కనుక మనం ఈ బిల్లును సవరణనలోకి తీసుకురాకపోతే కార్పొరేషన్‌కు రు·20కోట్లు అదనంగా ఇవ్వవలసి వస్తుంది· అందుకొరకు నేను సభను ఉద్దేశించి మనవిచేసేది ఏమంటే ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి· అప్పల సూర్యనారాయణ:– అధ్యక్షా, గత రెండు బిల్లులు మనం 6·20 ఆర్డినెన్సు రీప్లేస్ చేస్తూ పెట్టాము· రెట్రోస్పెక్టివ్ ఎఫెక్టు కూడా ఇవ్వడం జరిగింది· సా· జనరల్ బాడీ ఒక రిజల్యూషన్ తీసుకున్నారు· దాని ప్రకారం ఎక్స్టర్నల్ బెటర్‌మెంట్ ఛార్జెస్ కలెక్టు చేసుకుంటామన్నారు· బాగానే ఉంది· ఎందుకంటే రిప్రజెంటేటివ్స్ ఆఫ్ ది పీపుల్‌కు ఎమినిటీస్ ప్రొవైడ్ అని తీసుకున్న తరువాత ఈ రిజల్యూషన్ ఇంప్లిమెంట్ చేయడానికి అక్కడ కమీషనర్ ఉంటారు కాబట్టి· Whether it is within the purview of the rules or not he has to say. ఇక్కడ మళ్ళీ క్లియర్‌గా చెప్పారు· In the Municipal Corporation Act or in the bylaws framed thereunder there is no provision.. అంటే యాక్చ్యుయల్‌గా చెప్పాలంటే చాలామంది అఫీషియల్స్ ఎకౌంటబిలిటీ ఫిల్ కావడం లేదు· ఏదయినా రిజల్యూషన్ పాస్‌చేసిన తరవాత కౌన్సిల్ కాని కార్పొరేషన్‌లోకాని That must be implemented by the Commissioner. But if it is not within the rules–అలాంటి పరిస్థితులలో గవర్నమెంటుకి తెలియజేయాలి తప్పించి ఇది ఇంప్లిమెంట్ చేయడం ఇర్రెగ్యులర్· అటువంటి పరిస్థితులలో వాళ్ళమీద ఎకౌంటబిలిటీ ఫిక్స్‌చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ముఖ్యంగా గతంలో కూనడా మా తాలూకా మునిసిపాలిటీకి సంబంధించి మంత్రిగారికి చెప్పదలచుకున్నాను· మేము ఒకల్యాండ్ డే అండ్ నైట్ హాస్పిటల్‌కొరకు ఎక్వయిర్‌చేశాము· 1983లో రు·2 లక్షల 31 వేలు మేము మునిసిపాలిటీ ఫండ్స్ ఖర్చుపెట్టాము· ఖర్చుపెట్టిన తరువాత ఎక్విజిషన్ గురించి మళ్ళీ హైకోర్టులో ఛాలెంజ్

చేసినప్పుడు వారు రెండు పాయింట్లు రెయిజ్ చేశారు. Not passing the award in time and not defending the Writ Petition duly producing the records before the Court -- దానివల్ల సెట్ ఎస్పైడ్ చేస్తూ శ్రీ టి.ఆర్. ప్రసాద్ సెక్రటరీ దానిమీద కలెక్టరు పునీత్‌గారికి పర్సనల్ లెటరు వ్రాశారు. ఫొటోస్టాట్ కాపీ కూడా చూపిస్తాను. 23.10.93.న వన్‌మంత్‌లో మాకు రికార్డు పంపించమని తెలియజేయడం జరిగింది. వన్‌మంత్ పూర్తి కాకుండా గవర్నమెంట్ జి.ఓ. ఇష్యూ చేసింది. జి.ఓ. ఇష్యూ చేయడంవల్ల ఒక ప్రముఖునికి సుమారు రు. 25 నుంచి 30 లక్షల వరకూ వచ్చింది. శ్రీ టి.ఆర్. ప్రసాద్‌గారు వన్‌మంత్ కలెక్టరుగారికి టైమ్ ఇస్తూ లెటరు వ్రాస్తే వన్‌మంత్ కాకుండా జి.ఓ. ఇవ్వడం వల్ల శ్రీకాకుళం మునిసిపాలిటీలో చక్కని ల్యాండ్ 2 ఎకరాలు ప్రైవేటుకు పోవడం జరిగింది. దీనికి కారణం చాలామందికి ఎకౌంటబిలిటీ లేదు. మేము ఏమి చేసినా సరే మాకు ఏమీ జరగదు అన్నది ఉంది. మీకు ఫొటోస్టాట్ కాపీ పంపిస్తున్నాను.

(కాపీ అందజేయడమైనది.)

At least that Secretary has to wait for one month for getting the reply from the Collector. But he has not waited till that time. అందుకోసం నేను కోరుకునేదేమంటే ఏదయినా ఒక రిజల్యూషన్ తీసుకుంటే, టాక్సు వేయాలనుకుంటే అక్కడున్నటువంటి కార్పొరేషన్సుకు తెలియజేసేటప్పుడు కూడా యాక్టు లిమిట్స్‌లో ఉన్నదా, లేదా అని చూసి గవర్నమెంటుకి రికమెండ్ చేయాలి తప్ప సూ మోటో యాక్షన్ తీసుకోవడం అన్నది తప్పని ఈ సందర్భంగా మనవిచేసుకుంటున్నాను.

లే ఔట్స్ టౌన్సులో చాలా విపరీతంగా అయ్యాయి. 5 సంవత్సరాల్లో లేఅవుట్ మీకు ప్లాటు ఇస్తామని చెప్పి ఈ రోజు ఎక్కడా కూడా భూములు లేవు. కొనడం లేదు. లే ఔట్ ప్లాన్‌లో పెట్టడం లేదు. అటువంటి పరిస్థితులల్లో నెలకు రు.300, 400లు చెప్పి కొన్ని కోట్ల రూపాయలు టౌన్సులో ఉన్నటువంటి నివాస స్థలాలకు ఉన్న డిమాండ్సును దృష్టిలో పెట్టుకొని 5 సంవత్సరాల తరువాత ఇస్తామని ఇవ్వాళ లే అవుట్‌ల మీద సొమ్ముచేసుకుని కోట్ల విలువ ట్రాన్సాక్షన్సు జరుగుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో మునిసిపాలిటీస్‌కు, కార్పొరేషన్సుకు ఈ యొక్క ఆదాయం పెంచుకునేటప్పుడు ముఖ్యంగా లే అవుట్సు మీద క్రమబద్ధమైన చట్టం తీసుకురావాలి. లేకపోతే ప్రతి ఒక్కరు భూమి అధికారం లేకుండా లే అవుట్సు అప్లయి చేయకుండా ప్రజానీకానికి మేము లే అవుట్సు అమ్ముతున్నామని ఏజెంట్లుని పెట్టి అమ్ముతున్నారు. మునిసిపాలిటీలలో, కార్పొరేషన్లలో లే అవుట్సు విషయంలో చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొన్ని కోట్ల రూపాయలు పోయే ప్రమాదం ఉంది. కాబట్టి చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు పురపాలక కార్పొరేషన్ సర్వసభ్య మండలి తీర్మానం ప్రకారం 10.3.86 నాడు తీర్మానం చేశారు. బాహ్య అభివృద్ధి పన్ను అని ఆ చట్టానికి అధికారం లేకుండా దానికి ఎలాంటిది లేకుండా ఈ తీర్మానం చేయడం

తప్పు. తీర్మానం చేశారు. ప్రభుత్వానికి పంపించారు. ప్రభుత్వం అనుమతించింది. బాహ్య అభివృద్ధి పన్ను విధించినప్పుడు ప్రభుత్వానికి తెలియదా? చట్టంలో అసలు కార్పొరేషన్‌కు ఈ బాహ్య అభివృద్ధి పన్ను విధించే అధికారం లేదు. లేనప్పుడు ప్రభుత్వం ఎట్లా అనుమతించిందో సమాధానం చెప్పవలసిన బాధ్యత ఇక్కడున్న మంత్రిగారిపైన ఉంటుంది. మీకు తెలుసు. 1986లో టి.డి.పి. ఉంది. ఇప్పుడు మీరు ఉన్నారు. కాబట్టి దానిని అట్లానే ధృవీకరణ తెచ్చి హైకోర్టుకు పోయారు కాబట్టి హైకోర్టు తీర్పు కూడా వచ్చింది. ఏమంటే అది కార్పొరేషన్‌కి అధికారం లేదు. బాహ్య అభివృద్ధి పన్ను విధించేది అని స్పష్టంగా హైకోర్టులో తీర్పు వచ్చింది. తీర్పు వచ్చిన తరువాత మీరు దానిని దొడ్డి దారిలో మళ్ళీ విధించి వసూలు చేసింది. డబ్బులు ఎక్కడ పోతాయోనన్న భయంలో ఈ ఎమెండుమెంటు తెచ్చారు. ఎమెండుమెంటు తెచ్చిన తరువాత హైకోర్టు తీర్పు ఏ విధంగా వస్తుందో మీకు తెలియదు. మాకు తెలియదు. ఎవరికీ తెలియదు. మీరు ఇప్పుడు ఎమెండుమెంటు తెచ్చిన దానిని ఆపే పరిస్థితి లేదు. ఎందుకంటే మీరు రిట్ వేశారు. మీరు హైకోర్టులో రిట్‌వేశారో, ఎక్కడ వేశారో, స్పష్టంగా చెప్పలేదు. కార్పొరేషన్ ఎక్కడ రిట్ వేశారో మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు. కాబట్టి నేను చెప్పేది మీరు ఈ విధంగా కార్పొరేషన్లకు చట్టవిరుద్ధంగా కూడా వెళ్ళి తీర్మానం చేసి బాహ్య అభివృద్ధి పన్నులు విధిస్తున్నది. కార్పొరేషన్లను ఇబ్బంది పెట్టి మళ్ళీ తిరిగి పన్నులు వసూలు చేసింది. పన్నులు తిరిగి చెల్లించే పరిస్థితి వచ్చింది కాబట్టి ఈ ఎమెండుమెంటు ఇప్పుడు తెచ్చారు. ఈ ఎమెండుమెంటు నిలుస్తుందో లేదో మంత్రిగారు చెప్పలేరు. నేను చెప్పలేను. ఎందుకంటే హైకోర్టులో కేసు జరుగుతోంది. కాబట్టి ఈ ఎమెండుమెంటు ఇప్పుడు తెస్తే ఉపయోగకరంగా ఉంటుందా? మేము ఈ ఎమెండుమెంటుకు వ్యతిరేకం చెప్పడం లేదు. మన యొక్క పద్ధతి ఈ విధంగా ఉన్నది కాబట్టి కట్టుదిట్టమైన విధంగా నిబంధనలతో ఆలోచించి మనం వసూలు చేసిన డబ్బును మళ్ళీ తిరిగి చెల్లించే పరిస్థితి జరగకుండా నిపుణులతో ఆలోచించి సవరణ తీసుకురావలసిన బాధ్యత ఉంది. మరల హైకోర్టు వేరే ౧·౩౦
విధంగా తీర్పు ఇచ్చినట్లయితే చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. కాబట్టి మంత్రిగారు ఇప్పటి పొ
కయినా న్యాయ నిపుణులతో అమెండ్‌మెంట్ తెచ్చినట్లయితే బాగుంటుంది. ఈ విషయంలో దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్‌లో ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్సులో క్లియర్‌గా వున్నది. సర్వసభ్య మండలికి లీగాలిటీ అనేది లేకుండా వాళ్ళకు ఆ పరిధి లేకున్నా తీర్మానం చేయడంవలన ఈ ప్రాబ్లమ్ వచ్చింది. ఏ కార్పొరేషన్ అయినప్పటికి అక్కడ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ను కమీషనర్‌గా వేస్తూ వున్నారు. ఒక బాధ్యత గల అధికారి వుండగా ఆ సర్వ సభ్య మండలి తీర్మానం చేస్తూ వున్నప్పుడు ఆ అధికారి ఏమి అయ్యారు? ఆ అధికారి చెకప్ చేయకుంటే ఈ తీర్మానం లీగాలిటీకి చెల్లదనే విషయం ఆయన ఆనాడు చెప్పారా, లేదా? రెండవది సర్వసభ్య మండలి తీర్మానించడానికి హక్కు లేనప్పటికి చేసిన సందర్భంగా ఆ అధికారిపైన ఈ ప్రభుత్వం చర్య తీసుకున్నదా? ఈ విధమైన తీర్మానం చేయడం మౌలిక సదుపాయాలు ఇతర అభివృద్ధి పన్నులు అని అన్నారు. కార్పొరేషన్‌లకు ప్రభుత్వం సైడ్‌నుంచి మినిమమ్ గ్రాంట్స్ ఏమీ కేటాయించకుండా వుంటే అభివృద్ధి ఎలా

అవుతుంది. అందుచేత ప్రభుత్వం స్కైడ్ నుంచి నిదులు కేటాయించాలి. అదే సందర్భంగా అక్కడున్న సర్వ సభ్య మండలి విథిన్ ది లిమిట్స్ ఆఫ్ యాక్ట్ ప్రకారంగా తీర్మానం చేసుకుని కార్పొరేషన్ అభివృద్ధి కావాలంటే ఎక్కువ గ్రాంట్స్ యివ్వాలి. సర్వసభ్య మండలి కూడా అన్నీ సబబుగా ఆలోచించాలి. లే అవుట్స్, ట్యాక్స్ వేయడం మంచిదా అనేది ఆలోచించాలి. మూడవది రెట్రాస్పెక్టివ్ అనే మాట చాలా అన్యాయం. దీనిని వ్యతిరేకిస్తున్నాను. ఈ అమెండ్‌మెంట్‌లో రెట్రాస్పెక్టివ్ అనే మాట తీయకపోతే సర్వ సభ్య మండలి చేసిన తప్పును కప్పి పుచ్చుకోడానికి, ఆ తప్పును సమర్థించుకోడానికి ఈ బిల్లు రూపంలోమన మంత్రిగారు ప్రవేశపెట్టారు. హైకోర్టుకు వెళ్ళారు. సుప్రీంకోర్టుకు వెళ్ళారు. కోర్టు ఏమి చెబుతుందో మనకు తెలియదు. అందుచేత నా విజ్ఞప్తి ఏమిటంటే న్యాయ నిపుణులతో మాట్లాడి మరి దీనిని రీథింక్ చేసి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అనేమాట తీసివేయకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. ఈ అమెండ్‌మెంట్‌ను అమలు జరిపే ముందు న్యాయ నిపుణులతో మాట్లాడేవరకు ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, కార్పొరేషన్ స్వయం ప్రతిపత్తిమీద బలపడడానికి ఈ బిల్లు దోహదపడుతున్నందున నేను వ్యక్తిగతంగా మా పార్టీ తరఫున బలపరుస్తున్నాను. ఎందుకంటే కార్పొరేషన్‌కు నిధులు లేకపోతే వాళ్ళ జీత భత్యాలు పెరగవు. డెవలప్‌మెంట్ విషయానికి వచ్చినప్పుడు బెటర్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేయాలంటే అక్కడ ఎమినిటీస్ రోడ్లు, డ్రైనేజ్, ఎలక్ట్రిసిటీ, పార్కులు, ప్లేగ్రౌండ్స్, కమ్యూనిటీ హాల్స్ ఇవన్నీ కల్పించాలి. ఇవన్నీ కల్పించాలంటే కార్పొరేషన్ జీత, భత్యాలకే సరిపోనప్పుడు బెటర్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేయడంలో ఆనాడు వాళ్ళు తీర్మానించడం సమంజసం కాకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మీద ఆధారపడకుండా కొంతవరకు ఇబ్బందులను ఎదుర్కోడానికి స్వయం ప్రతిపత్తి క్రింద వసూలు చేసే అధికారం కల్పించుకున్నందుకు దీనిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను ఇది 30 శాతం వసూలు చేయడంలో తప్పు ఏమీ లేదు. రెండవది జూబ్లీహిల్స్ వాళ్ళు కోర్టుకు ఎక్కారు. మరి కోర్టు తీర్పు ఏ రకంగా వుంటుందో తెలియదు కానీ ఇప్పుడు ఈ బిల్లుకు మనం అమెండ్‌మెంట్ తీసుకురాకపోతే రు. 25 కోట్లు నష్టంవస్తుందని మంత్రివర్యులు చెప్పారు కానీ రు. 25కోట్లు కాదు అధ్యక్షా, రాను, రాను రు. 100కోట్లు కూడా నష్టం వచ్చే ప్రమాదం ఉన్నది. కనుక రాబోయే రోజులలో భాగ్యనగరాన్ని సౌభాగ్యవంతంగా తీర్చి దిద్దుకోవాలంటే ఈ బెటర్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేయడంలో తప్పు ఏమీ లేదు. ఈ బిల్లు పాస్‌చేస్తే కోర్టు న్యాయాధీశులు దీనిని అనుగ్రహిస్తారని నేను భావిస్తున్నాను. బెటర్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేసిన న తరువాత 20,25 సంవత్సరాలు అయినా అక్కడ రోడ్లు కానీ, డ్రైనేజ్ కానీ, వీధి దీప లు కానీ, పార్కులు కానీ, ప్లే గ్రౌండ్స్ కానీ, కమ్యూనిటీ హాల్స్ కానీ లేవు. 30 సంవత్సరాల నుంచి వసూలుచేసినా ఇంతవరకు కూడా కొన్ని పనులు చేయని లే అవుట్స్ వున్నాయి. ఆ లే అవుట్స్‌లో కూడా ఓపెన్ ప్లేస్ 40 శాతం కమ్యూనిటీ హాల్‌కు, ప్లే గ్రౌండ్స్‌కు వదలిన కామన్ ల్యాండ్ గురించి ఎంతోమంది దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి ఇబ్బంది కలిగిస్తున్నారు ఇవాళ నిజంగా స్పెషల్ ఆఫీసర్ రేచల్ ఛటర్జీగారు ఎంతో ధైర్యంగా ప్రభుత్వ సహకారంతో రు. 5 కోట్ల తోనే రు. 100 కోట్ల ప్రాపర్టీస్ వరకు పెంచింది.

ఓపెన్ స్పేస్‌ను ప్రొటెక్ట్ చేయడంలో, 'సి' టైప్ రైలింగ్ వేయడం కానీ, ప్లే గ్రౌండ్‌లు కట్టడం కానీ, పార్కులు డెవలప్ చేయడంలో కానీ ఈ రకంగా చాలా డెవలప్‌మెంట్స్ చేస్తున్నారు. కానీ ఇవాళ బాధ కలిగేది ఏమిటంటే ఈ ఓపెన్ స్పేస్‌ను డెవలప్‌మెంట్ జరగనీయకుండా కొంతమంది దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి ఆక్రమించుకుంటున్నారు. సాలార్‌జంగ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌కు స్వయంగా మున్సిపల్ శాఖామాత్యులు శంకుస్థాపన చేసారు. శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు అయినా ఇంతవరకు పూర్తి చేసుకోలేక పోతున్నాము. సంతోష్‌నగర్‌లో కార్పొరేషన్ వాళ్లది ఓపెన్ ప్లేస్ ఉన్నది. ఆ ఓపెన్ ప్లేస్‌లో కాంప్లెక్సులు కడుతున్నారు. దానిని మేము ఏమీ చేయలేకపోతున్నాం. దిల్‌షాద్ నగర్‌లో కాంప్లెక్స్‌లకు కార్పొరేషన్ పర్మిషన్ ఇచ్చింది. దానిని కూడా ఏమీ చేయలేకపోతున్నాం. ఈ రకంగా వందలాది లే అవుట్స్ హైదరాబాద్‌లో వున్నాయి. ఓపెన్ స్పేస్ ప్లే గ్రౌండ్స్, పార్కుల క్రింద వదిలిన స్థలాల్లో ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ వస్తున్న దానిని ఆపాలి. ఆపాలంటే బెటర్‌మెంట్ ఛార్జెస్ కరెక్ట్‌గా వసూలు చేయాలి. బెటర్‌మెంట్ ఛార్జెస్‌ను సరిగ్గా సద్వినియోగపరచాలి. ఇంతవరకు వసూలు చేసిన చోట ఎమినిటీస్ కల్పించాలి. దానిక్రింద స్టాండింగ్ అడ్వకేట్స్ కూడా సక్రమంగా పని చేయకపోవడం వలన ఎన్నో ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది. కొన్ని కార్పొరేషన్‌లో లీగల్ అడ్వయిజర్స్‌ను, స్టాండింగ్ కౌన్సిల్‌ను అప్పాయింట్ చేసుకునే అధికారం కార్పొరేషన్‌కు వున్నది. ఈ మధ్యనే మంత్రివర్యులు బొంబేకు వెళ్లి అక్కడ కార్పొరేషన్‌లో స్టాండింగ్ కౌన్సిల్‌ను అప్పాయింట్ చేసుకునే అధికారం కార్పొరేషన్‌కు వున్నదనే విషయం తెలుసుకున్నారు. అదేరకంగా మన కార్పొరేషన్‌కు కూడా స్టాండింగ్ కౌన్సిల్‌ను అప్పాయింట్ చేసుకునె అధికారం ఉండాలి. దీని వలన కోట్ల రూపాయల విలువ చేసే ఖాళీస్థలాలను మనం రక్షించుకోగలుగుతాము. స్టాండింగ్ కౌన్సిల్ సక్రమంగా ప్రవర్తించకపోతే ఆ ల్యాండ్స్ అన్నీ కూడా భూ ఆక్రమణ దారులకు చెందే అవకాశం వున్నది. కాబట్టి ఆ అవకాశాన్ని వాళ్లకు యివ్వకుండా మన భూములను మనం రక్షించుకోడానికి స్టాండింగ్ కౌన్సిల్‌ను అప్పాయింట్ చేసుకోడానికి ప్రభుత్వం అధికారాలు యివ్వాలని కోరుతున్నాను. ఈ భూములను కాపాడుకోవాలి. బెటర్‌మెంట్ ఛార్జెస్‌ను సద్వినియోగపరచుకోవాలి. 30 శాతం బెటర్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేస్తున్న దానిని రోడ్లు, డ్రైనేజ్, స్ట్రీట్‌లైట్స్, పార్కులు, ప్లేగ్రౌండ్స్, కమ్యూనిటీ హాళ్లు, కళ్యాణమండపాల గురించి ఉపయోగించుకోడానికి అవకాశం కల్పించాలని కోరుతూ ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాము. ఈ బిల్లులో వున్నది కేవలం బిల్లు పరిధిలోనే గాకుండా చేతలకు, పనులకు పరిమితం కావలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, from 1986 to 1991, MIM was the ruling party in Municial Corporation of Hyderabad. Here, the Government has quoted the General Body Resolution No. 895, dt. 10.3.1986, and stated that based on this resolution, they are collecting the External Betterment Charges. 6.40 సా.

Sir, I would like to inform you, that the General Body Meeting of the Municipal Corporation of Hyderabad, from February, 1986 to March, 1991, have passed hundreds of resolutions. But the Government have not bothered to implement those resolutions. Even resolutions which were unanimously passed by the Municipal Corporation of Hyderabad were never implemeted by the Government. But Sir, when the question of betterment charges came up, suddenly, the Government is quoting the resolution which have been passed by the General Body.

Sir, when the Jubilee Hills Society went to High Court, the High Court advised them to make necessary changes in the act itself. Because the High Court felt that according to Municipal Act the Society cannot collect the betterment charges. So, now, to save their skin, the Government want to pass this resolution.

Sir, right from 1986, they have been collecting charges. Now, the Government think that if this Bill is not passed they have to return those charges. This is very important point Sir. Hundreds of layouts have been sanctioned by the Municipal Corporation of Hyderabad. I would like to inform the Hon'ble Minister, there are still several layouts left over, from where the Municipal Corporation had collected External Betterment Charges, but have failed miserably to provided roads, drains, parks, electricity, water etc. Now, residents from these localities have been continuously approaching the Municipal Authorities and enquiring as to why these amenities have not been provided to them, inspite of the fact that they have paid the External Betterment Charges.

Sir, once the betterment charges have been collected from any locality, there should be some time limit, there should be some time limit under which the Municipal Corporation should provide the amenities like roads, drains, water etc.

But, the Municipal Corporation of Hyderabad do not want to provide these facilities for all the amounts which have been collected from various localities. The reason being given by the Commissioner and the Chief City Planner is that the External Betterment Charges which they had collected from these residents were very meagre, and now the charges being increased, they are not in a position to provide these facilities. Sir, this is not a valid reason. So, I want an assurance from the Hon'ble Minister that when they are collecting certain betterment charges and when they are sanctioning certain layouts, there should be some time limit within which the Municipal Corporation of Hyderabad has to fulfil it's obligations.

Sir, in Clause-3, it was mentioned that

The Corporation shall issue detailed guidelines for levy and collection of external betterment charges and for utilisation of amounts so collected.

Here, also the Government is silent on as to what purpose these external betterment charges will be used. Tomorrow they will say that we will not spend the amount so collected on the same locality, but instead we will divert this amount to some other locality. Sir, this point needs clarification from the Hon'ble Minister.

Sir, when MIM was in power, in1986, we have increased these external betterment charges, because at that time the other sources of income like Licence Fees, Building Permit Fees. Professional Tax etc. were very less. Now, the sources of income have been increased by one hundred per cent. For example, now, if you want to take water connection for a 500 sq. yards plot, you have to pay Rs.50,000/-. Building Permit Fees has been increased, Property Tax has been increased. But, Sir, when we passed the resolution in 1986, regarding external betterment charges, the conditions were not the same as they are existing now. At that time the collection was

only Rs.22.00 crores. Now it has reached to Rs. 50.00 crores. Sir, these days nobody can question the Special Officer. The Corporation has increased the feeses like anything.

Sir, these points have to be realised by the Government and I request the Minister for Municipal Administration to clarify these points

శ్రీ ఎం. నరసింహారెడ్డి: - అధ్యక్షా, సబ్జెక్టు ఒకటి అయితే ఇంకొకదాంట్లోకి వెళ్ళిపోతున్నాం. జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీవారు హైకోర్టులో రిట్ పిటీషన్ వేసినపుడు, సింగిల్ బెంచ్ ఏమని చెప్పిందంటే, ఎక్స్టర్నల్ బెటర్మెంట్ ఛార్జీలు వసూలుచేసే అధికారం మునిసిపల్ యాక్టులో లేదని చెప్పుతూ, నిబంధనలకు విరుద్ధంగా ఛార్జీలు వసూలు చేసారని చెప్పారు. ఆనాడు మునిసిపల్ కార్పొరేషన్ ఎం.ఐ.ఎం. చేతిలోనే ఉంది.

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, the Congress(I) was supporting us at that time. You kindly tell that also Sir.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- ప్రభుత్వం తెలుగుదేశం వారిది, మునిసిపల్ కార్పొరేషన్ వారిది ఉన్నది. సరే ఏది ఏమైనప్పటికీ ఆనాడు ఏమైన పొరపాట్లు జరిగి ఉంటే, వాటిని తొలగించడానికి ఈ బిల్ తీసుకొనిరావడం జరిగింది. ఆనాడు వారు దానికి అడ్డం పెట్టలేదు. సదరు సొసైటీ వాళ్ళు ఎక్స్టర్నల్ బెటర్మెంట్ ఛార్జీలు చెల్లిస్తూ పోయారు. తరువాత జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీవారు హైకోర్టుకు వెళ్ళడం జరిగింది. సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది ఏమిటంటే, మునిసిపల్ యాక్టులో ఎక్స్టర్నల్ బెటర్మెంట్ ఛార్జీలు గురించి ప్రొవిజన్ లేదు, కాబట్టి చట్టానికి విరుద్ధంగా కలెక్టు చేశారని చెప్పడం జరిగింది. దానికి మేము హైకోర్టులో రిట్ అపీల్ కూడా చేశాం. అది పెండింగ్లో ఉంది. కాబట్టి మునిసిపల్ కార్పొరేషన్కు నష్టం కలుగకుండా ఉండేవిధంగా కకలెక్షన్ను చట్టబద్ధం చేసేవిధంగా ఇప్పుడు ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది.

అప్పల సూర్యనారాయణగారు ఏమన్నారంటే, 1983వ సం.లో జరిగిన ల్యాండ్ అక్విజిషన్ కేసు గురించి ప్రస్తావించారు. మరి 1983 నుండి 1989వరకు వారి ప్రభుత్వమే ఉంది. మరి వారు అప్పుడు ఎందుకు ఈ విషయం గురించి ప్రస్తావించలేదో తెలియదు. సరే ఇప్పుడు కలెక్టరు ఏదైన ఎక్స్ట్రా కానిస్టిట్యూషన్ అథారిటీ ద్వారా పొరపాటు చేస్తే చేసి ఉండవచ్చు. దానిని సరిదిద్దవలసి ఉంటుంది. ఎందుకంటే అప్పుడప్పుడు అభిప్రాయబేధాలు వస్తూ ఉంటాయి. కార్పొరేషన్లో జనరల్ కౌన్సిల్ తీర్మానం చేస్తే సరిపోతుందని అనుకొన్నారు తప్ప, బిల్లు రూపంలో తీసుకొనిరావాలని అప్పుడు అనుకోలేదు. ఈ బిల్లు చాల సింపుల్ బిల్.

విఠల్‌రెడ్డిగారు ఏమన్నారంటే, న్యాయ నిపుణులను కన్సల్ట్ చేయమన్నారు. నిపుణులను కన్సల్ట్ చేయకుండానే అప్పీల్‌కు వెళ్లామనుకొన్నారా? నిపుణులను కన్సల్ట్ చేశాం. వారు చెప్పినట్లుగానే బిల్లులో పొందుపరిచాం.

విరాసత్ రసూల్‌ఖాన్‌గారు ఏమన్నారంటే, "అద్దంలో ముఖం చేసుకొంటే, మన ముఖం చక్కగానే కనపడుతుంది" అన్నారు. టాక్సులు బాగా కలెక్టు చేస్తున్నారు కాని అభివృద్ధి పనులు ఏవీ చేయటం లేదన్నారు. స్పెషల్ ఆఫీసర్ పరిపాలనను అభినందించకపోగా, విమర్శిస్తున్నారు. ప్రజల నుండి డబ్బు తీసుకొని, కార్పొరేషన్ జేబులో మేము ఏమీ పెట్టడం లేదు. వారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన దానికంటే పదిరెట్లు ఎక్కువగానే చేస్తున్నాం. ఆ విషయం మస్కతిగారు కూడ స్వయంగా పబ్లిక్ మీటింగ్‌లో చెప్పారు. మీరు కూడ ఒప్పుకొన్నారు. ఏదో అపోజిషన్‌లో ఉన్నాం కాబట్టి మాట్లాడాలని మాట్లాడుతున్నారు. ఓల్డ్ సిటీలో స్ట్రీట్‌లైట్స్ పెట్టలేదంటున్నారు. గత సంవత్సరం నేను దాదాపు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకొరకు దాదాపు 75 లక్షల రూపాయలు ఖర్చుతో ఎన్నో కార్యక్రమాలు చేశాం. చేసినప్పటికీ, ఇంకా అభివృద్ధి చేయలేదని అంటున్నారు.

లే అవుట్స్ విషయంలో "హుడా" కొన్ని స్టాండర్డ్స్ పెట్టింది. దాని ప్రకారం లే-అవుట్స్ చేయవలసి ఉంటుంది. ఒకసారి ఆ విధంగా చేసిన తరువాత మెయిన్‌టెనెన్స్ బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ తీసుకొంటుంది. ఈ పని గవర్నమెంట్ చేయాలనో, లేక హుడా చేయాలనో నిబంధనలు లేవు. ఇందులో పెద్ద పొరపాటు ఏమీ లేదు. ఎక్స్‌టర్నల్ బెటర్‌మెంట్ ఛార్జీలు తీసుకొని ఏమాత్రం పనులు చేయడం లేదని చెప్పడం అవాస్తవం. నేను ఇంకా ఎక్కువ డిస్కషన్‌లోకి పోకుండా, దయచేసి ఈ బిల్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Now, I request the Minister for Municipal Administration Urban Development to move. The Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1994 (L.A. Bill No. 13 of 1994) for Consideration.

Sri M. Narasimha Reddy:- Sir, with your permission, I beg to move:

That the Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1994 (L.a. Bill No. 13 of 1994) be taken into consideration.

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

That the Hyderabad Municipal Corporation (Second Amnedment) Bill, 1994 (L.a. Bill No. 13 of 1994) be taken into consideration.

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:- Now, I will put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 4 and they are before the House. Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The question is:

That Clauses 2 to 4, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

Mr. Deputy Speaker:- No, I request the Minister for Municipal Administration Urban Development to move the motion for passing the Bill.

Sri M. Narasimha Reddy:- Sir, with your permission, I beg to move:

That the, Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1994 (L.a. Bill No. 13 of 1994) be passed.

Mr. Deputy Speaker:- Motion moved:

The Question is:

That the Hyderabad Municipal Corporations(Second Amendment) Bill, 1994 (L.a. Bill No. 13 of 1994) be passed.

(Pause)

The Motion was adopted and the Bill passed.

Mr. Speaker:- Now, the House stands adjourned to meet again 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 6.50 P.M. to meet again at 8.30 A.M. on Friday, the 15th of July, 1994).